మహిళ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
f: fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,
15-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 285, పేజీలు : 10+4 వెల : 6.50

సొంత పార్టీ నుంచే రిషి సునాక్‌కు సవాళ్లు
5లో
మధ్యప్రదేశ్‌లో 150 సీట్లు ఖాయం: రాహుల్

# బాలల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

## ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఫస్ట్‌ఎయిడ్ కిట్

## సమగ్రశిశు అభివృద్ధి సేవాపథకం అమలు

## చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్



**విజయవాడ,నవంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:**బాలలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడం,మంచి విద్య,వైద్యం,పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని అందించడం కీలక లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఫస్ట్ ఎయిడ్ కిట్ అందిస్తున్నామని తెలిపారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.గ్రామీణ స్థాయిలో గ్రంథాలయ వ్యవస్థలో అత్యంత ఆధునీకమార్పులు తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.బాలల దినోత్సవం,58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సీఎం జగన్ "ఎక్స్"(ట్వీటరు)వేదికగాను.సీఎంవో నుంచి విడుదల చేసిన ప్రకటనల్లోను శుభాకాంక్షలు తెలిపారు.చదువు,విలువలు ఇవే పిల్లలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి, సమాజ వికాసానికి వారే పట్టుకొమ్ములు, ప్రేమ, స్నేహం, సమభావంతో పిల్లలు ఎదగాలన్నారు. చిన్నారులందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలని సీఎం జగన్ ట్విటరు వేదికగా తెలిపారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించనున్నట్లు సీఎం తెలిపారు.బాలల భవితవ్యం దృష్టిలో ఉంచుకుని అనేక సం స్కరణలు తీసుకుని వచ్చామన్నారు.బాలలల్లో ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు,వారిలో రక్తహీనత,ఇతర సమస్యల పరిష్కరించే దిశలో అంగన్‌వాడీల ద్వారా పోషకాహారం అందిస్తున్నామన్నారు.బాలలలో కంటి సమస్యలను పరిష్కరిం చడానికి కంటివెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. చిన్నారులకు స్వల్ప ఆరోగ్యం,ఆటల సందర్భాల్లో చిన్నగాయాలు పడితే వారికి తక్షణ వైద్యసేవలు అందించే విధంగా సమగ్రశిశు అభివృద్ధి సేవాపథకం పరిధిలో రాష్ట్రంలోని 55,607 అంగన్ వాడీ కేంద్రాలకు ప్రాథమికచికిత్సను అందించే కిట్స్‌పంపించామ ≫2

# టిడిపికి సిఐడి నోటీసులు

## 18లోగా పార్టీ ఖాతాల వివరాలు అందజేయాలని సూచన

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీకి ఏపీ సీఐడీ నోటీసులను జారీ చేసింది.పార్టీకి సంబంధించిన ఖాతాల వివరాలను ఈ నెల 18వ తేదిలోపుగా తమకు అందజేయాలని ఈ నోటీసుల్లో స్పష్టం చేసింది.తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి సీఐడీ కానిస్టేబుల్ వెళ్లి కార్యాలయ కార్యదర్శి అశోక్‌బాబుకు ఈ నోటీసులు అందించారు.చంద్రబాబు స్కిల్‌స్కామ్ కేసులో కీలక నిందితునిగా ఉన్నారు.ఆయన ఈ స్కామ్‌లో నిధులను డొల్ల కంపెనీలతో పాటు,టీడీపీ ఖాతాకు జమచేయించినట్లు సీఐడీ ఆరోపిస్తోంది.ఇందుకు సంబంధించి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో జమ అయిన నగదు వివరాలను తెలిపాలని సీఐడీ టీడీపీని కోరింది.సిఐడీ అధికారుల పార్టీ ఖాతాలకు జమ అయిన నగదు వివరాలు తెలపాలంటూ తమ వేధిస్తున్నారంటూ టీడీపీ ఇప్పటికే హైకోర్టు ను ఆశ్రయించింది.అయితే ఇంకా విచారణ పరిధికి రాలేదు.ఈ క్రమంలో సీఐడీ టీడీపీకి నోటీసులు అందజేసింది.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు మరి కొంత మందిపై ఆర్థిక నేరం ఆపాదించబడింది.ఈ కేసులో 52 రోజుల పాటు చంద్రబాబు రిమాండ్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యకారణాలతో మధ్యంతర బెయిల్‌పై బయటకు వచ్చారు.

ఈ బెయిల్ ఈ నెల 24 నాటికి ముగియనున్నది.ఈ క్రమంలో కేసుకు సంబంధించి టీడీపీకి కొన్ని నిధులు అందినట్లు సీఐడీ ఆరోపించింది. నేడు నోటీసులు ఇచ్చింది.

## రేపటి నుంచి రాష్ట్రంలో

# కులగణన ఆరంభం

## 5 గ్రామ, వార్డు సచివాలయాల్లో పైలట్ ప్రాతిపదికన మొదలు: మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

**విశాఖపట్నం,నవంబర్ 14, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన దార్శనీకతతో ఒక మహోత్తరమైన నిర్ణయానికి శ్రీకారం చుట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేపటి నుంచి సమగ్ర కులగణన కార్యక్రమం చేపట్టనుంది. దీనికి సంబంధించి ఈనెల మూడో తేదీనే కేబినెట్ సమావేశంలో మంత్రిమండలి కులగణనకు ఆమోదం తెలిపిందని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల నిరుపేదలకు సామాజిక , సాధికారతా సురక్షనుకల్పించడమే లక్ష్యంగా సమగ్రకుల గణనకార్యక్రమాన్ని చేపడుతున్నాం.

**వెనుకబాటు వర్గాల గుర్తింపునకు ఆస్కారం:** రాష్ట్రంలో దాదాపు 139 బిసి కులాల ఆకాంక్షలు నెరవేరడానికి ఈ కార్యక్రమం దోహదపడుతోంది. సమగ్ర కుల గణన ద్వారా ఈ రాష్ట్రంలో అనేక వెనుకబాటు వర్గాల్ని గుర్తించే ఆస్కారం లభిస్తోంది అనెల 15న రాష్ట్రంలో తొలుత 5 గ్రామ వార్డు సచివాలయల పరిధిలో పైలెట్ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని చేపట్టి, నిర్వహణ, విధానపరమైన అంశాలను క్రోడీకరించి రాష్ట్రమంతటా ఈ బృహత్తర కార్యక్రమాన్ని అమలుచేస్తామన్నారు. కుల గణనకు సంబంధించి వివిధ కుల సంఘాలు హాజరుకానున్నాయి.ఆయా ప్రాంతాల కులాల స్థితిగతులు, వారు క్షేత్రస్థాయిలో అనుభవిస్తున్న సామాజిక అంశాలపై కులసంఘాల ప్రతినిధుల సూచనలను స్వీకరిస్తారు.

**వెనుకబాటు కులాలకు ప్రాధాన్యత కల్పించే దిశగా:** రాష్ట్రంలో వెనుకబడిన తరగతులుఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాలతోపాటు అన్ని వర్గాల్లోని పేదలకు విద్య, సంక్షేమం, నివాసం వంటి అంశాల్లో ప్రాధాన్యత కల్పించే దిశగా గౌరవ ముఖ్యమంత్రి జగన్ కులగణన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. గత ఏప్రిల్ 11వ తేదీన మహాత్మాజ్యోతిభా పూలేజయంతి సందర్భంగా 139 బిసికులలతో పాటు ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీవర్గాలు, ఉన్నత వర్గాల్లో పేదరికంలో మగ్గుతున్న కులాలను గుర్తించి వారి సంక్షేమం, అభ్యున్నతి ప్రణాళికల రూపకల్పన చేపట్టేందుకు కులగణన బాధ్యతలను బిసిమంత్రిగా నాకు అప్పగించారని మంత్రి అన్నారు. ఈ కుల గణన ప్రక్రియ ఈనెల 15 నుండిపవిత్రమైన కార్తీక మాసంలో సమున్నత ఆశయంతో ప్రారంభిస్తున్నాము.

**నోడల్ అధికారులుగా జాయింట్‌కలెక్టర్లు:** ఈ కార్యక్రమానికి సీనియర్ ఐఎఎస్ అధికారిగా ఉన్న ప్రణాళిక శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో బిసి, సోషల్, మైనార్టీ, ఎస్టీ వెల్ఫేర్‌శాఖతోపాటు సచివాలయ వ్యవస్థ ప్రిన్సిపల్ సెక్రటరీలు ఇందులో భాగస్వాములను చేసామన్నారు. అధేవిధంగా ఇప్పటికే బీహార్ రాష్ట్రంలో జరిగిన కులగణన పరిశీలించేందుకు ప్రత్యేక అధికారుల బృందాన్ని ≫2

# ఎయుకి నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్

## వర్సిటీ చరిత్రలో తొలిసారిగా 3.74 గ్రేడింగ్



**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త:** ఆంధ్ర విశ్వవిద్యాలయం కొత్త చరిత్రను లిఖించింది. దేశంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు మార్గదర్శిగా నిలచే అత్యున్నత ఘనతను సాధించింది. ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఏఏసి) కమిటీ ఏయూకు నాక్ ఏ ప్లస్‌ప్లస్ ర్యాంక్ 3.74గ్రేడింగ్ సాధించింది. మంగళవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 98సంవత్సరాల ఏయూ చరిత్రలో సువర్ణాక్షణాలతో లిఖించే రోజుగా ఇది నిలుస్తుందన్నారు. దేశంలోని అతితక్కువ విశ్వవిద్యాలయాలకు అరుదుగా దక్కే అవకాశాన్ని ఏయూ సాధించిందన్నారు. దేశంలోనే అత్యుత్తమంగా నిలుస్తూ 3.74 స్కోర్‌ని సాధించిందన్నారు.విశ్వవిద్యాలయాల విభాగంలో దేశంలో ఇప్పటి వరకు కేవలం మూడు వర్సిటీలు మాత్రమే 3.70స్కోర్‌ను దాటాయని వీటిలో 3.74స్కోర్‌తో ఏయూఒకటన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఓవరాల్ విభాగంలో మొదటి 100స్థానాలలో నిలిచి నాక్ స్కోర్‌లో 3.74 స్కోర్ కలిగిన ఏకైక వర్సిటీగా ఉందన్నారు. ఏయూకి నాక్ గుర్తింపు రానున్న 7సంవత్సరాలకుఅమలలో ఉంటుందన్నారు. క్వాలిటేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా నాక్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఏయూలో ప్రతివిభాగాన్ని సమాచారాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి ర్యాకింగా ఇది నిలుస్తుందన్నారు.

**విదేశాలలో ఏయూ క్యాంపస్ స్థాపించే అవకాశం:** అత్యుత్తమ నాక్ ర్యాంక్ ఫలితంగా ఏయూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ హోదాకు దఖాస్తు చేసే అవకాశం సాధించిందన్నారు. అదే విధంగా ఏయూకి విదేశాలలో సైతం తమ క్యాంపస్‌ను ప్రారంబించే అవకాశం లభిస్తుందన్నారు. రీసెర్చ్ నిధులు మంజూరుకు ఈ ర్యాకింగ్ ఎంతో ఉపయుక్తంగానిలుస్తుందన్నారు.

**ఏడు అంశాలపై అధ్యయనం:** నాక్ కమిటీ ఏయూలో సందర్శించిన సమయంలో ఏడూ అంశాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తుందన్నారు. కరికలం టీచింగ్ లెర్నింగ్ రీసెర్చ్ స్టూడెంట్ సపోర్ట్ స్టూడెంట్ ప్రోగ్రామ్స్ ఇనఫ్రాస్ట్రక్చర్ గవర్నెన్స్ లీడర్‌షిప్, ఇనిస్టిట్యూషన్ బెస్ట్ ప్రాక్టీసెస్ అనే అంశాలను పరిశీలించిందన్నారు. ఏయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు బోధిస్తున్న గ్రీన్ కెమిస్ట్రీని నాక్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్లేస్‌మెంట్స్ వసతులు ఉన్నత విద్యకు మార్గనిర్ధేశం అవకాశాలు పరిశీలించి మెరుగైన మార్కులను నాక్ అందించిందన్నారు. నాడు నేడు పథకం స్ఫూర్తితో ఏయూలో చరిత్రకపురాతన భవనాలను పరిరక్షించడం సంరక్షించడంలో చేసిన కృషిని మౌలిక వసతులను పూర్తి స్థాయిలో పరిశీలించి మార్కులను అందించారన్నారు.

**ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2019 లోతొలిసారిగా ఏయూకు వచ్చిన సందర్భంలో వేదికపై చెయిర్ ప్రొఫెసర్ల కలిగిఉండటంపై దాని ప్రాముఖ్యతన వివరించారన్నారు. నాటి సిఎం మాటలను కార్యరూపంలో చూపుతూ ఏయూలో నేడు అమలు చేయడంతో ఐటిసిఎల్ ఆర్ఐఎస్ఎల్ జిఎంఆర్ వంటి ప్రముఖ సంస్థలతో పాటు రెండు విదేశి సాఫ్ట్‌వేర్ సంస్థలు సైతం చెయిర్ ప్రొఫెసర్‌లను అందించగా మొత్తం 16చెయిర్ ప్రొఫెసర్లు కలిగి ఉండటం నాక్ కమిటి ఎంతో ప్రశంసిందన్నారు.

ముఖ్యమంత్రి ఆలోచనను ఆచరణలో పెట్టడం దీనిని ప్రశంసలు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇతర విశ్వవిద్యాలయాలు దీనిని అనుసరించాలని నాక్ సభ్యులు సూచించారన్నారు.

**శతాబ్ధి ఉత్సవాలకు కొత్త శక్తి:**

త్వరలో శతాబ్ధి ఉత్సవాలను జరుపుకొనున్న ఏయూకి నాక్ ర్యాంకింగ్ కొత్త శక్తిని అందిస్తుందన్నారు ఖేలో ఇండియాలో 37.5కోట్ల నిధులతో క్రీడా వసతుల కల్పనకు నేషనల్ యూత్ కన్వెన్షన్‌కి ఏయూ అతిధ్యం ఇస్తోందన్నారు. కార్యక్రమం లో ఏయూ రెక్టార్ ఆచార్య కె సుమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్ ఐక్యూఏసి సమన్వయకర్త ఆచార్య డి లలిత, భాస్కరి, ఓఎస్‌డి ఆచార్య వి కృష్ణ మోహన్ ప్రిన్సిపాల్స్, డీన్‌లు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా నేటి నుంచి ఛాట్ పండుగ ప్రత్యేక రైళ్లు

**గుతకల్లు రైల్వే, నవంబర్ 14 ప్రభాతవార్త :** బీహార్, తూర్పు ఉత్తర ప్రదేశ్‌లలో భక్తి శ్రద్దలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే చాట్ పూజా పండు గను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో నివసిస్తున్న యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఈ నెల 15న బుధవారం నుంచి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బీహార్, తూర్పు ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల్లో ఈ నెల 17న శుక్రవారం నుంచి 20 సోమవారం వరకు నాలుగురోజులపాటు భక్తి శ్రద్దలతో జరుపుకునే ఈ పండుగ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో అధికంగా ఉండే బీహారీలు, తూర్పు ఉత్తర ప్రదేశ్ వాసుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలుగురాష్ట్రాల మీదుగా తిరిగే పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులవివరాలు

**బెంగుళూరు-బరౌనీ-బెంగుళూరు ప్రత్యేక రైళ్లు :** బెంగుళూరు నుంచి బరౌనీ వెళ్లే నెంబర్ 06227 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15 బుధవారం సాయంత్రం 4:35 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి, ఈ నెల 17న శుక్రవారం మధ్యాహ్నం 12:45 గంటలకు బరౌనీ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరౌనీ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06228 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21న మంగళవారం మధ్యాహ్నం 1:00 గంటలకు బరౌనీ నుంచి బయల్దేరి, ఈ నెల 23న గురువారం సాయంత్రం 5:15 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో కృష్ణరాజపురం, వైట్‌ఫీల్డ్, జోలార్‌పేట, కాట్పాడి, పెరంబూరు, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, వరంగల్లు, బల్హార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, జాబల్‌పూర్, కత్నీ, మాణిక్‌పూర్, మొగల్ సరాయి, బక్సర్, అరా, పాటలీపుత్ర హాజీ పూర్ అ రా రైల్వే స్టేషన్‌లలో నిలుస్తాయి.



మంగళవారం మీడియా సమావేశంలో జగనన్న విద్యాకానుక కిట్‌లనుచూపుతున్న నాదెండ్ల మనోహర్

## 'జగనన్న విద్యాకానుక'లో

# రూ.120 కోట్ల అవినీతి

## ఢిల్లీలో తీగలాగితే ఎపిలో డొంక కదులుతోంది..

## బడిపిల్లలకు నాణ్యతలేని బూట్లు, బ్యాగులు ఇచ్చి మోసం: జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్సీ పాలనలో జరుగుతున్న అవినీతి అంతా ఇంతా కాదని, పైకి అంతా పారదర్శకం అంటూ ప్రచారం చేసుకుని, లోలోపల మాత్రం వేలకోట్లను వైఎస్సార్సీ నేతలు జేబులో వేసుకుంటున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఏశాఖలో చూసినా వేల కోట్ల ప్రజాధనాన్ని పోటీపడి మరీ వైఎస్సార్సీ నేతలు ఎలా కాజేస్తున్నారో జనసేన లెక్కలు, ఆధారాలతో సహాయ బయటపెడుతుందన్నారు. ముందుగా చెప్పినట్టుగా నవంబర్ 14 నుంచి ప్రతిరోజు ప్రభుత్వంలో జరిగిన అవినీతి పాపాలను మీడియా సమక్షంలో ప్రజల ముందు బయటపెడతామని చెప్పామని అందులో భాగంగా తొలిరోజైన మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 'జగనన్న విద్యాకానుక' పేరుతో జరిగిన భారీ అవినీతిని, దోపిడీని బయటపెడుతున్నామని మనోహర్ వెల్లడించారు. మంగళవారం ఇక్కడి జనసేన కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి పేద పిల్లలకు జగనన్న విద్యాకానుక పేరుతో ప్రతి యేడాది ≫2


## ప్రజాసంక్షేమంపై

# సర్కార్‌కు ఏదీ శ్రద్ధ?

## కేంద్రం విడుదల చేసిన నిధులు దారిమళ్లింపు

## రాష్ట్రం కోల్పోయిన నిధులకు జగన్ బాధ్యత వహించాలి

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ధ్వజం



**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి, అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను అవినీతి, దుబారా కార్యక్రమాలకు దారిమళ్లించి జగన్ ప్రభుత్వం తీరని ద్రోహంచేస్తోందని తెదేపా పొలిట్ బ్యూరోసభ్యుడు యనమల రామకృష్ణుడు ఆరోపించారు. 94కు పైగా కేంద్ర పథకాలకు జగన్‌ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవటంతో నాలుగేళ్లలో వేలకోట్ల రూపాయలను రాష్ట్రం కోల్పోవాల్సి వచ్చిం దన్నారు. బడుగు,బలహీన వర్గాలు అభివృద్ధికి దూరమయ్యాయని పేర్కొన్నారు. వ్యవసాయం నుంచి ఆరోగ్య శాఖ వరకు, పరిశ్రమల నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకు ఇలా ప్రతి రంగానికి కే ంరదప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులన్నింటినీ దారిమళ్లించటమే ఎజెండాగా జగన్‌రెడ్డి కుటిల పాలన కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగున్నరేళ్లలో 71,449 కోట్ల నిధులు కేంద్రం నుంచి వచ్చిన నిమిషాల వ్యవధిలోనే దారిమళ్లించి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని న్నారు. ఎడాపెడా ప్రజలపై భారాలు వేయటం, ఆస్తులు అమ్మేయటం, అధిక వడ్డీలకు అప్పులు తేవటం తప్ప, అభివృద్ధి, సంక్షేమం అనే ఊసే లేకుండా జగన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

**వ్యక్తిగత ప్రచారం కోసం రాష్ట్రానికి ద్రోహం:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో విద్య, వైద్య రంగాలు, పింఛన్లు, వ్యవసాయానికి సంబంధించి అనేక పథకాలు అమలవుతున్న విషయానిన కప్పిపుచ్చేందుకు జగన్ ప్రభుత్వం చేసిన కుట్రలకు రాష్ట్ర ప్రజలు బలవుతున్నారని అన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం ముందు జగన్, వైఎస్సార్ పేర్లు చేర్చటాని కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా అభ్యంతరం తెలియజేసినా తీరు మార్చుకోకపోవటంతో రూ.6వేల కోట్ల నిధులను నిలిపివేశారన్నారు.. ఇందుకు జగన్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యక్తిగత ప్రచారానికి ప్రజాధనాన్ని జగన్‌రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని దుయ్యబట్టారు.75 పథకాలకు జగన్, వైఎస్‌ల పేర్లు పెట్టుకోవటం రాచరిక పోకడలకు నిదర్శనం కాదా?అని ప్రశ్నించారు. మూలధన వ్యయం కోసం రావాల్సిన రూ.4వేల కోట్లు నిలిచిపోవటానికి జగన్‌రెడ్డే బాధ్యుడన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3,084 కోట్ల నిధులను దారిమళ్లించారని యనమల పేర్కొన్నారు.. ఏడాదికి 5లక్షల ఇళ్లు నిర్మిస్తామన్న హామీని జగన్ ప్రభుత్వం అమలు చేయకుండా కేంద్రం ఇళ్ల నిర్మాణం కోసం ఇస్తున్న నిధులను కూడ దారిమళ్లించి పేదలకు నిలువనీడ లేకుండా చేస్తున్నారని అన్నారు. కరవు సాయం కోసం కేంద్రం నుంచి వచ్చిన రూ.900 కోట్ల నిధులను కూడా రైతులకు ఇవ్వని విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. 14,15 ఆర్థిక సంఘ పంచాయతీల అభివృద్ధికి కేటాయించిన నిధులను సర్పంచ్‌ల డిజిటల్ కీలను అక్రమంగా వాడి రూ.8,660 కోట్ల నిధులను మాయం చేశారన్నారు. పంచాయతీల ఖాతాల్లోని నిధులను దారిమళ్లించటం రాజ్యాంగ విర్ధుమన్న విషయం వైకాపా పెద్దలకు తెలియదా? అని నిలదీశారు. ప్రభుత్వ చర్యతో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని, పారిశుద్ధ్యం, మంచినీరు వంటి పథకాలకు కూడ బిల్లులు చెల్లించలేని దుస్థితికి దిగజార్చారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తులు నిర్మిస్తూ ప్రజలకు స్థానికంగా ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద ఇస్తున్న నిధులనుకూడ దారిమళ్లించి గ్రామీణ ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని అన్నారు. నాలుగున్నరేళ్లలో రూ.7,879 కోట్ల నిధులను దారిమళ్లించి లక్షలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాకలు వలసపోయేలా చేశారని' యనమల' ఆరోపించారు.

## శ్రీలంకలో భారీ భూకంపం: భయంతో పరుగులు పెట్టిన జనం

**కొలంబో, నవంబరు 14:** శ్రీలంక రాజధాని కొలంబోను భూకంపం వణికించింది. భూకంప తీవ్రతరిక్టరు స్కేలుపై 6.2గా నమోదైంది. మంగళవారం ఒక్కసారిగా భూమి కంపించండంతో స్థానికులంతా భయంతో ఇళ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. భూ ప్రకంపనల తీవ్రతకు కొన్ని చోట్ల గోడలకు పగుళ్ల ఏర్పడినట్లు అక్కడి మీడియా పేర్కొంది. కొలంబోకి ఆగ్నేయ దిశగా 1320 కిలోమీటర్ల దూరంఒల 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. అయితే ఆస్తి, ప్రాణనష్టం గురించి వివరాలేమీ బయటికి రాలేదు. అయితే తాజా భూకంపం వల్ల శ్రీలంకకు పెద్దగా నష్టం లేదని అమెరికా జియోలాజికల్ సర్వే అండ్ మైన్స్ బ్యూరో పేర్కొంది. మరోవైపు భారత్‌లోని లద్దాఖ్‌లోనూ భూమి స్వల్పంగా కంపించింది. భూకంప తీవ్రత 4.4గా నమోదైంది. మధ్యాహ్నం 1.08 గంటల ప్రాంతంలో కొన్ని సెకన్లపాటు భూమి కంపించినట్లు స్థానికులు చెబుతున్నారు.

కార్గిల్‌కు వాయవ్య దిశలో 314 కిలోమీటర్ల దూరం, 20 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. సోమవారం సాయంత్రం తజకిస్తాన్‌లోనూ భూమి కంపించిన సంగతి తెలిసిందే. సాయంత్రం 5.46గంటల సమయంలో 4.9తీవ్రతతో భూమి కంపించింది.



మంగళవారం బాలలదినోత్సవం సందర్భంగా రాష్ట్రపతిభవన్‌లో పిల్లలతో ముచ్చటిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# రేపటి నుంచి రాష్ట్రంలో కులగణన ఆరంభం

≫పంపి అక్కడ పరిస్థితులపై సేకరించిన ఒక నివేదికను పరిగణలోకి తీసుకున్నామన్నారు. రేపటి నుంచి జాయింట్‌కలెక్టర్లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారు ఈనెల 15,16 తేదీల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కులాలకు చెందిన పెద్దలు, మేధావులు, కుల సంఘాల ప్రతినిధులు, సంఘాల నేతలు, ప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. వీటిని కులగణన కార్యక్రమంలో పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ఐదు చోట్ల ప్రాంతీయ సదస్సులు:** కుల గణన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు చోట్ల ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నామని. ఈనెల 17వతేదీన రాజమహేంద్రవరం, కర్నూలులో 20వ తేదీన విశాఖపట్నం, విజయవాడలో, 24వ తేదీన తిరుపతిలో ఈ సదస్సులు జరుగుతాయన్నారు.

**సామాజిక న్యాయానికి చిరునామాగా ఏపి:** రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే అమలుచేస్తున్న నవరత్నాల ప్రాధాన్యత కార్యక్రమాలతో పేదలకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి భాండవ్యుడిగా నిలిచారన్నారు. ప్రస్తుతం చేపట్టిన కులగణన సమాచారంతో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతోపాటు ఉన్నత వర్గాల్లోని పేదరికం అనుభవిస్తున్న కులాలకు కూడా సంక్షేమ ఫలాలను అందించేందుకు వీలుకానుందని. అన్ని కులాల సమతా స్థాయిని సాధించి, సామాజిక న్యాయానికి ఆంధ్రప్రదేశ్ చిరునామాగా నిలువబోతోంది. బిసి సంక్షేమ మంత్రిగా నేను, గౌరవ ముఖ్యమంత్రి జగన్ ఆశయసాధనలో ఆయన వెంట నడుస్తూ ఇలాంటి మహత్తరమైన చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనడం తన అదృష్ట మన్నారు. సమగ్ర కులగణన కార్యక్రమంలో అన్ని కులాల, వర్గాల ప్రజలు చైతన్యవంతంగా పాల్గొని ఆదర్శసమసమాజ సాధనలో భాగస్వాములు కావాలని మనవి చేసుకుంటున్నానని మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు.

## వ్యవసాయ వృద్ధిరేటులో దేశంలోనే ఆరవ స్థానంలో ఏపి : ఎంపీ విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం -6.5శాతం ప్రతికూల వ్యవసాయాభివృద్ధి రేటు నమోదు చేస్తే జగన్ మోహన్ రెడ్డి పాలనలో 8.2 శాతం పెరుగుదల నమోదు చేసిందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి చెప్పారు. ఈ మేరకు మంగళవారం సోషల్ మీడియా వేదికగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. చంద్రబాబు హయాంలో 2018-19 సంవత్సరంలో వ్యవసాయ వృద్ధిరేటులో దేశంలో 27వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2021-22 లో సీఎం జగన్ పాలనలో ఏకంగా ఆరవ స్థానానికి ఎగబాకిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలన్న ప్రశ్నకు ఇదే సమాధానమన్నారు. కారంచేడులో 145వ పోలింగ్ బూత్ లో బీజేపీకి పడిన ఆరు ఓట్లలో ఆపార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఓటు ఉండా అన్న అనుమానం వ్యక్తమవుతోందన్నారు. ఆమె పార్టీకే చెందని అభ్యర్థికి ఓటు వేయలేదేమోనని అనిపిస్తోందన్నారు. బావ పక్షాన పక్షపాతికావడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆమెకు కంటగింపు అయిపోయిందన్నారు. బీజేపీ లాంటి సిద్ధాంతం ఉన్న పార్టీలో సిద్ధాంతాలు గాలికొదిలేసి ఆమె ఎన్ని రోజులు ఉంటారని ప్రశ్నించారు. గట్టిగా మాట్లాడితే తన ఓటు అక్కడ లేదని, వైజాగ్‌లోనే ,రాజంపేటలోనో ఉండిపోయిందని అబద్దాలు చెప్పి తప్పించుకోగల నేర్పరి పురందేశ్వరి అని అన్నారు. బాలలే దేశానికి భవిష్యత్తు అని విజయసాయి రెడ్డి అన్నారు. విద్యార్థులు నమోదు శాతం పెంచారన్నారు. బలమైన ఆహారం అందిస్తున్నారని, లెర్నింగ్ మెథడ్స్ బలోపేతం చేయడంతోపాటు అనేక చర్యలు చేపట్టారని ఆయన తెలిపారు.

# బాలల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

≫న్నారు.వీటిలో గతంలో అందించిన ఫస్ట్ కిట్స్‌లో కంటే అధి కంగా మందులుంటాయి. కొద్దిపాటి జలుబు, చిన్నపాటి అనా రోగ్యాలు గమనిస్తే కిట్‌ల్లో మందులు అందిస్తారు.ఈ కిట్‌ల్లో పారా సిటమాల్ సిరప్,ఐరన్ ట్యాబెట్లు,అయోడిన్,సిల్వర్ సల్ఫాడైజీన్, క్లోరో ఫినరామిన్,మాలియాట్, ఫురాజోలిడిన్, హ్యాండ్ శానిటైజరు, రోలర్ బ్యాండేజీ, నియోమైసిన్ అమింట్మెంట్, కాటన్, సిప్రో ఫ్లాక్సిన్ చుక్కల మందు,బెంజయిల్ బెంజోయేట్‌తో పాటు ఇతర సిరప్‌లు కొన్ని ఉంటాయి. వీటన్నింటిని ఎఎన్ ఎంలు,ఆశావర్కరుల పర్యవేక్షణలో పిల్లల ఆరోగ్యస్థితిని బట్టి అందిస్తారు. అత్యంత ఖరీదైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తోందన్నారు. ఏ కార్పొరేట్ పాఠశాలల్లోను లేని సదుపాయాలు ప్రభుత్వ స్కూళ్లలోకి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రతి పాఠశాలల్లో అన్ని తరగతుల్లో డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన కోసం టీవీలు ఏర్పాటు చేస్తామ న్నారు.దశల వారిగా అన్ని పాఠశాలల తరగతి గదుల్లో డిజిటల్ స్క్రీన్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. నాడు,నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్ళలో నిర్వహణ వచ్చే ఏడాది విద్యాకానుక ఏప్రిల్ నాటికి అందించాలన్నారు.8వ తరగతి విద్యార్ధులకు ట్యాబులు అందిస్తామన్నారు.విద్యార్ధులకు ట్యాబులను వెంటనే ప్రొక్యూర్ చేసేలా చర్యలు తీసుకోవా లన్నారు.పాఠశాలల నిర్వహణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఇవి సత్ఫలితాలు సాధించే దిశలో ఉపాధ్యాయులను సేవలను అందిపుచ్చుకోవాలన్నారు. మన ప్రభుత్వ పాఠశాలల్లో గమనిస్తే ఉపాధ్యాయుల్లో ఉన్నత విద్యావంతులున్నారన్నారు. వారి సేవలను సరిగ్గా వినియోగించుకుంటే నాణ్యమై విద్యను సాధించగలమన్నారు.నూతన విద్యా విధానానికి అనుగుణంగా పాఠశాలల మ్యాపింగ్ పూర్తి కావాలన్నారు.ఎస్‌ఈఆర్‌టీ నిబంధనలకు అనుగుణంగా ప్రధానో పాధ్యాయులు తరచు సమావేశాలు నిర్వహించకుండా నెలకు ఒక్కటి మాత్రమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విద్యార్ధుల సంఖ్యను అనుసరించి ఉపాధ్యాయ నిష్పత్తిఉండాలన్నారు.పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయుల బోధన ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూతన విద్యా విధానం అమలులోకి రావాలన్నారు.నాడు,నేడు కార్యక్రమం ద్వారా ఇంత డబ్బు ఖర్చు పెట్టిన తరువాత నిర్వాహణ బాగుండాలన్నారు.అలా లేకుంటే మళ్ళీ పరిస్థితి మొదటికి వస్తోందన్నారు.

పాఠశాలల నిర్వాహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విదా ్యక మిటీలు శ్రద్ధ చూపించాలన్నారు.పాఠశాలల నిర్వాహణ కీలక బాధ్యత కావాలన్నారు. పాఠశాలల్లో ఎటువంటి మరమ్మత్తులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించుకోవడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు.దీనిపై ఎస్‌ఓపీలను తయారు చేసుకోవాలన్నారు.నూతన విద్యావిధానం అమలుపై అన్ని రకాలుగా సిద్ధం కావాలని,ఆ దిశగా అడుగులు ముందుకేయాలన్నారు,పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు,కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు,ముందుగా 1000 స్కూల్స్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కుడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు.ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య,ప్రాథమిక విదా ్యస్థాయి నుంచే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్య ప్రణాళికను రూపొందించి విద్యను అందించేందుకు కార్యచరణను చేపట్టిందన్నారు. వైఎస్సా ఆర్ ప్రీప్రైమరీ(పూర్వప్రాథమిక). ప్రైమరీ(ప్రాథమిక) స్కూల్స్ ద్వారా చిన్నతనం నుంచే విద్యార్ధుల్లో తెలుగుతో పాటుగా ఆంగ్ల పరిజ్ఞానం వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సీఎం జగన్ అన్నారు. ఫీపీ-1,పీపీ-2, ప్రిపరేటరీ,1వ తరగతి,2వ తరగతి ఫౌండేషన్ స్కూళ్ళు, స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో,దీనికి అనుకుని ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని విలీనం చేస్తున్నారు.ఆ విధంగా ఫౌండేషన్ స్కూళ్ళను ప్రారంభిస్తు న్నామన్నారు.నూతన విద్యావిధానం వల్ల ఉపాధ్యాయులకు, పిల్లలకు మేలు కలుగుతుందనే విషయాన్ని గుర్తించాలని ఆయా సందర్భాల్లో సీఎం జగన్ అధికారులతో ప్రస్తావించడంతో పాటుగా ఎప్పటికప్పుడు అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్‌ను నివేదికల రూపంలో తీసుకుంటున్నారు. గ్రంథాలయాలను డిజిటలైజెషన్ చేయడంతో పాటు ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. బాలలు సంక్షేమం కోసం భారత తొలి ప్రధాని తన జన్మదినాన్ని చిల్డ్రన్స్‌డేగా నిర్వహించాలని నిర్ణయించారన్నారు. ఆయన జయంతి సందర్భంగాను సీఎం జగన్ నివాళిని అర్పించారు.



పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా
మంగళవారం న్యూఢిల్లీలోని శాంతివనం వద్ద నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ, ఖర్గే

# రూ.120 కోట్ల అవినీతి

≫పాఠశాలల ఆరంభ సమయంలో బూట్లు, యూనిఫామ్, బ్యాగ్ వంటి వస్తువలుతో కూడిన ఓ కిట్‌ను ఇస్తున్నామని ఓస్కీమ్‌ను మొదలు పెట్టారన్నారు. దీని వల్ల పిల్లలు క్రమం తప్పకుండా స్కూలుకువస్తారని,ప్రైవేటుస్కూళ్లకుధీటుగా 'విద్యాకానుక' వస్తువులు ఉపయోగపడతాయని చెప్పారని పేర్కొన్నారు.తీరా ఆపథకంలో ప్రాథమిక అంచనామేరకు రూ.120కోట్ల స్కామ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు.

**యూపీ, ఢిల్లీలో ఇడీ దాడులతో..** తాజాగా ఈడీ కేసు నమోదుచేసిందని, ఈ పథకానికి సంబంధించి బూట్లు, బ్యాగులు సరఫరా చేస్తున్న 5 కంపెనీలపై ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీతో సహా ఇతరచోట్ల దాడులు జరిపినట్టు తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.120 కోట్ల మేర అవకతవకలు గుర్తించారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి, ఈడీ దర్యాప్తు చేస్తోందని నాదెండ్ల వివరించారు. ఢిల్లీలో తీగ లాగితే ఎపిలో దాని డొంక కదులుతోందని వ్యాఖ్యానించారు.. ఉత్తరాంధ్ర నుంచి తాడేపల్లి వరకు ఆడొంకలో ఉన్నవారి జాబితా ఇడీ వద్ద ఉందన్నారు. పిల్లలకు నాసిరకం బూట్లు, చిరిగిపోయిన బ్యాగులు సరఫరా చేయటమే కాకుండా, కమీషన్ల కక్కుర్తితో నాసిరకం సామగ్రిని పేద విద్యార్థులకు అందించారని నాదెండ్ల పేర్కొన్నారు. పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా మారుస్తామని చెబుతున్న జగన్ మామయ్య పేదల విద్యార్థుల ముసుగులో వందలాది కోట్లు ఎలా కొల్లగొడుతున్నారో బయట పడిందన్నారు. ఎడమకాలికి మూడో నెంబర్, కుడికాలుకి అయిదో నెంబర్ బూట్లు ఇచ్చారని, ఇదీ జగన్ చిత్తశుద్ధి అని నాదెండ్ల ఎద్దేవా చేశారు.

**5కంపెనీలు.. రూ.2,400 కోట్లు:** వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి అమలు చేసిన 'జగనన్న విద్యా కానుక' టెండర్లలో 5 కంపెనీలు మాత్రమే ఎపుడూ పాల్గొనేవని, ఈ 5 కంపెనీలు ఢిల్లీ, ఉత్తం ప్రదేశ్‌కు చెందిన కంపెనీలుగా చెప్పారు. మొత్తం 4ఏళ్ల పాలనలో రూ.2400 కోట్ల టెండర్లును ఈ 5 కంపెనీలు సిండికేట్‌గా మారి కొట్టేశాయన్నారు. ఇంకెవరు టెండరు ప్రక్రియలోకి రాకుండా వీరు చూసుకునేవారని అన్నారు. దీనికి ప్రభుత్వం వత్తాసు పలికిందన్నారు. ఇపుడు ఈ కంపెనీలపైనే ఈడీ దాడులు చేసిందన్నారు. రూ.120 కోట్లు దారి మళ్లినట్టు గుర్తించిందని నాదెండ్ల తెలిపారు. మొత్తం రూ.2400 కోట్లను వస్తువుల కొనుగోళ్ల కోసం ఖర్చుచేశారని, రాష్ట్రవ్యాప్తంగా 42 లక్షల మంది విద్యార్థుల కోసం కొనుగోళ్ల ఆర్డరు ఇచ్చారన్నారు. వాస్తవంగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నది 35 లక్షల మంది విద్యార్థులే అని, మరి మిగిలిన ఆర్డర్లు ఎవరి కోసం పెట్టినట్టు అనేది ప్రశ్నార్థకంగా ఉందన్నారు.క్వాలిటీకంట్రోల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యలో క్వాలిటీవాల్ అని ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నారని, అసలు ఏంటి క్వాలిటీ వాల్ అని ఆరాతీస్తే.. కొత్తగా తీసుకొచ్చిన 'విద్యా కానుక' వస్తువలును ఓగోడపై ఉంచి నాణ్యతచూపిస్తారట అని దీనివల్ల అన్నీ వస్తువులు బాగున్నాయని అని విద్యార్థులుఅనుకోవాలన్నారు.గోడపైన ఉన్నసామగ్రినిచూపించి విద్యార్థులను మోసం చేశారని అన్నారు.

**ఆధారాలతో సహా మాట్లాడుతున్నాం:సిఎం స్పందించాలి:** మేం ప్రభుత్వం మీద బురద జల్లేందుకో, విమర్శలకోసమో మాట్లాడటం లేదని, వైకాపా ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అవినీతి తతంగాన్ని లెక్కలతో, ఆధారాలతో బయటపెడుతున్నామని నాదెండ్ల పేర్కొన్నారు.దాదాపు అన్నిశాఖల్లోనూ ఆకాశమంత అవినీతి దాగుందని, పాల వెల్లువ, ఐబీ విధానం, టోఫెల్ మీద మేం మాట్లాడిన ప్రతిమాటకు కట్టుబడిఉన్నామని మనోహర్ స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి జరుగుతున్న అవినీతి భాగోతాన్ని బయటపెడతామని సవాల్ కూడా చేశామని నాదెండ్ల మనోహర్ అన్నారు.

పారదర్శకతలో వైకాపా ప్రభుత్వం ముందు ఉందనిచెప్పుకునే సిఎం దీనిపై స్పందించి, విచారణకు ఆదేశించాలని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. పేదల పిల్లలకు మామయ్య పేరుతో కళ్లకు గంతలు కట్టి చేస్తున్న అవినీతి తతంగాలను ప్రజలకు వివరించాలన్నదే మా ఉద్దేశ్యమన్నారు. కచ్చితంగా జనసేన కార్యాలయం సాక్షిగా రోజుకో అవినీతి బండారం బయటపెడతామన్నారు. సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర ఇశ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి గుంటూరు,కృష్ణా జిల్లాల పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి రామకృష్ణ, విజయవాడ, గుంటూరు నగరాల పార్టీ అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, నేరెళ్ల సురేష్, పార్టీ నేతులు చిల్లపల్లి శ్రీనివాసరావు, డి.వరప్రసాద్, అక్కల రామ్మోహనరావు, అమ్మిశెట్టి వాసు, వడ్రాణం మార్కండేయబాబు, బేతపూడి విజయ్ శేఖర్ తదితరులున్నారు.

## బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం రెండు రోజుల పాటు వానలు

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాగాల రెండు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి.ఈ వర్షాలు యకోస్తాంధ్ర,రాయలసీమ ప్రాంతాల్లో కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళవారం రాష్ట్రంలో అక్కడక్కడ చిన్నపాటి వానలు కురిసాయి.బంగాళా ఖాతంలో దక్షిణ అండమాన్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం అధికారులు ఈ విషయాన్ని ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.ఈ ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆగ్నేయ బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.ఇది పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఈ నెల 16 నాటికి వాయుగుండంగా బలపడనుందని తెలిపారు.నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందన్నారు.దీని వల్ల నేడు, రేపు దక్షిణ,కోస్తా,రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు,.పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు.ఈ రోజు సాయంత్రానికకి శ్రీపొట్టి శ్రీరాములు,నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.నేడు రాష్ట్రంలో అక్కడక్కడ మధ్యాహ్న సమయంలో ఆకాశ మేఘావృతంగా మారి,జల్లు వానలు కురిసాయి.

## 'ఆరోగ్యశ్రీ' బకాయిలు వెంటనే విడుదల చేయండి: లోకేష్ విజ్ఞప్తి

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** 'ఆరోగ్యశ్రీ' నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు గత 6 నెలలుగా జగన్ సర్కారు రూ.1000 కోట్ల బకాయిలు పెట్టినందున ఈనెల 27వ తేదీ నుంచి వైద్యసేవలు నిలిపివేస్తామని ఎపి స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేసన్ ప్రభుత్వానికి లేఖ రాయటం రాష్ట్రంలో నెలకొన్న దుస్థితికి అద్దంపడుతోందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొనానరు.. కరోనా విపత్తు సమయంలో సాక్షాస్తూ సిఎం సొంత జిల్లా కడపలో ఆరోగ్యశ్రీ కింద వైద్యసేవలు అందించబడవని బోర్డులు పెట్టినపుడే జగన్‌రెడ్డి పనితనం ఏంటో రాష్ట్రప్రజలకు అర్థమైందన్నారు. చేతగాని పాలనతో ఖజానాను దివాళా తీయించిన సిఎం ముఖం చూసి కాంట్రాక్టర్లు పారారుకావటం చూశామన్నారు.. స్కూలు పిల్లలకు ఇంటర్నల్ ఎగ్జామ్స నిర్వహించటానికి పేపర్లకు దిక్కులేక వాట్సాప్‌లో ప్రశ్నాపత్రాలను పంపించిన విచిత్రమైన పరిస్థితిని కూడా చూశామన్నారు. నాలుగున్నరేళ్లుగా అస్తవ్యస్థమైన ఆర్థిక విధానాలతో ట్రిపుల్ ఎప్లస్‌గా ఉన్న రాష్ట్ర పరపతిని ట్రిపుల్ బిప్లస్‌కు దిగజార్చారని పేర్కొన్నారు. ఇపుడు ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు కేటాయిం చకుండా లక్షలాది నిరుపేదల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని లోకేష్ విమర్శించారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేసి పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు కొన సాగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నానని లోకేష్ ప్రకటన చేశారు.

## రైతుల ఖాతాల్లో నేటి నుంచి 'పిఎం కిసాన్' డబ్బు జార్ఖండ్‌లో విడుదల చేయనున్న ప్రధాని మోడీ

**హైదరాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త:** రైతులకు పెట్టుబడి సహాయం కోసం అందిస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం కిసాన్ ) పథకం డబ్బులు బుధవారం నుంచి రైతుల ఖాతాల్లో జమకానున్నాయి. 15 వ విడత కింద అర్హులైన దాదాపు 8 కోట్ల మంది రైతులకు రూ. 2 వేలు కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది. ఝార్ఖండ్‌లోని ఖుంటిలో జరిగే బుధవారం ఉదయం 11.30 గంటలకు జరిగే ఒక కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నిధులు విడుదల చేస్తారు.

## పెన్షన్ విధాన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే

### ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్,జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం స్పష్టీకరణ

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబంలో బహుళ పెన్షన్ల చెల్లింపు విషయంలో ఏపీ ప్రభుత్వ నిబంధనలను సవాల్ చేస్తూ దాఖలై ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పీఎల్‌సీ)ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం ఈ అంశానికి సంబంధించి తీర్పును వెలువరించింది. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ పేరిట వృద్ధులకు సామాజిక పెన్షన్‌నుఅందజేస్తోంది.ఇందుకు సంబంధించి 2019 డిసెంబర్‌లో జీవో 174 జారీ చేసింది. కుటుంబంలో బహుళ పెన్షన్ల చెల్లింపు విషయంలో కొన్నినిబంధనలను తీసుకుని వచ్చింది.ఈ విధానాలను సవాల్ చేస్తూ తాండవ యోగేష్ 2022లో హైకోర్టులో సవాల్ చేసారు.హైకోర్టు ఆదేశాలను అనుసరించి పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి,సెర్ప్ సీఈవో.గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శిలను కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది,.ఈ పిటిషన్‌పై విచారించిన ధర్మాసనం పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్ల వ్యవహారం పూర్తిగా ప్రభుత్వ ఆర్థికపరమని విధాన నిర్ణయం వ్యాఖ్యానించింది. పిటిషన్‌ను కొట్టివేసింది.

### వారం - వర్జ్యం

తేది : 15-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీక మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
విదియ మ.1.47, జ్యేష్ఠ రా.3.00
వ.ఉ.8.54-10.29
దు.ఉ.11.29-12.14
శుభసమయం ఉ.6.00-6.40,
స్వాతి కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

### వార్తాఫలం

**మేషం :** ప్రశాంతమైన మనస్సుతో ఆలోచించి విషయాలను అవగతం చేసుకోవడం మంచిది.

**వృషభం :** మంచి ఆశయంతో నూతన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**మిథునం :** అగ్రిమెంట్స్ వాయిదా పడతాయి. నూతన బాధ్యతలను స్వీకరించవలసి వస్తుంది.

**కర్కాటకం :** వృత్తి, ఉద్యోగాల పరంగా బాధ్యతలను సక్రమంగా నిర్వహించగలుగుతారు.

**సింహం :** న్యాయ వ్యవహారాలు, కోర్టు తీర్పులు అనుకూలంగా ఉంటాయి. రుణాలు తీరుస్తారు.

**కన్య :** మీ ఆలోచనలు మెరుగ్గా, చురుగ్గా ఉంటాయి. అవకాశ వాదులతోటి జాగ్రత్తగా మెలగండి.

**తుల :** వ్యక్తిగత విషయాలలో గోప్యతను పాటించి లాభపడగలుగుతారు. ధనలాభం.

**వృశ్చికం :** కొన్ని వాయిదాలతో ముఖ్యమైన కార్యక్రమాలకు తేదీలను ఖరారు చేసుకుంటారు.

**ధనుస్సు :** వ్యాపార పరంగా మీ వ్యూహాలు, అంచనాలు ఊహలకు అనుగుణంగా ఉంటాయి.

**మకరం :** పనిభారం అధికంగా ఉంటుంది. మీ వైఖరికి భిన్నంగా వ్యవహరిస్తారు. వాహనయోగం.

**కుంభం :** యోగాపైన ఆసక్తిని కనబరుస్తారు. మీ మేధస్సు పలువురి ప్రశంసలను అందుకుంటుంది.

**మీనం :** ఇష్టంలేని వారికి దూరంగా ఉంటారే తప్ప వివాదాలకు పోరు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:14/11/23

| DAY - SINGAM SERIES Dr No:213 | DAY - KUIL SERIES Dr No:213 |
|---|---|
| 1st Prize Rs.100000/- 269249 | 1st Prize Rs.100000/- 925781 |
| 2nd Prize Rs.7000/- 41113 | 2nd Prize Rs.7000/- 13025 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00985 09695 09811 36266 43007 | 18524 21088 32326 42668 62779 |
| 52139 68181 79539 82696 98599 | 66650 69796 78426 96943 98550 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2086 2904 3106 4516 4832 6038 6421 | 0918 4174 4708 4743 6931 7103 8616 |
| 7386 7455 8182 | 8810 9077 9807 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1482 3175 3249 3655 4267 4573 5531 | 0754 0997 1825 3982 6718 7911 8042 |
| 6972 6981 8065 | 8112 8442 8468 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0137 1266 2895 5111 6533 7945 8969 | 0188 1833 3293 4335 5970 7344 9055 |
| 0297 1584 2928 5264 6926 7964 9073 | 0192 1910 3349 4344 6003 7383 9191 |
| 0358 1661 3220 5412 7011 8032 9115 | 0268 2032 3550 4567 6091 7456 9237 |
| 0369 1852 3240 5416 7098 8154 9214 | 0356 2046 3576 4575 6225 7512 9370 |
| 0402 1894 3312 5498 7162 8212 9343 | 0516 2267 3601 4623 6268 7679 9471 |
| 0455 1969 3410 5523 7166 8247 9408 | 0528 2286 3636 4897 6390 7899 9536 |
| 0475 2093 3443 5642 7267 8266 9595 | 0573 2382 3862 4939 6412 7980 9656 |
| 0555 2120 3449 5686 7271 8313 9720 | 0591 2447 3949 4963 6567 8130 9775 |
| 0725 2196 3803 5882 7286 8348 9963 | 0719 2543 4035 5041 6703 8559 9795 |
| 0756 2229 4076 5916 7310 8359 9995 | 0776 2669 4048 5559 6756 8671 9924 |
| 0775 2230 4406 6077 7364 8421 | 0939 2689 4070 5714 6796 8780 |
| 0778 2363 4449 6153 7436 8566 | 1154 2695 4072 5746 6904 8803 |
| 0807 2468 4463 6219 7530 8669 | 1182 2702 4086 5756 7113 8848 |
| 0950 2482 4663 6357 7536 8828 | 1642 2769 4220 5796 7257 8899 |
| 1132 2776 4712 6414 7543 8919 | 1761 3019 4295 5879 7339 9004 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:14/11/23

| DAY - ROSA SERIES Dr No:213 | DAY - DEAR SERIES Dr No:213 |
|---|---|
| 1st Prize Rs.100000/- 195137 | 1st Prize Rs.100000/- 386792 |
| 2nd Prize Rs.7000/- 61315 | 2nd Prize Rs.7000/- 51061 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02137 06787 10002 11896 26887 | 18731 19862 27903 33520 38628 |
| 46358 84905 94126 99372 99877 | 47979 55955 88140 91005 95965 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0418 0957 1670 4499 6678 6949 7108 | 0233 1438 2572 3870 5857 5973 6684 |
| 7629 8424 9900 | 8250 8640 9960 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0003 0755 1147 1685 1911 2616 3676 | 0249 0732 1217 1446 2991 4860 6604 |
| 6896 7659 8167 | 7189 7931 9987 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1919 3363 4917 6171 7386 8888 | 0034 1965 3455 4682 6182 7617 9263 |
| 0460 2024 3424 4924 6203 7420 8968 | 0175 2000 3674 4690 6202 7657 9287 |
| 0568 2075 3447 5054 6213 7559 9097 | 0187 2081 3782 4764 6232 8376 9305 |
| 0846 2107 3533 5216 6370 7696 9453 | 0428 2104 3807 5031 6235 8389 9355 |
| 0905 2174 3566 5245 6389 7761 9610 | 0560 2279 3833 5348 6252 8455 9461 |
| 1039 2371 3904 5263 6400 7860 9780 | 0644 2463 3988 5491 6302 8556 9474 |
| 1048 2435 3959 5275 6423 7994 9794 | 1218 2563 3992 5529 6310 8615 9523 |
| 1157 2670 4009 5387 6477 8274 9797 | 1229 2570 4133 5535 6366 8739 9745 |
| 1181 2727 4032 5606 6797 8309 9902 | 1439 2695 4162 5677 6681 8770 9755 |
| 1221 2755 4133 5629 6911 8374 9906 | 1620 2820 4214 5696 6884 8792 9878 |
| 1259 2801 4368 5850 6988 8399 | 1628 2844 4224 5702 7055 8853 |
| 1414 3096 4387 5878 7079 8401 | 1645 3067 4352 5745 7155 8886 |
| 1635 3182 4482 5951 7144 8703 | 1649 3115 4438 5919 7257 9037 |
| 1641 3314 4622 6036 7283 8799 | 1772 3237 4454 5978 7325 9168 |
| 1664 3337 4770 6134 7286 8839 | 1801 3391 4557 6070 7434 9255 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:14/11/23

| DAY - THANGAM SERIES Dr No:213 | DAY - VAIRAM SERIES Dr No:72 |
|---|---|
| 1st Prize Rs.100000/- 436344 | 1st Prize Rs.50000/- 574876 |
| 2nd Prize Rs.7000/- 76344 | 2nd Prize Rs.7000/- 01040 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11141 31090 38912 41463 73516 | 05605 23010 42924 54932 64718 |
| 75297 87012 91437 93846 95891 | 89044 90859 95487 96735 98191 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0183 3276 3447 3655 4156 4559 7288 | 0526 1761 1953 5765 6509 6663 7339 |
| 7762 8317 8922 | 8168 8768 9368 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0635 2208 2716 3668 4184 6441 7264 | 0832 1605 4074 4571 4620 5997 6469 |
| 8032 8396 8670 | 7265 8867 9669 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0194 1321 2839 4991 5880 7099 8894 | 0037 1689 3797 5480 6861 8106 9197 |
| 0366 1399 3018 5110 6014 7246 9006 | 0296 1804 3822 5544 6968 8285 9240 |
| 0521 1489 3261 5159 6072 7413 9048 | 0326 2114 3840 5584 6976 8324 9280 |
| 0554 1615 3564 5164 6075 7493 9070 | 0359 2118 3876 5590 7367 8338 9369 |
| 0618 1804 3568 5264 6184 7520 9244 | 0405 2229 3879 5764 7420 8496 9721 |
| 0739 1835 3856 5284 6401 7757 9286 | 0541 2545 4069 5810 7477 8506 9841 |
| 0789 1864 3949 5296 6405 7904 9427 | 0627 2659 4362 6114 7561 8539 9863 |
| 0859 1913 4136 5403 6452 8025 9438 | 0891 2666 4572 6169 7598 8550 9892 |
| 0870 1964 4253 5429 6525 8286 9677 | 0948 3183 4953 6233 7723 8594 9912 |
| 1010 1976 4391 5435 6654 8292 9865 | 0974 3217 5000 6241 7824 8665 9974 |
| 1015 2199 4527 5467 6846 8543 | 1039 3250 5009 6274 7829 8742 |
| 1046 2486 4540 5520 6877 8652 | 1071 3277 5019 6640 7846 8822 |
| 1080 2603 4646 5527 6982 8702 | 1115 3345 5156 6711 7887 8860 |
| 1119 2621 4659 5530 7024 8761 | 1119 3686 5300 6749 7892 8949 |
| 1184 2737 4784 5646 7091 8800 | 1549 3727 5465 6831 8073 8995 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:14/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:213 | DAY - MANI SERIES Dr No:72 |
|---|---|
| 1st Prize Rs.50000/- 198638 | 1st Prize Rs.50000/- 139359 |
| 2nd Prize Rs.7000/- 13198 | 2nd Prize Rs.7000/- 72861 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04815 15111 39071 58481 59268 | 22623 23420 33615 34698 66413 |
| 73417 75060 85590 90278 96634 | 66645 68463 82768 91613 93590 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0087 0464 1998 3711 3812 5778 6153 | 1884 3340 4899 6363 6424 7205 8330 |
| 6389 6422 9962 | 8810 9086 9590 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0835 1662 3806 4018 5671 7426 8754 | 0568 1847 2849 3487 3760 4753 7116 |
| 8921 9768 9994 | 7297 8103 8589 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1418 2990 4336 5576 6520 8669 | 0028 1653 3131 4504 5527 6865 9278 |
| 0225 1428 3028 4481 5643 6573 8678 | 0209 1726 3180 4604 5537 7193 9313 |
| 0302 1728 3095 4487 5678 6651 8757 | 0467 1833 3248 4732 5549 7722 9399 |
| 0332 1736 3112 4547 5746 6799 9388 | 0515 2073 3440 4756 5591 7779 9430 |
| 0435 2013 3125 4551 5915 7147 9449 | 0598 2096 3507 4759 5704 7798 9494 |
| 0445 2042 3350 4589 5998 7160 9666 | 0613 2151 3735 4995 5773 8210 9561 |
| 0473 2172 3432 4773 6007 7268 9678 | 0649 2164 3816 5086 5862 8473 9645 |
| 0750 2244 3536 4916 6067 7316 9884 | 0651 2347 4070 5122 6128 8480 9807 |
| 0774 2425 3629 4949 6116 7434 9946 | 0696 2385 4099 5137 6163 8556 9897 |
| 0808 2440 3773 5081 6189 7912 9997 | 0983 2477 4102 5305 6197 8609 9962 |
| 0947 2503 3985 5208 6320 7959 | 0989 2481 4132 5333 6207 8891 |
| 1001 2751 4134 5231 6432 7967 | 1164 2526 4320 5354 6224 8941 |
| 1082 2753 4140 5341 6467 8103 | 1215 2571 4333 5364 6452 8944 |
| 1341 2862 4159 5513 6473 8191 | 1230 3014 4443 5486 6767 9045 |
| 1348 2902 4259 5528 6513 8391 | 1584 3120 4469 5499 6838 9117 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:14/11/23

| DAY - KUMARAN SERIES Dr No:213 | DAY - VISHNU SERIES Dr No:213 |
|---|---|
| 1st Prize Rs.50000/- 427491 | 1st Prize Rs.50000/- 637374 |
| 2nd Prize Rs.7000/- 75534 | 2nd Prize Rs.7000/- 45939 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13043 13861 17100 18601 21303 | 00641 03917 06988 25129 44570 |
| 39080 41416 62837 65181 99456 | 45192 72347 80890 83720 88851 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0037 0533 1220 2024 4700 5800 7377 | 0545 1323 2879 3457 5111 5804 5856 |
| 7571 7932 9112 | 7754 8291 9245 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0641 2600 3036 3105 3559 4081 4667 | 1869 4980 5035 6220 6415 7013 8320 |
| 5431 6512 7981 | 8351 9271 9407 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0179 1229 2948 4572 6156 7892 9297 | 0210 1779 4126 5886 7077 8073 9405 |
| 0183 1294 2985 4658 6379 7898 9307 | 0250 1817 4158 6017 7154 8095 9437 |
| 0338 1451 3122 4704 6390 7984 9321 | 0282 1852 4215 6038 7163 8150 9587 |
| 0508 1490 3124 5046 6639 8238 9360 | 0383 2151 4228 6072 7281 8251 9607 |
| 0510 1531 3492 5116 6659 8444 9484 | 0482 2438 4297 6192 7578 8453 9622 |
| 0525 1670 3508 5124 6662 8486 9564 | 0537 2485 4756 6315 7626 8460 9702 |
| 0598 1755 3572 5228 6900 8661 9822 | 0593 2720 4890 6355 7659 8522 9803 |
| 0668 1828 3778 5426 6910 8694 9896 | 0688 2869 4954 6440 7692 8559 9831 |
| 0746 1996 4159 5485 6988 8818 9916 | 0692 2924 5178 6494 7779 8615 9869 |
| 0821 2138 4213 5796 7326 8826 9930 | 0829 3140 5372 6507 7829 8998 9933 |
| 0890 2151 4285 5918 7386 8977 | 1032 3321 5583 6556 7851 9072 |
| 0966 2318 4298 5946 7489 9075 | 1083 3394 5594 6592 7931 9101 |
| 1008 2560 4311 5997 7502 9121 | 1130 3603 5616 6847 7972 9169 |
| 1206 2672 4378 6001 7536 9173 | 1153 3786 5719 6900 7978 9199 |
| 1213 2890 4546 6125 7589 9249 | 1197 4112 5754 6975 8034 9281 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:14/11/23

| SWARNALAXMI SERIES Dr No:213 | DAY - LION SERIES Dr No:72 |
|---|---|
| 1st Prize Rs.50000/- 929749 | 1st Prize Rs.50000/- 863942 |
| 2nd Prize Rs.7000/- 31726 | 2nd Prize Rs.7000/- 52999 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14886 24343 39689 46567 46947 | 15328 24697 34470 43999 54356 |
| 51385 67890 75869 83550 95788 | 61547 75738 89354 89412 94573 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0371 0803 2779 2835 4757 4854 7218 | 0014 2330 2988 3767 5144 5284 7416 |
| 7982 8316 8432 | 7752 8628 9980 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0532 1150 3737 4934 8360 8421 8512 | 0027 0752 2125 2409 2755 2963 3609 |
| 9325 9685 9974 | 4136 7939 8629 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 1357 3210 4187 6297 7489 9230 | 0029 1516 2623 3815 4735 6537 8521 |
| 0164 1388 3420 4229 6362 7563 9233 | 0041 1539 2652 3953 4946 6830 8667 |
| 0214 1883 3522 4774 6364 7614 9468 | 0107 1700 2801 3990 4997 6858 8829 |
| 0241 1885 3633 4966 6385 7669 9593 | 0153 1780 2881 4033 5164 7176 9329 |
| 0258 2044 3678 5386 6462 7766 9787 | 0281 1786 2952 4080 5205 7180 9399 |
| 0319 2103 3684 5479 6522 8194 9817 | 0303 1797 3137 4092 5261 7257 9730 |
| 0373 2127 3859 5537 6573 8267 9915 | 0493 1852 3225 4187 5270 7356 9750 |
| 0402 2290 3874 5546 6738 8535 9945 | 0529 1898 3291 4246 5300 7392 9819 |
| 0423 2308 3879 5570 6813 8588 9954 | 0732 2001 3337 4255 5321 7434 9835 |
| 0549 2446 4025 5836 6823 8593 9955 | 0740 2054 3390 4312 5431 7555 9943 |
| 0701 2521 4036 5958 7043 8695 | 0877 2232 3502 4327 5680 7685 |
| 0995 2735 4092 6004 7224 8828 | 1234 2283 3622 4397 5719 7860 |
| 1217 2911 4105 6111 7288 8905 | 1427 2332 3641 4469 6216 8121 |
| 1263 3013 4116 6115 7456 9090 | 1468 2542 3690 4478 6256 8128 |
| 1274 3201 4173 6202 7481 9219 | 1492 2610 3758 4534 6265 8273 |

# బాలల విద్యకు బలమైన పునాదులు వేసిన జవహర్‌లాల్‌నెహ్రూ

## - గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్




నెహ్రూచిత్ర పటానికి నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్

**విజయవాడ,నవంబర్14,ప్రభాతవార్తప్రతినిధి:** బాలల విద్యకు బలమైన పునాదులు వేసిన మహనీయుడు భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శ్లాఘించారు.తమ ప్రభుత్వం కుడా బాలల సంక్షేమానికి పలు చర్యలు తీసుకుందన్నారు. పండిట్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులోని నెహ్రూ చిత్రపటానికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పూలమాల వేసి నివాళిని అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ చిన్నారులే దేశ భవిష్యత్తుకు కీలకమని విశ్వసించారన్నారు. వారి సంక్షేమం కోసం అనేక సంస్కరణలు చేసారన్నారు. ఆశించినట్లుగానే ఆయన జయంతి రోజును బాలల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఆయనకు గులాబీలు,పిల్లలంటే ఎంతో ఇష్టమన్నారు.పిల్లలు తోటలోని మొగ్గలాంటి వారని,వారిని జాగ్రత్తగా, ప్రేమగా పెంచి పోషించాలని చెబుతూ ఉండేవారన్నారు.దేశ విద్యారంగాన్ని రూపొం దించడంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పాత్ర ఎంచదగినదన్నారు. దేశ, విద్యారంగాన్ని రూపొం దించడంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించడంలో జవహర్‌లాల్ పాత్ర ఎంచదగినదన్నారు.ఆధునీక భారతదేశ దేవాలయాలుగా పండిట్ నెహ్రూ భారీ నీటి పారుదల ప్రాజెక్టులు.

వైజ్ఞానిక పరిశోధనా సంస్థలు, స్టీల్ ప్లాంట్లు, విద్యుదుత్పత్తి కేంద్రాలు, ఉన్నత విద్యాసంస్థలు. స్టీల్ ప్లాంట్లు,విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను అభివర్ణించే వారని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. నేటి సమాజాన్ని అత్యంత విలువలతో ఉంచడంతో పాటుగా, పర్యావరణ పరిరక్షించాల్సిన బాధ్యత బాలలు, రేపటి తరం పౌరులపై ఉందన్నారు. విద్యార్థులు నెహ్రూ జయంతి సందర్భంగా మొక్కలు నాటా లన్నారు.

### టిబి బ్యాడ్జిల విక్రయాన్ని ప్రారంభించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

క్షయవ్యాధి నివారణోత్సవంలో భాగంగా విక్రయించచే టీబీ బ్యాడ్జిలు(సీల్స్) అమ్మకాన్ని మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ లాంఛనంగా ప్రారంభించారు.టీబీ నియంత్రణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిని మందులు.కొద్దిపాటి జాగ్రత్తలతో నివారించబడే వా ్యధి అన్నారు.ఈ విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తే వారికి అండగా నిలవాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో చేపట్టిన కార్యక్రమాలు అందరికి తెలియాలన్నారు. రాష్ట్ర క్షయనియంత్ర సంస్థ జాతీయ స్థాయిలో కుషిరామ్ అవార్డు అందుకోవడం ప్రశంసనీయమన్నారు.టిబి అసోషియేషన్ గౌరవ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.జయకర్‌బాబు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్తీకశోభ, నదుల్లో పుణ్యస్నానాలు, శివాలయ సందర్శనాలు

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్త** ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో కార్తీక మాసం ఆరంభం రోజు వేకువ సమయంలో దీపశోభ నెలకుంది.దీపావళి ముగిసి కార్తీక మాసం గడియలు రావడంతో పెద్ద ఎత్తున భక్తులు పరమేశ్వరుని దర్శనానికి పోటెత్తారు. శైవాలయాలన్ని తెలవారు జామునుంచే సందడిగా కన్పించాయి. శ్రీశైలం, కాళహస్తి సహా ప్రముఖ పుణ్యక్షేత్రాలు,ఆలయాలకు వేకువజాము నుండే పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. విజయవాడలోని శ్రీదుర్గామల్లేశ్వరస్వామివారి ఆలయానికి,గుంటూరు.కృష్ణా,కర్నూలు,ఉభయగోదావరి జిల్లాలతో పాటుగా పలు జిల్లాల్లోని ప్రసిద్ద ఆలయాలన్నింట భక్తులు స్వామివారి అభిషేకసేవలకు,పూజలకు తరలివచ్చారు.పలు ప్రాంతాల్లోని నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం భక్తి శ్రద్ధలతో ఆయా శైవాలయాల్లోని స్వామివారిని దర్శించుకున్నారు. భారీగా భక్తుల రాకతో శైవ క్షేత్రాలు శివ నామస్మరణతో మార్మోగాయి. పొన్నూరు.ముక్త్యాల తదితర ప్రాంతాల్లోని కోటిలింగాల క్షేత్రాల్లోను భక్తులు విశేష పూజలు చేసారు.విజయవాడ వద్ద కృష్ణానదిలో భక్తులు నేటి వేకవ జాముకే చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించారు.మహిళా భక్తులు నదిలో దీపాలను వదిలిపెట్టారు.కృష్ణవేణి నదికి కొందరు పూజలు చేసారు.రాజమండ్రిలో గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు చేసారు.ఈ ఏడాది దీపావళిని ఆయా ఆచారాలను అనుసరించి భక్తులు ఆదివారం, సోమవారం జరుపుకున్నారు.ఈ క్రమంలో కొందరు భక్తులు తొలి కార్తీక సోమవారం ఆరాధనలను ఆయా శివాలయాల్లో నిన్ననే నిర ్వహించి, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా శైవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసింది.

# శిథిలమైన బ్రిడ్జిపై ప్రయాణం ప్రశ్నార్థకం



**బొబ్బిలి:నవంబర్14ప్రభాతవార్త:** విజయనగరంజిల్లా బొబ్బిలి నియోజకవర్గంలో పారిది జాయితీయ రహదారిపై మద్యలో ఉన్న వేగావతి నదిపై ఉన్న బ్రిడ్జి శిథిలపై కూలడానికి సిద్దంగాంగా ఉన్న ప్రత్నామయ ఏర్పాటు చేయడం పత్న బ్రిడ్జి నిర్మాణకు ముందుకు రాక పోవడంతో ఏక్షణానైనా ప్రమాధం పొంచిఉంది.బ్రిడ్జి నిర్మంచి సుమరు 85సంవత్సరాలు కావస్తుంది . అయన ఇంతవరకు బ్రిడ్జి నిర్మాణాకి గతప్రభుత్వంలో 12 కోట్లు రూపాయులుతో నిర్మించడానికి అప్పటి మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణారంగారావు భూమిపూజ చేసి నిధులు మంజూరి చేసారు .తరువాత ప్రభుత్వం వైఎస్ఆర్ వచ్చి రివర్స్ టెండరింగ్ పేరుతో 10.9కోట్లు మంజూరి చేసారు. టెండర్లుకూడా అయ్యియి. అయన గుత్తేదారు పనులు ప్రారంభించలేదు. ఇటీవలే ఆబ్రిడ్జిమద్యలోఉన్న పేట్లు విరిగి పోవడంతో ఆరోడ్డువెంబడి ప్రయాణం నిషేదించారు. ఇది రెండు రాష్ట్రాలను కలిపే బ్రిడ్జి కావడంతో ఈమార్గం గుండా ప్రయానించే భారీవాహానాలు నిలుపుదల చేసారు. ఈమార్గానికి ప్రత్యేన్మయ మార్గం గొల్ల ్లపల్లిమీదుగా కారాడ తెర్లాం వెల ్లవలసిందే ఇలా వెళ్లడంతో కారాడ తెర్లాం రోడ్లు పూర్తిగా సిదిలమై రోజుకొ ప్రమాదం సంబవిస్తుంది . ఈలా రవాణా వ్యవస్థపై అధికార్లు పట్టించుకొకపోవడంతో ప్రజా ధనం వృదా అవ్వంతో ప్రాణ నష్టం జరగే అవకాశంలేక పోలేదు. రోడ్లు పూర్తిశిదిలమై గ్రోత్ సెంటర్ నుంచి పారాది వెళ్ళు మార్గంలో రోజుకో ప్రమాధం ప్రాణ నష్టం వాటిల్లుతుంది. ఈదీనిపై స్థానిక ఎమ్మెల్యే మర్మత్తు చేసిన ప్రమాదాలు తప్పడంలేదు. జిల్లా ఉన్నత అధికార్లు దృష్టి సారించి బ్రిడ్జి నిర్మాణంత్వోరగా చేపట్టకపోతే పెద్ద ప్రమాధం చవిచూడవలసి వస్తుందని ప్రాంత వాసులు క్షణం క్షణం భయంతో ప్రయాణం సాగిస్తున్నారు.

# రంగులు మార్చే నైపుణ్యం పురందేశ్వరి సొంతం

## ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త** ఎన్టీఆర్ పెద్ద కూతురిగా పుట్టి ఆయన్నే వెన్నుపోటు పొడిచి, ఆయన వ్యతిరేక కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవి అనుభవించి అనంతరం కాంగ్రెస్ కు అధికారం దక్కుదని బీజేపీలో చేరి, ఆ పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలి పదవి చేపట్టిన పురంధేశ్వరి రాజకీయ రంగులు మార్చడంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. టీడీపీ అధ్యక్షుడైన తన మరిది చంద్రబాబు కోసం, అది కూడా తెలంగాణలో కాంగ్రెస్‌తో జతకట్టిన బావ సారూప్య పార్టీ (తెదేపా) కోసం ఆమె ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా కొమ్ముకాస్తున్నారని ఇన్ని రంగులు మార్చగల ఆమె నూపుణ్యాన్ని ఏమని పిలవాలో తెలియడం లేదన్నారు.

**బిజెపిలో ఎన్నాళ్లు ఉంటారో చెప్పగలరా పురందేశ్వరి?** ప్రస్తుత బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గతంలో టీడీపీలో ఎన్నాళ్లు ఉన్నారో, కాంగ్రెస్‌కు ఎందుకు వెళ్లారో, కాంగ్రెస్ నుంచి బయటకు ఎందుకు వచ్చారో, బీజేపీలో ఎందుకు చేరారో అన్న ఏ ఒక్క ప్రశ్నకూ ఆమె వద్ద సమాధానం చెప్పలేకపోయారని, కనీసం ఇప్పుడున్న బీజేపీలో నైనా ఎంతకాలం ఉంటారో ధైర్యంగా చెప్పగలరా అని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. సెలెక్టివ్ అటెన్షన్ అనే మానసిక భ్రాంతిలో ఉన్న పురందేశ్వరి: పురందేశ్వరి సెలెక్టివ్ అటెన్షన్ అనే మానసిక భ్రాంతిలో ఉన్నట్లు అనిపిస్తోందని, తనకు కావాల్సిన వాటినే నమ్ముతున్నారని కళ్లముందు వాస్తవం స్పష్టంగా కనిపిస్తున్నా పట్టించుకోవడం లేదని విజయసాయిరెడ్డి అన్నారు. ఆమె దృష్టంగా బావ సారూప్య పార్టీ, తన కుటుంబానికి మేలు చేయడం మీదనేనని అన్నారు. పచ్చ పార్టీ చేస్తున్న ఆరోపణలు నిర్ధారించుకోకుండా రిపీట్ చేయడం సెలెక్టివ్ అటెన్షన్ లక్షణమేనని అన్నారు. చంద్రబాబుపై లిక్కర్ స్కాం ఆధారాలు పురందేశ్వరి సిఐడికి అందజేయాలి... చంద్రబాబు ఏ-3గా కేసు నమోదైన లిక్కర్ స్కాంపై తన దగ్గర ఉన్నాయంటున్న ఆధారాలను పురందేశ్వరి దర్యాప్తు సంస్థ సిఐడికి అందజేయాలని విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి తప్పుడు సమాచారంతో తమపై బురద జల్లడం సరికాదని అన్నారు. వాస్తవాలు బయటపడాలంటే సాక్షిగా తన వాంగ్మూలం ఇచ్చి నిందితులకు శిక్ష పడేలా చేయాలని అన్నారు.

**దీనమైన స్థితిలో టీడీపీ:** అనుకూల మీడియా పెద్దలు, సొంత సామాజిక వర్గ హితులు, ఇతర పార్టీల్లోని స్లీపర్ సెల్స్ ప్రయోజనాల కోసమే తెలంగాణలో టీడీపీ పోటీ నుంచి తప్పుకుందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ విధానాన్ని జెండా పీకేయడం అని ఎందుకు అనకూడదో బాకా మీడియా క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఏపీలో కూడా మిత్రపక్షాలకు సీట్లు పంచాల్సి ఉండ డంతో టీడీపీ 100 స్థానాల్లో కూడా పోటీ2 చేసే పరిస్థితి కనిపించలేదన్నారు.

# జి.ఓ.114 విధివిధానాలకు లోబడి కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ

## - టిటిడి శాశ్వత ఉద్యోగులకు రూ.14వేలు, కాంట్రాక్టు ఉద్యోగులకు రూ.6,850 బ్రహ్మోత్సవ బహుమానం - నడకదారుల్లో భక్తుల భద్రతకు రూ.3.50కోట్లతో సిసి కెమెరాలు



**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పలు విభాగాల్లో అంకితభావసేవలందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రభుత్వ జిఒ నంబర్ 114 విధివిధానాలకు లోబడి అమలుచేయడానికి ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకుంది. ఇందుకు సీనియార్టీ,అర్హత ప్రాతిపదికన ఈ జాబితా తయారుచేసి ఉద్యోగులను శాశ్వత టిటిడి ఉద్యోగులుగా పరిగణించేందుకు ఆమోదించారు. రానున్న బోర్డు సమావేశంలో ఎంతమంది కాంట్రాక్టు ఉద్యోగులు అర్హులనే వివరాలు వెల్లడించేందుకు బోర్డు సిద్ధమవుతోంది. ఈ కార్యాచరణను వీలైనంత త్వరగా అమలుచేసేందుకు కసరత్తుమొదలుపెట్టనుంది. శ్రీవేంకటేశ్వరునికి ఈ ఏడాది అధికమాసం రావడంతో సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. లక్షలాదిమంది భక్తులకు ఇతోధిక సేవలందించడంతో బ్రహ్మోత్సవ బహుమానంగా శాశ్వత ఉద్యోగులకు 14వేల రూపాయలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 6,850 రూపాయలు చెల్లించేందుకు నిర్ణయించారు. తిరుమలకొండకు ప్రధాన కాలినడక మార్గాలైన అలిపిరి, శ్రీవారిమెట్టుమార్గాల్లో భక్తుల భద్రతకు 3.50కోట్ల రూపాయలతో డిజిటల్ సిసికెమెరాలు ఏర్పాటుకు ఆమోదించారు. మంగళవారం అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, శిద్దావీరవెంకట సుధీర్‌కుమార్, సిద్దవటం యానాదయ్య, వై. సీతారామిరెడ్డి తదితరులతో కలిసి మూడు గంటలపాటు సమావేశమై పలు అంశాలపై చర్చించి ఆమోదించారు. ఈ వివరాలను ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. తిరుపతి అలిపిరి సప్తగిరిగోప్రదక్షిణ మందిరంలో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం ఈనెల 23వతేదీ నుండి ప్రారంభించేందుకు ఆమోదించారు. తొలుత కొద్దిమంది గృహస్థ భక్తులతో మొదలుపెట్టే ఈ హోమంలో పాల్గొనేందుకు వెయ్యిరూపాయలు టిక్కెట్‌గా నిర్ణయించారు. ఆన్‌లైన్‌తోబాటు ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేస్తారు. భక్తులు ప్రత్యక్షంగా, వర్చువల్‌గా పాల్గొనే అవకాశం కల్పించారు. టిటిడిలో మ్యాన్‌పవర్ సర్దుబాటులో భాగంగా టైపిస్ట్, టెలెక్స్‌ఆపరేటర్, టెలిఫోన్ ఆపరేటర్ గ్రేడ్ 1 హోదాల్లో ఉన్న ఉద్యోగులను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌గా మార్పుచేసేందుకు ఆమోదం తెలిపారు. తిరుమలలోని టిటిడి అన్నప్రసాదం విభాగంలో భక్తులకు మరింత మెరుగైన సేవలందించడానికి అఃఖిలభారత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థ తరపున క్లీనింగ్, సర్వింగ్, లోడింగ్, అన్‌లోడింగ్ సేవలు అందిస్తున్న 528మంది కార్మికులను మరో మూడునెలలపాటు కొనసాగించేందుకు 2.40కోట్లు రూపాయలు మంజూరు చేశారు. తిరుమలేశుని ఆలయం, ఇతర అనుబంధ ఆలయాల్లో నైవేద్యప్రసాదాలు, అన్నప్రసాదాలు తయారీకి అవసరమైన ముడిపదార్థాలు నిల్వఉంచేందుకు అలిపిరి వద్ద నూతన గోదాము నిర్మాణానికి11.05కోట్లతో టెండర్లు బోర్డు ఆమోదించారు.

తిరుమలకు వచ్చే వెంకన్న భక్తులకు ట్రాఫిక్ సమస్యలు ఇబ్బందులు లేకుండా రేణిగుంటరోడ్డులోని హీరోహోండా షోరూమ్ నుండి తిరూచానూరు గ్రాండ్‌రిడ్జి హోటల్ వరకు 1.135కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి 3.11కోట్ల రూపాయలతో టెండర్లను ఆమోదించారు. తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో టిబి రోగులకు మంచి సదుపాయాలతో నూతన వార్డు నిర్మాణానికి 1.79కోట్లరూపాయలతో టెం డరు ఆమోదం తెలిపారు. స్విమ్స్ఆస్పత్రిలో నూతన కార్డియో న్యూరోబ్లాక్ నిర్మాణానికి 74.24కోట్ల రూపాయలతో టెండరు ఖరారు చేశారు. తెలంగాణారాష్ట్రం కరీంనగర్‌లో పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి 15.54కోట్ల రూపాయలతో టెండర్లు ఆమోదం.

# న్యాయవాదిపై దాడి అంటే.. న్యాయంపై దాడి జరిగినట్టే

## - టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలో దళిత న్యాయవాది మంద విజయ్‌కుమార్‌పై జరిగిన దాడి న్యాయంపై జరిగిన దాడిగా జ్యూడిషియల్ వ్యవస్థ భావిస్తోందని టిడిపి లీగల్ సెట్ రాష్ట్ర అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు, న్యాయమూర్తులు ఈ దాడిని తీవ్రంగా పరిగణించాలన్నారు.. జగన్‌రెడ్డి నిరంకుశ విధానాలు తన పార్టీ కార్యకర్తలను కూడ ఆదేబాటలో నడిపిస్తున్నాయనటానికి విజయ్‌కుమార్‌పై దాడి నిలువుటద్దంగా నిలుస్తోందన్నారు.. వైకాపా కు చెందిన వ్యక్తులు తమ నిరంకుశ విధానాలను నిలదీసిన వారిపై ,అడ్డుకున్నవారిపై దాడులకు తెగబడుతున్నారని అన్నారు.. ఇవి జగన్‌మోహన్‌రెడ్డి కొంత మంది ప్రభుత్వ పెద్దల వెనకుండి, ప్రోత్సహిస్తూ రాష్ట్రప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. జగన్‌రెడి పాలనలో పేదల భూములకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పేదవాళ్ల భూముల కబ్జాకు గురైతే, ఆ కబ్జాదారులపై న్యాయపరమైన పోరాటంచేస్తున్న దళిత న్యాయవాది అడ్డువెళ్లి తన తల్లిపైనా, వైకాపా సైకోలు దాడిచేయటం హేయమైన చర్యగా పేర్కొన్నారు. నిందితులే ఫిర్యాదు చేస్తే కేసులు నమోదుచేయటం పోలీసు వ్యవస్థకు మాయని మచ్చ అని పేర్కొన్నారు.. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నశించాయనటానికి ఇదే నిదర్శనం అన్నారు.

# తిరుమల సమాచారం



## మోహినీ అలంకారంలో జగన్మాత

### - రాత్రి గజవాహనంపై గజలక్ష్మి

**తిరుపతి,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో మంగళవారం రాత్రి అత్యంత ప్రాధాన్యత ఉన్న గజవాహనసేవ జరిగింది. సాక్షాత్తు పద్మావతిఅమ్మవారికి గజాలు వాహనంగా ఉన్నాయి.ఆలయంలో సన్నిధికి ముందు ద్వారానికి ఇరువైపులా ఏనుగుల ప్రతిమలు ఉన్నాయి. ఇలా ఎంతో విశిష్టత ఉన్న గజవాహనంపై గజలక్ష్మిగా పద్మావతిఅమ్మవారు లక్ష్మికాసుల హారం ధరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,భక్తులు పాల్గొన్నారు. కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీనివాసుడి పట్టపురాణి మంగళవారం ఉదయం మోహినీ అలంకారంలో పల్లకిపై భక్తులను అనుగ్రహించారు. అమ్మవారి మోహినీ అవతారం భౌతికంగా జగన్మోహకత్వాన్ని, ఆధ్యాత్మికంగా మాయాతీతశుద్ధ సాక్షాత్కారాన్ని ఏక సమయంలోనే సిద్ధింపజేస్తోంది. భక్తులు కర్పూర హారతులిచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారి వసంతోత్సవం వేడుకగా నిర్వహించారు.

## శ్రీవారి నుండి దేవేరికి లక్ష్మీకాసులహారం

### - గజవాహనంలో శోభాయమానంగా దర్శనం

**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో జరుగుతున్న కార్తీకమాస బ్రహ్మోత్సవాల్లో మంగళవారం రాత్రి జరిగిన గజవాహనంసేవలో అమ్మవారికి లక్ష్మీకాసుల హారం అలంకరించారు. ఈ కాసులహారంతో పద్మావతిఅమ్మవారు



శోభాయమానంగా దర్శనమిచ్చారు. దేవదేవుడికి అలంకరించే ఆభరణాల్లో లక్ష్మీకాసులహారానికి ఎంతో విశిష్టత ఉంది. ఈ హారాన్ని మంగళవారం ఉదయం తిరుమల గోవిందుని ఆలయం నుండి శోభాయాత్రగా మంగళవాయిద్యాల నడుమ తిరుచానూరుకు పంపారు. స్వామివారి పాదాలచెంత ఉంచి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఊరేగించారు. స్వయంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు భక్తితో తలపై పెట్టుకుని లక్ష్మీకాసుల హారాన్ని ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్, పేష్కార్ శ్రీహరి తిరుచానూరు అర్చకులకు అందించారు. అనంతరం ఊరేగింపుగా తిరుపతి అలిపిరి మీదుగా తిరుచానూరుకు చేరుకుంది. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, అమ్మవారి ఆలయడిప్యూటీ ఇఒ గోవిందరాజన్, అర్చకులకు అందజేశారు. కర్పూర హారతులిచ్చి ఈ కాసుల హారాన్ని అలంకరించారు.

## పద్మావతికి కల్యాణవెంకన్న పట్టువస్త్రాలు



**తిరుపతి,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆద్యాత్మికక్షేత్రం తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో మంగళవారం రాత్రి జరిగిన గజవాహనసేవకు అమ్మవారికి అలంకరించేందుకు అవసరమైన పట్టువస్త్రాలను తిరుపతి రూరల్ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుండి అందించారు. ఆ ఆలయ ధర్మకర్త,చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు ఈ సారేను మంగళవారం ఉదయం మంగళవాయిద్యాల నడుమ భక్తిశ్రద్దలతో కాలినడకన ఊరేగింపుగా తిరుచానూరుకు తీసుకువచ్చారు. ఇక్కడ ఆలయ మాఢవీధుల్లో ప్రదక్షిణ చేసి ఆలయంలోపలకు తీసుకెళ్ళారు. ఆలయంలో డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, అర్చకులు సంప్రదాయబద్దంగా స్వాగతం పలికి సారేను అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనేక సంవత్సరాలుగా అమ్మవారికి కార్తీక బ్రహ్మోత్సవాల్లో సారేను తీసుకువచ్చి సమర్పించే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు డాక్టర్ చెవిరెడ్డి తెలిపారు.

# సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక అభిషేకాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం మంగళవారం ధార్మిక చింతన, ఆధ్యాత్మిక భావంతో పునీతమైంది. పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో గత ఆలయాలు కిట కిట



లాడాయి.భక్తి భావంతో భక్తులు మొక్కులు సమర్పించి తరించారు.పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం ఉదయం నుంచి వేలాది మంది భక్తులు పాలు,పెరుగు,చక్కెర, బెల్లం, పన్నీరు, గంధం, తేనే,టెంకాయనీళ్ళు, విభూతిని సమర్పించారు. పట్టణంలోని శివసాయి టెక్స్‌టైల్స్ యజమాని వందలాది మంది భక్తులకు ప్రసాదాలు అందించారు.కాగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి లోపల వెలసిన చెంగల్వరాయునికి విశేష పూజలు నిర్వహించారు.ఆలయంలో పూజా కార్యక్రమాలను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఓ కె వి సాగర్‌బాబులు పర్యవేక్షించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన శ్రీ షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు.

వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయ ప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం.

15-11Pg4 :Layout 1 11/15/23 11:02 PM Page 1



వార్త

గురువులేని బడి, దేవుడు లేని గుడి,
మనసు లేని మనిషి సమానం.

\- సత్యసాయి బాబా

# ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం!


హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. అగ్నికీలలు మృత్యువు రూపంలో దూసుకువెళ్లి తొమ్మిది మంది అమాయకుల ప్రాణాలను కబళించాయి. మరోపది మందివరకు గాయపడగా అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మాటలకు అందని ఈ విషాదం దీపావళి పండుగ మరుసటిరోజు సోమవారం ఉదయం హైదరాబాద్ నాంపల్లిలో నిత్యం జనసంచారంతో కళకళలాడే బజార్‌ఘాట్‌లో ఒక అపార్ట్‌మెంట్‌లో ఈ దారుణం చోటుచేసుకున్నది. గ్రౌండ్‌ఫ్లోర్‌లో నిల్వ ఉంచిన రసాయన డ్రమ్ములపై మంటలు వ్యాపించడంతో ప్రమాదం సంభవించింది. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఉండడం మరింత విషాదకరం. ఒక కుటుంబానికి చెందిన భార్యాభర్తలు ఇద్దరూ మృతిచెందగా వారి కుమారుడు డెబ్బైశాతంపైగా గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతోపోరాడుతున్నాడు. అపార్ట్‌మెంట్ యజమాని సినిమా షూటింగ్‌ల్లో పేలుళ్లకు ఉపయోగించే ఎఫ్ఆర్‌పి (ఫైబర్ గ్లాస్ రీయిన్‌ఫోర్స్‌డ్ ప్లాస్టిక్ )కెమికల్స్, ప్లాస్టిక్ తయారీకి ఉపయోగించే ముడిరసాయనికాలు గ్రౌండ్ ఫ్లోర్‌లో పెద్దఎత్తున నిల్వచేశారు. గత రెండు దశాబ్దాలుగా ఈ గ్రౌండ్‌ఫ్లోర్‌ను గోదాములుగా మార్చి ముడిసరుకులను నిల్వ చేసి సరఫరా చేస్తున్నారు. మిగిలిన నాలుగు అంతస్తుల్లో తొమ్మిది కుటుంబాలకు అద్దెకిచ్చారు. సోమవారం ఉదయం సమయంలో విద్యుత్‌షాక్ సంభవించడంతో నిప్పురవ్వలు రేగి మంటలు వ్యాపించాయి. రసాయనిక డ్రమ్ములు పక్కన ఉండడంతో భారీ పేలుడు సంభవించి మంటలు క్షణాల్లోనే పై అంతస్తులకు వ్యాపించాయి. మంటలతోపాటు దట్టమైన పొగ వ్యాపించడంతో శ్వాస ఆడక కొందరు మరణించారు. ఆదివారం దీపావళి సంబరాల్లో మునిగిన నగర ప్రజలు సోమవారం ఉదయం ఈఅగ్నిప్రమాదం విషయం తెలుసుకొని ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టి దాదాపు ఇరవై మందిని కాపాడారు. ముఖ్యమంత్రితోసహా పలువురు నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మృతులకు ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గతంలో శివారు ప్రాంతాల్లో పారిశ్రామిక వాడల్లో జరిగే అగ్నిప్రమాదాలు ఇటీవల కాలంలో జనవాసాల్లో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న గోదాముల్లో జరుగుతున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రమాదాలు జరిగినప్పుడు భవిష్యత్తులో పునరావృతంకాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా చర్యలు తప్పవని హెచ్చరికలే తప్ప ఆచరణ లేకుండాపోవడంతో ఈ ప్రమాదాలకు అంతే లేకుండాపోతున్నది. చట్టవ్యతిరేకంగా సాగుతున్న వాణిజ్యసంస్థలు, చిన్నాచితక గోదాములు, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. వీటిగురించి పోలీసులు,మున్సిపల్ అధికారులు అగ్నిమాపక అధికారులు పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. ఫలితంగా తరచుగా చోటుచేసుకుంటూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నాయి. ఈ యేడాది చివరిలో రామ్‌గోపాల్ పేటలోని ఓ ఆరు అంతస్తుల భవనంలో సంభవించిన అగ్నిప్రమాదం భారీ నష్టాన్ని చేకూర్చింది. చుట్టుపక్కల ఉన్న ప్రజలను ఉన్నపళంగా ఖాళీ చేయించి మంటలను ఆర్పేందుకు అగ్నిమాపకదళం జంటనగరాల్లోని అన్ని ఫైర్ ఇంజన్లను సమీకరించి దాదాపు ముప్ఫైగంటలకుపైగా శ్రమించాల్సి వచ్చింది. మళ్లీ మార్చినెలలో సికింద్రాబాద్‌లో స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన మరొక భారీ ప్రమాదం ఆ ప్రాంత ప్రజల్లో కలవరం రేపింది. ఈ ప్రమాదంలో ఆరుగురు నిరుద్యోగ యువకులు మరణించగా మరో అరడజను మందికిపైగా గాయపడ్డారు. గతయేడాది మార్చి నెలలో సికింద్రాబాద్‌లోని బోయిగూడ వద్ద ఒక టింబర్ డిపోలో జరిగిన అగ్నిప్రమాదంలో ఏకంగా పదకొండు మంది మరణించారు. వీరంతా పొట్టకూటికోసం బీహార్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన వలస కూలీలు. ఈ 11 మంది సజీవదహనం కావడంతో దేశవ్యాప్తంగాసంచలనం రేగింది. గతయేడాది సెప్టెంబర్ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో సమీపంలోని ఒక హోటల్‌లో సంభవించిన ప్రమాదంలో ఎనిమిది మంది దుర్మరణం పాలయ్యారు. ఆ తర్వాత రామ్‌గోపాల్‌పేటలో జరిగిన మరో ప్రమాదం లో ముగ్గురు కాలిబూడిదైపోయారు. తాజాగాసోమవారం జరిగిన ప్రమాదానికి కారణాలపై దర్యాప్తునకు ఆదేశిస్తున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. యధాప్రకారం ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. వాస్తవంగా చూస్తే జంటనగరాల శివార్లలోని కొన్ని పరిశ్రమల్లో ఈ ప్రమాదాలు గతంలో ఎక్కువగా సంభవించేవి. నేడు పారిశ్రామికవాడలతోపాటు స్క్రాప్ గోదాములు, ప్లాస్టిక్ వస్తువుల గోదాములు, టింబర్‌డిపోలు,హోటళ్లు, వాణిజ్య సంస్థలతోపాటు అపార్ట్‌మెంట్లలోని సెల్లార్లలో ఉన్నబట్టల నిల్వలు, రసాయనికాలు ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. ఇలా జనావాసాల మధ్యలో టింబర్‌డిపోలను పేలుడుకు ఆస్కారాలున్న రసాయనికాలను శివారు ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఎంతైనా ఉందనేది పాలకులకు తెలియందికాదు. అయినా ఆ వైపు దృష్టిసారించలేకపోతున్నారు. నాంపల్లి బజార్‌ఘాట్‌లో జరిగిన ప్రమాదానికి కారణమైన రసాయనికాల నిల్వల విషయంలో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు కూడా ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. అయినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా పాలకులు రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా అమాయకుల ప్రాణాలు తీస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకుంటున్న ఈ గోదాములు, రసాయనిక నిల్వల కేంద్రాలు శివారు ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఉంది.

మనిషి మనసులో మెరుస్తున్న లక్షణాలు అనేకం ఉన్నాయి. వాటిలో విచక్షణ కన్నా ఉపయోగకరమైంది మరొకటి లేదు.



ఎడిసన్

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



గాంధీజీ

# ప్రజావాక్కు



## రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

**లోక్‌సభ,** రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం సీట్లు మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు పాస్‌కావడం హర్షణీయం. అయితే ఈ రిజర్వేషన్లు మరో ఆరేళ్ల తర్వాత మాత్రమే అమల్లోకి వస్తాయని రాజ్యాంగ సవరణ బిల్లులో పేర్కొనడం జరిగింది. దీనికి కారణాలు ఏమైనా కాంగ్రెస్‌తోసహా అన్ని ప్రతిపక్ష పార్టీలు బాధ్యతగా మెలగాలి. మహిళా రిజర్వేషన్లను మరో ఆరేళ్ల తర్వాత కాకుండా తక్షణమే అమలు చేయాలని ఇతర రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. సుదీర్ఘకాలం ఎదురు చూసిన తర్వాత దాని ఫలితాలు మన మహిళలు అనుభవించబోతున్నారు. ఈలోగా అన్ని రాజకీయ పార్టీలు తక్షణం జరగబోయే ఎన్నికల్లో 33శాతం సీట్లను మహిళా అభ్యర్థులకు స్వచ్ఛందంగా కేటాయించి ఆదర్శంగా నిలవాలి. డిమాండ్ చేయడం ప్రాధాన్యంకాదు. రాజ్యాంగ సవరణ బిల్లుతో ప్రమేయం లేకుండా ఎన్నికల్లో మహిళలకు సీట్లు కేటాయించి రాజకీయ పార్టీలు తమ నిబద్ధత చాటుకోవాలి.

**-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా**

## కారుణ్య నియామకాలు చేపట్టాలి

**కొవిడ్** కారణంగా మరణించిన ఆదర్శపాఠశాలల ఉపాధ్యాయుల కుటుంబాలకు మానవతా కారణాలతో కుటుంబంలో అర్హత గల వ్యక్తికి కారుణ్య నియామకాల అవకాశం ఇవ్వాలనే విజ్ఞప్తిని పరిశీలించాలి. ఈయేడాది జులైలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధారణ పరిపాలనశాఖ వారి ఉత్తర్వులు 1473ప్రకారం మరణించిన ఉద్యోగులకుటుంబాలలో అర్హతగల వారికి గ్రామ, వార్డు సచివాలయంలో కారుణ్య నియామకాలు ఇచ్చేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించింది. కాని ఆదర్శ పాఠశాలలకు వర్తింపచేయడంలో సాంకేతికకారణాల అడ్డుతగులుతున్నాయి. తగు సవరణలు ద్వారా ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల కుటుంబాలకు కూడా కారుణ్య నియామకాలు వర్తింపచేసే అవకాశాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. 164 ఆదర్శ పాఠశాలలు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తున్నాయి.

**-బి.సురేష్, శ్రీకాకుళం జిల్లా**

## విలువలు నేర్పాలి

**పాఠశాలల్లో** సిలబస్ కేవలం మార్కుల కోసమే కాదు, సమకాలీన సమాజంలో జీవించడానికి ఉపయోగపడాలి. ఆరోగ్యం, సాధారణంగా వచ్చేవ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎథిక్స్, నలుగురితో ఎలా మాట్లాడాలి. ఎలా మెలగాలి, నలుగురికి సహాయం ఎలా చేయాలి, ప్రాథమిక హక్కులు, విధులు వగైరా సిలబస్‌లో ఉండాలి.

**- వి.కనకమ్మ, విశాఖపట్నం**

## ఉచితాలతో ఖజానా ఖాళీ

**ఎన్టీఆర్** ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. చీరెలు,ధోవతులు, రెండు రూపాయలకు కిలో బియ్యం, పప్పులు ఉప్పులు ఇచ్చి ప్రభుత్వ ఖజానాలో పైసా లేకుండా చేశారు. ఇప్పుడు కెసిఆర్ కూడా ఎన్టీఆర్‌లానే చేస్తున్నారు. మహిళలకు షాదీ ముబారక్ పేరుతో డబ్బులు ఇస్తున్నారు. చీరెలు మెట్టలు, మంగళసూత్రాలు వస్తు సామాగ్రి ఉచితంగా ఇస్తున్నారు. అన్ని వయసుల వారికి పెన్షన్ ఇస్తున్నారు. ఇవికాక రైతుబంధు, దళితబంధు, మహిళాబంధు ఆ బంధు ఈ బంధుఅని చెప్పి వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తున్నారు. ఓట్లకోసం అధికారం కోసం ఏమేమో చేస్తున్నారు. ఏమైనా అంటేరాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం,సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అంటారు. టిఆర్ఎస్ ప్రభుత్వమే కాదు గతంలో పనిచేసిన కాంగ్రెస్ అంతకన్న ముందు తెలుగుదేశం పార్టీలు కూడా పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందించాయి. అయితే వీరిలాగే ఇంత భారీ ఎత్తున ఉచితాల జోలికి పోలేదు.

**-రాశి, హైదరాబాద్**

## మౌలిక సదుపాయాలు కల్పించాలి

**తెలంగాణ** రాష్ట్రంలో ఈ నెల30వ తేదీన శాసనసభకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో చాలా పాఠశాలలను పోలింగ్ కేంద్రాలుగా గుర్తిస్తారు. ఈపోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల రూపకల్పన జరగాలి. పోలింగ్ కేంద్రాలలో సరైన వెలుతురు ఉండేవిధంగా చూడాలి. అక్కడ ఉండే సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలి. వయోవృద్ధులు, వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి. వసతులు లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ఈ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల రూపకల్పన చేయడానికి సంబంధిత అధికారులు చర్యలుతీసుకోవాలి. వసతులు లేని పోలింగ్ కేంద్రాలపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి.

**-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్**

## పేదరికం పోగొట్టండి!

**మనదేశం** వేదభూమి,కర్మభూమిసింగపూర్, మలేషియాలు ఎందుకు. సాగునీరు, తాగునీరు ఇస్తే సరిపోతుంది. మన దేశంవ్యవసాయక దేశం. కట్టడాల వలన ప్రయోజనమేమి. దేవాలయాలు కట్టిస్తే దేశంలో పేదరికం పోదు. ప్రజలకు అన్నంపెట్టె ఉపాయం చూడాలి. దేశంలో ఇంకా కొన్ని చోట్ల ఆకలి, దారిద్ర్యం,నిరుద్యోగ సమస్య,పేదరికం పెరిగిపోతుంది. ఏ ప్రభుత్వాలు అధికారం లోకి వచ్చినా ముందు ప్రజల సంగతి చూడాలి.

**-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట**

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఓటర్లను ప్రభావితం చేసే పార్టీల 'డిక్లరేషన్లు'!

**రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్నటు వంటి ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు ఇచ్చిన పార్టీగా, బిసి ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన లాంటి సానుకూల అంశాలు బిజెపిలో ఉన్నప్పటికీ బలమైన బిసి అభ్యర్థులను పోటీకి దించడంలో కొంత వెనుకబడి ఉంది. అదేవిధంగా కాంగ్రెస్‌పార్టీ బిసిలకు తక్కువ సీట్లు ఇచ్చినప్పటికీ వారు ప్రకటించినటువంటి ప్రధానమైనటువంటి అంశాలు బిసిలకు ఎక్కువగా ఉపయోగపడే విధంగా ఉన్నాయనే చెప్పవచ్చు. ఈ ఎన్నికల్లో బిసిలకు సంబంధించినటు వంటి ఓటు బ్యాంకు కీలకంగా మారుతున్నటువంటి పరిణామంలో బిసిల అభివృద్ధికి, సంక్షేమానికి పలు పార్టీలు ప్రకటించినటువంటి డిక్లరేషన్లు కూడా ఓటర్లను ప్రభావితం చేస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.**

**డాక్టర్ కందగట్ల శ్రవణ్ కుమార్**

తెలంగాణలో ఎన్నికల సమరంలో బిసిలు కీలకంగా ఉన్న ఈ తరుణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి సభలో విడుదల చేసినటువంటి బిసి డిక్లరేషన్ ప్రకటన ఇతర పార్టీలో ప్రకటించినటువంటి డిక్లరేషన్ కంటే కొంత మెరుగైన స్థితలో ఉందని అర్థమవుతుంది. ఎందుకంటే ప్రస్తుత అధికారం పార్టీ బిసిలకు చేసినటువంటి పలు సంక్షేమ పథకాలకు భిన్నంగా, బిజెపి పార్టీ బిసిలకు ప్రకటించినటువంటి పలు అంశాలు, బిసి ముఖ్యమంత్రి అభ్యర్థి లాంటి పలు ప్రకటనలు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ బిసిల కోసం ఒక ప్రత్యేకమైనటువంటి బిసి డిక్లరేషన్ ప్రకటించడం ఆహ్వానించదగ్గ విషయం. ఈ డిక్లరేషన్‌లో ఉన్నటువంటి సాధ్యాసాధ్యాలు కూడా మనం లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రకటించినటువంటి బిసి డిక్లరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఆరు నెలల్లోనే కులగణన చేస్తామని దాని ఆధారంగా రిజర్వేషన్లు కూడా పెంచుతామని ప్రకటించింది. ప్రస్తుత కాలంలో కులగణన దేశంలో అత్యంత అవసరమైనటువంటి ఒక గుణాత్మక ప్రక్రియ దేశవ్యాప్తంగా పలుపార్టీలు, సంస్థలు కులగణనపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంపై పలు విధాలుగా ఒత్తిడి చేస్తున్నాయి. కర్ణాటక రాష్ట్రంలో కూడా కులగణన చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఇప్పుడు తెలంగాణలో కూడా కులగణన చేస్తామని ప్రకటించింది. ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం కులగణన చేయాలని గతంలోనే అసెంబ్లీలో సూత్రప్రాయంగా ప్రతిపాదించినా అది అమలు కాలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కులగణన చేస్తామని చెప్పడం కూడా స్వాగతించాల్సిన విషయమే ఒకరకంగా ఇది కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లని గెలవడానికి దోహదపడే అంశం. బిసి డిక్లరేషన్‌లో పేర్కొన్న బిసి యువకులకు వడ్డీలేకుండా పది లక్షల లోన్ ఇవ్వడం వల్ల కూడా బీసిలు ముఖ్యంగా యువత ఆర్థికంగా కొంత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఎందుకంటే యువతలో ఎక్కువ శాతం యువత బిసి వర్గాలకు చెందినవారే. అదేవిధంగా గౌడ్లకు 25శాతం కోట వైన్‌షాపులో కేటాయించడం, బిసి ఎలోకి ముదిరాజు, ముత్రాసి, తెనుగు, సామాజిక వర్గాలను మారుస్తామని చెప్పడం, వృత్తి బజార్ పేరుతో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని బ్రాహ్మణులు, వడ్రంగులు, రజకులు, కమ్మరి, స్వర్ణకారులు వంటి చేతివృత్తుల వారికి కూడా ఉచితంగా షాపింగ్ కాంప్లెక్స్‌లు కేటాయిస్తామని, గీత, చేనేత కార్మికులకు 50 యేళ్ల వృద్ధాప్య పింఛను వర్తింపచేశామని, బిసి కార్పొరేషన్లు ఫెడరేషన్ల కింద నమోదు అయిన ప్రతి సొసైటీకి పది లక్షల రూపాయలు ఆర్థికసాయం అందచేసి వాటికి క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహిస్తామని కూడా పేర్కొనడం జరిగింది. బిసిసంక్షేమానికి ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అందులోప్రతి






సంవత్సరం 20వేల కోట్లను అందచేస్తామని ప్రకటించడం జరిగింది. బిసిల అభివృద్ధికి కొంతవరకు ఇవి ఉపయోగపడినప్పటికి, ఈ డిక్లరేషన్‌లో పేర్కొన్నటువంటి అంశాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తేనే బిసిల సామాజికంగా ఆర్థికంగా ఎదగడానికి దోహదపడతాయి. ప్రస్తుం స్థానిక సంస్థల్లో అమలు చేస్తున్నటువంటి 23 శాతం రిజర్వేషన్లు ఉండగా వాటిని 42శాతం పెంచుతామని, దీనిద్వారా 23,973 మంది బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యం కూడా దక్కుతుందని వారు పేర్కొన్నారు. ఓ రకంగా ఇది స్థానికసంస్థల్లో బిసిలను రాజకీయంగా ప్రాతినిధ్యం చేయడానికి రాజకీయ సాధికారతకు కూడా ఉపయోగపడుతుంది. అదేవిధంగా విద్యారంగంలో ప్రతి మండలానికి ఒక గురుకులం, జిల్లాకు ఒక డిగ్రీ కళాశాల ప్రకటించడం కూడా మంచి విషయమే. ప్రధానంగా బిసి విద్యార్థులు నేడు ఎక్కువగా ఎదుర్కొంటున్నటువంటి సమస్య ఉన్నత విద్యలో పూర్తిస్థాయి ఉపకార వేతనాలు రాకపోవడం, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిటువంటి డిక్లరేషన్‌లో గొప్ప అంశం లక్షల రూపాయల ఆదాయం పరిమితి ఉన్న ప్రతి బిసి విద్యార్థికి ఎటువంటి ర్యాంకు నిబంధన లేకుండా పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రకటిస్తామని పేర్కొనడం ఆహ్వానించదగ్గ విషయం. ఎందుకంటే ఇప్పుడు కేవలం పదివేల ర్యాంకులోపు ఉన్నటువంటి బిసి విద్యార్థులకు మాత్రమే పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుంది. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో చదువుతున్నటువంటి బిసి విద్యార్థులకు కూడా ఆర్థిక సాయం అందినప్పటికీ ఎక్కువ మంది మన రాష్ట్రంలో పలు ప్రొఫెషనల్ వృత్తి విద్య కోర్సులను చదువుతున్నారు. వారందరికి పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ రావడం లేదు. ర్యాంకు నిబంధన లేకుండా పూర్తిస్థాయి ఫీజులను చెల్లిస్తే బిసి విద్యార్థులు ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలనుసాధిస్తారు. అదే విధంగా మహాత్మా జ్యోతిరావుఫూలే విదేశీ నిధుల కింద సంవత్సరానికి కేవలం వందల సంఖ్యలోనే బిసి విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఈపథకం కింద ఎక్కువ మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లే విధంగా కాంగ్రెస్ పార్టీ పొందుపరిస్తే బావుండు. చివరగా బిసి డిక్లరేషన్‌కు సంబంధించినటువంటి అంశాలన్నీ బాగున్నప్పటికీ సంచార, అత్యంత వెనుకబడిన వర్గాలకు సంబంధించినటువంటి ప్రత్యేకమైనటువంటి హామీలు కూడా పొందుపరచాల్సింది. ఏదిఏమైనప్పటికీ బిసిలకు కావలసింది సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత కానీ బిసి ఆత్మగౌరవ భవనాలు కాదు. మన రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్నటువంటి ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు ఇచ్చిన పార్టీగా, బిసి ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన లాంటి సానుకూల అంశాలు బిజెపిలో ఉన్నప్పటికీ బలమైన బిసి అభ్యర్థులను పోటీకి దించడంలో కొంత వెనుకబడి ఉంది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ బిసిలకు తక్కువ సీట్లు ఇచ్చినప్పటికీ వారు ప్రకటించినటువంటి ప్రధానమైనటువంటి అంశాలు బిసిలకు ఎక్కువగా ఉపయోగపడే విధంగా ఉన్నాయనే చెప్పవచ్చు. ఈ ఎన్నికల్లో బిసిలకు సంబంధించినటువంటి ఓటు బ్యాంకు కీలకంగా మారుతున్నటువంటి పరిణామంలో బిసిల అభివృద్ధికి, సంక్షేమానికి పలు పార్టీలు ప్రకటించినటువంటి డిక్లరేషన్లు కూడా ఓటర్లను ప్రభావితం చేస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ●

# ఎన్నికల్లో సాంకేతికత ఫలించేనా?

**పూసాల సత్యనారాయణ**

ఎన్నికల సంఘం వినియోగించే ఆధునిక సాంకేతికత రాజకీయ నాయకుల ఆగడాలకు కళ్లెం వేసేనా! ఓటు హక్కు ఉన్న వారికి దిక్సూచి అయ్యేనా! అయితే ప్రజాస్వామ్యంలో ఓటింగ్ పద్ధతి గాడిలో పడినట్టే. ఎన్నికల నియమాలకు తిలోదకాలిచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరించే నాయకులకు సీ విజిల్ యాప్‌తో ముక్కుతాడు వేసినట్లే. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా నిబంధనను పాటించకపోయినా దానికి సంబంధించిన వీడియోలను, చిత్రాలను యాప్‌లో నమోదు చేస్తే రెండు గంటల వ్యవధిలోనే చర్యలు తీసుకునే వెసులుబాటు కల్పించడం గొప్ప విషయం అయినా దీని గురించి ప్రజలలో అవగాహన లేదు. పబ్లిసిటీ అంతకన్నా లేదు. అనుమతులు లేకుండా సభలు సమావేశాలు జరిపినవారిపై ప్రభుత్వం చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడవు. ప్రధాన ఎన్నికల అధికారి నిర్లక్ష్యం వహించిన అధికార పార్టీ ఒత్తిడికి లొంగిపోయినా ఫలితాలు శూన్యం. కొత్తగా వచ్చిన సువిధ యాప్‌తో ఎన్నికలబరిలో దిగిన వారు కార్యాలయానికి వెళ్లకుండానే సభలు నిర్వహించడానికి అనుమతులకు అవకాశం కల్పించింది. 48 గంటల ముందు ఈ యాప్‌లో నమోదు చేయవలసి ఉంటుంది. పోలీసు రెవెన్యూ ఎన్నికల సంఘం అధికారులకు సువిధ యాప్‌లో లాగిన్ సౌకర్యం కూడా కల్పించబడినది. నిబంధనలు నియమావళికి అనుగుణంగా ఉంటేనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుంది. విరుద్ధంగా ఉంటే తిరస్కరించడం జరుగుతుంది. కారణాలు సైతం చెప్పడం ద్వారా కొత్త విధానానికి నాంది పలికింది. ఎన్నికల సంఘం తీసుకొంటున్న చర్యలు అద్భుతంగా ఉన్నా అమలుకు నోచుకుంటాయా అన్నదే అనుమానం. ఓటును ఎలా సద్వినియోగం చేయాలి. దాని విలువ ఏంటి మొదలైన విషయాల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలి. 'ఓటు పిచ్చివాడి చేతిలో రాయి' అయితే ప్రజాస్వామ్యం కుప్పకూలిపోతుంది. దీనిని తీవ్రంగా పరిగణించి ఆచితూచి సమర్థవంతమైన అభ్యర్థికి ఓటు వేయవలసిన అవసరం ఉంది. అభ్యర్థి నేరచరిత్ర ఆస్తుల వివరాలు తెలుసుకోవడానికి ఎన్నికల సంఘం మరో అడుగు ముందుకు వేసి 'నో యువర్ కాండిడేట్ కె.వైసి' ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించడం ముదావహం. నామినేషన్ సందర్భంగా దాఖలు చేసిన ప్రమాణ పత్రాలను ఇట్టి వెబ్‌సైట్‌లో చూసే సౌకర్యం కల్పించారు. ఇది కాకుండా నలభైశాతంపైగా





వైఫల్యం ఉన్నవారికి ఎనభైఏళ్లకుపైబడిన వారికి ఇంటి వద్ద నుండే ఓటింగ్‌లో పాల్గొనడానికి ఈసి మొదటిసారి అవకాశం కల్పించడం గమనించదగిన విషయం. సెల్‌ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మొబైల్ సహాయంతో రిజిస్టర్ చేసుకొని ఓటిపి ఆధారంగా పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవచ్చు. పోటీచేసే అభ్యర్థులకు వాహనాల వాడకం కూడా కట్టుదిట్టం చేయడం శుభపరిణామం. యాప్ ద్వారా మాత్రమే అనుమతులు తీసుకోవాలి. రెండు వాహనాల కన్న ఎక్కువ వాడుకోదల్చుకుంటే అనుమతి తప్పనిసరి. లేనియెడల వాహనాలు సీజ్ చేయబడతాయి. ఎలక్షన్‌లలో దొరికే నగదు, మద్యం, డ్రగ్స్, బహుమతులు ఎప్పటికప్పుడు ఆయా సంస్థలకు అప్పగించడానికి డబ్బును బ్యాంక్‌లో డిపాజిట్ చేయడంతోపాటు ఐటి శాఖను సకాలంలో అప్రమత్తం చేయడానికి ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టంఅనే యాప్‌ను తీసుకొని రావడంతో అభ్యర్థి ఆటలు సాగనివ్వకుండా చేయడం ప్రాధాన్యత సంతరించుకొంది. దీనితోపాటు ఎలక్ట్రానికల్లీ ట్రాన్మిటెడ్‌పోస్టల్ బ్యాలెట్ సిస్టం' ప్రవేశపెట్టడంతో పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించవచ్చు. ఓటర్లకు సహాయకారిగా ఉండేందుకు మై ఓటర్ హెల్ప్ లైన యాప్‌ను కూడా ప్రవేశపెట్టి ప్రత్యేకతను చాటుకున్నారు. సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని ఓటర్ కార్డు నంబర్ నమోదు చేస్తే ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే అవకాశం ఉందో వివరాలు తెలుసుకోవచ్చు. జాబితాలో పేర్లు ఉన్నాయాలేదా అన్న విషయం తెలుసుకోవచ్చు. ఎన్నికల దీపావళిలో నోట్ల కట్టలను గుట్టలుగా వెదజల్లే అవకాశం లేకపోవచ్చు. ఎన్నికల సంఘం మొదటిసారిగా ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్‌యూనిట్స్ ఏర్పాటు చేయడంతో ఆర్థిక అవకతవకలను అరికట్టవచ్చు. అభ్యర్థి ఆస్తులు ఆదాయం అప్పుల చిత్రాల విశ్లేషణ ప్రక్రియ కూడా చేపట్టడంతో అభ్యర్థి ఆగడాలకు కళ్లెం వేసినట్లే అవుతుంది. ఐటివారిని రంగంలోకి దించి ఎన్నికల ఖర్చు కేసులు ఆస్తులపై డేగ కన్ను వేసింది. ఎన్నికల కమిషన్ గట్టినిఘా ఏర్పాటు చేయడంతో అభ్యర్థుల్లో ఆందోళన ప్రారంభమైంది. నగదు వస్తురూపేణా పంపకాలు చేయాలంటే జంకుతున్నారు. గత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పకడ్బందీ చర్యలు చేపట్టడంతో ఎన్నికలు సక్రమంగా జరిగే అవకాశాలు కనబడుతున్నాయి. ఏదిఏమైనా ఓటర్లలో నీతి నిజాయితీ ఉండి ఓటును సద్వినియోగం చేసినప్పుడే ప్రజాస్వామ్యం బతికిబట్టకడుతుంది. చట్టాలు నిబంధనలు కఠినతరం చేసినప్పటికీ ఫలితం శూన్యమే. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వంలో అవినీతి పెచ్చు పెరిగితే ఆకలి కేకలు అంబరాన్ని అంటితే పాలకులతోపాటు ఓటు వేసినవారిది కూడా తప్పే. ఎందుకంటే అగ్నికి ఆజ్యం పోసింది ఓటర్లే కావడం విశేషం. ఓటు మన భవితకు పునాది. ఇప్పటికైనా ఓటు హక్కు గలవారు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఓటును సద్వినియోగం చేసుకోవాలి. ●

# దళిత, గిరిజన మహిళల ఓట్లు కీలకమే

**డాక్టర్ ఆసయ్య ఐఐఎస్**

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు సాధారణ ఎన్నికలు ముఖ్యం. ఇప్పటికి 17సార్లు ఎన్నికలు జరిగాయి. 18వ సారి ఎన్నికలకు భారత్ సమాయత్తం అవుతుంది. ఎన్నికలలో భారత్ మొత్తం మీద 96 కోట్లపైగా యోజన ఓటర్లు ఉన్నారు. వీరిలో 43కోట్లమంది మహిళా ఓటర్లు ఉన్నారు. 96 కోట్ల ఓటర్లలో ఎప్పుడు అందరూ ఓటింగ్‌లో పాల్గొనలేదు. మొత్తం ఓట్లలో కేవలం 63 శాతం నుండి 68 శాతం వరకు మాత్రమే పోలైనాయి. అన్ని ఎన్నికల కమిషన్ లెక్కలు తెలుపుతున్నాయి. గెలిచిన నాయకులు కాని, ప్రధానులు, మంత్రులు గాని 50 శాతం కంటే ఎక్కువ ఓట్లు పొందలేదు. అంటే ఆ ఎన్నికలలో పోలైన ఓట్లలో మెజారిటీ ఓట్లను పొంది గెలుపును సాధించిన వారే. ప్రపంచంలో సజావుగా ఐదు ఏళ్లకు ఒకసారి ఎన్నికలు సజావుగా జరుగుతున్న దేశాలలో భారతదేశం ఒకటి. అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన అమెరికా ఈ రెండు దేశాలలో ఎన్నికలలో కాలమానం ప్రకారం ఖచ్చితంగా ఎన్నికలు జరగడంకద్దూ. భారత దేశంలో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువ. కారణం మన సంస్కృతి, సంప్రదాయాలు అడ్డువస్తుంటాయి. భారతదేశంలో నున్న 96కోట్ల మంది ఓటర్లలో సగం మంది 48 కోట్ల మంది మహిళలే. మహిళల్లో ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొనేది బడుగు, బలహీనవర్గాల వారే. అంటే ఆ మహిళలు తక్కువ ఆదాయ వర్గాల వారు. ఒంటరి మహిళలు ఎక్కువగా ఎన్నికల ఓటింగ్‌లో పాల్గొంటారు. దిగువ తరగతి మహిళలు ఎక్కువ మంది నిరక్షరాస్యులే ఎక్కువ. వీరి పార్టనర్స్ ఎక్కువగా ఎన్నికల పండుగలో పాల్గొంటారు. వారితోపాటు ఈ మహిళలు కూడా ఊరేగింపులు, బహిరంగ సభలలో పాల్గొనడంతోపాటు ఆయా పార్టీలకు తమ మద్దతును బహిరంగంగా తెలుపుతారు. మగవారితోపాటు సమానంగా 'ఆడవారు' కూడా ఎలక్టరల్ పాలిటిక్స్‌లో పాల్గొంటుంటారు. 2011 తరువాత గ్రామపంచాయతీ రాజ్ చట్టంను అనుసరించి ప్రాతినిధ్యం చట్టం అమలులోకి వచ్చింది. అందువలన ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా జెడ్‌పి ఛైర్మన్లు, సభ్యులు మండల ఛైర్మన్, సభ్యులుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను సీట్లు అనధికారికంగాను,మహిళలకు సర్వీసుల్లోను, చట్టసభల్లోను అమలు చేయడం జరుగుతుంది. జాతీయ, రాష్ట్రస్థాయిలో మహిళా కాండిడేట్స్ పోటీ చేయడానికి తగినంత మంది మహిళా నాయకులు ముందుకు రావడం లేదు. అందుకే పార్లమెంటులో లోక్‌సభ ఎన్నికలలో పోటీచేయడానికి మహిళా సభ్యులు దొరకరు. పాలకపక్షం తరఫున మహిళా అభ్యర్థులుంటారు. కాని ప్రతిపక్ష పార్టీకి మహిళా అభ్యర్థులు దొరకరు. కారణం తమ అభ్యర్థులు దొరకరు. 1952లో లోక్‌సభకు ఎన్నికయిన మహిళా సభ్యులు 18మంది మహిళలు ఎన్నికైతే 1957లో 22 మంది ఎంపిలు మహిళలు ఎన్నికయ్యారు. 1962లో 31 మంది 1967లలో 29 మంది మహిళా ఎంపిలు ఎన్నియ్యారు. 1971లో 21 మంది మహిళా ఎంపిలు ఇందులో ఇందిరాగాంధీ కూడా ఉన్నారు.



1977లో 19 మంది, 1980లో 28 మంది, 1985లో 43 మంది,1989లో 29 మంది,1992లో 38మంది అలా మహిళల సంఖ్య పెరుగుతూ 2014లో 62 మంది, 2019లో 63మంది ఎన్నికయ్యారు. వీరిలో బిజెపివారే ఎక్కువ మంది ఉన్నారు. ఎన్నికైన మహిళలందరూ ఉన్నత కులాల మహిళలేనని చెప్పవచ్చు. బడుగు, బలహీన,దళితులు, గిరిజన మహిళల ఓటర్లే ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. కాని వారు ప్రభుత్వంలో పనులు చాలా సులభంగా చేయించుకుంటారు. వారికి ప్రభుత్వంలో పలుకుబడి వారి వారి కుటుంబాలను బట్టి ఉంటుంది. పేద మహిళా ఓటర్లు దళిత, గిరిజన మహిళా ఓటర్లు సాధారణ ఎన్నికల కార్యకలాపాల ఊరేగింపులు, ఎన్నికల ప్రచారం తదితర విషయాలలో పాల్గొంటారు. ఈ మహిళలకు పార్టీల వారు ఆర్థిక సహాయాన్ని అందిం చుతారు. ప్రతి ఐదు సంవత్సరాలకు వచ్చే ఎన్నికలలో మహిళల సంఖ్య పెరుగుతూ వచ్చింది. 1980 తరువాత మహిళల ప్రాతినిధ్యం పెరుగుకుంటూ వచ్చింది. మహిళలకు టిక్కెట్లు ఇచ్చిన పార్టీలు జాతీయపార్టీలే. స్థానిక ప్రాంతీయంగా ఎన్నికలలో పాల్గొనే అవసరతను 1993, 1994 చట్టాలు కల్పించాయి. అదే విధంగా గిరిజన మహిళలు ఎన్నికలలో పాల్గొనే చట్టం పెసా చట్టం కల్పించింది. 1993, 1994 పంచాయతీ, మున్సిపాలిటీ చట్టాల ద్వారా మహిళా ప్రతినిధులు పంచాయతీరాజ్ చట్టంలో ప్రత్యక్షంగా ఎన్నుకోబడే గ్రామపంచాయతీ ప్రసిడెంట్, మండల ప్రసిడెంట్లు, జిల్లాపరిషత్ ఛైర్మన్లలలో మహిళలు 33శాతం రిజర్వేషన్ల అమలు కావాలి. లేని యెడల కేంద్రం పంచాయతీ సంస్థలకు ఇచ్చే నిధులు అందవు. అంటే మహిళల ప్రాతినిధ్యం తప్పనిసరిగా ఉండాలి. అదే రీతి కేంద్రప్రభుత్వం ఆర్థికశాఖ ద్వారా అందే నిధులు ముఖ్యంగా ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధుల విడుదలలో మహిళల ప్రాతినిధ్యం పాటించాలి. ప్రాంతీయంగా స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికలలో మహిళలకు ప్రాతినిధ్యం ఆర్థిక గ్రాంట్లు, నిధులు పొందడానికి కల్పిస్తున్నారు. అలాగే రాష్ట్రస్థాయిలో జరిగే ఎమ్మెల్యే, ఎంపిలు, ఎమ్మెల్సీ ఎన్నికలలోకూడా ప్రాతినిధ్య మహిళల కల్పించితే వారి సమస్యలకు పరిష్కారం సూచించుతారు. భారత్ పురుషాధిక్యత సమాజం కనుక రాజ్యసభలో కాని, రాష్ట్ర కౌన్సిల్‌లలో కాని మహిళలకు ప్రాతినిధ్యం ఉండుటలేదు. కనుక ఇటీవల కాలంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం తనకున్న పార్లమెంటరీ మెజారిటీతో 2024ప్రాతినిధ్య చట్టాన్ని తెచ్చారు. ఆ చట్టం ద్వారా మహిళలకు 2026సంవత్సరం తారువాతనే చట్ట సభలలో ప్రాతినిధ్యం లభిస్తుంది. ఈ చట్టం యుపిఎ ప్రభుత్వ హయాంలో రాజ్యసభలో ఆమోదించగా 24 సంవత్సరాలుగా పెండింగ్‌లో పడిపోయింది. కాని 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకొనిఈ మహిళా రిప్రజెంటేషన్ బిల్లు 2023ను ఆమోదింపచేశారు. ఆమోదించిన వెంటనే మహిళలకు ప్రాతినిధ్యం లభించకుండా 2026 తరువాతనే అమవుతుందని షరతులు విధించడం సబబుగాలేదు. ఏదిఏమైనా కాలయాపన జరిగిన 25సంవత్సరాలతర్వాత బిల్లుపాసైంది. కాని మహిళా రిప్రజెంటేషన్ చట్టం 2023లో కూడా కొన్ని లొసుగులు ఉన్నాయి. ఎస్సీ,ఎస్టీలకు బిసి మహిళలకు వారి నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం లభించవలసి ఉంది. తద్వారా దిగువ తరగతి మహిళలు కూడా పార్లమెంటులోను, రాష్ట్ర శాసన సభలలోను ప్రాతినిధ్యం పొందే వెసులుబాటు కలుగుతుంది. రాష్ట్రాలఎన్నికలైన, కేంద్రంలో సాధారణ ఎన్నికలైనా 'జెండర్ ఈక్వాలిటీ' ఉండాలని చట్టం పేర్కొంటుంది. కనుక బడుగు, బలహీనవర్గ మహిళలు కేవలం ఓటర్లుగానే ఉండిపోకుండా చట్టసభలలో ప్రాతినిధ్యం పొందే అవకాశాలు 2026 తర్వాత మెరుగవుతాయి. ●

# కుటీర పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి

**అంబాజీపేట , నవంబర్ 14, ప్రభాతవార్త :** కొబ్బరి ఆధారిత భారీ మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు



రావాలని స్టేట్ లీడ్ పిఎంఎఫ్ఎం ఈ సుభాష్, నాలుగు జిల్లాల కోఆర్డినేటర్ మారుతి, కోకోనట్ డెవలప్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కుమార్ వేలులు కోరారు. అంబాజీపేటలో కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ కార్యాలయంలో చైర్మన్ గణపతి వీర రాఘవులు అధ్యక్షతన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లా ్లడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి ఆధారిత కుటీర పరిశ్రమలు నెలకొల్పేందుకు ఉన్న అవకాశాలను వివరించారు. వర్జిన్ కోకోనట్ ఆయిల్, డెసికేటెడ్ కోకోనట్ పౌడర్, కోకోనట్ మిల్క్, ఎడిబుల్ ఆయిల్ నటాడీ, కోకో, కోకోనట్ వెనిగర్ వంటి అనేక పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం అందిసు ్తన్న రాయితీలను గూర్చి వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అందిసు ్తన్న రాయితీలను గూర్చి వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అందిసు ్తన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమల ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోకోనట్ బర్ఫీపై దరఖాస్తు ్తలను ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రీఛార్జ్ పర్సన్స్‌ల దరఖాస్తు చేసే విధానాన్ని వివరించారు. 35శాతం రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు ఉన్న అవకాశాలను వివరించారు. అంతకుముందు అయినవిల్లి మండలం నేదునూరులో ఉన్న కృషివల ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీకి చెందిన హైటెక్ నర్సరీని జిల్లా ఉద్యానశాఖాధికారి, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బివి రమణారావు సందర్శించారు. హైటెక్ నర్సరీ వివరాలను సమీక్షించి, కృషివల డైరెక్టర్స్, ఇన్వెస్టర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అడ్డాల గోపాలకృష్ణ, బొక్కా ఆదినారాయణ, ఉప్పుగంటి భాస్కరరావు, యాళ్ల వెంకటానందం, మాకిరెడ్డి పూర్ణిమ, అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెనకన మెట్ట గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన

## - రూ.153.8 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు
## - పాల్గొన్న మంత్రులు అంబటి రాంబాబు, తానేటి వనిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 14, ప్రభాతవార్త :** పేదల కొరకు పనిచేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, హోం మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. మంగళవారం కొవ్వూరు మండలం పెనకమెట్ట గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అంబటి రాంబాబు, హోంమంత్రి తానేటి వనిత, ఎంపి భరత్‌రామ్, ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, జి.శ్రీనివాస నాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి వైఎస్ జగన్ మోహనరెడ్డి అన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి గత నాలుగేళ్ల పాలనలో అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇళ్లు లేని నిరుపేదల సొంత ఇంటి కల సాకారం చేసే దిశలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు. గత నాలుగున్నర సంవత్సర కాలంలో జగనన్న ప్రభుత్వం బటన్ నొక్కడం ద్వారా పేదల బ్యాంకు ఖాతాలో రూ.2,35,000 లక్షల రూపాయలు జమ చేశామన్నారు. ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను



అమలు చేసు ్తన్నామన్నారు. జనవరి నుంచి 3వేల రూపాయల సామాజిక భద్రత పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 87శాతం మంది ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం వెనుక ప్రజలు ఉంటారనే నమ్మకంతో ధైర్యంగా ప్రజల ముందుకు వసు ్తన్నట్లు మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేయడం ఒక్కటే మన ముందు ఉన్న లక్ష్యం అని అన్నారు. ఈ మేరకు గత నాలుగున్నర ఏళ్ల కాలంలో సంక్షేమ పథకాలనున అమలు చేయడం జరిగిందన్నారు. నేడు ఆ దిశలో గ్రామస్థాయిలో మరింత మెరుగైన పాలన అందించే ప్రయత్నంలో సచివాలయ, ఆర్బీకే, హెల్త్‌సెంటర్ భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. ఈ పర్యటనలో భాగంగా కోటి ఏభై మూడు లక్షల ఎనభై వేల రూపాయలతో చేపట్టిన చేపడుతున్న రూ.35లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.25లక్షలతో నిర్మించిన పెనకమెట్ట సిసి మెయిన్‌రోడ్‌ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం రూ.5 0లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రైయిన్‌కు శంకుస్థాపన, రూ.22లక్షలతో నిర్మిసు ్తన్న దొమ్మేరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎరువుల గోడౌన్‌కు శంకుస్థాపన చేశారన్నారు.

# ఇంద్రకీలాద్రిలో సహస్ర లింగార్చన



సహస్ర లింగార్చన నిర్వహిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 14, ప్రభాతువార్త:** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈనెల15 అనగా బుధవారం నాడు శ్రీ అమ్మవారికి గాజుల అలంకారం చేయడానికి సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ ఇఓ ఇఓ కెఎస్ రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో మహిళలు దుర్గమ్మ ఆలయ ప్రాంగణమంతా గాజులను దండలుగా అమరుస్తున్నారు.

- వేదోక్తంగా సహస్ర లింగార్చన:

పవిత్రకార్తీకమాసం సందర్భంగా ఉదయం 9 గంటలకు సహస్ర లింగార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు.

- దుర్గమ్మకు గాజుల కానుక:

దుర్గమ్మ ఆలయంలో జరిగే గాజుల అలంకారానికి ఇఓ కెఎస్ రామారావుకు ఆలయ సిబ్బంది ప్రసాద్ స్నేహితులు గాజులను అందజేశారు. - దుర్గమ్మ సేవలో తెలంగాణ చీఫ్ సెక్రటరీ:

బెజవాడ దుర్గమ్మను తెలంగాణ రాష్ట్ర చీఫ్‌సెక్రటరీ శాంతి కుమారి మంగళవారం సేవించుకున్నారు. శ్రీ అమ్మవారికి సాయంసంధ్యాకాలంలో జరిగే పంచహారతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి శ్రీ మల్లేశ్వర స్వామివారికి జరుగుతున్న సహస్ర దీపాలంకార సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా సబ్‌కలెక్టర్ అదితిసింగ్ పాల్గొన్నారు.

**- అలరించిన నృత్య నీరాజనం:**

దుర్గమ్మ ఆలయంలో మంగళవారం జరిగిన నృత్య నీరాజనం భక్తులను అలరించింది. అయిగిరినందిని అంటూ

ప్రారంభమై చక్కనితల్లికి చాంగుభళా అంటూ కొనసాగి, నందగోపాల,

నమోనారాయణ, కొండలలో నెలకొన్న తదితర కీర్తనలకు ఎం మౌనిక బి హర్షవర్ధిని, యజ్ఞనందిని, మహి, బాల, కుసుమ, లిఃతలు అద్భుతంగా నర్తించారు.

# నెలరోజులుగా విధులను బాయ్‌కాట్ చేస్తున్న న్యాయవాదులు

## - న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించండి
## - సిఎంకు టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి లేఖ

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** గత నెలరోజులుగా విధులను బాయ్‌కాట్ చేస్తున్న న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సిఎం జగన్‌కు లేఖ రాశారు. వివరాలిలా ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని మేజిస్ట్రేట్, జిల్లా కోర్టులు గత నెల రోజుల నుంచి పనిచేయటం లేదని, హైకోర్టు మినహా మిగతా అన్ని కోర్టుల్లోని న్యాయవాదులు సమ్మెచేస్తున్నారని తెలిపారు.. గతంలో కక్షిదారులకు సంబంధించిన పిటిషన్‌పై ఒక్క రూపాయి న్యాయవాదుల సంక్షేమ స్టాంపును అంటించేవారని, ఇటీవల దీన్ని రూ.20కు పెంచారన్నారు.. ఇది న్యాయవాదులకు, అటు కక్షిదారులకు సమస్యగా మారిందన్నారు. దీన్ని యధావిధిగా అమలు చేయమని గత నెలరోజులుగా వేలాది మంది న్యాయవాదులు విధులను బహిష్కరించి సమ్మెచేస్తున్నారని తెలిపారు. దీంతో లక్షలాది మంది కక్షిదారులు, అలాగే న్యాయవాదులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

# బిటెక్ రవికి ఏం జరిగినా జగన్, పోలీసులదే బాధ్యత: లోకేష్

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** పుట్టిన ఊరు, గెలిచిన నియోజకవర్గం అయిన పులివెందుల వెళ్లాల్సివచ్చినా జగన్‌రెడ్డి గజగజా వణుకుతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. మంగళవారం రాత్రి ఈమేరకు ప్రకటన చేశారు.. పరదాలు, బారికేడ్లు, ముందస్తు అరస్టులు, దుకాణాల మూసివేత, చెట్ల నరికివేత ఇన్నిచేసినా.. ఓట్లేసిన జనాని చూడాలంటే జగన్‌రెడ్డి భయపడుతున్నారని పేర్కొనానరు.. సొంత నియోజకవర్గ ప్రజల్ని ఎదుర్కోలేని పిరికి పంద అన్నారు.. తన ఎన్నికల ప్రత్యర్థి టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవిని చూసినా భయపడుతున్నారని పేర్కొన్నారు.

# కాణిపాకం హుండీల ద్వారా 1.20 కోట్లు ఆదాయం

కాణిపాకం, నవంబర్ 14 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా 1.20 కోట్లు రూపాయలు ఆదాయంగా వచ్చింది. మంగళవారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ ఈఓ ఎ.వెంకటేశు ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా 20 రోజులకు గాను హుండీల ద్వారా 1,20,09,389 రూపాయలు ఆదాయంగా లభించింది. అలాగే 12 గ్రాముల బంగారు, రెండు కిలోల 20 గ్రాముల వెండి ఆదాయంగా వచ్చింది. అలాగే గోసంరక్షణ హుండీ ద్వారా 5.409 రూపాయలు ఆదాయంగా వచ్చింది. దీనితో పాటు 6,405 అమెరికా డాలర్లు, 5 ఆస్ట్రేలియా డాలర్లు,20 ఇంగ్లాడ్స్ ఫౌండ్స్, 20 కెనడా డాలర్లు, 30 సింగపూర్ డాలర్లు ఆదాయంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు రంగస్వామి, కోదండపాణి, శ్రీధర్‌బాబు, హుండీ ఇన్స్‌పెక్టర్ సుబ్బారెడ్డి, కాణిపాకం యూనియన్ బ్యాంకు, ఆలయ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.



# శివయ్యకు కోటి బిల్వార్చన

## అమ్మవారికి లక్ష కుంకుమార్చన

**శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా ధార్మిక నిలయంగా విరాలజిల్లుతుంది. తిరుపతికి సుమారు 34 కిలో మీటర్ల దూరంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తి ధార్మిక నిలయంగా ఉంది.ఇక్కడి ఆలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలు నిర్వహించటంతో దివ్యక్షేత్రం 'శివనామస్మరణతో పునీతమౌతుంది.' కాశిలో మరణం,శ్రీకాళహస్తిలో కాలుమోపటం మోక్షానికి మార్గమని గ్రంథాలు చెబుతున్నాయి.ఈ నేపధ్యంలో దివ్యక్షేత్రంలో ఈ ఏడాది కార్తీక మాసం స్వామికి కోటి బిల్వార్చన,అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహిస్తున్నారు.పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన స్వామికి బిల్వాలతో పూజించటం ఇష్టమని చెబుతారు.ఈ నేపధ్యంలో మంగళవారం స్వామి సన్నిధిలో కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలు' ప్రారంభించారు.

**శాస్త్రోక్తంగా ప్రారంభమైన అర్చనలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ఉదయం శాస్త్రోక్తంగా కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలు ప్రారంభమయ్యాయి. ఆలయంలోని సహస్రలింగేశ్వరుని సన్నిధి వద్ద కైలాసగిరి కొండకోనల్లోంచి తెచ్చిన బిల్వాలతో స్వామికి అర్చన చేయటం అలాగే దాతలు, దేవస్థానం భాగస్వామ్యంతో అందుబాటులో ఉంచిన కుంకుమలతో పూజలు ప్రారంభించారు.ఈ పూజలు27 రోజులు జరుగుతాయి. ఇందుకు గాను వందమంది వేదపండితులను వివిధ ప్రాంతాల నుంచి రప్పించారు.తమిళనాడులోని కాంచిపురం,ఇతర వేదపాఠశాలలు,అలాగే రాష్ట్రంలోని మూల మూలల్లో గల వేదపాఠశాలల నుంచి వేద పండితులను రప్పించారు.ఉదయం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు దంపతులు హాజరు కాగా ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్,పొరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షణలో కోటి బిల్వార్చన, కుంకుమార్చనలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా సహస్రలింగేశ్వరుని ఆలయం ఎదురుగా కలశ స్థాపన గావించారు. స్వామి అమ్మవార్లను ఆవాహన గావించుటకు వేద మంత్రాలను పఠించారు.దీక్షాధారణ గావించారు. తరువాత వేదపండితుల వేద మంత్రాలతో ఆలయం దద్దరిల్లింది.ఈ కార్యక్రమాల్లో ఆలయానికి చెందిన పొరోహితులు అర్ధగిరి స్వామి పూజలను పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్‌లు పూజల ఏర్పాటును జరిపించారు.ఆలయ వేదపండితులు మారుతీశర్మ,అర్ధగిరి స్వామి, సంగమేశ్వరశర్మ, విశ్వనాధ్‌శర్మ, అవినాష్ శర్మ, శ్రీనివాస శర్మ, హేమంత్‌శర్మ, కృష్ణమాచార్యులు, చైతన్య, జ్యోషులతో పాటు వంద మంది వేదపండితులు వేద మంత్రాలను పఠించారు. స్వామి నాధన్ బిల్వాలతో కుంకుమలతో పూజించారు.

**27 రోజుల పాటు అర్చనలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలకు సంబందించి పౌరోహితులు అర్థగిరి స్వామి వివరిస్తూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో పుష్కర కాలం తరువాత ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వామి వారికి కోటి బిల్వార్చన,అమ్మవారికి కోటి కుంకుమార్చనలు నిర్వహించాలని నిర్ణయించా రన్నారు. ఈ మేరకు అర్చకులు,వేదపండితులతో చర్చించిన మీదట నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ పూజలు లోక కళ్యాణార్థం నిర్వహించుటకు తీర్మానించారన్నారు. ఈ పూజలు 27 రోజుల పాటు నిర్వహిస్తామన్నారు.బహుళ చతుర్థశి అమావాస్య సందర్భంగా ముగిస్తుందన్నారు.

# యువతను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే ఎన్‌వైకేఎస్ లక్ష్యం

## - ఎన్‌వైకెఎస్ స్టేట్ డైరెక్టర్ ఏ.ఆర్.విజయరావు

**చిత్తూరురూరల్, నవంబరు 14 ప్రభాతవార్త:** యువతీ యువకులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది, దేశభక్తిని పెంపొందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే యువ కేంద్ర సంఘటన్ లక్ష్యమని ఎన్‌వైకేఎస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేటట్ డైరెక్టరు ఏఆర్ విజయరావు తెలిపారు. మంగళవారం నెహ్రూ యువకేంద్ర కార్యాలయంలో ఎన్‌వైకెఎస్ 51వ వ్యవస్థాపక దినోత్సవం, తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాన్ నెహ్రూ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, పురుషులకు అనేక రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు గ్రామీణ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి వారికి అవసరమైన క్రీడా పరికరాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే కాలానుగుణంగా కంప్యూటర్ సంబంధిత అనేక కోర్సుల నందు సైతం శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంవ్ర అకౌంట్స్ అధికారి ఎంసి బాబు, సపోర్టు స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు జోసెఫ్‌రాజు,నెహ్రూ యువకేంద్ర వాలంటీర్లు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా జగన్ పాలన

## - రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్



**బంగారుపాళ్యం, నవంబర్ 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు నిదర్శనం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన అని రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మెన్ ఎంబి కుమార్‌రాజా అన్నారు. మంగళవారం బంగారుపాళ్యం-1 సచివాలయం పరిధిలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి! కార్యక్రమంను వైకాపా నాయకులు చేపట్టారు. సచివాలయ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ నెహ్రూ చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. సచివాలయ పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనుల బోర్డులను కుమార్‌రాజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సంతోష జీవితంను గడపాలనే లక్ష్యంతో సిఎం వైఎస్ జగన్ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే అమ్మఒడి, విద్యావసతి, రైతు భరోసా, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేదోడు తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లబ్ధి అందేలా సంక్షేమ పథకాలకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద వైఎస్ఆర్‌సిపి జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసీ సోమశేఖర్, సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ కామరాజు, సింగిల్‌విండో చైర్మన్ దత్తత్రేయరెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ సర్దార్, వైకాపా నాయకులు జగదీష్, కిషోర్‌కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# సత్యసాయి జయంతి వేడుకలకు గవర్నర్‌ను ఆహ్వానించిన ట్రస్ట్ సభ్యులు



**పుట్టపర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త** భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను శ్రీసత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ప్రతినిధులు ఆహ్వానించారు. మంగళవారం విజయవాడలో రాజ్‌భవన్ నందు గరవ్నర్‌ను కలసి ఈ మేరకు ఆహ్వానించారు. మంగళవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలసి ఈ మేరకు ఆహ్వానించారు. సత్యసాయి 98వ జయంతి వేడుకలు ఈ నెల 23న జరగనున్నాయన్నారు. 22న 42వ సత్యసాయి యూనివర్శిటీ స్నాతకోత్సవం జరుగుతుందన్నారు. స్నాతకోత్సవంలో పాల్గొనడంతో పాటు 23వ తేదిన బాబావారి జయంతి వేడుకల్లో పాల్గొనాలని వారు ఆహ్వానించారు. ఇందుక గవర్నర్ సానుకూలంగా స్పందిస్తూ వేడుకలకు తప్పకుండా హాజరవుతానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గత నెలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించిన సంగతి తెలిసిందే. కరోనా కారనంగా గత మూడేళ్ళుగా ఈ వేడుకలకు దూరంగా ఉన్న నేపథ్యంలో, ఈ యేడాది 98వ జయంతి వేడుకలు పెద్దఎత్తు జరిగే అవకాశాలు ఉన్నట్లు ట్రస్ట్ వర్గాలు తెలియజేశాయి. గవర్నర్‌ను ఆహ్వానించిన వారిలో ట్రస్ట్ ప్రతినిధులు నాగనంద్, చలం, లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

# దళిత న్యాయవాది విజయ్‌కుమార్‌కు న్యాయం చేయాలి

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** 'వై ఎపి నీడ్స్ జగన్' అని వైకాపా నాయకులు అంటుంటే,, ఎపి దళితులు మాత్రం 'ఉయ్ హేట్ జగన్' అని నినదిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య అన్నారు. రాష్ట్రంలో దళితులకు జగన్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మంగళవారం తెదేపా జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు. నంద్యాల జిల్లా కొలిమిగండ్లలో దళిత న్యాయవాది మంద విజయ్‌కుమార్, తన తల్లిపపై వైకాపాకు చెందిన వారు దాడిచేశారని ధ్వజమెత్తారు. దళితులు నా మేనమామలు అంటున్న జగన్ దళితులపై గత నాలుగున్నరేళ్లుగా జరుగుతున్న అఘాయిత్యాల్లో ఒక ఘటనపై కూడ స్పందించకపోవటం దుర్మార్గం అని అన్నారు. దళితులపై ఆయన కపటప్రేమ చూపిస్తున్నారని దళితులందరికీ అర్థమైందన్నారు.

# దొంగ ఓట్ల నమోదులో కథ,స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ సిఎందే

## - టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ విమర్శ

**అమరావతి, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 5నెలల్లో ఎన్నికలు రానున్న తరుణంలో దొంగ ఓట్లు అటు ప్రజల్ని, ఇటు రాజకీయ పార్టీలను కలవరపెడుతున్నాయని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ పేర్కొన్నారు.. సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 10 మంది అంత కంటే ఎక్కువ కుటుంబ సభ్యులున్న ఇళ్ల సంఖ్య 1,57,939 ఉంటే, వాటిలో 24,61,676 మంది ఓటర్లు ఉన్నట్టు రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెప్పిందని, వాటిలో 2,52,767 మంది ఓటర్ల ఇంటి నంబర్లు ఉండటం, మరికొన్ని, అర్థంకాని విధంగా ఉన్నాయని విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెదేపాజాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ నాటికి రాష్ట్రంలో ఉన్న దొంగ ఓట్లలో 20శాతం ఓట్లను సరిచేశామని ఎన్నికల కమిషన్ ప్రకటించిందని, మరిమిగిలిన వాటి సంగతేమిటన్నదే ఇపుడు భేతాళ ప్రశ్నగా మారిందన్నారు.1,57,939 ఇళ్లలో20శాతం



సరిచేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌చెబుతున్నారని, ప్రతిరోజూ రాష్ట్రంలో దొంగ ఓట్లు నమోదుకావటం, అధికారులు సస్పెండ కావటం అనేవి నిత్యం జరుగుతూనే ఉన్నాయన్నారు.. ఇంత పెద్ద సంఖ్యలో దొంగ ఓట్ల నమోదు గల కారణాలు ఏమిటా అని ఆలోచిస్తే విస్తుగొలిపే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. కొంతమంది వ్యక్తులు దొంగ ఓట్లు నమోదు వెనుక ఉన్నారని, ప్రభుత్వ డేటా వ్యక్తులకు చేరుతోందన్నారు.. ఒక్కమాటల 'చెప్పాలంటే దొంగ ఓట్ల బాగోతంలో కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ మొత్తం జగన్‌రెడ్డే అని అన్నారు.. ప్రభుత్వం , రాజకీయపార్టీ, ఎన్నికల కన్సల్టింగ్ సంస్థ కలిపి చేస్తున్న నిర్వాకాల ఫలితమే యధేచ్ఛగా జరుగుతున్న దొంగ ఓట్ల నమోదు అన్నారు. రామ్ ఇన్ఫో సంస్థ ముసుగులో ఐప్యాక్ సంస్తే వలంటీర్ల ద్వారా ప్రజల వ్యక్తిత సమాచారం సేకరించి దొంగ ఓట్ల తంతులో కీలకపాత్ర పోషిస్తోందని దుయ్యబట్టారు. ప్రజల వ్యక్తిగత సమాచారం మొత్తం గుప్పెట్లో పెట్టుకున్న ఐప్యాక్ సంస్థ, ఓట్ల నమోదు,తొలగింపు, దొంగ ఓట్లపై దృష్టిపెటి ఒదన్నారు. ప్రభుత్వ ఆదేశాలు అంటూ వలంటీర్లు ప్రజల స్వేచ్ఛ, హక్కులు హరించేలా పనిచేస్తామంటే టిడిపి సహించదని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణమే యుద్ధప్రాతిపదికన దొంగ ఓట్ల తొలగింపుపై దృష్టిపెట్టాలని, వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే మొత్తం ఓటర్ల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

## ఘనంగా బాలల దినోత్సవం



సోంపేట, నవంబర్ 14 ప్రభాతవార్త

అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అభం శుభం తెలియని పసి మనసుల పూతోటలో అప్పుడే పరిమళించే పువ్వులు అందుకు సూచికంగా మన దేశంలో జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం రోజున జరుపుకునే బాలల దినోత్సవం సోంపేట మండలం ఎర్రముక్కాం మండల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పిల్లలు సాంప్రదాయ దుస్తులు ధరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.రాజేశ్వరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, స్థానిక సర్పంచ్ బి.ఈశ్వరి, ఎంపీటీసీ పి.కూర్మారావు, విద్యాకమిటీ చైర్మన్ స్రవంతి, ఉపాధ్యాయులు, దుర్గాప్రసాద్, ప్రసాద్ కుంతీదేవి, గ్రామ సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తలరాత మార్చేది అక్షరం

### జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సువ్వారి సువర్ణ

ఆమదాలవలస, నవంబర్ 14 ప్రభాతవార్త



తలరాత మార్చేది అక్షరం అని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సువ్వారి సువర్ణ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 14 నుంచి 20 వరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశమంతా పిల్లలు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి విద్య యొక్క ప్రాముఖ్యత గుర్తించి ప్రతి ఒక్కరికి విద్య అవసరమని పలు పథకాలు అందజేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో గ్రంథాలయం అవసరమని గుర్తించారన్నారు. బాలల కోసం గ్రంథాలయ వారోత్సవాలు జరపడం మంచి శుభపరిణామన్నారు. వారోత్సవాలు చదువుకోవడానికి అలవాటు పడేందుకు ఏర్పాటు చేసినట్లు వివరించారు. మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలు అంటే ఎంతో ప్రేమాభిమానమన్నారు. మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తాలరాత మార్చేది అక్షరం అన్నారు. గ్రంథాలయాల్లో అందరికీ అందుబాటులో అన్ని పుస్తకాలు ఉంటాయన్నారు. నేటి తరానికి గ్రంథాలయ విశిష్టతను తెలిపేందుకు వారోత్సవాలు జరుపుకుంటున్నట్లు వివరించారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పిల్లల పట్ల తమ ప్రేమాభిమానం చూపించినట్లు పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

## అదనపు కట్నంపై కేసు నమోదు

జలుమూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని కొండపోలవలస గ్రామానికి చెందిన తర్ర శరణ్యశ్రీ అలియాస్ స్వాతి ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్సై పారినాయుడు తెలిపారు. వివరాలు ఇచ్చిన ప్రకారం ముద్దాయిలు తర్ర సురేష్ (భర్త), రూపావతి (అత్త) బాలభాస్కరరావు (మామ), సరోజరాణి (ఆడపడుచు) వీరు ఫిర్యాదుకు రెండు సంవత్సరాల నుంచి శారీరకంగా, మానసికంగా వేధించి అదనపు కట్నం తెమ్మని వేధిస్తున్నట్లు ఫిర్యాది ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై పారినాయుడు తెలిపారు.

## సబ్‌కలెక్టర్ సందర్శన

సారవకోట, నవంబర్ 14 ప్రభాతవార్త

సారవకోట మండలంలో టెక్కలి సబ్‌కలెక్టర్ కోమల మంగళవారం అన్నుపురం ఆర్‌బికె కేంద్రం, చిన్న గుజ్జువాడ అంగన్వాడీ కేంద్రం, ప్రాథమికోన్నత పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు అడిగారు. అంగన్వాడీ పిల్లలు భోజనం మెనూ, పాఠశాల మెనూ సౌకర్యాలు పరిశీలించారు. మదనాపురం నాలా వసూలు, జమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ హనుమంతరావు, ఐసిడిఎస్ పీడీ కంచి కామాక్షి వైస్ ఎంపీపీ అసిరయ్య, సర్పంచ్‌లు బాబూరావు, పొన్నాడ స్వాతి మోహనరావు, రెవెన్యూ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## కుంటిభద్రలో మాస్టర్ శిక్షకుల ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగం

కొత్తూరు, నవంబర్ 14 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామానికి చెందిన గులివిందల బాలకృష్ణ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ఏపీసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం పంట కోత ప్రయోగం చేయడమైనది. వ్యవసాయ క్షేత్రంలో వరి ఎంటియు 1224 వేయడమైంది. ఈ పంట కోత ప్రయోగానికి స్థానిక ఎంపీటిసి ఎ.నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట కోత ప్రయోగం ఎందుకు చేయాలో రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయానికి ఇతర పురుగుమందులు వ్యవసాయానికి మధ్య దిగుబడి తెలుసుకోవడానికి ఈ పంట కోత ప్రయోగం కొలమానంగా ఉపయోగపడుతుందన్నారు. ఎటువంటి రసాయన పురుగు మందులు, ఎరువులు వేయకుండా ప్రకృతి వ్యవసాయ ద్రావణాలు, కషాయాలతో సేద్యం చేయడం పది మందికి ఆరోగ్యవంతమైన ఆహారం అందజేయాలన్న ప్రధాన సంకల్పంతో ఈ సేద్యం చేస్తున్నట్లు రైతు తన అనుభవాలు చెప్పడం జరిగిందన్నారు. అలాగే కుంటిభద్ర గ్రామంలోని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేస్తామని ఎంపీటీసీ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎ.నాగేశ్వరరావు, ఎంటి సూర్యనారాయణ యూనిట్ ఇన్‌చార్జ్ జగన్, పెంటయ్య, చిన్నమ్మి, గోవింద్, ఐసిఆర్‌పిలు, మహాలక్ష్మి, స్వాతి, శ్రీలత, మాధవి, ముఖలింగం, చిన్న దుర్గారావులతో సహా ప్రకృతి వ్యవసాయ రైతులు గోవిందరావు, జోగినాయుడు, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చాపర సచివాలయం పరిధిలో జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం

మెళియాపుట్టి, నవంబర్ 14 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని చాపర సచివాలయం పరిధిలో శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిబద్ధతతో కూడిన కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి బలమని, కష్టపడి అందరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక రకాల సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో నిరుపేదలకు అందుతున్నాయని ఈ సందర్భంగా అన్నారు. కులం, మతం, పార్టీ వర్గం చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వమని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలను ఇంటింటికి చేరవేయవల్సిన బాధ్యత మన పార్టీ కార్యకర్తలపై, నాయకులపై ఉందని అన్నారు. రాబోయే కాలంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించాల్సిన బాధ్యత మన భుజస్కంధాలపై మన వేసుకోవాలని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని రకాల సంక్షేమ పథకాలు వారి గడపకే చేర్చే విధంగా వాలంటీర్లు మరియు గృహసారథులు సచివాలయ కన్వీనర్లు కృషి చేయాలని ప్రభుత్వానికి మంచిపేరు తీసుకు రావాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు పల్లి యోగి, కరణం శశిభూషణ్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలే దేవుళ్లు సిఎం జగనన్నకు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, నవంబర్ 14 ప్రభాతవార్త



సిఎం జగనన్నకు రాష్ట్ర ప్రజలే దేవుళ్లని రాష్ట్రంలోని ప్రతి పేద ప్రజానీకానికి మేలు చేయడమే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం మండలంలోని కల్లట గ్రామ సచివాలయంలో రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గడిచిన 53 నెలలుగా సిఎం జగనన్న పరిపాలన అంతా పారదర్శకంగా కులమత రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రతి ఒక్కరి ఆశీస్సులు పొందుతున్న పురుషోత్తముడు సిఎం జగనన్న అని కొనియాడారు. కల్లట గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. కల్లట సచివాలయంనకు 24.50 కోట్లు రూపాయలు అన్ని విధాలుగా లబ్ధి పొందినట్లు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, మండల జెసిఎస్ కన్వీనర్ ఎ.వి.సురేష్, సర్పంచ్ లావేటి లీలావతి, గోవిందరావు, పాండ్రంకి నీల మోహనరావు, ఎంఎల్‌ఓ సిహెచ్ రాజా, పొట్నూరు సింహాచలం, సచివాలయ కన్వీనర్‌లు రెడ్డి ఢిల్లేశ్వరరావు, రెడ్డి జగదీశ్వరరావు, మామిడి చిరంజీవినాయుడు, ధర్మాన ధనుంజయరావు, నక్క కన్నబాబు, నక్క ఆనంద్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ ఏఓ వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన మాయమాటలను నమ్మవద్దు : ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు



నెల్లిమర్ల, నవంబరు 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట వార్డు సచివాలయం -1లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు)తో కలిసి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్ఏ బడ్డుకొండ మాట్లాడుతూ అధికార దాహంతో ప్రజలను మభ్యపెట్టేందుకు ఆరెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఏపి దేశంలోనే ముందంజలో ఉందని అన్నారు. ఈ వార్డు సచివాలయ పరిధిలో 22 కోట్ల రూపాయిల ఆర్థిక లబ్ది పొందారని ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. జరజాపుపేటను తన హయాంలోనే అభివృద్ధి చేశానని, ఇంకాఎంతో చేయాల్సి ఉందని అన్నారు. మళ్లీ జగన్‌మోహనరెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సముద్రపురామారావుతో పాటు నగర పంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ కారుకొండ వెంకటకృష్ణారావు పార్టీ నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, పోలుబోతు నారాయణమూర్తి, నల్లి శివ, మాత సంధ్య, కనకల హైమావతి, తుమ్ము వెంకటరమణ, మద్దిల వాసు, మద్దిల శ్రీను, నల్లి శేఖర్, నౌపడ శ్రీనివాసరావు, జసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, ఆర్ఐ రాజ్యలక్ష్మి, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారు ఓటరుగా నమోదు కావాలి

నెల్లిమర్ల, నవంబరు 14 ప్రభాతవార్త



18 ఏళ్ల వయసు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు కావాలని ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ ఎన్‌వివిఎస్ మూర్తి సూచించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఓటు విలువపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఓటు విలువను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. అర్హులైన విద్యార్థులు ఫారం-6ను ఆన్‌లైన్‌లో కూడా పూర్తి చేసి అప్లై చేసుకోవచ్చని అన్నారు. డీన్ డాక్టర్ సన్నీడియోల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపే ప్రజల భవిష్యత్

మెంటాడ, నవంబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని కంటుభుక్తవలస, ఎంకంపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చలుమూరు వెంకటరావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొనగా గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి భవిష్యత్ గ్యారంటీ కరపత్రాలతో స్వయాన ప్రజల సమస్యలు అడిగితెలుసుకుని భవిష్యత్ గ్యారంటీ మ్యానిఫెస్టోను వివరించడం జరిగింది. అనంతరం గుమ్మడి సంధ్యారాణి ప్రజావేదికలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే ప్రజలకు భవిష్యత్ ఉంటుందని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరచి ప్రజలకు అమలు చేయడంలో విఫలమైందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే మహిళలకు, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రజలు వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చలుమూరి వెంకట్రావు, టీడీపీ సీనియర్ నాయకులు గొర్లె ముసలి నాయుడు, గేద్ద అన్నవరం ఎంపిటిసి రెడ్డి ఎర్రినాయుడు, రెడ్డి ఆదినారాయణ, పడాల గంగునాయుడు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా వైసీపీ నీడ్స్ జగన్

గరివిడి, నవంబర్ 14 ప్రభాతవార్త



గరివిడిలో అట్టహాసంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కొండపాలెం పంచాయతీ పరిధిలో తొలుత అభివృద్ధి పనులు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గరివిడి పట్టణంలో వైకాపా నాయకులు బ్రహ్మాండమైన బైకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కార్యకర్తలు చేసిన నినాదాఉల మార్మోగాయి. మళ్ళీ జగన్ కావాలి, జగన్ రావాలి, జగనే మా వెలుగు, మా బతుకు అంటూ వైకాపా కార్యకర్తలు చేసిన నినాదాలు పట్టణ ప్రజలను విశేషంగా ప్రభావితం చేశాయి. మండల జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఎంపిపి, మాజీ ఎ.ఎం.సి చైర్మన మీసాల విశ్వేశ్వరరావు, ఇతర వైకాపా నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి చేసిన మేలు చూసి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కొణిశి కృష్ణంనాయుడు, వలిరెడ్డి లక్ష్మణ, పొన్నాడ కుమారి, పి.ప్రమీల, బొంపల్లి వెంకటరావు, శివుకు కాంతారావు, పి.కుమార్, బమ్మిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బస్సు యాత్రను విజయవంతం చెయ్యాలి-మజ్జి శ్రీనివాసరావు

శ్రీకాకుళం, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి



నవంబరు 16వ తేదీన రాజాం నియోజకవర్గ పరిధిలో జరిగే వైసీపీ సామాజిక, సాధికార బస్సు యాత్రను విజయవంతం చెయ్యాలని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు పార్టీ వర్గాలకు పిలుపునిచ్చారు. రాజాం నియోజకవర్గ పరిధిలోని సంతకవిటి మండలానికి చెందిన పార్టీ ముఖ్యులు, ప్రజా ప్రతినిధులతో ఆయన బస్సు యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గడచిన నాలుగున్నరేళ్ళలో సీఎం జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు ఈ బస్సు యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీ వర్గాలకు ప్రాముఖ్యతనిచ్చి వారికి నామినేటెడ్ పోస్టులతో పాటు పార్టీలో గుర్తింపు ఇచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. సమిష్టిగా కృషి చేసి రాజాం నియోజకవర్గ పరిధిలో జరిగే బస్సు యాత్రను విజయవంతం చెయ్యాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, శ్రీకాకుళం జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్ రావుతో పాటు నవరత్నాల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నారాయణమూర్తి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులను జగన్ దగా చేస్తున్నారు-కింజరాపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి



జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం రైతుల్ని దగా చేస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. శ్రీకాకుళంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో కరువు పరిస్థితులు విలయ తాండవం చేస్తున్నాయన్నారు. అయినా, సీఎం జగన్‌కి చీమ కుట్టినట్టుగా కూడా లేదని విమర్శించారు. రైతుల్ని ఎలా ఆదుకోవాలనే ఆలోచన లేకపోగా మరింతగా వివక్ష చూపిస్తున్నారని విమర్శించారు. కనీసం ఇప్పటి వరకూ జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. వర్షాల గురించి, పంటల పరిస్థితి గురించి వాతావరణ శాఖ ముందస్తుగానే హెచ్చరికలు జారీ చేసినా ఎందుకు పట్టించుకోలేదని రామ్మోహన్ ఈ సందర్భం గా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైనప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు సాంకేతికత ఆధారంగా రైతులకు అండగా నిలిచి ఆదుకున్నారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కరువు విలయ తాండవం చేస్తుంటే మంత్రులు, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారని, ఏం చేశారని ప్రశ్నించారు. వాస్తవ పరిస్థితులను మరుగున పెట్టి ఈ ప్రభుత్వం కేవలం 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం సిగ్గుచేటని ఆక్షేపించారు. వ్యవసాయ శాఖా మంత్రి, ఇరిగేషన్ శాఖా మంత్రి అసలున్నారా అని, ఉంటే ఎక్కడు న్నారని రామ్మోహన్ ప్రశ్నించారు. సమయం, సందర్భం లేకుండా అవకాశం వచ్చినప్పుడల్లా పలు వేదికల్లో చంద్రబాబుని, తెలుగుదేశం పార్టీని దుమ్మెత్తి పోస్తూ ఊకదంపుడు ఉపన్యాసాలతో అనర్గళంగా మాట్లాడే ఇరిగేషన్ శాఖా మంత్రి ఇప్పుడెందుకు మాట్లాడడం లేదని, ఎందుకు మాట్లాడరని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గుండ లక్ష్మీదేవి, పార్టీ అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, పార్టీ నాయకులు మాదారపు వెంకటేష్, ఎస్వీ రమణ మాదిగ, మెండ దాసునాయుడు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## జ్ఞానభారతిలో మీనాబజార్

ఇచ్ఛాపురం, నవంబర్ 14 ప్రభాతవార్త



స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో మీనా బజార్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సుమారు 40 రకాల పిండి వంటలు, కూల్ డ్రింక్‌లు బజారులో విక్రయాలు ప్రారంభించారు. 12 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ఎఓ ప్రేమ్‌ఖాన్, హెచ్ఎం రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ఎం రషీదా సుల్తానా జన్మదినం సందర్భంగా బర్త్‌డే కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు.

## వైసిపిపై కలిసి పోరాడి విజయం సాధిద్దాం : మాజీ ఎమ్మెల్యే

లక్కవరపుకోట, నవంబర్ 14 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ జనసేన కలిసి విజయం సాధించాలని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోళ్ళ లలితకుమారి అన్నారు. మంగళవారం ఆమె పార్టీ నేలతో కలిసి నూతనంగా ఎంపికైన ఎస్.కోట నియోజవకర్గ జనసేన సమన్వయ కర్త ఒబ్బిన సత్యనారాయణను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఇరువురూ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని తీర్మానించారు. జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేవరకు రెండు పార్టీల నేతలు, కార్యకర్తలు అలుపెరగని పోరాటం చేయాలన్నారు. రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన నుంచి ప్రజలని కాపాడేందుకు ఇరువురు కలిసి పోరాడక తప్పదన్నారు. త్వరలోనే ఇరు పార్టీల నేతలు, కార్యకర్తల సమావేశానికి ముహూర్తం ఖరారు చేస్తామన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీఏ రాంప్రసాద్, మల్లా రామకృష్ణ, వేపాడ మండల పార్టీ అధ్యక్షుడు కె.రమణమూర్తి, ఎల్.కోట, జామి, జనసేన మండల పార్టీ అధ్యఓఉడు ఫిరోజ్, వర్మరాజు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు సెంచూరియన్ విద్యార్థి

నెల్లిమర్ల, నవంబరు 14 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం గుండివిల్లి పేటలో ఈ నెల 17వ తేదీనుంచి జరుగునున్న రాష్ట్ర స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు సెంచూరియన్ విశ్వవిద్యాలయం బిబిఎ విద్యార్థి బి.ఆది నారాయణ ఎంపిక య్యారు. ఈ సందర్భంగా యూనివర్శిటీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రశాంత్‌కుమార్ ఆదినారాయణ ను అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎదగాలని, ప్రతిభ కనబరిచి పతకాలుసాధించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ, కోచ్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.


## గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల, నవంబరు 14 ప్రభాతవార్త

గ్రంథాలయాలను విద్యార్థులు సది ్వనియోగం చేసుకోవాలని వైసిపి పట్టణ నాయకుడు గంటా అప్పలరాజు సూచించారు. నెల్లిమర్ల శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను అప్పలరాజు మంగళవారం లాంఛనంగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ పోటీ పరీక్షల పుస్తకాలు గ్రంథాలయంలో ఉచితంగా లభిస్తాయన్న విషయాన్ని ప్రతి విద్యార్థితెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షల పై దృష్టి సారించాలని అన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పల్ల లక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు

## బొత్స ఎందుకు మాట్లాడడం లేదు ?

విజయనగరం, నవంబరు 14 (ప్రభాతవార్త ప్రతినిధి)



రాష్ట్ర విద్యా వ్యవస్థలో నెలకొన్న పరిస్థితుల గురించి మంత్రి బొత్స ఎందుకు మాట్లాడడం లేదని తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు ప్రశ్నించారు. "మా విద్యను, మా భవిష్యత్తును కాపాడండి" అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం విజయనగరం బాబామెట్టలోని ఎంఈవో కార్యాలయం వరకూ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతి రాజు పాత్రికేయులతో మాట్లాడుతూ ఒక్క ఏపీలో తప్పించి దేశంలోని ఏ ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థుల నమోదు శాతం తగ్గలేదని విమర్శించారు. విజయనగరం శాసనసభా నియోజకవర్గంలో అయితే ఏకంగా కొన్ని పాఠశాలల్నే ఎత్తేశారని ఆరోపించారు. ఒక్క ప్రజా ప్రతినిధి గానీ, ఒక్క మంత్రి గానీ దీని గురించి మాట్లాడడం లేదని ఆక్షేపించారు. రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులను చదువుకి, వారి భవిష్యత్తుకి దూరం చేసిన ప్రభుత్వమిదని ఆరోపించారు. దీని గురించి సంబంధిత శాఖా మంత్రిగా బొత్స ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. విద్యార్థినీ విద్యార్థుల ప్రాథమిక హక్కుకి భంగం కలిగిస్తూ వారి భవిష్యత్తుతో ఈ ప్రభుత్వం ఆడుకుంటోందని నిష్టూరమాడారు. ఈ ప్రభుత్వానికి, ఈ మంత్రులకు సిగ్గు వచ్చిననాడు ఈ పరిస్థితి ఉండదని అశోక్ గజపతి వ్యాఖ్యానించారు. కనీసం ఇప్పటికైనా కళ్ళు తెరిచి విద్యార్థినీ విద్యార్థులతో భవిష్యత్తుతో ఆడుకోవడం మానెయ్యాలని ఆయన హితవు పలికారు.

## నేటి బాలలే రేపటి పౌరులు-మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి



క్రమశిక్షణతో పెరిగే నేటి బాలలే రేపటి సమాజానికి మంచి పౌరులవుతారని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ధర్మపురిలోని ఆయన నివాసంలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు మూడు వందల మంది బాల బాలికలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యాపరంగా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. సమ సమాజ నిర్మాణంలో బాలల ఎంతో కీలకమైందన్నారు. కార్యక్రమంలో భాగంగా మజ్జి శ్రీనివాసరావు, ఆయన కుమార్తె, చిన్న సోల్జర్స్ అధ్యక్షురాలు సరి సహస్ర బాల బాలికలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, జాకిర్ హుస్సేన్, శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు కూడా పాల్గొన్నారు.

## బాలల హక్కులను కాపాడాలి - గురాన అయ్యలు


విజయనగరం, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి



బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని జనసేన నాయకుడు గురాన అయ్యలు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన స్థానిక జొన్నగుడ్డి నగర పాలక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, రబ్బర్లు, షార్ప్‌నర్లతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో బాలల హక్కుల దినోత్సవం నిర్వహించాలన్నారు. అలాగే, బాలలపై దాడులను నియంత్రించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని చెబుతుంటామని, కానీ పిల్లల హక్కుల కోసం పాటు పడాల్సిన పెద్దలే వారి హక్కులను హరించేస్తున్నారని విమర్శించారు. కనీసం వారికి ఇష్టమైన మాధ్యమంలో చదువుకునే అవకాశం కూడా వారికి లేకుండా చేస్తున్నారని పేర్కొంటూ నాణ్యతగా మధ్యాహ్న భోజనం అందించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి మా బడి తీసేయద్దు అని పసివాళ్ళు ఆందోళన చేసే పరిస్థితులు సృష్టిస్తున్నారని విమర్శించారు. జన సైనికులు ఇంటి రాజేష్, వజ్రపు నవీన్ కుమార్, ఎం.పవన్ కుమార్, అభిలాష్, అడబాల వెంకటేష్, గొల్లపల్లి మహేష్, పృధ్వీభార్గవ్, మధు, రామకృష్ణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బస్సు యాత్రను విజయవంతం చెయ్యండి-ధర్మాన కృష్ణదాస్

శ్రీకాకుళం, నవంబరు 14 (ప్రభాతవార్త ప్రతినిధి)



ఈనెల 15వ తేదీ బుధవారం నరసన్నపేట నియోజకవర్గంలో నిర్వహించనున్న వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చెయ్యాలని వైసీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో జరుగనున్న బస్సు యాత్రకు సంబంధించిన వివరాలను ఆయన మంగళవారం వివరించారు. ఈనెల 15వ తేదీ బుధవారం మధ్యాహ్నం పన్నెండు గంటలకు మబుగాం క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఉంటుందన్నారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు మబుగాం గ్రామం నుంచి బస్సు యాత్ర బయలుదేరు తుందన్నారు. మబుగాం, కిల్లాం, ఈదులవలస, ఈదులవలస జంక్షన్, చల్లబంద జంక్షన్, దేశవానిపేట, పల్లిపేట జంక్షన్ మీదుగా నరసన్నపేట వైఎస్సార్ కూడలి వద్దకు బస్సు యాత్ర చేరుకుంటుందని ఆయన వివరించారు. మధ్యాహ్నం మూడు గంటలకు నరసన్నపేట పట్టణంలో సామాజిక సాధికార బహిరంగ సభ జరుగుతుందన్నారు. పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఈ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ధర్మాన కృష్ణదాస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## 24న ఆదిత్యుడి హంస నావికోత్సవం

శ్రీకాకుళం, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలో వేంచేసి ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామి వారి హంస నావికోత్సవం (తెప్పోత్సవం) ఈనెల 24వ తేదీ శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ ఈవో వి.హరి సూర్యప్రకాష్ తెలిపారు. ఆరోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకూ స్వామి వారి ఆలయం ఎదురుగా ఉన్న ఇంద్ర పుష్కరిణి (కోనేరు)లో శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దేవేరులతో సహా ఊరేగిస్తామని ఆయన పేర్కొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 15 నవంబర్, 2023 

## కదల్లేని స్థితిలో చిన్నారికి చక్రాల కుర్చీ అందజేత

**- పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి**

విశాఖపట్నం, నవంబర్ 014, ప్రభాతవార్త:



సాకేతపురానికి చెందిన ఎస్.కార్తీకేయ (13 సంవత్సరాలు) అనే చిన్నారి అనారోగ్యంతో (స్లీపింగ్ చైల్డ్) కదలలేని స్థితిలో ఉన్న నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ చక్రాల కుర్చీ (వీల్‌చైర్) ను మంగళవారం అందజేశారు. ఈ మేరకు మర్రిపాలెం పార్టీ కార్యాలయంలో చిన్నారి తండ్రి ఎస్‌వీఎన్ రాజారావుకు ఈ చక్రాల కుర్చీను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారి ఆరోగ్యం కాపాడుకోవాలని రాజారావుకు సూచించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ముర్రు వాణినానాజీ, స్థానికులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై ప్రత్యేక దృష్టిసారించాలి

**-పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ వెల్లడి**

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



57వ వార్డు పరిధిలోగల సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలతో మర్రిపాలెం ఉడా లేఔట్ లోని పార్టీ కార్యాలయంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు 57వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ పర్యవేక్షణలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మంగళవారం ఉదయం పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఓటర్ నమోదు - మిగతా 11లో

## వ్యవసాయ వృద్ధి రేటులో ఏపికి ఆరో స్థానం

**-ఎంపీ విజయసాయి రెడ్డి**

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి



చంద్రబాబు పాలనలో రాష్ట్రం -6.5శాతం ప్రతికూల వ్యవసాయాభివృద్ధి రేటు నమోదు చేస్తే, జగన్మోహన్ రెడ్డి పాలనలో 8.2 శాతం పెరుగుదల నమోదు చేసిందని రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయి రెడ్డి చెప్పారు. ఈ మేరకు మంగళవారం సోషల్ మీడియా వేదికగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. చంద్రబాబు హయాంలో 2018-19 సంవత్సరంలో వ్యవసాయ వృద్ధిరేటులో దేశంలో 27 వ స్థానంలో ఉన్న రాష్ట్రం 2012-22లో జగన్ పాలనలో ఏకంగా ఆరో స్థానానికి ఏగబాకిందన్నారు. రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలన్న ప్రశ్నకు ఇదో సమాధానమన్నారు. కారంచేడు 145వ పోలింగ్ బూత్‌లో బీజేపీకి పడిని ఆరు ఓట్లలో ఆ పార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఓటు ఉందా అన్న అనుమానం వ్యక్తమవుతోందన్నారు. ఆమె పార్టీకే చెందని అభ్యర్థికి ఓటు వేయలేదేమోనని అనిపిస్తోందన్నారు. బావ పక్షాన పక్షపాతి కావడంతో ఏపి అభివృద్ధి ఆమెకు కంటగింపు అయిపోయిందన్నారు. బీజేపీ లాంటి సిద్ధాంతం ఉన్న పార్టీలో సిద్ధాంతాలు గాలికొదిలేసి ఆమె ఎన్ని రోజులు ఉంటారని ప్రశ్నించారు. గట్టిగా మాట్లాడితే తన ఓటు అక్కడ లేదని, వైజాగ్‌లో, రాజంపేటలోనో ఉండిపోయిందని అబద్ధాలు చెప్పి తప్పించుకోగల నేర్పరి పురంధేశ్వరి అని అన్నారు. బాలలే దేశానికి భవిష్యత్తు అని విజయసాయి రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బాలల ఉజ్వల భవిష్యత్ కోసం సీఎం జగన్ అహర్నిశలూ శ్రమిస్తున్నారన్నారు. విద్యార్థులు నమోదు శాతం పెంచారన్నారు.

# ఏయుకి నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్

**-ఏయు చరిత్రలో తొలిసారిగా 3.74 గ్రేడింగ్**

**-శతాబ్ది ఉత్సవాల సమయంలో నూతన శక్తిని ఇచ్చిన నాక్ ర్యాంకింగ్**

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం కొత్త చరిత్రను లిఖించింది. దేశంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు మార్గదర్శిగా నిలచే అత్యున్నత ఘనతను సాధించింది. ఇటీవల ఆంధ్ర విశ్వవిద్లాయాన్ని సందర్శించిన నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఏఏసి) కమిటీ ఏయూకు నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్ 3.74గ్రేడింగ్ సాధించింది. మంగళవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 98సంవత్సరాల ఏయూ చరిత్రలో సువర్ణాక్షణాలతో లిఖించే రోజుగా ఇది నిలుస్తుందన్నారు. దేశంలోని అతితక్కువ విశ్వవిద్యాలయాలకు అరుదుగా దక్కే అవకాశాన్ని ఏయూ సాధించిందన్నారు. దేశంలోనే అత్యుత్తమంగా నిలుస్తూ 3.74 స్కోర్‌ని - మిగతా 11లో



## గవర్నర్ నజీర్‌కు ఆత్మీయ స్వాగతం


11లో




## బంగాళాఖాతంలో వాయుగుండం

**- మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరిక**

విశాఖసిటీ నవంబర్ 14, ప్రభాతవార్త

ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను ఆనుకుని అల్పపీడనంగా కేంద్రీకృతం మైనట్లు ఏపి విపత్తుల సంస్థ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఇది వాయువ్య దిశగా పయనించి గురువారం ఆంధ్రప్రదేశ్ తీరంలో తీవ్రవాయు గుండంగా మారుతుందని తెలియజేశారు. శుక్రవారం నాటికి ఇది ఉత్తర ఈ శాన్య దిశగా తిరిగి ఒడిశా తీరానికి చేరుకుంటుందని విపత్తుల సంస్థ తెలియజేసింది. దీని ప్రభావంతో బుధవారం రేపు కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.



11లో

## బిజెపీ ఎంపీ జివిఎల్ నిర్విరామ కృషి

**- సాకారమైన ఉత్తరాంధ్ర వాసుల చిరకాల స్వప్నం**

**-ఈనెల 22 నుంచి విశాఖ నుంచి వారణాసి రైలు ప్రారంభం**

**-యూజర్స్ కమిటీ మెంబర్‌గా ఎంపీ జీవీఎల్ సాధించిన విజయం**

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త




బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అలుపెరగని కృషితో విశాఖ నుంచి వారణాసి కి నేరుగా ప్రయాణించిప రైతులు కావాలన్న విశాఖ ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం సాకారమయ్యింది ఎంపీ జీవీఎల్ నిర్విరామ కృషితో సంబల్పూర్ బనారస్ ఎక్స్‌ప్రెస్ విశాఖ వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు కొన్ని వారాల క్రితం నిర్ణయం తీసుకుంది. వారంలో రెండు రోజుల పాటు నడిచే ఈ రైలు అది, బుధ వారాల్లో విశాఖ నుంచి బయలుదేరి మంగళ శుక్రవారాల్లో వారణాసి నుంచి తిరుగు ప్రయాణమవుతుంది. ఈ విశాఖపట్నం వారణాసి ఎక్స్‌ప్రెస్ ఈనెల 22 వతేదీ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఇంతకు ముందు వేసవిలో ఎంపీ జీవీఎల్ కృషి వల్లే గంగా పుష్కరాల ప్రారంభానికి ముందు విశాఖ, మిగతా 11లో

## ఎయు సెర్చి కమిటీ సమావేశం

**- మళ్లీ ప్రసాద్ రెడ్డికే సిఫార్సు !?**

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి



ఏయు వైస్‌ఛాన్సలర్ నియామకంపై ప్రభుత్వం నియమించిన సెర్చి కమిటీ మంగళవారం సమావేశమైనట్లు సమాచారం. ప్రభుత్వ నామినీ ఆచార్య వెంకట్రామిరెడ్డి, యుజీసీ నామినీ ఆచార్య సత్యనారా యణ, ఎయు నామినీ పూర్వపు ఆచార్యులు రత్నకుమారితో కూడిన సెర్చి కమిటీ సమావేశం హైదరాబాద్‌లో జరిగిందని భోగట్టా.ఈ కమిటీ దరఖాస్తు చేసుకున్న కొంత మంది పూర్వ ఆచార్యులు బయోడేటాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ప్రస్తుత వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి మొదటి పేరుగా ఎంపిక చేశారని సమాచారం.ఆచార్య ప్రసాద్ రెడ్డి పేరుతోపాటు మరో ఇద్దరు సీనియర్ ఆచార్యులు పేర్లుకూడా కమిటీ ఎంపిక చేసిందని తెలిసింది. మాజీ రిజస్ట్రార్, ప్రస్తుతం ఓఎస్‌డి ఆచార్య కృష్ణమోహన్ , రెక్టార్ ప్రొఫెసర్ సమతల పేర్లు ఉన్నాయని యూనివర్శిటీ వర్గాలు భోగట్టా.ఇదీ ఇలా ఉండగా, వీసీ ప్రసాద్ రెడ్డికి మళ్లీ సెర్చి కమిటీ సిఫార్సు చేయడానికి రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి, ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్త సుబ్బారెడ్డి, ప్రభుత్వ సలహాదార్లు సజ్జల రామకృష్ణారెడ్డిలతోపాటు ఉన్నతవిద్యాశాఖ వర్గాలు ఆశీస్సులు ఉన్నాయని తెలిసింది.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

**- అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**


11లో

## 13వ వార్డులో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే

**- తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, ఎంపీ ఎంవివి**




11లో

## నేటి బాలలే రేపటి పౌరులు : కెకె రాజు

**-24వ వార్డు జీవీఎంసీ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు**


11లో

## రూ.385 కోట్లతో 440 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి

**-శీలానగర్‌లో పనుల తీరును పరిశీలించిన బిజెపి ఎంపి జీవిఎల్**


11లో

## విద్యకు సీఎం అధిక ప్రాధాన్యం : తిప్పల


11లో

**భార్య మరణానికి కారకుడైన..**

## భర్తకు 10 ఏళ్ల జైలు శిక్ష



11లో

# ఆడమ్స్ స్కూలులో ఘనంగా బాలల దినోత్సవం



చోడవరం, నవంబరు 14, ప్రభాతవార్త

స్థానిక ఆడమ్స్ స్కూలులో ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూలు యాజ.మాన్యం ఆధ్వర్యంలో హాలో వీన్ వేడుకలు నిర్వహించాఉ. సుమారు 200మంది విద్యార్థులు రాక్షసులుగాను, దెయ్యాలుగాను, భూతాలు గాను, ప్రేతాత్మలుగాను వేషాలు వేసుకుని పాఠశాలకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బద్రి మహంతి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వివిధ రకంగా భయంకరమైన వేషాలు వేసుకుని రావడం మూలంగా వారిలో భయాన్ని పోగొట్టువచ్చునని అన్నారు. అలాగే దయ్యాలు, భూతాలు, ప్రేతాత్మలు వంటివి వున్నాయన్న మూఢనమ్మకాలను పోగొట్టు వచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా పలువరు తల్లిదండ్రులు వారి యొక్క పిల్లల్ని ఎంతో శ్రద్ధగా తయారు చేసి స్కూలుకు పంపించారు. వారందరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేషాలలో విద్యార్థులను చూసి చోడవరంలో చాలామంది ప్రజలు వారితో సెల్ఫీలు దిగి తమ యొక్క ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లల వైద్యుడు డాక్టర్ బంగారు కృష్ణ, మరియు డాక్టర్ వినయ్కుమార్లు పిల్లల్ని అభినందించారు. ఉపాధ్యాయులు హరిత, రాజేష్, గణేష్, ఉష మరియు మౌనికలు విద్యా ర్థులను తయారు చేయడంలో బాగా సహకరించినందుకు హెచ్ఎం పూర్ణిమ వారికి అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం పూర్ణిమ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేనాని జలదీక్ష

చోడవరం, నవంబరు 14, ప్రభాతవార్త



సాగునీటి వనరులు పరిశీలనలో భాగంగా చోడవరంలో జనసేనాని పీవీఎస్ఎన్రాజు బుచ్చియ్యపేట మండలంల నందలి వడ్డాది, మంగళాపురం, గ్రామాలలో గ్రోయిన్లను సందర్శించారు. మంగళాపురం గ్రోయిన్ పూర్తిగా ధ్వంసం అయ్యి సుమారు 5సంవత్సరాలు కావస్తున్నా ఈ ప్రభుత్వం ఎటువంటి నిర్మాణం చేయకపోవడంతో వలన సుమారు 5వేల ఎకరాలకు సాగునీరు లేక రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. అక్కడ వున్న రైతులు మాట్లాడుతూ ఈ గ్రోయిన్ నిర్మిస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని ఎమ్మెల్యే ధర్మశ్రీ తమను మోసం చేసి తమ గ్రామానికి రావడానికి మోహం కూడా చెల్లక మాయమాటలు చెబుతూ తమను ఇంకా మోసం చేస్తూనే వున్నారని తమ జీవితాలు ఎంతగానో దెబ్బతిన్నాయని వాపోయారు. వచ్చే జనసేన టీడీపీ ప్రభుత్వ హయాంలో తమకు న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా రాజు రైతులతో మాట్లాడారు. ఎన్నికలలో ఓట్లతో సంబంధం లేకుండా తమ ప్రభుత్వం రాగానే గ్రోయిన్ నిర్మించి రైతులను ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. తమ కష్టం తెలుసుకుని ఎంతో శ్రమపడి ఏటి ప్రవాహం పరిసరాలను పరిశీలాఇంచిన రాజు పార్టీ నాయకులకు రైతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వడ్డాది కస్పాగ్రోయిన్ నిర్మాణం అసంపూర్తిగా నాణ్యం లేకుండా నిర్మాంచారని వడ్డాది సంతబైలు దగ్గరు వున్న గ్రోయిన్ నిర్మాణం విస్మరించారని ఈ ప్రభుత్వంలో వున్న నాయకలకు ప్రచార ఆర్భాఆటం తప్ప రైతుల పట్ల చిత్త శుద్ధి లేదని రాజు విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ గ్రోయిన్లను పూర్తిస్థాయిలో ఆధునీకరించి ప్రతి చుక్క నీటిని రైతులకు అందించి అన్న దాతలను ఆదుకుంటామని ఆయనన్నారు. కార్యక్రమంలో జనసేననేలు డీఎస్నాయుడు, ఠాకూర్, మూలంనాయుడు, మహారాజు, మాణిక్యం, రామ్మూర్తి, సాయి, దొరబాబు, అరజ్, నాగేష్, చినబాబు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జన్నవరం విద్యార్థులు ప్రతిభ



చోడవరం, నవంబరు 14, ప్రభాతవార్త

స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) 2023-24 ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 67వ రాష్ట్రస్థాయి క్రీడలలో అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో ఈ నెల 9,10,11 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జన్నవరం గ్రామ విద్యార్థిని నిట్టా చంద్రకళ ద్వితీయ స్థానం సాధించింది. మరియు వాలీబాల్, బ్యాడ్మింటన్ త్రోబాల్ క్రీడలలో మండలస్థాయి నియోజకవర్గస్థాయి జిల్లాస్థాయి ఉమ్మడి జిల్లా స్థాయి చాటుకుని రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన తరుణ్, రాము, సుంగడి మేఘన తమ విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు లను హెచ్ఎం వీవీకేవెంకటదత్త, హిందీ ఉపాధ్యాయులు ఎస్.ప్రభాకర్, సిబ్బంది, గ్రామ సర్పంచ్ కోన సన్యాసిరావు, చైర్మన్ ముచ్చకర్ల రమేష్, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

# 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

చోడవరం, నవంబరు 14, ప్రభాతవార్త



చోడవరం శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా పతాక ఆవిష్కరణ గొల్ల శ్రీనివాసరావు కె.కలసి ఎంపీపీ పాఠశాల హెచ్ఎం పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ స్కూలు హెచ్ఎం గొల్ల శ్రీనివాసరావు, ఎస్.రమాదేవి, మరియు కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు లీల, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు చేత ర్యాలీ నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా జరుగు వివిధ పోటీల్లో విద్యార్థులంతా పాల్గొని బహుమతులు గెలుపొందవలసిందిగా గ్రంథాలయాధికారిణి తిరుమల కుమారి తెలిపారు.

# చీడికాడలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



చోడవరం, నవంబరు 14, ప్రభాతవార్త

చోడవరం మండలం బీడికాడ గ్రామంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. చీడికాడ శాఖా గ్రంథాలయంలో ప్రారంభమైన ముఖ్య అతిథులుగా ఎంఈవోలు బొంజు బాబు, రమణ హాజరయ్యారు. ఎంపీపీ స్కూలు ఉపాధ్యాయులు గణపతి మాస్టారు. కాంట్రాక్టు టీచర్ ప్రసాద్ మాస్టారు. ఎంఈవో కార్యాలయ సిబ్బంది బీడీసీ ఏజెంట్స్ కార్యక్రమంలో పాల్గొని చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విచ్చేసిన అతిథులు పుస్తక పఠనంతో సంపూర్ణ విజ్ఞానం పొందవచ్చని ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రంథాలయాధికారి జోగేశ్వర ఆధ్వర్యంలో బాలలకు మ్యూజికల్ చైర్ పోటీ నిర్వహించారు.

# ఏపిఆర్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామ ఏపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత ఆశ్రమపాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ చిన్నారులతో నెహ్రూకు ఉన్న అనుబంధం, నెహ్రూవారి పుట్టినరోజున బాలల దినోత్సవం ఎందుకు జరుపుకుంటారో వివరించారు. 1989 సం.లో పిల్లల హక్కుల కోసం ఐక్యరాజ్యసమితిలో నవంబరు 14న ఒడిల్లను ప్రవేశపెట్టగా దానికి 191 దేశాలు మద్దత్తు తెలు పుతూ సంత కాలు చేసారు. నెహ్రూని చాచా నెహ్రూ అని పిలుస్తారన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం, రాజేష్ బాబు, వీరబా బు, సత్తి బాబు, విజయ్ కుమార్, రవి కుమార్, రమణ, అరు ణకాంతి, శ్రీవరాలక్ష్మి, అచ్చి యమ్మ, లోవ కుమారి, విద్యా ర్థినులు పాల్గొన్నారు.

ప్రభాత వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్వర్క్ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటున్నాం. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ల లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్పోర్టు సైజ్ ఫోటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

# గొబ్బిలమడుగు అంగన్వడీ కేంద్ర నిర్వహణపై స్టేట్ కమీషనర్కు పిర్యాదు



## : కొయ్యూరు సిడిపిఓ విచారణ

రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ గొబ్బిలమడుగు గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో వర్కరు, హెల్పరు సకాలంలో విధులకు హాజరు కావడం లేదని, మోనూ ప్రకారం లబ్ధిదారులకు పోషకాహారాన్ని అందించడం లేదని గ్రామానికి చెందిన ఒవలంటీరు రాష్ట్ర ఫుడ్కమీషన్ వారికి పిర్యాదు చేసినట్లు కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి తెలిపారు. ఈపిర్యాదుపై జిల్లా పిడి ఆదేశాలు ప్రకారం తనను విచారణ జరిపి నివేదికను ఇవ్వమని ఆదేశించారని సిడిపిఓ విజయకుమారి అన్నారు. విచారణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం గొబ్బిలమడుగు గ్రామంలో విచారణ చేయగా గర్భవతులు, బాలింతలు, గ్రామస్థులు అందరూ అంగన్వాడీ వర్కరు, హెల్పరు సక్రమంగా విధులను నిర్వహిస్తున్నట్లు తెలిపారన్నారు. మోనూ ప్రకారం అందిస్తున్న వస్తువులను తూకంతో సహా చెప్పారన్నారు. ఈఅంగన్వడీ కేంద్రం ద్వారా గర్భవతులు, బాలింతలు కలిపి ఆరుగురు, 6నెలలు నుండిబ 3సం. వయస్సువారు 19 మంది, 3సం.నుండి 6సం. వారు 22 మందికి పోషకాహారం అందుతుందని లబ్ధిదారులు విచారణలో వివరంగా చెప్పారన్నారు. వారి వద్ద నుండి లిఖితపూర్వకంగా తీసుకోవడం జరిగిందని సిడిపిఓ విజయకుమారి వెల్లడించారు. పిర్యాదు చేసిన వ్యక్తి వలంటీరు అని తెలిసి అతని పోన్ నెంబరుకి పోన్ చేసినా పనిచేయలేదన్నారు. చాలా సమయం వరకూ పిర్యాదుదారుని కోసం చూసి విచారణ వివరాలతో రావడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు, కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి, రాజవొమ్మంగి సిడిపిఓ యల్.దేవమణి, సూపర్వైజర్లు చెరుకుంపాలెం సెక్టార్ సూపర్వైజరు నాగజయలక్ష్మి, జెడ్డంగి సెక్టార్ సూపర్వైజరు అమ్మిరాజు, రాజవొమ్మంగి సూపర్వైజర్ అరుణలత, మహిళా పోలీసు, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 94 పాఠశాలలకు క్రీడాసామాగ్రి

## : యంఇఓ కె.తాతబ్బాయిదొర

రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోగల 94 పాఠశాలలకు క్రీడాసామాగ్రి మండల విద్యాశాఖ కార్యాలయానికి వచ్చిందని యంఇఓ కె.తాతబ్బాయిదొర మంగళవారం తెలిపారు. తొమ్మిది ఉన్నత పాఠశాలలు, 10 యుపి పాఠశాలలు, 75 ప్రాథమిక పాఠశాలలు కలిపి వచ్చిన ఈ స్పోర్ట్కిట్లులో వాలీబాల్, నెట్, త్రోబాల్, టెన్నీకాయిడ్, హేండ్బాల్, స్కిప్పింగ్ రోప్, యోగామేట్, డిస్కత్రో, వేయింగ్మిషను, చెస్సెట్ ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో యంఇఓ కె.తాతబ్బాయిదొర, యంఇఓ.2 సూరయ్యరెడ్డి, సిఆర్పీలు విష్ణువర్ధన్, శ్రీనివాస్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, ఏసుబాబు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ సౌకర్యంకు అర్జీలు ఇవ్వండి

## : వెలుగు ఏపియం ఆదినారాయణ

రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త



ఉచిత గ్యాస్ కనెక్షన్లు కోసం దరకాస్తులను మండల వెలుగు కార్యాలయానికి అందించాలని రాజవొమ్మంగి మండల వెలుగు ఏపియం ఆదినారాయణ అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో మండల మహిళా సమైఖ్య సమావేశం అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన జరిగింది. ఈసందర్భం గా ఏపియం ఆదినారాయణ మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సౌకర్యం కోసం ఆధార్, రేషన్కార్డు పోటోలుతో బాటు దరకాస్తును పూర్తి చేసి ఇవ్వాలన్నారు. గతంలో ఆకుటుంబంలో గ్యాస్ సౌకర్యం పొంది ఉండరాదన్నారు. ఇప్పటికే 303 దరకాస్తులు రాగా వాటిలో 140 దరకాస్తుదారుల వివరాలను ఆన్లైన్ చేసామన్నారు. అనంతరం 50 విఓ , 1,151 ఎస్.హెచ్.జిల్లో పనిచేస్తున్న లీడర్లు మార్పుపై చర్చించారు. బాల్యవివాహాలుపై అవగాహన, అప్పులు రికవరీ, గ్రామసంఘాల పనితీరు, అభయహస్తంపై సమీక్షించారు. అభయహస్తం పథకంలో లబ్ధిదారులు చనిపోతే వారి వారసుల వివరాలను ఉన్నతస్థాయి అధికారులకు పంపామని ఏపియం అన్నారు. ఈకార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, మండల సమైఖ్య లీడర్లు కొనకం వరలక్ష్మి, బీరబోయిన జోగారత్నం, చిర్లం దేవి, పి.సత్యవతి, సిసిలు సూర్య నారాయణ, పూర్ణిమ, గౌరమ్మ, నానిబాబు, నిర్మల, సిబ్బంది రాజశేఖర్, విఓ లీడర్లు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమస్యలపై చర్చించిన మైనార్టీ ఫైనాన్స్కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్వెస్లీ

జగదాంబ, నవంబర్ 14,ప్రభాతవార్త



స్థానిక లలితానగర్లో గల ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్వెస్లీ కార్యాల యంలో జరగిన సమావేశంలో క్రైస్తవుల సమస్యలకు సంబంధించిన అనేక విషయా లను చర్చించారు. ముఖ్యంగా ఈనెల 16వ తేదీన విశాఖపట్నం రానున్న ఆంధ్రప్రదేశ్ మైనార్టీ కమిషన్ వారికి క్రైస్తవుల సమస్యలను విన్నవించే విధంగా క్రైస్తవులను అప్రమత్తం చేసి సమస్యలను పరిష్కరించేదిశగా ప్రయత్నంచేయాలనిచెప్పారు. పాస్టర్ల గౌరవ వేతనం విషయమై గతంలో అర్హత పొందని వారి విషయమై ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయో పరశీలించారు. అధేవధంగా క్రైవుల మార్యరేజ్సర్టిఫికేట్స్ పెండింగ్ విషయమై తొందరగా పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశించినట్టు డా.జాన్వెస్లీ తెలిపారు.బరియల్గ్రౌండ్స్కు సంబంధించి విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు సంబంధించిన వివరాలను పరిశీలించారుడిస్ట్రిక్ట్ మైనార్టీ వెల్ఫేర్ కార్యాలయానికి వచ్చిన న క్రైస్తవులందరిని ఆదరించి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బిఎండబ్ల్యుఓ సయ్యద్ సిరాజుద్దీన్, డిపిఓ శాంతమూర్తి, సిఓ రాచప్రోలు అజయ్,సయ్యంద్ జమీర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెండోసారి చైర్మన్గా నియమితులైన డా.జాన్వెస్లీనిశ్రీకాకుళం జిల్లాక్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తె అన్వేష్కుమార్ శాలువాతో సత్కరించారు.శ్రీకాకుళం జిల్లాలోని క్రైస్తవ సమస్యలపై మెమోరాండం అందచేసారు.

# కలెక్టర్ ఆకస్మిక పర్యటన

కశింకోట, నవంబరు 14 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆకస్మిక పర్యటనలో భగంగా వెదురుపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స ందర్శించారు, రక్తహీనతతో ఉన్న పిల్లలను గుర్తించడంలో భాగంగా పాఠశాల విద్యార్థుల్లో రక్తహీనత గల విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకొని వారు రక్తహీనత సంబంధించి మాత్రలు ఏ విధంగా వాడుతున్నారు.వారిపై తీసుకుని శ్రద్ధ గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎల్ .ఐ.పి లో విద్యార్థుల ప్రావీణ్యత గుర్తించి వారిని అభినంధించారు.కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారిని కే.వెకటలక్ష్మమ్మ,పాఠశాల ప్రాధానోపాధ్యాయులు ఉన్నారు.

# అరకులోయ కు నేడు గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక

## ఏర్పాట్లును పర్యవేక్షించిన పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్

అరకులోయ, నవంబర్ 14, ప్రభాతవార్త:



అరకులోయ లో నేడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పర్యటించనున్నారు. ఈ మేరకు గవర్నర్ పర్యటన విజయవంతం కోరుతూ అదికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో బాగంగా అరకులోయ రవ్వల గుడ క్రీడా మైదానంలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభతో పాటు, అక్కడ ఏర్పాటు చేసే స్టాల్స్ ఇతర ఏర్పాట్లును మంగళవారం పాడేరు ఐటిడిఏ పిఓ వి అభిషేక్ పర్యవేక్షించారు. అలాగే గవర్నర్ ప్రారంభించబోయే ఏర్పాట్లును, ప్రజలు వీక్షించేందుకు ఏర్పాటు చేస్తున్న స్క్రీన్ ఇతర ఏరా ్పట్లు పై పిఓ అదికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. కాగా గవర్నర్ అరకు పర్యటన సందర్భంగా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# టూరిజం కార్మికులతో చర్చలు సఫలం - సమ్మె తాత్కాలిక విరమణ



అరకులోయ, నవంబర్ 14, ప్రభాతవార్త:

డిమాండ్లును సాధనకై గత నాలుగు రోజులుగా టూరిజం కార్మికులు చేపడుతున్న సమ్మె మంగళవారం ప్రజా ప్రతినిదులు,అదికారులు జరిపిన చర్చలతో సఫలం అయ్యింది. ప్రజా ప్రతినిధులు, అదికారులు ఇచ్చిన హామి తో కార్మికులు తమ సమ్మెను తాత్కాలికంగా విరమించుకున్నారు. టూరిజం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, గతంలో టూరిజం కార్పోరేషన్ యాజమాన్యం చేసిన ఒప్పందం అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలని, సర్వీసు మరియు క్వాలిఫికేషన్ పద్దతిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసి కాంట్రాక్ట మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులకు పదోన్నతి కల్పించాలని, డైలీ వేజ్ కార్మికులందరిని అప్కాస్ లో కలపాలని, కార్పోరేషన్ లో పనిచేసిన కార్మికులందరికీ గ్రాడ్యూటీ అమలు చేయాలన్న డిమాండ్ల సాధనకు టూరిజం కార్మికులు సమ్మె బాట పట్టిన సంగతి విదితమే. అయితే కార్మికుల చేపట్టిన సమ్మెను విరమించేందుకు అదికారులు, ప్రజాప్రతినిధులు పలు దఫాలుగా చర్చలు జరిపారు. దీనిలో బాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు టూరిజం అదికారులు కార్మిక సంఘం నాయకులతో సుమారు మూడు గంటలకు పైగా చర్చలు జరిపారు. ఈ చర్చల్లో కార్మికుల డిమాండ్లపై ప్రజా ప్రతినిదులు, అదికారులు సానుకూలంగా స్పందించి సకాలంలో పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో కార్మికులు తమ సమ్మెను తాత్కాలికంగా విరమించుకున్నారు. దీంతో అదికారులు ఊపిరి పీల్చుకోగా, సందర్శకులు యధావిదిగా రానున్నారు. ఇదిలా ఉండగా కార్మికులు తమ సమ్మెను విరమించుకోవడంతో, నేడు అరకులోయ లో జరగనున్న గవర్నర్ పర్యటన సజావుగా జరుగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ కార్మికుల డిమాండ్లు పై అదికారులు సానుకూలంగా స్పందించడం పట్ల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు.

# 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

కశింకోట,నవంబరు 14 ప్రభాతవార్త

తాళ్ళపాలెం శాఖ గ్రందజాలయం నందు 56వ జాతీయ గ్రాందాలయ వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి.ముందుగా చాచా నెహ్రూ జయంతి సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి జో ్యతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.తాళ్లపాలెం ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి లగిశెట్టి భవాని గణేష్ మాట్లాడుతూ గ్రందజాలయంలో అనేక విజా ్ఞనానికి సంబంధించిన పుస్తకాలు ఉంటాయని అన్నారు.వాటిని చదవడం వలన మంచి భవిష్యతు ్తు కలుగుతుందని అన్నారు మరియు వైయస్సార్ కాంగ్రేస్ జిల్లా యువజన నాయకులు శ్రీలగిశెట్టి గణేష్ మాట్తాడుతూ విద్యార్థులలో చదివించే అలవాటును పెంచడం కోసం చేస్తున్న కృషికి గ్రందజాలయ అధికారి కె.జగన్నాదజం ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్ని భాస్కర్,మరియు కే.దేవుడు బాబు మరియు పాఠశాల అపాధ్యాయులు మరియు పిల్లలు పెద్దలు పాఠకులు పాల్గొన్నారు.అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకి సీనియర్స్ జూనియర్స్ విభాగంలో క్విజ్ పోటీలను నిర్వహించారు అట్లు గ్రందజాలయ అధికారి కె.జగన్నాదజం.

# ఆ విద్యుత్బిల్లు రూ.8,21,221లుకాదు రూ.95లే..!

## సాంకేతికలోపాన్ని సరిచేసిన విద్యుత్శాఖాధికారులు

వార్త ప్రభావం

కొయ్యూరు, నవంబర్14, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు పంచాయితీ, చింతవానిపాలెంలో గృహవినియోగదారుడు మండిపురమణకు చెందిన సర్వీసునెంబరు 43కు సంభంధించి మంగళవారం సాంకేతికలోపాన్ని సరిచేసిన విద్యుత్శాఖాధికారులు ఆ బిల్లు రూ.8,21,221లు కాదని, కేవలం రూ,95లు మాత్రమేనని నిర్ధారించారు. గ్రామానికిచెందిన గృహవినియోగదారుడు మండిపురమణకు ఏకంగా రూ.8,21,221లు విద్యుత్బిల్లు దర్శనమివ్వడంపై 'విద్యుత్బిల్లు..వింటేనే గుండెజల్లు' శీర్షికన మంగళవారం 'వార్త'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన నర్సీపట్నం విద్యుత్శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ ఆదేశాలతో, కొయ్యూరు ఎఇ నాగేశ్వర్రావు నేతృత్వంలో మంగళవారం చింతవా నిపాలెం గ్రామానికివెళ్లిన విద్యుత్సిబ్బంది, వినియోగదారుడు మండిపురమణ విద్యుత్మీటరులోని సాంకేతికలోపాన్ని సరిచేసారు. ఎస్టీకేటగిరి క్రింద సబ్సిడీబిల్లు కేవలం రూ.95లుగా నిర్ధారించారు.



# 22న మండలపరిషత్ సర్వసభ్యసమావేశం

## కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య

కొయ్యూరు, నవంబర్14, ప్రభాతవార్త

ఈనెల22న బుధవారం మండలపరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ లాలంసీత య్య మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. మండలపరిషత్ అధ్యక్షులు బడుగురమేష్ అధ్యక్షతన ఆరోజు ఉదయం 11గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి మండలంలోని అన్నిశాఖల మండల స్థాయి అధికారులు విధిగా పాల్గొనాలని ఎంపిడిఒ కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖలవారీగా మండలంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమపనులపై సమీక్షనిర్వహించడం జరుగుతుందని వివరించారు.

# 72వ వార్డులో పందులు స్వైరవిహారం

గాజువాక నవంబర్14, ప్రభాతవార్త



గాజువాక జోన్-6 జీవీయంసీ 72వ వార్డు లో ఎక్కడ బడితే అక్కడ పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. పందులు గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నాయి. డస్ట్ బిన్ ల వద్దకు పందులు చేరి చెత్తను చిందర వందర చేయడంలో ఆ ప్రాంతం అంతా కంపుకొడుతుందని స్థానికులు వాపోతున్నారు. దుర్వాసనతోపాటు,దోమల బెడద ఎక్కువైందని, దీంతో ఆనారోగ్యం పాలవుతున్నామని,చెత్తకుండీలలో చెత్త వేయలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై సంచరిస్తున్న పందులు రాకపోకలను చేస్తున్న వారిపై మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయని, రోడ్డుమీదకు రావలంటే భయమేస్తుందని స్థానికులు వాపోతు న్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. అయితే పందులు నిర్మూలించవలసిన అధికారులు పట్టించుకోవడం లేదని, ముఖ్యంగా సానిటరీ అధికారి, ఎఎంహెచ్ఓలు కాసులకు కక్కుర్తిపడి పందులు పెంపకం దారులతో కుమ్మక్కై నిర్మూలిం చడంలో నిర్లలక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విధులు కూడా సక్రమంగా నిర్వహిం చడం లేదని, విధులకు డుమ్మా కొడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎకో వైజాగ్ సాధనకు జీవీయంసీ కమీషనర్ అన్ని రకాలుగా కృషి చేస్తుంటే క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు మాత్రం వార్డులను కంపుమయం చేస్తున్నారని ప్రచారం సాగుతుంది. పర్యవేక్షించవలసిన జోన్-6 ఎఎంహెచ్ఓ కుర్చీకే పరిమితి అవుతున్నారన్న వాదన బలంగా వినబడుతుంది. ఇప్పటికైన జీవీయంసీ కమీషనర్ సాయికాంత్వర్మ, సి.యం.హెచ్.ఓ దృష్టి సారించాలని, పందుల బెడద నుంచి రక్షించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా గ్రంథాలయ 56వ వార్షికోత్సవం



ములగాడ నవంబర్ 14, ప్రభాతవార్త

జీవీయంసీ 40వ వార్డులో షిఫ్యార్డు శాఖ గ్రంథాలయ అధికారి కనకరాజు ఆధ్వర్యంలో గ్రంథాలయ 56వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పోరేటర్ గుండపు నాగేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ ముందుగా భారత మొదటి ప్రధాని జవహార్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పుస్తక ప్రదర్శన ప్రారంభించి మాట్లాడుతూ నెహ్రూ పుట్టిన రోజును చిల్డ్రన్స్ డే గా జరుపుకుంటున్నామని అన్నారు. పిల్లలను స్మార్ట్ ఫోన్లకు దూరంగా పెట్టి, చదువుకు దగ్గరగా చేసి ఉన్నత భవిష్యత్ అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో 40వ వార్డు సచివాలయం కన్వీనర్ మీసాల సత్యన్నారాయణ, శ్రీనివాసరావు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞపకార్థం..తనయుని సేవాకార్యక్రమం

## కొండగోకిరి గ్రామస్థులందరికీ రగ్గులుపంపిణీ

కొయ్యూరు, నవంబర్14, ప్రభాతవార్త



తండ్రి జ్ఞాపకార్థం ఓ తనయుడు ఊరందరికీ రగ్గులు పంపిణీచేసి తన తండ్రిపై తనకున్న ప్రేమాభిమానాలను చాటుకున్న సంఘటనిది. మండలంలోఇన కొండగోకిరి గ్రామదత్తపుత్రుడైన మఠంమురళీకృష్ణ తన తండ్రి మొదటివర్ధంతి సంధర్భంగా తండ్రిజ్ఞాపకార్థం ఏదోఒక సేవాకార్యక్రమం చేయాలనన్న తపనతో చలికాలంకావడంవలన గ్రామస్థులందరికి రగ్గులు పంపిణీచేసి తండ్రిపై ఉన్న ప్రేమను చాటుకు న్నారు. దీనితో పలువురు మురళీకృష్ణ సేవాగుణాన్ని, తండ్రిపైగల ప్రేమను అభినందిస్తున్నారు. కార్యక్ర మంలో సర్పంచ్ ముసిలినాయుడు, లోకులకిరణ్మాస్టారు, గొలుగొండమండల బిజెపి అధ్యక్షుడు గౌరినాయుడు, మండలబిజెపి అధ్యక్షుడు మురుకుర్తిఅప్పలరాజు, నర్సీపట్నం అధ్యక్షుడు వెలగజగన్నాధం, కినపర్తిసర్పంచ్ రీమెలశ్రీను, యువసైన్యంసభ్యులు, పెద్దసంఖ్యలో గ్రామస్థులు,యూత్ పాల్గొన్నారు

# 'బంగారంపేట'లో ' వై ఎపి నీడ్స్ జగన్..?



కొయ్యూరు, నవంబర్14, ప్రభాతవార్త

మంగళవారం మండలంలోని బంగారంపేట గ్రామసచివాలయంనందు 'వై ఎపి నీడ్స్ జగన్?' కార్యక్ర మాన్ని పార్టీఅధిష్టానం ఆదేశాలమేరకు వైసిపినేతలు ఘనంగా ప్రారంభించారు. మానమ్మకం నువ్వే జగన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే సిఎం ఎందుకుకావాలి? అనే అంశాలపై ఎంపిపి బడుగు రమేష్, పార్టీమండలాధ్యక్షుడు జల్లిబాబులు, జెసిఎస్కన్వీనర్ బండిసుధాకర్, సీనియర్నాయకులు గాడిసత్య నారాయణ, బిడిజనఅప్పారావు, రీమెలగంగాధర్, అంతాడ సర్పంచ్ సుర్లచంద్రరావు తదిత రులు పాల్గొని పార్టీజెండాను ఆవిష్కరించారు. సచివాలయపరిధిలోప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ సంక్షేమపథకాల బోర్డులను గ్రామసచివాలయ కన్వీనర్లు, గృహసారధులుతో కలిసి ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో ఇంకా పాటిశేఖర్, రామూర్తి, సచివాలయకన్వీనర్లు, గృహసారధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు..అండగా ఉంటాం..!

## లింగేటిచంటిబాబు కుటుంబానికి నేతలు ఓదార్పు



కొయ్యూరు, నవంబర్14, ప్రభాతవార్త

అధైర్యపడవద్దంటూ, తాము అండగా ఉంటామంంటూ ఇటీవల అకాలమృతిచెందిన మండలంలోని లింగేటి చంటిబాబు యొక్క కుటుంబాన్ని మంగళవారం రత్నంపేటగ్రామంవెళ్లిన ఎంపిపి బడుగురమేష్, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, జెసిఎస్కన్వీనర్ బండిసుధాకర్ ఓదార్చారు. ఇటీవల చంటిబాబు మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న నేతలు ఈమేరకు గ్రామానికివెళ్లి ఇంటిపెద్దదిక్కుకోలోనయి విచారంలో ఉన్న కుటుంబానికి ధైర్యం నింపారు. ఎటువంటి సమస్యవచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారదిశగా సహకారం అందిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాటిశేఖర్, మాజీసర్పంచ్ గంగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

**-ప్రజలకు నిరంతరం అందుబాటులో వుంటాను -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాను నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ వెల్లడించారు. మంగళవారం 57వ వార్డులో వార్డు కార్పొరేటర్ ముర్రు వాణీ నానాజీ ఆధ్వర్యంలో శివాజీ పాలెం సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని 400మంది లబ్ధిదారులకు జగనన్న బ్రోచర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాకు అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తానని ప్రజలను తెలియజేశారు. ప్రతి ఒక్కరి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఆయన వివిధ సమస్యలను ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ఈసచివాలయం పరిధిలో 11.60 కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాలు కింద లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగిందన్నారు. రూ. 75లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని మరల రూ. 20లక్షల రూపాయలతో అభివృద్ధ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వార్డు ఇన్చార్జి పిన్నింటి అప్పలరాజు రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి పల్లా ఎర్ని కుమార్, సచివాలయం కన్వీనర్లు, ఎస్ ఎన్ ఎం రాజు, రుక్మిణి మదీనా, సచివాలయ సిబ్బంది. ఆర్ పిలు పెద్ద ఎత్తున కార్యకర్తలు మహిళలు వాలంటరీలు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంవీపి కాలనీ గ్రంధాలయంలో 56జాతీయ వారోత్సవాలు

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



విశాఖ ఎంవీపీ కాలనీ నగర శాఖ గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్స వములు ప్రారంభమయ్యాయి. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జీకే హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జయశంకర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం గ్రంధాలయం లో గ్రంధాలయ వారోత్స వాన్ని జ్యోతి ప్రచురణ చేసి సరస్వతి దేవి, చాచా నెహ్రూ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితవేత సుసర్ల సర్వేశ్వర శాస్త్రి ప్రసంగిస్తూ గ్రంధాలయ వారోత్స వాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ నవంబర్ 14వ తేదీ భారత దేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతి సంద ర్భంగా బాలల దినోత్స వాన్ని భారతదేశమంతటా జరుపుకోవడం ఆనవాయితీ వస్తుందని పేర్కొన్నారు. బాలల పట్ల వారు అమితమైన ప్రేమ చూపించే వారిని సభలో తెలిపారు. గ్రంధాలయంలో పుస్తక సంప దను ప్రతి ఒక వినియోగించుకోవాలని పిల్లలను ఉద్దేశించి తెలియజేశారు. సభలో ముఖ్య అతిధి జయశంకర్ ప్రసంగిస్తూ గ్రంధాలయంలో ఎన్నో విలువ గల గ్రంధాలు ఉన్నాయని వాటిని తీరిక సమయంలో వినియోగించుకోవాలని బాలబాలికలను ఉద్దేశించి తెలియజేశారు. సందర్భంగా ప్రము ఖ సాహితవేత్త పేర్కొన్న చిరిగిన చొక్కా అయినా వేసుకో మంచి పుస్తకాన్ని కొనుక్కొ అనే కొటేషన్ వుటంకించారు. పిల్లలు ఇతర భాషలతోపాటు తెలుగు భాషను కూడా నేర్చుకోవా లని కోరారు. గ్రం థాలయాధికారి కేవీప ఉమమహేశ్వరరావు సభలో మాట్లాడుతూ ఈ వారోత్స వంలో పుస్తక ప్రదర్శన వారం రోజులు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. నవంబర్ 20 వతేదీన బహుమ తులు అందజేయడం వందన సమర్పణ చేశారు. అనంతరం పిల్లలకు చాక్లెటుల బిస్కెట్లు అందజేయడం జరిగింది.

# ప్రపంచ సీఓపిడి దినోత్సవం

**-ముందస్తు చర్యలను శక్తివంతం చేయచ్చు -డాక్టర్ కొణాతాల సురేంద్ర**

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

భారత దేశం జాతీయ ఆరోగ్య విధానంలో 2025 నాటికి దీర్ఘకాలిక శ్వాసకోశ, సహ జంగా సంక్ర మించిన వ్యాధుల వల్ల కలిగే మరణాలను 25శాతం తగ్గించాలని లక్ష్యం గా పెట్టకుందని డాక్టర్ కొణాతాల సరేంద్ర కన్సల్టెంట్ చెస్ట్ ఫిజీషియన్ సిఓపిడి ముందస్తు గుర్తింపు చికిత్స కోసం మెరుగైన వ్యాధి అవగాహన ప్రాప్రతను హైలేట్ చేయడం వ్యాధి నిర్ధారణ , హేతుబద్ధమైన చికిత్స ను అవగాహన కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈసందర్భంలో క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ అనేది ఒక ప్రధాన సమస్య ఈ వ్యాధి 2వ ప్రధాన కారణం 2, సిఓపిడి నిర్ధారణ చేయబడిన రోగులలో 54శాతం మందికి ఎటువంటి అవగాహన లేదని ఇటీవలి అధ్యయనం వెల్లడిం చింది. పండుగుల సీజన్తో పొగ గాలిలో కాలుష్య కారకాలకు గురికావడం వల్ల వ్యాధి పెరగడానికి లేదా ఊపిరితిత్తుల దాడికి దారితీయవచ్చు, దీనివల్ల రోగులు పూర్తిగా కొలుకోవడానికి ఒక నెల లేదా అంతకంటే ఎక్కువ సమయం పట్టవచ్చు.

# పుస్తక పఠనంతో జ్ఞాన సంపద సాధ్యం

**మన పుస్తకాలే జాతీయ సంపద - జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ**

విశాఖసిటీ నవంబర్ 14, ప్రభాతవార్త



ప్రపంచ దేశాల కంటే మన దేశంలో పుస్తకాలు అధికమని , మన పుస్తకాలే జాతీ య సంపదని జిల్లా విద్యాశాఖాధికారిణీ ఎల్. చంద్రకళ అభివర్ణించారు. పుస్తక పఠనంతో జ్ఞాన సంపద సాధ్యపడుతుందని డాక్టర్ బి,ఆర్,అంబేద్కర్ సైతం పుస్తక పఠనం ద్వారానే భారతరాజ్యంగ సృష్టికర్త అయిన సంగతిని ఆమె గుర్తుచేశారు. మంగళవారం జిల్లా కేంద్రగ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని బాలల దినోత్స వం సందర్భంగా పండిత్ జవహర్‌లాల్ నెహ్రూచిత్ర పటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన గ్రంధాల యాలలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అయితే వాటిని వినియోగించుకోవడంలో విఫలమవుతున్నామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ప్రతి ఒక్కరికి పుస్తక పఠనం తప్పనిసరి అని తెలిపారు. సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలంటే జ్ఞాన సంపద అవసరమని పుస్తక పఠనం ద్వారానే అది సాధ్యపతుందని వివరించారు. ప్రపంచదేశాలల్లో రాజ్యాంగాలను పఠనం చేసిన తదుపరి అంబేద్కర్ సైతం దేశ పరిపాలనకు మూలమైన భారత రాజ్యాంగానికి రూపకల్పన చేశారని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని ఇందుకు గ్రంధాలయాలు ఎంతగానే దోహదపడతాయని చెప్పారు. ప్రతి విద్యార్థి తీరిక సమయంలో తల్లితండ్రులతో కలిసి వారంలో ఒకసారైన గ్రంధాలయాలను సందర్శించి భావి భారత పౌరులుగా ఎదగాలను ఆమె ఆకాంక్షించారు. స్థానిక కార్పొరేటర్ జె.బిపిన్‌కుమార్ జైన్ మాట్లాడుతూ గ్రంధాలయాలు పుస్తక ఖాండగారాలని వాటిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్ర గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌సిహెచ్ వెంకటరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది నవంబర్ 14 నుండి 20 వరకు గ్రంధాలయ వారోత్స వాలు జరువుకుంటున్నామన్నారు. మనిషి తలరాతను మా ర్చేది గ్రంధాలయాలని ఇక్కడ అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నేటి తరానికి గ్రంధాలయ విశిష్టతను తెలియజేయాలి.

# కశింకోట డి.పి.ఎన్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కశింకోట్ట,నవంబరు 14 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ,విజయవాడ వారు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన నిమిత్తం వైద్య ఆరోగ్య శాఖ ,విద్యాశాఖ సహకారంతో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలో అనకాపల్లి జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది.కశింకోట డి.పి.ఎ.న్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.దిలీప్,జి.బాలగోపాల్ విజయం సాధించారు.రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ స ంస్థ సంయుక్త సంచాల కులు మంజుల,యునెసెఫ్ ప్రతినిధి శ్రీలత చేతుల మీదుగా 8000 నగదు పురస్కారం,ప్రశంస పత్రాలను అందించారు.పాఠశాలలో బాలల దినోత్స వం నిర్వహించిన సందర్భంగా గెలుపొందిన పిల్లలను ప్రధానోపాధ్యాయులు సత్కరించారు.విద్యార్థులు ఇలాంటి పోటీలలో పల్గొంటేనే తమ మేధస్సుకు పదును పెట్టి నట్లు అవుతుందని,పోటీతత్వం పెంపొందుతుందని చెబుతూ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎం.ఆర్.వి అప్పారావు అప్పారావు విద్యార్థులను అభినంధించారు.తెలుగు ఉపాధ్యా యుడు రామారావు నేతృత్వంలో పోటీలో పాల్గొని పిల్లలు పొందిన ఈ విజయం పట్ల పాఠాశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ కె.మేరి సుజాత పిల్లలను అభినంధించారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె. కోట పాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


# స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకోసం ఎంతటి ఉద్యమానికైనా సిద్ధం

**-ఇంటక్ నాయకులు బలగనాగభూషణం**

జగదాంబ, నవంబర్ 14, ప్రభాతవార్త



ప్రభుత్వ రంగసంస్థలను జాతి రత్నాలుగా దివంగత జవహార్‌లాల్ నెహ్రూ పేర్కొన్నారని ఇంటక్ నాయ కులు బలగ నా గభూషణం పేర్కొన్నారు. మంగళవారం జీవీఎంసీ ఎదుట స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తు స్టీల్‌ప్లాంట్ వివిధ యూనియన్లు నిర్వహిస్తున్న శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా చిల్డ్రన్స్ డే ను పురస్కరించుకుని జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి ఆయన ఘన నివాళులర్పించా రు. దివంగత నెహ్రూ ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి వాటి బలోపేతం కోసం ఎనలేని కృషిచేసార న్నారు. కాంగ్రెస్ హయాంలో ఎన్నో పభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు అయ్యా యని, నేడు మెడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను కార్పొరేట్ సంస్థల చేతులో పెట్టాలని చూస్తుం దన్నారు. అంబానీ, అదానీ చేతికి అప్పచె ప్పాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రయత్నిస్తునానరని ఆరోపించారు.స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకోసం ఎంతటి పోరాటానికైనా సిద్దంగా ఉన్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎయు ప్రొఫెసర్ సూరప్పడు, డాక్‌యార్డ్ ఇంటక్ నాయకులు తాతారావు, శ్రీహరి, షరీఫ్, వెంకటేశ్వరరావు, పెద్ద సంఖ్యలో ఇంటక్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాన్స్ గోడపత్రిక విడుదల

విశాఖసిటీ నవంబర్ 14, ప్రభాతవార్త

పిల్లల ఆరోగ్యం కోసం తెలిపే సాన్స్ గోడపత్రికను డాక్టర్‌పి.జగదీశ్వరరావు సమక్షంలో ఎన్‌హెచ్‌ఎమ్ రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమాదేవి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సాన్స్ ప్రోగ్రాం పిల్లలలో న్యుమోనియా లక్షణాలు తీవ్రమైనటువంటి న్యూమోనియా లక్షణములు, దగ్గు, జలుబు ఎక్కువరావటం, అధికజ్వరం తో ఉండటం , శ్వాస తీసుకొనే సమయంలో డొక్కలు ఎగురవేయటం మొదలగు లక్షణములు గుర్తించిన వెంటనే దగ్గలో గల ఆరోగ్య కేంద్రమునకు తీసుకురావాలని డాక్టర్ సలహాలు పొందాలని తెలియజేసారు. డాక్టర్ పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ ఈ సాన్స్ కార్యక్రమం ఈ నెల 12 వ తేదీ నుండి ఫిబ్రవరి 28 వరకు ప్రతీ ఆరోగ్య కేంద్రములోను నిర్వహించడం జరగుతుందని ఈ న్యూమోనియా లక్షణములు ఎక్కువ సార్లు శ్వాస తీసుకోవడం, నీరు త్రాగలేకపోవడం, ఆహారం తినలేకపోవడం ,శ్వాస తీసుకొనే సమయంలో గురక రావడం , నీరసంగా ,మత్తుగా ఉండడం మొదలగు లక్షణములు పిల్లలలో కనిపించిన వారు మాట్లాడుతూ న్యూమోనియా నుండి రక్షించుకొనుటకు ముఖ్యంగా చంటి పిల్లలకు పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు పట్టించవలెను, పెట్టిన వెంటనే 6 నెలల వరకు తల్లి పాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వవలెను. త్రాగునీటి పాత్రలపై మూతలు పెట్టవలెను అని బిడ్డకు ఆహారం పండే ముందు పెట్టిముందు పెట్టిన తరువాత. మల మూత్రములు శుభ్రం చేసిన తరువాత చేతులు శుభ్రంగా కడుగవలెను. చలి కాలంలో పిల్లలకు పూర్తిగా బట్టలతో కప్పి ఉన్ని దుస్తులను ధరించవలెను.పిల్లలకు సంపూర్ణ సమయానుకూలంగా టీకాలు ఇప్పించడం ఇంట్లో పొగ లేకుండా కిటికిలను తెరచి ఉంచండి అని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర బి.ఉమాపతి , జిల్లా నోడల్ అధికారి బి.నాగేశ్వరరావు ,డెమో , డాక్టర్ జగదీష్‌ప్రసాద్ , డీఎస్ఓ, మనోరమ, డీపిహెచ్ఎన్ఓ ,బి.నాగభూషణం, ఎమ్‌పిహెచ్ఈఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మధుమేహ వ్యాధి పై జిమ్‌సర్ అవగాహన

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త




ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్స వం సందర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల ఆసుపత్రి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ,పారామెడికల్ సైన్సె విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిమ్‌సర్ ప్రొ వైస్ ఛాన్స లర్ డాక్టర్ బి గీతాంజలి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆహరపు అలవాట్లు మారుతున్న జీవన శైలి మధుమేహ వ్యాది కేసులు పెరగాడానికి కారణమన్నారు. ప్రతి ఒక్కరికి వైద్యం అందాలన్న నినాధంతో ఈ ఏడాది మధుమేహ వ్యాధి నివారణ దినం నిర్వహిస్తున్నామన్నారు. ఈసందర్భంగా గీతం ప్రాంగణంలో నిర్వహిస్తున్న అవగాహన ఆరోగ్య ర్యాలీలో జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్ పి రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిమ్‌సర్ ఆసుపత్రి ఆవరణంలో మధుమేహ వ్యాధి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 500మందికి ఉచితంగా మధుమేహ వ్యాధి పరీక్షలను నిర్వహించి తగు సూచినలు చేశారు. మధుమేహ వ్యాధి నివారణకు తమ వంతు కృషి చేస్తామని వైద య విద్యార్థులు నర్సింగ్ , పారామెడికల్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సామాజిక వైద్య విద్యార్ధి విభాగం అధిపతి డాక్టర్ చైతన్య గీతం నర్సింగ్ ప్రిన్సి పాల్ వెంకటేశ్వరరావు జిమ్‌సర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రమణరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం పండిట్ నెహ్రూ 134జయంతి వేడుకలు

**-ఆధునిక భారత్ రూపకర్త డా.లక్ష్మీనారాయణ**

విశాఖపట్నం నవంబర్ 14, ప్రభాతవార్త



శ్రీగాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ రూపా కుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట ప్రకృతి చికిత్సల యం మహారాణిపేట ఆవరణ లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న డా. శిష్టా లక్ష్మీనారా యణ ముందుగా నెహ్రూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక భారత్ రూపకర్త విజన్ ఉన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మహానేత పండిట్ జి అని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా సేవలందించారని జాతీయ స్వాతంత్ర సంగ్రామ ఉద్యమంలో నెహ్రు కుటుంబ సభ్యులందరూ ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. తొలి ప్రధానిగా ఎక్కువ కాలము సేవలందించారు. సమరయోధుడిగా సేవలను గుర్తించి 1955లో నాటి ప్రనభ్తువం భారతరత్న పురస్కారానిన్ని ఇచ్చి గౌరవించారు. మే 27, 1964వ సంవత్స రంలో పరమపదించారు. పండిట్ జి కి బాల బాలికల యందు మక్కువ ఎక్కువ వీరి జన్మదినాన్ని బాలల దినోత్స వంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జరుపుతాయి. ఈకార్యక్రమంలో డా. ఎస్ శ్రీలక్ష్మి, గూడ మైధతి, క్షారాబ్ది దుతి, రాజీవ్‌గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, గేదెల శ్రీహరి , శ్రీపతి, కనకదుర్గ గౌరీ శంకర్ పాల్గొన్నారు.

# సాంప్రదాయ కళలను ప్రోత్సహించాలి

జగదాంబ, నవంబర్ 14, ప్రభాతవార్త



సాంప్రదాయ కళలను ప్రోత్స హించాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలోబాలల దినోత్స వంను పురస్కరించుకుని 'టాలెంట్ హంట్' పేరిట మిరాకిల్ డాన్స్ అకాడమి సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.మాజీ ప్రధాని దివంగత పండిట్ జవహర్‌లాల్ నెహ్రు జయంతి సందర్భంగా కళాకారులలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకుగాను నృత్యపోటీలను నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. మన భారత దేశ ప్రాచీన సాంప్రదాయ కళలను ప్రతిఒక్కరు ప్రోత్స హించాలన్నారు.ఈ సందర్భంగా పోటీలల్లో విజేతలైన వారికి జ్ఞాపికలను ప్రశంసాపత్రాలను అందచేసారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మహమ్మద్ షకీల్ కళాభిమానులు, కళాకారులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అత్యున్నత శిఖరాలను అధిరోహించాలి

జగదాంబ, నవంబర్ 14,ప్రభాతవార్త



విద్యార్థులు అత్యున్నత శిఖరాలను అధిరోహిం చాలని డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. అక్క య్య పాలెంలో గల వాగ్దేవి ఎతశాలలో నిర్వహిం చిన నెహ్రు జన్మదినోత్స వంను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా విచ్చేసిన అపూస్మ అధ్యక్షులు డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటిబాలలే రేపటి పౌరులని మీరంతా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. పాఠ శాల ప్రిన్సిపాల్ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విదా ర్థి విద్యార్థి దశలోనే చక్కని ఆలోచనలతో ముందుకు నడిచి ప్రగతిపథంలోకి చేరుకోవాలన్నారు. పాఠశాల వైస్‌ప్రిన్సిపాల్ ఎం. శ్రీలక్ష్మిశైలజ నేతృత ంలో వివిధ సాంస్కృతిక పోటీలలో విజేతలకు బహుమతులు అందచేసారు.

# విశాఖ ఎఆర్‌సికు చేరుకున్న ఎలుగుబంటి

ఆరిలోవ, నవంబర్ 14, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా గజపతినగరం మండలంలో ఉన్న ఒక గ్రామంలోకి ఓ ఎలుగుబంటి ప్రవేశించి అందరిని భయభ్రాంతులు చేయడంతో ఆ ఎలుగుబంటిని ఆటవీ సిబ్బంది చాకచక్యంగా పట్టుకొని ప్రత్యేక వాహానంలో సోమవారం రాత్రి విశాఖ ఎఆర్‌సి (యానిమల్ రెస్క్యూ సెంటర్) కు తీసుకువచ్చినట్లు విశాఖ జూ క్యూరేటర్ నందనీ సలారియా ఒక ప్రకటనలో తెలిపారు. గజపతినగరం మండలంలోకి సోమవారం సుమారు 6 సంవత్స రాల వయస్సుగల మగ ఎలుగుబంటి గ్రామంలోకి ప్రవేశించిందని సమాచారం అందడంతో తక్షణమే జూ సిబ్బంది స్పందించి జూ వెటర్నరీ డాక్టర్ ఫణేంద్ర నేతృత్వంలోని అక్కడకు చేరుకొని ఎలుగుబంటిని గుర్తించి సమర్ధవంతగా ఆ ఎలుగుబంటిని రక్షించి సురక్షితంగా ప్రత్యేక వాహానంలో విశాఖ ఎఆర్‌సి కు తీసుకువచ్చారు. అయితే ఎలుగుబంటి శరీరంపై కొన్ని గాయాలు కనిపించడంతో చికిత్స నిమిత్తం యానిమల్ రెస్క్యూ సెంటర్‌కు తరలించినట్లు జూ క్యూరేటర్ తెలిపారు.

# 13వ వార్డులో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే'లో ఎంపీ ఎంవీవీ

ఆరిలోవ, నవంబర్ 14, ప్రభాతవార్త



ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 100% పూర్తి చేసిన ఏకైక నాయకుడు జగనన్న మాత్రమేనని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక 13వ వార్డు పరిధిలోగల ఎస్ కె ఎం ఎల్ నగర్‌లో వార్డు కార్పొరేటర్ సునీత ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ హాజరై సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం మరియు అభివృద్ధి పనులు వివరాలను డిజిటల్ బోర్డును ఆవిష్కరించి అనంతరం వైఎస్సార్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోను ఒక భగవద్గీత, ఒక బైబిల్, ఒక ఖురాన్ లా భాదించి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరిచిన ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. మరల 2024లో మన ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి రావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రపజలు కోరుకుంటూన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధ్యక్షులు వానపల్లి ఈశ్వరరావు, తూర్పు ఎస్సీ సెల్ ఇంచార్జు గూడపాటి విక్టర్, బి. వెంకటరెడ్డి, సచివాలయం కన్వీనర్లు అప్పలనాయుడు, సాయిబాబు, కొండమ్మ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వివేకానంద సంస్థలో చాచా నెహ్రూ జయంతి వేడుకలు

జగదాంబ, నవంబర్ 14, ప్రభాతవార్త



దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను వన్‌టౌన్‌లో గల వివేకానంద సంస్థలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా వివేకానంద సంస్థ అధ్యక్షుడు, సంఘసేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్,రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్సుద్ అహ్మద్ పాల్గొన్నారు. వారు ముందుగా చాచానెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిచారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ నె హ్రు జయంతిని పిల్లల పండుగగా జరుపుకొంటారన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ నగరంలో నవంబర్ 14, 1989లో నెహ్రు జన్మించారని, ఆయన 1947లో స్వతంత్ర ం వచ్చిన అనంతరం తొలి భారతదేశ ప్రధానిగా 17 సంవత్స రాలు పాలన చేసారన్నారు.1955లో నెహ్రుకు భారతరత్న అవార్డును ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు సత్తిబాబు, ట్యూషన్ విద్యార్థులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# 2024 లో వైసీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**కోలా గురువులు**

విశాఖసిటీ నవంబర్ 14, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా అందరూ అకుంఠిత దీక్షతో అంకితభావంతో పనిచేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కోలా గురువులు పిలుపునిచ్చారు. ఎండాడ లా కాలేజీ రోడ్ లో గల వైసీపీ కార్యాలయంలో కోలా గురువులు ఆద్వర్యంలో పార్టీ విశాఖపట్నం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అనుబంధ విభాగాల జోనల్ ఇన్చార్జులు ,వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా గురువులు మాట్లాడుతూ ఈ నెలలో ప్రారంభం కాబోయే రెండో విడత సామాజిక సాధికార యాత్ర (బస్సు యాత్ర) ను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా ఏపికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతమైందని , ఆ కార్యక్రమాన్ని కూడా ప్రచారం చేయాలని తెలియజేశారు. అనంతరం కోలాగురువులు అధ్యక్షతన ఏర్పాటైన నూతన కమిటీ సభ్యులందరీ శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దామ సుబ్బారావు, పీల ఉమారాణి, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు జీ.రవిరెడ్డి, జోనల్ ఇనార్జిలు కలదండి బద్రీనాథ్, వంకాయల మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు అధ్యక్షతన నూతన గా నియమించడిన జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గపల్లి అప్పలరాజు, నీలపు వెంకటరమణారెడ్డి , మసిన లక్ష్మి. పళ్లచిన్నతల్లి , కోమటి శ్రీనివాసరావు, రోజాగొండురాణి, కోశాధికారి బి.ఉమామహేశరరావు, సరగడం వెంకటలక్ష్మి, పల్లత వెంకటరమణ, జీరు వెంకటరెడ్డి, మణిశెట్టి నాగేశ్వరరావు, సంకాబతుల సన్యాసిరావు, బులుసు జగదీష్, లంకా భాస్కరరావు, సరగడం వెంకటలక్ష్మి, పల్లత కృష్ణ,జిల్లాపార్టీ కార్యనిర్వాహక సభ్యులు పిల్లా సూరిబాబు, పందిరివిజయ కుమార్, పోతున సూరిబాబు, యానంరెడ్డి రమణారెడ్డి, గరికిన ధన లక్ష్మి, పీలా వెంకట పరదేశినాయుడు, కందిమళ్లరాజశేఖర్,కోడూరు సూశీల , కె.శ్రీనివాస్‌రాజు, కోటనానరవి, పేరం రామకృష్ణా రెడ్డి, నడిగుట్ల సూర్యనారాయణ, అనుబంధజిల్లా ఆళ్ళ శివగణేష్ , అదాల కృష్ణా జ్యోతి , మొకర అప్పలనాయుడు, అన్నమయ్య, మాన్యాల శ్రీనివాస్, బోని శివరామకృష్ణ, పెంట్ర అప్పన్న , వానపల్లి ఈశ్వరరావు, బయ్యవరపురాధ, చిక్కాసత్యనారాయణ, బోండా ఉమామహేశ్వరరావు, లెంక రాంబాబు, అద్దేపల్లి రవిబాబు, మేడి ఆనంద ప్రసాద్ (బాబ్జీనాయుడు) కు సత్కరించారు.

# అభివృద్ధి...సంక్షేమానికి... బ్రాండ్ అంబాసిడర్ సీఎం జగన్

**-గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి**

గాజువాక నవంబర్14,ప్రభాతవార్త



అభివృద్ధి,సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని గాజు వాక వైకాపా ఇంచార్జ్ తిప్పలదేవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జీవీయంసీ 65వ వార్డులో రాష్ట్రానికి వైయస్‌జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపూ జీ కాలనీ సచివా లయం వద్ద వార్డు కార్పొరేటర్ బి.ఎన్.పాత్రుడు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమాన్ని గుర్తించి అనేక పథకాలను అమలు చేసిన సియం జగన్ జనహృదయనేతగా అందరి మనసులో నిలిచారని అన్నారు. పేదల కళ్ళల్లో వెలుగులు నింపుతూ జగనన్న కాలనీలను నిర్మించారని, ఇంటి ముంగిటకే సచివాలయ సేవలను అందుబాటులోకి తెచ్చారని కొనియాడారు. గత తెదేపా హ యాంలో ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు అయ్యాయి, ప్రస్తుత వైకాపా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చారో ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజాన రామారావు, నాయకులు ధర్మాల శ్రీనివాసరావు, గౌస్, లోకనాథం, మంగునాయుడు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

గాజువాక నవంబర్14,ప్రభాతవార్త



పెదగంట్యాడ దుర్గవానిపాలెం అంగన్ వాడి కేంద్రంలో పిల్లల దినోత్స వాన్ని పురష్కరించుకొని పాఠశాల విద్యార్థులకు పెన్నులను, పుస్తకా లను, పలకలను, పండ్లను పంపిణీ చేసారు. మం గళవారం నిర్వ హించిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథి గా గాజువాక బిజేపీ కన్వీనర్ కర్ణం రరెడ్డి నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ భారత దేశ మొదటి ప్రధాని పండిట్ జవహ ర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజును జాతీయ పిల్లల దినోత్స వంగా జరుపుకుం టున్నట్లు గుర్తు చేసారు. నేటి బాలలే రేపటి పౌరు లు అని దేశంలో గల ప్రతీ పౌరుడు బాగా చదువు కొని ఉన్నత శిఖరా లను అధి రోహించాలని అన్నా రు. పిల్లలను చది వించ వలసిన బాధ్య త మనందరిపై ఉం దని అన్నారు. ఈ కార్య క్రమంలో నా యకులు గంట్యాడ గురు మూర్తి, ముల కలపల్లి ప్రకాష్, పేర్ల సత్యారావు, అంగ న్వాడి టీచర్ భూలక్ష్మీ తదిత రులు పాల్గొన్నారు.


**ఇండియన్ బ్యాంక్** | **ఎం.వి.పి. కాలనీ శాఖ**

ప్లాట్ నెం.11, ఎం.ఐ.జి-1, సెక్టార్-2, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-530017, ఫోన్: 0891-2520222

**స్వాధీనత ప్రకటన** రూలు 8(1) ప్రకారం

APPENDIX - IV (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ పెచ్చేటి రమేష్ నాయుడు (దరఖాస్తుదారు), తండ్రి : శ్రీ పి. పెద సత్తిబాబు మరియు శ్రీ పెచ్చేటి పెద సత్తిబాబు, తండ్రి : శ్రీ పి. అప్పల కొండ** వారు మా యొక్క **ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్‌కు** చెల్లించవలసిన **హోమ్ లోన్** యొక్క బకాయి మొత్తం **రూ. 19,27,376/-** (అక్షరాల పంతొమ్మిది లక్షల ఇరవై ఏడు వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.10-08-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.08-11-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 19,27,376/-** (అక్షరాల పంతొమ్మిది లక్షల ఇరవై ఏడు వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**యజమాని పేరు : శ్రీ పెచ్చేటి పెద సత్తిబాబు :** విశాఖపట్నం జిల్లా, సబ్బవరం సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, విశాఖపట్నం డిస్ట్రిక్ట్, సబ్బవరం మండలం, పైడివాడ అగ్రహారం గ్రామం వద్ద అసెస్మెంట్ నెం.19, సర్వే నెం.74-12 లోని 146.66 చ॥గ॥ల నిర్మాణ ఖాళీ స్థలం యావత్తు ఆస్తి విశాఖపట్నం (ఆర్.ఓ), సబ్బవరం ఎస్ఆర్ఓ వద్ద తేది.18.08.2016న రిజిష్టర్డు కాబడిన డాక్యుమెంట్ నెం.3530/2016 ప్రకారం కలదు. **స్థలం హద్దులు : తూర్పు** : పెచ్చేటి రమణమ్మ గారికి చెందిన ఇల్లు, **దక్షిణం** : సిరసపల్లి సాయి గారికి చెందిన ఖాళీ భూమి, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : మీకు చెందిన ఖాళీ భూమి.

ప్రదేశం : ఎమ్‌విపి కాలనీ
తేది : 08-11-2023

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## తొలిరోజు ముక్కంటి ప్రత్యేక పూజలు

నక్కపల్లి, నవంబరు 14, ప్రభాతవార్త



కార్తీకమాసం తొలిరోజైన మంగళవారం మండలం లోని ఉపమాక, గొడిచెర్ల శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉపమాక శివాలయంలో తెల్ల వారుజామున ఆలయ అర్చకులు మహేశ్, సంతోశ్ ఆధ్వర్యంలో ముక్కంటికి పంచామృతా భిషేకాలు చేసి, నక్షత్ర హారతి, రుద్ర,బిల్వ, నంది, సింహ హారతులిచ్చారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఆలయ చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలు ఏర్పాట్లు చేపట్టారు. మండలంలోని గొడిచెర్ల శేష లింగేశ్వరస్వామి లయానికి కూడా తొలిరోజు భక్తులు పోటెత్తారు. భక్తుల గోత్రనామాలతో అర్చకులు పూజలు చేశారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు.....

ఎటపాక, నవంబర్ 14, ప్రభాతవార్త



మండల పరిధిలోని నెల్లిపాక ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు డి.జయ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాచా నెహ్రూకు పిల్లలు అంటే చాలా ఇష్టం అని దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. మన దేశతొలి ప్రధాన మంత్రి అని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలో ఉంటుందని అన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్య కమిటీ చైర్మన్ ఎస్.కె ఆశాభి ఉపాధ్యాయులు ఎస్.వి.వి సాగర్ హేమశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్టిన రోజు వేడుకలు

ఎటపాక, నవంబర్ 14, ప్రభాతవార్త



ఎటపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నక్క వెంకన్న యాజై నాల్గవ పుట్టిన రోజు వేడుకలను నాయకులు అభిమానులు కార్యకర్తలు తన నివాసంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఏ.ఐ.సి సి కార్యదర్శి గిడిగు రుద్రరాజు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అభ్యర్థి పోదెం వీరయ్య గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయం అని అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో బుజ్జా బాల్క, మాజీ ఎంపిటిసి బానోత్ రాము, వీరన్న, కే.డి.ఆర్ అభిమానులు కార్యకర్తలు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం

యలమంచిలి, నవంబర్ 14, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ 7,8, సచివాలయాల పరిధిలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే ఎన్నికల్లో ఏ హామీలు ఇచ్చారు హామీలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేశారని ముఖ్యంగా పేద ప్రజలకు లబ్ధిదారులకు నేరుగా పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టారని అన్నారు ఇందులో భాగంగానే వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని అనంతరం సచివాలయాలలో ఏర్పాటు చేశారని ఏదైనా ఎటువంటి సమస్య వచ్చినచో సచి వాలయాలకు సంప్రదిస్తే వెంటనే ఆ సమస్యలను పరిష్కరించే విధముగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రమా కుమారి, వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, యలమంచిలి వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్యదొర మున్సిపల్ కమిషనర్ కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 7,8, సచివాలయ పరిధిలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి పూర్తిగా విశ్లేషించారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సచివాలయాలు ఏర్పాటు చేసిన తర్వాత ప్రతి సచివాలయంలోని డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ బోర్డులో సచివాలయ పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వార్డు అభివృద్ధి గురించి పూర్తిగా పొందుపరిచారు.మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేటట్లు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఎన్నో ప్రయాసలతో వ్యక్తులు గురు కావాల్సి వచ్చేదని కానీ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయని దీనివల్ల రాబోయే రోజుల్లో కూడా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మున్సిపల్ సిబ్బంది,పాల్గొన్నారు.

## కొమ్మాయిగుండం చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

యలమంచిలి, నవంబర్ 14, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీల ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల కొమ్మాయిగుండం చెరువును అభివృద్ధి పనుల్లో భాగంగా సుమారు 80 లక్షల చేపట్టిన పనులను మంగళవారం ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు స్థానిక మున్సిపల్ డిజి వీరయ్యకు పలు సూచనలు చేశారు కొమ్మాయి గుండం చెరువు చుట్టూ చేపట్టిన ట్రాక్ పనులను పరిశీలించి పనుల విషయంలో ఎటువంటి నాణ్యత లోపించిన ఉపేక్షించేది లేదని తెలిపారు. అనంతరం చెరువు చుట్టూ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని వివిధ రంగుల్లో వచ్చే వాటర్ ట్యాప్ ఏర్పాటు చేయాలని సూచించారు త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు సచివాలయ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## నామవరం శివాలయంలో బిజెపి నేత తోట నగేష్

### ప్రత్యేక పూజలతో శివ మాలాధారణ

పాయకరావుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని నామవరంలో కొలువైన స్వయంభూ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో రాష్ట్ర బిజెపి నాయకులు తోట నగేష్ ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. కార్తీక మాసం ప్రారంభం తొలి రోజు మంగళవారం ఆయన 30రోజులకు శివ మాలాధారణ చేపట్టారు. ఈ సందర్భంగా శివ దీక్షలకు నగేష్‌కు ఆలయ ప్రధానార్చకులు నాగ సుబ్రమణ్య శాస్త్రి శిష్యులు మణికంఠ శర్మ శివ నామస్మరణ ఘోష నడుమ మాలధారణకు అవసరమైన ప్రక్రియ ఆసాంతం నిర్వహించి శివమాల వేశారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాల తర్వాత బిజెపి నేత తోట నగేష్ సహా శివ స్వాములతో కలిసి శివ లింగార్చన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శివ స్వాములు భక్తులు పలువురు పాల్గొన్నారు.

## మాడుగులలో ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

మాడుగుల, నవంబర్ 14, ప్రభాతవార్త



జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాలు మంగళ వారం మాడుగుల గ్రంథాలయంలో ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ అధికారి వై.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నెహ్రూ చిత్ర పటం వద్ద నివాళులర్పించారు అనంతరం సర్పంచ్ కళావతి, వైస్ సర్పంచ్ శ్రీనాథ్ (శ్రీనివాసరావు) వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డి.సూర్యారావు, వైసిపి టౌన్ ప్రసిడెంట్ బొమిసెట్టి శ్రీనివాస్, ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు, వివిధ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ వారం రోజులు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు గ్రంథాలయ అధికారి తెలిపారు.

## పొడుగు పాలెంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు

మాడుగుల, నవంబరు 14, ప్రభాతవార్త



కె కోటపాడు మండలం, ఎ.కోడూరు పంచాయితీ పొడుగుపాలెం గ్రామం పెద్ద దొగ్గోలు కళ్లాలో పైడి తల్లి అమ్మవారి గుడి వద్ద మంగళవారం కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి రూ.5వేలు విరాళంగా అందజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలకు పైలా చేస్తున్న సేవలను గ్రామస్తులు కొనియాడారు. పైలాను ఘనంగా సాలువాతో సత్కరించారు. ఇంచార్జి పీవీజీ కుమార్, సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, క్లస్టర్ ఇంచార్జి లెక్కల మల్లేశ్వరరావు, లెక్కల ముత్యాలు నాయుడు (మునసబు), మాజీ వైస్ సర్పంచ్ దొగ్గ దేముడునాయుడు, డాన్ ఫౌండేషన్ అధినేత దొగ్గ అచ్చంనాయుడు, దొగ్గ సత్యనారాయణ, యువనాయకులు దొగ్గ సన్యాసినాయుడు, దొగ్గ వరాహమూర్తి, శ్రీధర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, సింగన్నదొరపాలెం సర్పంచ్ వెలగల పైడం నాయుడు, పైలా నారాయణమూర్తి, తమడాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 వరకు బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం

మాడుగుల, నవంబర్ 14, ప్రభాతవార్త



ఈనెల 30వ తేదీ వరకు మాడుగుల ఏరియా పశు వైద్యశాల పరిధిలోని చీడికాడ, మాడుగుల మండలాలలో బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం జరుగుతుందని మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా.చిట్టి నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు మండలాల పరిధిలోని పాడి రైతులు తమ దగ్గరున్న 4 నుంచి 8 నెలల వయసు గల ఆడ పెయ్యలకు ఈ టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఇప్పటివరకు 220 దూడ పెయ్యలకు 2 మండలాలలో ఈ టీకాలు వేయడం జరిగినదని తెలిపారు.

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు

చోడవరం, నవంబర్ 14, ప్రభాతవార్త



చోడవరం వాసవి ఈటెల ఆధ్వర్యంలో చోడవరం మండలం గౌరీపట్నం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెన్సిల్స్, చాక్లెట్స్ పంచడం జరిగింది, టెన్త్ క్లాస్ పిల్లలకు జామెంట్రీ బాక్సులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ డైరెక్టర్ టిటిడబ్ల్యూఎస్ ట్రైనర్ ఆరెపు శ్రీనివాస్‌రావు పిల్లలు మానసికంగా శారీరికంగా దృఢంగా ఎలా ఉండాలి అనే విషయం పిల్లలకు వివరించారు. ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిల్వర్ స్టార్ కలగర్ల శేషగిరిరావు హాజరయ్యారు.యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరు మణికుమార్, సెక్రెటరీ కేతవరపు రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సుతాపల్లి శ్రీకాంత్ టీం ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వెంకన్నపాలెంలో ధర్మశ్రీ ఇష్టా గోష్టి

చోడవరం, నవంబర్ 14, ప్రభాతవార్త



చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో కార్యకర్తలతో మంగళవారం ఉదయం జరిగిన ఇష్టాగోష్టి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ పరిస్థితి సమీక్షించి జరుగుతున్న అభివృద్ధిపై చర్చించారు. కార్యకర్తలు నాయకులు ప్రతి గడపకు వెళ్లి పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పప్పుశెట్టిపాలెం పంచాయితీలో 13 కోట్ల 97 లక్షలకు వెచ్చించిన ప్రభుత్వం

### మళ్లీ జగనే కావాలి కార్యక్రమంలో వెల్లడి

గొలుగొండ, నవంబర్ 14, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే కావాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం పప్పు శెట్టి పాలెం సచివాలయంలో జడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన కార్యక్రమంలో వీరు పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ముఖ్యమంత్రిగా ఉండడం ఎంత అవసరమో తెలియజేసేందుకు ఏమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పప్పు సెట్టిపాలెం పంచాయతీలో ఇప్పటివరకు 13 కోట్ల 97 లక్షలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ నాలుగున్నర ఏళ్లలో ఖర్చు చేసినట్టు వెల్లడించారు. సంక్షేమ పథకాలు, జగనన్న ఇల్లు, అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా ఈ మొత్తాన్ని ప్రభుత్వం వెచ్చించిందన్నారు. సంక్షేమ పథకాలు అర్హతను బట్టి ఏ సిఫార్సు లేకుండా ఇంటికి చేరే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎన్ని కుట్రలు చేసినా మాకు జగనే సీఎంగా కావాలనే దృఢ సంకల్పంతో ప్రజలంతా జగన్ వెంట నడిచేందుకు సిద్ధమ వ్వాలన్నారు. ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలతో పాటు కొత్త హామీలను కూడా నూరు శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలు మధ్య ప్రజా ప్రతినిధులు వారధులుగా నిలిచి నిత్యం ప్రజల్లో ఉంటూ పాటుపడుతున్నారని గుర్తు చేశారు. ఇంతటి సంక్షేమ పాలన ఇంత ప్రజాదరణ మునిపెన్నడు ఏ ప్రభుత్వాలు అందించలేదన్నారు. ప్రజలంతా గమనించాలని ఇటువంటి దళారీలు లేకుండా నేరుగా ఇంటికే సంక్షేమం చేరుతుందని తెలిపారు. అలాగే గ్రామ వాలంటీర్లు ద్వారా వివరాలు సేకరించి సచివాలయాలకు అందజేస్తున్నారని అన్నారు. తద్వారా నేరుగా ప్రభుత్వం లబ్ధిదారులు ఖాతాల్లోకి సంక్షేమాన్ని బదలాయిస్తుందని ఇది గుర్తుంచుకోవాలన్నారు. వివిధ పథకాలను, ప్రభుత్వం అమప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ సచివాలయాల కన్వీనర్ కొరుప్రోలు ఫణి శాంతా రాం, ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, పిఓపిఆర్డి రఘురాం, సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

గొలుగొండ, నవంబర్ 14, ప్రభాతవార్త



56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గొలుగొండ శాఖ గ్రంథాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ, సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించారు. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. కేజీబీవీ, జిల్లా పరిషత్ హైస్కూల్, గురుకుల పాఠశాల విద్యార్థులకు చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా నెహ్రూ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనగా, గోల్కొండ సర్పంచ్ కసిపెల్లి అప్పారావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. మంది పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణతో పాటు క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, పాఠశాలలు, కేజీబీవీ, జిల్లా పరిషత్ హై స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్ నుండి ఉపాధ్యాయులు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని శాఖ గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### గణేష్ నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. మంగళవారం మున్సిపాలిటీలోని 15వ సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమం ప్రగతి డిజిటల్ బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన లబ్ధిని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, వార్డు ఇన్చార్జ్ మురళీకృష్ణ, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై చైతన్యం తేవాలి

గాజువాక, నవంబర్ 14, ప్రభాతవార్త



బాల్య వివాహాలను అరికట్టవలసిన బాధ్యత అందరి పైనా ఉందని 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు.దళిత బహుజన రిసోర్స్ సెంటర్(డిబిఆర్ఎస్) ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా 65వ వార్డు, గిరిజా కాలనీలో మంగళవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా నరసింహ పాత్రుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆట పరికరాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ చిన్న వయసులోనే వివాహాలు చేయడం వలన వారి భవిష్యత్తును నాశనం చేసినట్టు అవుతుంది అన్నారు. దీనిపైన ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన పెంపొందించాలని సూచించారు. సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ నిఖిల, కమ్యూనిటీ మొబైల్ ధనలక్ష్మి, గ్రామ పెద్దలు ప్రవీణ్, అప్పన్న, జుత్తు లక్ష్మి,ఎల్వి రమణ, బాబ్జి, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం- ప్రాణదానం

ములగాడ, నవంబర్ 14,ప్రభాతవార్త



రక్తదానం ప్రాణదానమని, రక్త దానం చేయడం వల్ల దాత-గ్రహీత ఇద్దరూ లాభపడతారని ఇండియన్ మారిటైం యూనివర్సిటీ విశాఖపట్నం క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య వి.కె.కేశవ దేవ్ అన్నారు. స్థానిక సబ్బవరంలోని ఐ.ఎం.యు. క్యాంపస్‌లో, ఐ.ఎం.యు. వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఏ.ఎస్.రాజా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 53 మంది విద్యార్థులు, సిబ్బంది రక్తదానం చేశారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి సమన్వయ పరిచారు. శిబిరంలో క్యాంపస్ నేవల్ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి డాక్టర్ షీజా జనార్ధన్, అధ్యాపకులు విద్యాసాగర్, డా.శిరీష, శ్రీధర్, సిబ్బంది శ్రీమతి అరుణ, యర్రాజి, వరలక్ష్మి వాసంతి తదితరులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. మేనేజర్ శ్రీనివాసరావు, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ గీత, డాక్టర్ అరుణ టెక్నీషియనలు పాల్గొన్నారు. రక్తదాతలకు సర్టిఫికెట్లను బహుమతులను అందజేశారు.

## ఆర్మీ సైనికుడిపై దాడి చేసిన పోలీసులను డిస్మిస్ చేయాలి : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



ఇటీవల పరవాడలో ఆర్మీ సైనికుడిపై దాడి చేసిన పోలీసులను డిస్మిస్ చేయాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు డిమాండ్ చేశారు. పోలీసులు దిశ యాప్ ఓటిపి చెప్పాలని అడగ్గా ఓటిపి ఎందుకు చెప్పాలని ప్రశ్నించడంతో అక్కడ పోలీసులు ఆర్మీ సైనికుడిని దారుణంగా కొట్టారని, దీంతో ఉ న్నతాధికారులు కేవలం సస్పెండ్తో సరిపెట్టుకున్నారన్నారు. తక్షణమే ఆ ముగ్గురు పోలీసులను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. డిస్మిస్ చేయక పోతే ఎస్పీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## నర్సీపట్నంలో ఘనంగా నెహ్రూ జయంతి

నర్సీపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక, నర్సీపట్నం శాఖా గ్రంథాలయం సంయుక్తంగా విద్యార్థిని, విద్యార్థులతో స్థానిక ఐదు రోడ్ల జంక్షన్లో నెహ్రూ ఫొటోతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రు తాను రాసిన డిస్కవరీ ఆఫ్ ఇండియా పుస్తకంలో సైంటిఫిక్ టెంపర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. బాగా చదువుకున్న వారు. కూడా ఈనాడు మూఢ నమ్మకాలకు, అశాస్త్రీయ భావాలకులోనై జీవితాలను దుఃఖమయం చేసుకుంటున్నారన్నారు. కాబట్టి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. దేశాభివృద్ధికి సైన్సు కీలకం అని గ్రహించిన నెహ్రూ రాజకీయాలకతీతంగా సైంటిస్టులను, ప్రముఖ ఇంజనీర్లను, మేధావులను తన మంత్రివర్గంలో చేర్చుకుని దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు జెట్టి ఎల్లమంద, విశ్రాంత సీనియర్ లైబ్రేరియన్ జి.మురళీకృష్ణ, లైబ్రేరియన్ దమయంతి, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ అత్యధిక మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

గాజువాక,నవంబర్ 14, ప్రభాతవార్త



గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని, ప్రతి ప్రాంతంలోనూ గ్రంథాలయాలు ఉండాలని మల్కాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. మల్కాపురంలోని ప్రకాష్ నగర్‌లో గల శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల విజ్ఞానం పెరగడమే కాక స్వయం శక్తితో ఉపాధిని పొందగలమని, పేదరికాన్ని జయించగలమని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి, గ్రంథాలయ సభ్యులు శ్రీ సుంకర చలపతిరావు, జి.కె.వి.రాజు, కె.సత్తిరాజు, టి.శ్రీరామమూర్తి ప్రసంగించారు. గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్ సమావేశానికి అధ్యక్షత వహించారు. అంతకుముందు గ్రంథాలయ వారోత్సవాలను జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఉత్సవాలలో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు, మల్కాపురం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు,చిన్నారులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపే ప్రజల భవిష్యత్తు కార్యక్రమం

పెదబయలు, నవంబర్ 14, ప్రభాతవార్త



అడుగుల పుట్టులో మాట్లాడుతున్న మాజీ మంత్రి కుడారి శ్రవణ్ కుమార్ మండలం మండలంలో అడుగుల పుట్టు పంచాయతీ కేంద్రంలో వద్దే పుట్టు గ్రామంలో మంగళవారం టిడిపి గెలుపే ప్రజల భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్‌కు మహిళలు ఘన స్వాగతం పలికారు అనంతరం మాట్లాడుతూ టిడీపి గెలుపే ప్రజల భవిష్యత్తు వైసిపి పార్టీకి పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ప్రజా వేదికగా అన్నారు. 75 బూత్‌లలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. టిడిపి పార్టీని గెలిపిస్తే ప్రజలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకుచ్చిన హామీలు గాలికి వదిలేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మహిళా అభివృద్ధికోసం తెలుగుదేశం సిద్ధంగా ఉందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం డ్వాక్రా సంఘాల ద్వారా అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుడే అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. తల్లికి వందనంలో 15000 అందిస్తామన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీ కి 1500 అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి నాగేశ్వర్‌రావు క్లస్టర్ ఇంచార్జి ప్రసాద్ పరశురామ్ బాలయం నాయుడు సింహాచలం మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చాచా నెహ్రూ పుట్టిన రోజు వేడుకలు

పెదబయలు, నవంబర్ 14, ప్రభాతవార్త



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డి.శంకర్‌రావు, స్థానిక బాలుర రెసిడెన్సీయల్ బాలుర పాఠశాలలో మంగళ వారం చాచా నెహ్రూ పుట్టిన రోజు ప్రిన్సిపాల్ డి శంకర్ రావు బాలల దినోత్సవాన్నీ దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహలాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి జ్యోతి ప్రజవలన అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి ఆయన దేశానికీ చేసిన సేవలు కొనియాడారు ఉపాధ్యాయ విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## స్పందనకు వందనం


### విధులకు డుమ్మా కొట్టిన డాక్టర్‌పై విచారణ చేపడుతున్నాం -పూర్తిస్థాయి విచారణ అనంతరం చర్యలు చేపడతాం : డీఎంహెచ్ఓ జమల్ బాషా


గూడెంకొత్తవీధి,నవంబర్ 14, ప్రభాతవార్త

వార్త ప్రభావం



మండల కేంద్రంలోని 24గంటల విధులు నిర్వహించాల్సిన వైద్యాధికారుల తీరుపై విచారణ చేపడుతున్నామని పూర్తిస్థాయి విచారణ అనంతరం చర్యలు చేపడతామని డిఎంహెచ్ఓ జమల్ భాషా అన్నారు. జీకేవీది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులకు దుమ్మా కొట్టిన వైద్యాధికారిపై వార్తాపత్రికలో ప్రచురితమైన ప్రభుత్వ ఆసుపత్రిలో విధులకు దుమ్మా కొట్టిన వైద్యాధికారి అనే శీర్షికను స్పందించిన అధికారులు వైద్యాధికారులు విధులకు దుమ్మా కొట్టడంపై అసహనం వ్యక్తం చేశారు.ఈ విషయమై డిఎంహెచ్వో ని విలేకరులు వివరణ కోరగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాల్సి ఉందని, అటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో లేక వివిధ ప్రాంతాల నుండి అత్యవసర, సాధారణ వైద్యం కోసం వచ్చే రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయంపై పత్రికల్లో వార్తలు వచ్చిన డిఎంహెచ్వో ఎందుకు స్పందించలేదంటూ స్థానిక విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ పత్రికల్లో వచ్చిన వెంటనే విధులకు దుమ్మా కొట్టిన వైద్యుని వివరణ కోరమని రెండవ శనివారం పబ్లిక్ హాలిడే అయినా మధ్యాహ్నం వరకు హాస్పటల్లోనే ఉన్నానని ఆయన వివరణ ఇచ్చారని అయితే ఆయన అసలు ఆస్పత్రికి వెళ్ళలేదని పత్రికల్లో వచ్చిన విషయాన్ని ప్రస్తావించగా తాను వెళ్లానని ఆయన చెప్పడం జరిగిందని డిఎంహెచ్ఓ అన్నారు. ఈ విషయంపై విలేకరులు మరొకసారి డీఎంహెచ్ఓకి వివరణ ఇస్తూ డాక్టర్లు విధులకు హాజరు కావడం లేదు కాబట్టే విషయాన్ని పత్రికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందని దీనికి సంబంధించి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఏమైనా రాజకీయ ఒత్తిడి ఉందా అంటూ ప్రశ్నించడంతో అటువంటిది రాజకీయ ఒత్తిడి ఏమీ లేదని వెంటనే ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అల్లూరి జిల్లా డిఎంహెచ్ఓ తెలియజేశారు. ఏదేమైనా గిరిజన ప్రాంతాలలో అందుబాటులో అన్నివేళల వైద్యులు లేకపోతే మారుమూల ప్రాంతాల నుండి అత్యవసరంగా ఆసుపత్రికి తరలివచ్చే వారి పరిస్థితి ఏంటని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశంపై అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చొరవ చూపి వైద్య అధికారులు అన్నివేళలా అందుబాటులో ఉండేలాగా చర్యలు చేపట్టాలని ప్రాంతీయులు కోరుతున్నారు.





మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగన్ అన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని శాసనసభ్యులు గొల్ల బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, పార్టీ నాయకులు పొడగట్ల పాపారావు, అయినంపూడి మణిరాజు, జనపరెడ్డి శేషారత్నం, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు, గొర్ల బాబురావు ఉన్నారు (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ఓటర్ నమోదుపై ప్రత్యేక దృష్టిసారించాలి

7వ పేజీ తరువాయి..

ప్రక్రియపై ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొత్త ఓటర్లను నమోదు చేయడం దొంగ ఓట్లను తొలగించడం వంటివి, డబల్ ఎంట్రీలను గుర్తించాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు నాయకులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో సచివాలయం కన్వీనర్లు, వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

స్థానిక జీవీఎంసీ 13వ వార్డు సచివాలయ పరిధి ఎస్ఐవెంఎల్ నగర్ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్లమెంట్ సభ్యుడు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాల్గొని సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనుల వివరాలు, డిజిటల్ బోర్డును ఆవిష్కరించి అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోను ఒక భగవద్గీత , ఒక బైబిల్, ఒక ఖురాన్‌లా భావించి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో ఫారెస్ట్ డైరెక్టర్ వనం వరలక్ష్మి, వాణిజ్య విభాగం అధ్యక్షులు వానపల్లి ఈశ్వరరావు నాయకులు విక్టర్ సుబ్బారావు, నాయకులు సచివాలయం కన్వీనర్లు, అప్పలనాయుడు, సాయిబాబా కొండమ్మ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఏయుకి నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్

7వ పేజీ తరువాయి..

సాధించిందన్నారు.విశ్వవిద్యా ్యలయాల విభాగంలో దేశంలో ఇప్పటి వరకు కేవలం మూడు వర్సిటీలు మాత్రమే 3.70స్కోర్ ను దాటాయని వీటిలో 3.74స్కోర్ తో ఏయూ ఒకటన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఓవరాల్ విభాగంలో మొదటి 100స్థానాల్లో నిలిచి నాక్ స్కోర్ లో 3.74 స్కోర్ కలిగిన ఏకైక వర్సిటీగా ఉందన్నారు. ఏయూకి నాక్ గుర్తింపు రానున్న 7సంవత్సరాలకు అమలులో ఉంటుందన్నారు. క్వాలిటేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా నాక్ కు చెందిన ఏడుగురు సభ్యులు ఏయూలో ప్రతి విభాగాన్ని సమాచారాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి ర్యాంకింగ్ గా ఇది నిలుస్తుందన్నారు.

**విదేశాలలో ఏయూ క్యాంపస్ స్థాపించే అవకాశం:**

అత్యుత్తమ నాక్ ర్యాంక్ ఫలితంగా ఏయూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ హోదాకు దక్కాప్పు చేసే అవకాశం సాధించిందన్నారు. అదే విధంగా ఏయూకి విదేశాలలో సైతం తమ క్యాంపస్‌ను ప్రారంభించే అవకాశం లభిస్తుందన్నారు. రీసెర్చ్ నిధులు మంజూరుకు ఈ ర్యాంకింగ్ ఎంతో ఉపయుక్తంగానిలుస్తుందన్నారు. భవిష్యత్తులో విదేశీ విద్యార్థులు సైతం పెద్ద సంఖ్యలో ఏయూలో చేరడానికి ఆసక్తి చూపుతారన్నారు. నాక్‌లో ఏయూ ఐఐఎస్‌సి బెంగళూరుని దాటేసిందన్నారు. రానున్న కాలంలో ఏయూ మరిన్ని నవ్యత్తలను ఎదుర్కొంటుందన్నారు. ప్రస్తుత సాధించిన స్కోర్‌ని నిలుపుకుంటూ రోల్ మోడల్‌గా నిలుస్తున్న ఏయూ మరింత క్రమించాల్సిన అవసరం ఉందన్నారు.

**ఏడు అంశాలపై అధ్యయనం**

నాక్ కమిటీ ఏయూలో సందర్శించిన సమయంలో ఏడు అంశాలను ప్రత్యక్షంగా పరిశీలిసు_ందన్నారు. కరికులం టీచింగ్ లెర్నింగ్ రీసెర్చ్ స్టూడెంట్ సపోర్ట్ స్టూడెంట్ ప్రోగ్రామ్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ గవర్నెన్స్ లీడర్‌షిప్, ఇనిస్టిట్యూషన్ బెస్ట్ ప్రాక్టీసెస్ అనే అంశాలను పరిశీలించిందన్నారు. ఏయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు బోధిస్తున్న గ్రీన్ కెమిస్ట్రీని నాక్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులకు టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్లేస్‌మెంట్స్ వసతులు ఉన్నత విద్యకు మార్గనిర్దేశం అవకాశాలు పరిశీలించి మెరుగైన మార్కులను నాక్ అందించిందన్నారు. నాడు నేడు పథకం స్ఫూర్తితో ఏయూలో చరిత్రక పురాతన భవనాలను పరిరక్షించడం సంరక్షించడంలో చేసిన కృషిని మౌలిక వసతులను పూర్తి స్థాయిలో పరిశీలించి మార్కులను అందించారన్నారు.

**ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు...**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2019 లోతొలిసారిగా ఏయూకు వచ్చిన సందర్భంలో వేదికపై చెయిర్ ప్రొఫెసర్లు కలిగిఉండటంపై దాని ప్రాముఖ్యతను వివరించారన్నారు. నాటి సిఎం మాటలను కార్యరూపంలో చూపుతూ ఏయూలో నేడు అమలు చేయడంతో ఐబీఎమ్ జీఎంఆర్ వంటి ప్రముఖ సంస్థలతో పాటు రెండు విదేశీ సాఫ్ట్‌వేర్ సంస్థలు సైతం చెయిర్ ప్రొఫెసర్ లను అందించగా మొత్తం 16చెయిర్ ప్రొఫెసర్లను కలిగి ఉండటం నాక్ కమిటీ ఎంతో ప్రశంసించిందన్నారు. ఏయూని పరిశ్రమలతో అనుసంధానం చేయడం 16చెయిర్ ప్రొఫెసర్లను కలిగి ఉండటాన్ని అభినందించారు. ముఖ్యమంత్రి ఆలోచనను ఆచరణలో పెట్టడం దీనిని ప్రశంసలు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇతర విశ్వవిద్యాలయాలు దీనిని అనుసరించాలని నాక్ సభ్యులు సూచించారన్నారు.

**కౌశల్ ఉత్సవాలు కొత్త శక్తి...**

త్వరలో కౌశల్ ఉత్సవాలు జరుపుకొనున్న ఏయూకి నాక్ ర్యాంకింగ్ కొత్త శక్తిని అందిస్తుందన్నారు. త్వరలో కౌశల్ ఉత్సవాలు ప్రారంభం కానున్న సమయంలో ఇటువంటి అత్యుత్తమ స్థానాన్ని ఏయూ సాధించడంఅందరికి ఎంతో సంతోషాన్ని స్ఫూర్తిని కలిగించిందన్నారు. ఖేలో ఇండియాలో 37.5కోట్ల నిధులతో క్రీడా వసతుల కల్పనకు నేషనల్ యూత్ కన్వెన్షన్‌కి ఏయూ ఆతిథ్యం ఇవ్వడంఅన్నారు.నాక్ ర్యాంకింగ్ సాధనలో విద్యార్థులు ఉద్యోగులు పరిశోధకులు అందరి భాగస్వామ్యం ఉందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా నాక్ సాధన కోసం తీవ్రంగా కృషిచేసామన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ ఐక్యూఏసి సమన్వయకర్త ఆచార్య డి. లలిత, భాస్కరి, ఓఎస్డి ఆచార్య వి. కృష్ణమోహన్ ప్రిన్సిపాల్స్, డీన్‌లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు : కెకె రాజు

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

బాలల దినోత్సవం జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు నక్కవానిపాలెం శివాలయం పక్కన ఉన్న జీవీఎంసీ ప్రైమరీ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం పిల్లలకు చాకెట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ పిల్లలందరూ మంచి నడవడిక తో అత్యున్నత విద్యను అభ్యసించి ఆట తల్లిదండ్రులకు ఇటు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నేటి పిల్లలే రేపటి భారత పౌరులని పిల్లలకు సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద వరకు అభ్యసించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారని తెలియజేశారు నాడు నేడు ద్వారా స్కూలును కార్పొరేట్ స్కూల్ కి దీటుగా అభివృద్ధి చేశారని అన్నారు ఈకార్యక్రమంలో 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, .జెసిఎస్ మండల కన్వీనర్లు, మురళీకృష్ణ రెడ్డి ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పూర్ణచంద్రరావు, 24వ వార్డు నాయకులు రామిరెడ్డి, సీతారామరాజు, బాలి ,గురు చిన్న, దిలీప్, చలపతి, ప్రకాష్, కృష్ణరెడ్డి, అప్పలరాజు, జమున దేవి, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపీ ఎంపీ జివిఎల్ నిర్విరామ కృషి

7వ పేజీ తరువాయి..

విజయవాడ, తిరుపతి, నుంచి వారణాసికి ప్రత్యేక వేసవి రైళ్లను నడిపిన విషయం అందరికీ తెలిసిందే కొన్ని నెలల క్రితం బిజెపి ఎంపీ జీవీఎల్ విశాఖ నుంచి వారణాసికి నేరుగా రైలు కావాలనే డిమాండ్‌ను పార్లమెంటులో ప్రత్యేక ప్రస్తావన రూపంలో లేవనెత్తడమేకాక ఆ తర్వాత రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను పలుమార్లు కలిసి విశాఖ నుంచి వారణాసికినేరుగా నడిచే రైలుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కొన్ని నెలల క్రితం ఈస్ట్ కోస్ట్ జోన్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ సభ్యుడిగా రాజ్యసభ నుంచి నియమితులైన ఎంపీ జీవీఎల్ నరసింహారావు విశాఖ నుంచి వచ్చే ప్రయాణికులకు అత్యంత ప్రాధాన్య అంశంగా ఈ అంశాన్ని భుజానికెత్తుకొని దీన్ని సాధించడం జరిగింది.గత వారం ఆయన రైల్వే బోర్డు చైర్ పర్సన్ జయవర్మ సిన్హాను కలిసినప్పుడు వారణాసి రైలును విశాఖ నుంచి వెంటనే ప్రారంభించాల్సిన అవసరాన్ని స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఎంపీ జీవీఎల్ జోక్యంతో వెంటనే ఈ రైలు సర్వీసును ప్రారంభించాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని రైల్వే మంత్రి కార్యాలయం ఎంపీ జీవీఎల్ కు ఈ సమాచారాన్ని తెలియపర్చింది.విశాఖ ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చినందుకు విశాఖ ఉత్తరాంధ్ర వాసులు తరఫున రైల్వే మంత్రికి ప్రధాని మోడీకి బీజేపీ కృతజ్ఞతలు తెలిపారు. తమ డిమాండ్ ను నెరవేర్చడంలో ఎంపీ జీవీఎల్ కృషిని పలు హిందూ సంఘాల పలువురు పీఠాధిపతులు ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం

### మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరిక

విశాఖసిటీ, నవంబర్ 14, ప్రభాతవార్త

ఆగ్నేయ బంగాళాఖాతం ,అండమాన్ నికోబార్ దీవులను ఆనుకుని అల్పపీడనం గా కేంద్రీకృతం మైఉన్నట్లు ఏపీ విపత్తుల సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. బుధవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఇది వాయువ్య దిశగా పయనించి గురువారం ఆంధ్రప్రదేశ్ తీరంలో తీవ్రవాయుగుండంగా మారు తుందని తెలియజేశారు. శుక్రవారం నాటికి ఇది ఉత్తర ఈ శాన్య దిశగా తిరిగి ఒడిశా తీరానికి చేరుకుంటుందని విపత్తుల సంస్థ తెలియజేసింది. దీని ప్రభావంతో బుధవారం రేపు కోస్తా జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.

## వివేకానంద సంస్థలో చాచా నెహ్రూ జయంతి

జగదాంబ, నవంబర్ 14, ప్రభాతవార్త



దివంగత జవహర్‌లాల్ నె హ్రూ జయంతి వేడుకలను వన్‌టౌన్‌లో గల వివేకానంద సంస్థలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా వివేకానంద సంస్థ అధ్యక్షుడు, సంఘసేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్,రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్సుద్ అహ్మద్ పాల్గొన్నారు. వారు ముందుగా చాచానెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ నె హ్రూ జయంతిని పిల్లల పండుగగా జరుపుకొంటారన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ నగరంలో నవంబర్ 14, 1989లో నెహ్రూ జన్మించారని, ఆయన 1947లో స్వతంత్ర ం వచ్చిన అనంతరం తొలి భారతదేశ ప్రధానిగా 17 సంవత్సరాలు పాలన చేసారన్నారు.1955లో నెహ్రూకు భారతరత్న అవార్డును ప్రకటించారన్నారు. సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు సత్తిబాబు, ట్యూషన్ విద్యార్థులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ 30 గంటల దీక్ష జయప్రదం చేయండి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు పిలుపు




విశాఖసిటీ , నవంబర్ 14, ప్రభాతవార్త

కృష్ణా జిలాల పున:పంపిణీపై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గజిట్ నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలని రాష్ట్రంలో కరువు పీడిత మండలాలను తక్షణమే ప్రకటించి యుద్ధప్రాతి పదికన సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు డిమాండ్ చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయిన ప్రాంతాలను కరువు మండలాలుగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని , కృష్ణ జలాల పున:పంపిణీపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్‌నోటిఫికేషన్ రద్దు కోరుతూ నవంబరు 20,21 వ తేదీల్లో విజయవాడలో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన 30 గంటల నిరసన దీక్ష విజయవంతం కోరుతూ విశాఖలో మంగళవారం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811 టిఎంసీలు కేటాయించగా విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు 512 టిఎంసీలు, తెలంగాణకు 299 టిఎంసీలు కేటాయించిందని గుర్తుచేశారు. మిగులు జలాలపై వివాదం సుప్రీం కోర్టులో కేసు నడుస్తుండగా మోడీ ప్రభుత్వం కృష్ణా జలాలలపై నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణమని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిజెపి రాయలసీమ ప్రయోజనాలను పణంగా పెట్టి కుట్రపూరితంగా నోటిఫికేషన్ విడుదల చేసిదని పైడిరాజు విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ,విమల, కె.సత్యాంజనేయ, జి.ఎస్.జె అచ్చుతరావు, జి.రాంబాబు, ఆర్. శ్రీనివాసరావు, ఎం.మన్మథరావు, నాయకులు ఎన్ .నాగభూషణం, ఎం.శ్రీనివాసరావు, బి.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన దిక్సూచికలు

### -రంగసాయి నాటక గ్రంథాలయ వ్యవస్థాపకుడు బాదంగీరుసాయి

జగదాంబ, నవంబర్ 14, ప్రభాతవార్త



గ్రంధాలయాలు విజ్ఞాన్ని అందించే దిక్సూచికలని, ప్రతి ఒక్కరు ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులు పుస్తకపఠనం అలవర్చుకొని అవగాహన పెంచుకోవాలని రంగసాయి నాటక గ్రంథం వ్యవస్థాపకులు బాదంగీరుసాయి పేర్కొన్నారు.56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ద్వారకానగర్ ఆర్టీసి కాంప్లెక్స్‌లో గ్రంథాలయ వారోత్సవాలు ఆయన నాటకాల పుస్తకాలు, నాటకాల సాహిత్య పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా బాదంగీరుసాయి మాట్లాడుతూ ఈ ప్రదర్శన ఈనెల 20వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు ఉంటుందన్నారు. భారతదేశ చరిత్రలో తొలి నాటక గ్రంథాలయం తాము ఏర్పాటు చేసిన రంగసాయి నాటక గ్రంథాలయం అని తెలిపారు. ఈ గ్రంథాలయంలో వందలాది రచయితలు రాసిన సుమారు 11 వేల నాటక, సాహిత్య పుస్తకాలను పొందుపరచడం జరిగిందన్నారు.అలాగే అరుదైన నాటక సాహిత్యపుస్తకాలు తమ గ్రంథాలయంలో ఉన్నాయన్నారరు. నగర ప్రజలు,నాటకప్రియులు బాలబాలికలు, విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరు విచ్చేసి గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు, రంగస్థల నీటమణులు కె.విజయలక్ష్మి,హేమ,గౌరీశ్వరరావు, నవరసమూర్తి,త్రినాధరావు, కెవిఎన్‌డిప్రసాద్, కన్నబాబు, జమ్మాచినబాబు, పేరూరి రవిబ్రహ్మా, వినోద్, వియ్యపు రామకృష్ణ, ఎన్.దేవి తదితరులు పాల్గొన్నారు.

## గరికపాటికి సాహిత్య కళాభారతి బిరుదు

### -4 రోజుల ప్రవచనాలు ప్రారంభం



విశాఖసిటీ నవంబర్ 14, ప్రభాతవార్త

ప్రముఖ ప్రవచన కర్త అవధాన చక్రవర్తి,పద్మశ్రీ గరికపాటి నరసాంహారావుకి సాహిత్య కళా భారతి బిరుదుతో ఘనంగా సత్కరించారు. విశాఖ మ్యూజిక్ డాన్స్ అకాడెమీ ఆధ్వర్యంలో పిఠాపురం కాలనీలో గల కళాభారతి లో జరిగిన కార్యక్రమంలో ఆయనను ఈ బిరుదు తో ఘనంగా సత్కరించారు. సంస్థ అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు మాట్లాడుతూ కార్తీక మసం తొలిరోజే సాహిత్య కార్యక్రమం తలపెట్టామని అన్నారు. ఒక్క తెలుగులోనే అవధానం ప్రక్రియ వుందని గుర్తు చేశారు. సనాతన ధర్మానికి భారతదేశం నిలయం అన్నారు. అవధాన ప్రక్రియలో గరికపాటి ఆయనకు ఆయనే సాటి అన్నారు. తమ సంస్థ అని కలలను ప్రోత్సహిస్తుందని గరికపాటికి బిరుదు ప్రధానం సంస్థకు అదృష్టంగా పేర్కొన్నారు. కళాభారతిలో మంగళవారం సాయంత్రం బిరుదు ప్రధాన కార ్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి ఎల్‌వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సనాతన ధర్మం విశిష్ఠత తెలిపే పలు కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలుగు ప్రజల మేలు కొలువు గరిక పాటి ప్రవచనాలు ఉద్యమంగా చేస్తున్నారని కొనియాడారు. వారసత్వ సంపద పరిరక్షణ కోసమే గరిక పాటి తపన పడతారని తెలిపారు. తెలంగాణ కళాశాలల్లో నైతిక విలువలు కోర్సు వుంది అని గుర్తు చేశారు. గరిక పాటి ప్రవచనాలు వచ్చే తరానికి కూడా అందించాలి అన్నారు. తెలంగాణ కళాశాలల్లో నైతిక విలువలు కోర్సు వుందని గుర్తు చేసారు. గరిక పాటి ప్రవచనాలు వచ్చే తరానికి కూడా అందించాలని అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా స్టడీస్ పూర్వ విభాగాధిపతి డాక్టర్ జీ.ఇందిర మాట్లాడుతూ గరిక పాటికి ఎన్నో పురస్కారాలు లభించాయని గుర్తు చేశారు. మూఢ నమ్మకాలు నిర్మూలనకు ఆయన ప్రవచనాలు దోహదం చేస్తున్నాయని ఈ కార్యక్రమంలో సంస్థ ట్రస్టీలు పైడా కృష్ణ ప్రసాద్ తోపాటు విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

ఆరిలోవ, నవంబర్ 14, ప్రభాతవార్త



అన్నదానం మహాదానమని బాలభాను అర్చక మరియు పురోహిత సంఘం అధ్యక్షులు జ్యోఘ్యుల కామేశ్వర శర్మ అన్నారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్తీక మాసంలో నిత్య అన్నదానం కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. పాత డెయిరీ ఫారం ఆదర్శనగర్ శిరిడి సాయి బాబా ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం నేపథ్యంలో సంఘం ఆధ్వర్యంలో నెల రోజుల పాటు వివిధ ఆలయాల వద్ద నిత్య అన్నదానం చేపడుతున్నాట్లు వెల్లడించారు. సభ్యుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు బండి గోవర్ధన్‌రావు, సంఘం వ్యవస్థాపకలు పంతుల వెంకటరమణ, కార్యదర్శి మావుదూరు కిషోర్ కుమార్ శర్మ, కోశాధికారి సుబ్రహ్మణ్య శర్మ, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలందరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి జనవరి 26వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రాధాన్యతలు, వాటి వల్ల కలిగే లాభాలు, ఇప్పటివరకు ఎందరు లబ్ధి పొందారు మొదలైన వాటిపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు. నియోజకవర్గ మండల గ్రామస్థాయిలలో సభలు ఏర్పాటు చేసి పథకాలను గురించి విశదీకరించాలన్నారు. అదేవిధంగా సంక్షేమ పథకాల బోర్డులను ప్రధాన కూడళ్ళలో గ్రామాలలో ఆవిష్కరించాలన్నారు. కుల గణన, విశ్వ కర్మ యోజన పథకంలో దరఖాస్తులను గూర్చి అందరికీ అవగాహన కలిగించాలన్నారు. ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఆటల వల్ల కలిగే ప్రయోజనాలు, ఆరోగ్యం, శారీరక దారుఢ్యం మొదలైన వాటిని గూర్చి పిల్లలు యువతలో అవగాహన కలిగించాలన్నారు. గ్రామస్థాయిలో బ్యాట్మెంటెన్ క్రికెట్ ఖోఖో బ్యాడ్మింటన్, కబడ్డీ క్రీడాంశాలలో ఈ పోటీలు నిర్వహించాలన్నారు.15 సం.లు నిండిన ఎవరైనా ఈ పోటీల్లో పాల్గొనవచ్చుని ఈ నెల 22 డిసెంబర్ 10 వరకు సచివాలయాలలోనే పేర్లు ముఖ్యంగా రిజిస్టర్ చేసుకోవచ్చని చెప్పారు నియోజకవర్గ జిల్లా రాష్ట్రస్థాయి విజేతలకు బహుమతి కూడా ఉంటుందని చెప్పారు క్రీడాకారులకు తాగునీరు ప్రథమ చికిత్స మొదలైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు విద్యాశాఖ గ్రామ పంచాయతీ వైద్య ఆరోగ్యశాఖ గ్రామీణ నీటి సరఫరా తదితర ప్రభుత్వ శాఖలు భాగస్వామ్యంతో ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్. ప్రత్యేక అధికారి మంజులవాణి, సిపిఓ జి.రామారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎ.హేమంత్, డ్వామా పిడి ఈ.సందీప్, జిల్లా క్రీడా శాఖ అధికారి వేణుగోపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఘనత జగన్‌దే : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, నవంబర్ 14, ప్రభాతవార్త

విదికి వేల కోట్లు ఖర్చు పెడతాం ఘనత జగన్మోహన్ రెడ్డికి దిక్కుతుందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా సైకిల్ పార్కింగ్ స్టాండ్‌ని అంకితం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేశారు. ఆయన మాట్లాడుతూ అగనంపూడి జిల్లా పరిషత్తు హైస్కూల్లో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానంద శర్మ గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తిప్పల దేవనరెడ్డి ఒక లక్ష 75 వేల రూపాయల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన సైకిల్ పార్కింగ్ స్టాండ్ విద్యార్థులకు ఎంత ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో వైద్యానికి విద్యకు పెద్దపీట వేస్తున్నారు. పూర్ణానంద శర్మ అగనంపూడి ప్రాంతంలో రైతు బజార్‌కు లేని కృషి చేశారు. అదేవిధంగా ఈ పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా సైకిల్ స్టాండర్డ్ నిర్మించినందుకు అభినందనలు తెలియజేశారు. 85వ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి మాట్లాడుతూ అగనంపూడి ఉన్నత పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అభివృద్ధి చెందిందని అన్నారు తిప్పల నాగిరెడ్డి కృషితో ఒక కోటి 30 లక్షల రూపాయలు ఈ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర జి పూర్ణ నంద శర్మ మాట్లాడుతూ. ఆగస్టు 15వ తేదీన సైకిల్ స్టాండు విషయం పాఠశాల పేరెంట్స్ కమిటీ మా దృష్టికి తీసుకొని రాగా తక్షణమే స్పందించి తిప్పల దేవన్ రెడ్డి నేను కలిసి సైకిల్ స్టాండు నిర్మాణానికి హామీ ఇచ్చి నేడు బాలల దినోత్సవ సందర్భంగా అంకితం చేయడం జరిగిందని త్వరలో ఇదే పాఠశాలలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కృషితో డైనింగ్ హాలు, డాక్టర్ దుర్గాప్రసాద్ సహకారంతో స్టేజ్‌పై టాప్ నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్పొరేటర్ జి పూర్ణానంద శర్మనీ సన్మానించడం జరిగింది. పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు బంధం అప్పలరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్ ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ జనని సోషల్ వెల్ఫేర్ అధ్యక్షులు విందుల రమణ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి.ప్రసాద్, వైఎస్ఆర్సిపి స్థానిక నాయకులబొడ్డ, గోవింద్ వాడపల్లి రామచంద్రరాజు నక్క రమణ బాబు, పిల్ల కొండలరావు, పేదిరెడ్డి హరీష్, యలమంచిలి అప్పారావు సాలపు అచ్చిబాబు, గొల్లవి పైడిరాజు, బొబరి అర్జున్‌రావు, దామురోతి అప్పలరాజు, మడగల నర్సింగరావు, బలిరెడ్డి శ్రీను ఎల్.వి. రమణమస్తాన్ రెడ్డి, కె.హనుమంతరావు, నెల్లి శ్రీనువిందుల చిరురాజు, విందుల వరహాలు, బల్ల పైడిరాజు, గల్లా గణపతి, ప్రసాద్ రాజు, కొల్లిపక అప్పారావు, విందుల వరప్రసాద మేడిశెట్టి విజయ్ గురు గిరీష్ చంద్రమౌళిఫణి, కర్రి రావణమ్మ సేనాపతి పార్వతి దాసరి సత్యవేణి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థుల తల్లితండ్రుల కమిటీ పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థులచే సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

## భార్య మరణానికి కారకుడైన భర్తకు 10 ఏళ్ల జైలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అదనపు కట్నం కోసం భార్యను వేధించి ఆమె మరణానికి కారకులైన ఘనటలో భర్తకు పదేళ్లు, అత్తమామలకు ఏడేళ్ల జైలు శిక్షను విధిస్తూ అనకాపల్లి పదో అడిషనల్ సెషన్స్ కోర్టు సంచలన తీర్పు వెల్లడించినట్టు డీసీపీ-1 శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఎంపాలెం, వాంబే కాలనీకి చెందిన నివాసముంటున్న ఓ మహిళను తన భర్త, అత్తమామలు తరుచూ మానసికంగా, శారీరకంగా హింసిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో వేధింపులను భరించలేక ఆమె 2017 వ సంవత్సరం జూన్ 19న తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న తన సోదరుడు పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పీఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో అనకాపల్లి పదో అడిషనల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎన్.శ్రీవిద్య నిందితుల్లో భర్త బూరి నాగరాజుకు 10 ఏళ్ళు, అత్తమామలు బూరి నర్సమ్మ, బూరి నారాయణ రావులకు 7 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చినట్టు డీసీపీ శ్రీనివాసరావు చెప్పారు. ఈ కేసులో ముద్దాయిలకు కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన పీ.పి వడ్డాది వెంకటరావుని, కేసు ట్రయిల్ జరడంలో పురోగతి చూపించిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఏసిపి (నార్త్‌సబ్-డివిజన్) బి.వి.ఎస్ నాగేశ్వర రావుని, నగర పోలీసు అధికారులు, సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ డా.ఏ.రవి శంకర్ అభినందించినట్టు డీసీపీ శ్రీనివాసరావు చెప్పారు.

## రూ.385కోట్లతో 440 బెడ్ల ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం

గాజువాక, నవంబర్ 14, ప్రభాతవార్త

షీలానగర్‌లో రూ.385 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న 440బెడ్ల ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేసి కార్మికులకు అందుబాటులోకి తీసుకొస్తామని రాజ్యసభ సభ్యులు జీవీయల్ నరసింహారావు తెలిపారు. మంగళవారం సిపిడబ్ల్యూడి సభ్యులతో కలిసి షీలానగర్‌లోని ఇఎస్ఐ హస్పటల్ పనుల తీరుతెన్నులను పరిశీలించారు. అనంతరం దువ్వాడ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం, తలారివానిపాలెం అగనంపూడి రైల్వే అండర్ పాత్ వే సమస్యపై స్థానికులతో కలిసి రైల్వే అధికారుల సమక్షంలో పరిశీలించారు. 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆసుపత్రి నిర్మాణంనకు భూములు ఇచ్చిన రైతులకు తగిన న్యాయం చేయాలని కోరుతూ జీవీయల్ కు వినతి పత్రాన్ని అందజేస్తారు. ఈ సంధర్బంగా జీవీయల్ మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగేవిధంగా కేంద్రంతో మాట్లాడుతానని, అలాగే అసుపత్రి నిర్మాణం శరవేగంగా జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు. పర్యావరణ శాఖ అనుమతులు అలస్యం కావడం వలన పనులు నత్తనడకన సాగుతున్నాయని, వాటిని అధిగమించి పనులు పూర్తిచేసి కార్మికులకు అందుబాటులోనికి తీసుకోస్తామని అన్నారు. ఆసుపత్రిలో ఒక మార్చురీ, కేంటీన్, అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజు వాక బిజెపి కన్వీనర్ కర్ణం రెడ్డి నర్సింగరావు,జిల్లా బిజెపి అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, మాజీ కౌన్సిలర్ పప్పురాజారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్‌కు విశాఖలో ఆత్మీయ స్వాగతం

### పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, రైల్వే డి.ఆర్.ఎం. సౌరబ్ ప్రసాద్, ఇతర ప్రముఖులు -అరకు రెండు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం రాత్రి విశాఖ చేరుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

విశాఖపట్టణం, నవంబర్ 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు మండలంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖ చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆత్మీయ స్వాగతం లభించింది. న్యూ తిన్సుకియా సూపర్‌ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లో మంగళవారం రాత్రి 9:40 గంటలకు విశాఖపట్టణం రైల్వే స్టేషన్‌కు చేరుకోగా రైల్వే డి.ఆర్.ఎం. సౌరబ్ ప్రసాద్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఇతర ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అక్కడ నుంచి స్థానిక పోర్ట్ గెస్ట్ హౌసుకు చేరుకున్న గవర్నర్‌ను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పోలీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు ఈ సందర్భంగా ఆయన్ను కలిశారు. పోర్ట్ గెస్ట్ హౌసులో రాత్రి బస అనంతరం బుధవారం ఉదయం రోడ్డు మార్గం ద్వారా ఆయన అరకు చేరుకుంటారు. ముందుగా నిర్ణయించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ ఆశయ సాధనకు అంతా కృషి చేయాలి

### స్టీల్ ప్లాంట్ వైద్య విభాగం ఏజీఎం డాక్టర్ ప్రకాశ రత్నం

నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

భారతదేశ మాజీ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ఆశయ సాధన కోసం అంతా కృషి చేయాలని స్టీల్‌ప్లాంట్ వైద్య విభాగం జనరల్ మేనేజర్ డాక్టర్ ప్రకాశ రత్నం పిలుపునిచ్చారు. బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం నక్కపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని రాణి లలితల ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న10 మంది టాలెంటెడ్,పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున రూ.10వేల నగదును వితరణగా అందజేశారు. జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సత్యవతి, చౌదరి, సుందర రావు, రామచంద్రరావు, పద్మావతి, ఝాన్సీ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## చీడికాడలో గ్రంధాలయ వారోత్సవాలు

మాడుగుల నవంబర్ 14, ప్రభాతవార్త

జాతీయ గ్రంధాలయ 56వ వారోత్సవాలు మంగళవారం చీడికాడ శాఖా గ్రంధాలయంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఈఓ1బొంజుబాబు, ఎంఈఓ-2 బివి రమణ హాజరయ్యారు. స్కూల్ ఉపాధ్యాయులు గణపతి మాస్టారు, ప్రసాద్ మాస్టారు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, బీడీసీ ఏజెంట్స్ పాల్గొన్నారు. చాచా నెహ్రూ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటమునకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.పలువురు మాట్లాడుతూ పుస్తకపఠనంతో సంపూర్ణ విజ్ఞానము పొందవచ్చని, ప్రతీ ఒక్కరు గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించిరి. అనంతరం లైబ్రేరియన్ ఎంఎస్ఎల్ జోగేశ్వరి ఆధ్వర్యంలో బాలలకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు.

## సాన్స్ గోడపత్రికను ఆవిష్కరణ



పీఎం పాలెం, నవంబర్ 14, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా. పి. జగదీశ్వరరావు సమక్షంలో డా. రమాదేవి, రాష్ట్ర ప్రోగ్రాం అధికారి చేతుల మీదుగా సాన్స్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సాన్స్ ప్రోగ్రాం పిల్లల లో న్యుమోనియా లక్షణాలు, తీవ్రమైనటువంటి న్యుమోనియా లక్షణములు, దగ్గు, జలుబు ఎక్కువ రావటం, అధిక జ్వరంతో ఉండటం, శ్వాస తీసుకొనే సమయం లో డొక్కలు ఎగురవేయటం మొదలగు లక్షణములు గుర్తించిన వెంటనే దగ్గరలో గల ఆరోగ్య కేంద్రము నకు తీసుకు రావాలని డాక్టర్ సలహాలు పొందాలని తెలియచేసారు. డా. పి. జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ ఈ సాన్స్ ప్రోగ్రాం ఈ నెల 12వ తేది నుండి ఫిబ్రవరి 28 వరకు ప్రతీ ఆరోగ్య కేంద్రము లోను నిర్వహించడం జరుగుతుందని, ఈ న్యుమోనియా లక్షణములు ఎక్కువ సార్లు శ్వాస తీసుకోవడం, నీరు త్రాగలేకపోవడం, ఆహారం తినలేక పోవడం, శ్వాస తీసుకొనే సమయంలో గురక రావడం, నీర సంగా, మత్తుగా ఉండడం మొదలగు లక్షణములు పిల్లలలో కనిపించిన వెంటనే ఆరోగ్య కేంద్రానికి తీసు కుని వచ్చి చికిత్స పొందవలెను. డా. ఎస్. జీవనరాణి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వారు మాట్లా డుతూ న్యుమోనియా నుండి రక్షించుకొనుటకు, ముఖ్యంగా చంటి పిల్లలకు పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు పట్టించవలెను. పుట్టిన వెంటనే 6 నెలల వరకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వవ లెను. త్రాగునీటి పాత్రలపై మూతలు పెట్టవలెను, బిడ్డకు ఆహారం వండే ముందు, పెట్టే ముందు, పెట్టిన తరువాత, మల మూత్రములు శుభ్రం చేసిన తరువాత చేతులు శుభ్రంగా కడుగవలెను. చలికాలంలో పిల్లలకు పూర్తిగా బట్టలతో కప్పి ఉన్ని దుస్తులను ధరించవలెను. పిల్లలకు సంపూర్ణ మరియు సమయాను కూలంగా టీకాలు ఇప్పించండి. ఇంట్లో పొగ లేకుండా కిటికీలను తెరిచి ఉంచండి అని తెలిపారు. ఈ సమావేశం లో డా. బి. ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, బి. నాగేశ్వర రావు, డెమో, డా. జగదీష్ ప్రసాద్, మనోరమ, బి. నాగభూషణం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత డయాబెటిక్ రెటినోపతీ పరీక్షలు



పీఎం పాలెం, నవంబర్ 14, ప్రభాతవార్త

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మద్దిలపాలెంలో ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యాన విశాఖపట్నం మద్దిలపాలెం సిఎంఆర్ సెంటర్ ప్రాంగణంలో ఉచిత డయాబెటిక్ రెటినోపతీ పరీక్ష లు నిర్వహింహరు. ఉదయం 11గం నుంచి సాయంత్రం 7గం వరకు 30సం.ల పైబడిన వారందరికీ ఉచితంగా షుగర్ పరీక్ష నిర్వహించి మధుమేహం అధికంగా ఉన్న వారికి రెటీనాకి ఫొటో తీయడం ద్వారా వారిలో దాగివున్న కంటిచూపుకు సంబంధించిన సమస్యలను గుర్తించి తగిన సలహాలు అందించి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో సంపూర్ణ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంతేకాకుండా డయాబెటిక్ రెటినోపతీ దాని దుష్ప్రభావాలను గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈకార్యక్రమం ఉద్దేశం సుమారు 150 మంది 30సం.లు పైబడినవారు ఉచిత డయాబెటిక్ రెటినోపతీ పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఉచిత డయాబెటిక్ రెటినోపతీ శిబిరంలో శంకర్ ఫౌండేషన్ సిబ్బంది బి నవీన్ కుమార్, జేవీ రమేష్, ఎం లోకేష్, రమా, దివ్య, లహరి, భవాని, ఉష, సన్ ఫార్మా నుండి నాగసాయి పాల్గొన్నారు. గ్లూకోమీటర్, చిప్సను సింధు ల్యాబ్ ఉచితంగా అందించారు. ప్రజలను అప్రమత్తం చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని దాని గురించిన అన్ని చర్యలు తీసుకుని శంకర్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన కంటి సేవలను అందిస్తున్నామని హాస్పిటల్ డి.జి.ఎమ్ పీ.ఆర్ కమ్మెల్ల బంగార్రాజు తెలిపారు.

## సీతంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



మాధవధార, నవంబర్ 14, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీ రింగ్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ఈ నెల 14 నుండి 20 వరకు జరుగు తాయి. ఈ కార్యక్రమాన్ని సముద్రాల గురుప్రసాద్, అధ్యక్షులు, విజయనగరం జిల్లా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వాన్ని, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు గ్రంథాలయాన్ని వినియోగించు కోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. అలాగే సమయం వృథా కాకుండా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే కథకు ఇంకా ఎక్కువ అనే అంశాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుక్ రీడర్స్ క్లబ్‌ను ముఖ్య అతిథి గురుప్రసాద్, కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. వి. రామమూర్తి ప్రారంభించారు. కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులందరూ ప్రతిరోజూ గ్రంథాలయాన్ని సందర్శించాలని విద్యార్థులను కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. వి. రామమూర్తి మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారానే విద్యార్థులు విజ్ఞానాన్ని పొందుతారన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను, వివిధ కార్యక్రమాల గురించి ఈ కార్యక్రమంలో ముఖ్య గ్రంథాలయాధికారి డా. ఎల్. సత్యవతి వివరించారు. బుక్ రీడర్ సమీక్షలో పాల్గొన్న విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదగా సర్టిఫికెట్లు అందజేశారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కొండకరకం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీతం ఇంజినీరింగ్ కళాశాల గ్రంథాలయ శాఖ ద్వారా పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం

### హార్బర్ అండ్ పోర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌదరి అప్పారావు



మాధవధార, నవంబర్ 14, ప్రభాతవార్త

హార్బర్ అండ్ పోర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌదరి అప్పారావు మంగళవారం కమ్యూనిస్ట్ ఆఫీసులో ఉదయం 10 గంటలకు ప్రభాతవార్తతో మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తున్నామని, సపోర్ట్ చేస్తున్న సంఘాలకు పోర్ట్ పెన్షనర్ అసోసియే షన్ పూర్తి మద్దతు ఎప్పుడు ఉంటుందని ఆయన తెలిపారు. 6న జరిగిన మీటింగ్‌లో చర్చించిన అంశా లపై ఆయన మాట్లాడారు. పోర్ట్ కార్మికులకు, పెన్షనర్లకు ఐదు సంవత్సరాలకు ఎగ్రిమెంట్ చేయించుటకు అంగీకారం, జీతాల పెంపు, అలవెన్స్ గురించి, లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వనివారు త్వరగా ఈ నెలలోపు అంద జేయాలని ఆయన కోరారు. పోర్ట్ హాస్పిటల్‌లో నాసిరకమైన వైద్యం, స్పెషలిస్టుల డాక్టర్లు అందుబాటులో లేకపోవడం, మందులు సరిగ్గా ఇవ్వకపోవడంతో పెన్షనర్లు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పెన్షనర్స్ పిక్నిక్ డిసెంబర్ నెల ఆఖరున జరగనుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కార్యదర్శి పివిఎస్ ప్రకాష్‌రావు, అన్నపు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జీవో నిబంధనలు మార్చాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ



మునగపాక, నవంబర్ 13, ప్రభాతవార్త

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం స్వాగతిస్తున్నామని, అదే సమయంలో ఇటీవల వచ్చిన జీఓలో ఉన్న అనేక అంశాలు ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని నెరవేర్చే విధంగా లేవని, తక్షణమే వాటి నిబంధనలను మార్చాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ కోరారు. మొదటగా జర్నలిస్టులు 40శాతం షేర్ ఇవ్వాలన్న నిబంధన సరికాదన్నారు. ఇళ్ల స్థలం కోసం ఇళ్ల పునాదులు ఖర్చు పెట్టాల్సి వస్తుందని, అందువల్ల ప్రభుత్వమే గతంలో ఇచ్చినట్లు ఉచితంగా (నామినల్ రేటుకు) ఇళ్ల స్థలం కేటాయించాలని లక్ష్మణ కోరారు. జీవో ఇచ్చిన సందర్భంలో జర్నలిస్టు కుటుంబానికి, జర్నలిస్టుకుగాని ఇల్లు ఉంటే ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలానికి అర్హులు కాదని పేర్కొన్నారని, దీనివల్ల రాష్ట్ర వ్యాప్తం గా ఉన్న వేలాది మంది జర్నలిస్టులకు న్యాయం జరిగే అవకాశం లేదన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో జర్నలిస్టులకు సమాచార పౌర సంబంధాల శాఖ జారీ చేసిన అక్రిడిటేషన్లు ప్రామాణికంగా తీసుకుని అర్హులను ఎంపిక చేసి వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఇళ్ల స్థలాల జీఓకు నంబరు లేదని, తక్షణమే జీవో నెంబర్ యాడ్ చేయాలని లక్ష్మణ డిమాండ్ చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా పేదల కళ్లల్లో వెలుగులు



### రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే అనిత

పాయకరావుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త

ఉచిత కంటి వైద్య శిబిరాల ఏర్పాటు ద్వారా పేదల కళ్లల్లో వెలుగులు విరజిమ్మినట్లవుతుందని రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వం గలపూడి అనిత అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు సారథ్యంలో మండల కేంద్రం పేట పట్టణంలో గల కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని అరట్ల కోట గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ కంటి రుగ్మతలతో బాధపడుతున్న పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు ముందుకు వచ్చిన ఐ ఓపెనర్స్ వ్యవస్థాపకులు కుమార్ సహా సిబ్బందిని అభినందించారు. మండల టిడిపి అధ్యక్షులు మాట్లాడుతూ పాయకరావుపేట పట్టణంలో గల ఆసుపత్రి వైద్యులు సిబ్బంది అందిస్తున్న ఉచిత కంటి వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శిబిరానికి విచ్చేసిన కంటి రోగులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న రోగులకు అవసరం మేరకు ఉచితంగా మందులు, కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఇందులో శస్త్ర చికిత్స అవసర మైన వారిని గుర్తించి ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు డాక్టర్ కుమార్ చెప్పారు. టిడిపి పేట పట్టణ శాఖ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, టిడిపి నాయకులు కబ్బా శ్రీను, కొప్పిశెట్టి వెంకటేష్, జూలెడ్డి ప్రసాద్, వేముల పూడి అప్పారావు, బోడపాటి శ్రీను, ఐ ఒపెనర్స్ కంటి వైద్య సిబ్బంది యల్లపు సతీష్ పాల్గొన్నారు.

## ఏపీపీఎఫ్ మండల కమిటీ ఎన్నికలు



హుకుంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల స్థానిక ఉన్నత ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏపీపీఎఫ్ మండల కమిటీ ఎన్నికలు నిర్వహించామని జిల్లా నాయకులు బట్టి చిన్నారావు, ఎల్వీఆర్ దొర తెలిపారు. మంగళవారం నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షునిగా మోదకొండ, అధ్యక్షునిగా మస్య సత్యారావు, ప్రజాక్షులుగా గుడేల్ వెంకటేశ్వరరావు, భాస్కరరావు విఙ్ఞేశ్వరరావు, మహిళా అధ్యక్షులుగా పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శిగా గడ్డంగి కన్నారావు, కార్యదర్శులుగా ఈ ఉమామహేశ్వరరావు, ఈ తౌడునాయుడు ఎస్. అనిల్ కుమార్ మహిళా కార్యదర్శిగా ఎన్ విజయలక్ష్మి, ట్రెజరర్‌గా ఆనందరావు, ఎస్ నీలకంఠం, కార్యదర్శులుగా బందంగి వెంకటరమణ, జంపారంగి వెంకటరమణ, కే వెంకటరావు, కే సాయిబాబు, సిహెచ్ యువరాజు, చంద్రకళ, సిహెచ్ అరుంధతి, జిల్లా కౌన్సిల్‌గా టీ మత్స్యరాజు, ఎస్ ప్రభాకర్‌రావు, ఎస్ బొంజన్న, జె గోపాల్ రాజు, ఎస్ మంజుబాబు, కే భీమరాజు, ఎన్నికయ్యారు. మండల కమిటీ సభ్యులు ఎన్నుకున్న నాయకులచే ప్రతిజ్ఞ కార్యక్రమం చేయించారు. ఉపాధ్యాయ సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి కృషి చేస్తామని ఎన్నుకోబడిన సభ్యులు హామీ ఇచ్చారు.

## విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం సంపాదించాలి



హుకుంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త

నేటి విద్యార్థులు గ్రంథాలయాల్లో పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం సంపాదించాలని ఉన్నత స్థానాలు చేరుకోవాలని సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమకోరారు. మండల కేంద్రంలో గల గ్రంథాలయ 56వ గ్రంథా లయ వార్షికోత్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తరగతి పుస్తక పఠనమే కాకుండా గ్రంథాలయాలలో దొరికే పుస్తకాల ద్వారా విజ్ఞానం సంపాదించి ఉన్నత పదవులు అలంకరించాలన్నారు. మారుమూల ప్రాంతాలలో గ్రంథాలయాలు లేకపోవడం చేత అక్కడ పుస్తకాలు దొరకడం కష్టతరంగా ఉంటుందని అలాంటి సమయాల్లో తీరిక సమయం చూసుకొని గ్రంథాలయాల్లో వచ్చి పుస్తక పఠనం చేయడం వలన జ్ఞానం మరింతగా ఉండవచ్చు అన్నారు. మండల ప్రజలు స్థానిక గ్రంథాలయంలో వచ్చి తమకు కావలసిన పుస్తకాలు సేకరించి సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. స్థానిక బివి కె విద్యార్థులుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## పంట నష్టాలపై ప్రభుత్వం అంచన వేసి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

### మాజీ ఉమ్మడి జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్



గూడెంకొత్తవీధి, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలో పంట నష్టాలపై ప్రభుత్వం అంచనా వేసి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవా లని మాజీ ఉమ్మడి జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ అన్నారు. మండలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా గిరిజన రైతాంగం నాటిన పంటలు వరి మినుములు రాజ్మా వంటి వాణిజ్య పంటలు 16పంచా యితీలలో పూర్తిగా దెబ్బతిన్నాయని పంట నష్టపోయి రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉందని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయనన్నారు. ప్రభుత్వం ఆదుకోని పరిస్థితుల్లో రైతులకు మరణమే శరణ్యమని రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలని జీకేవీధి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జి, బాబు మాజీ మండల తెలుగు రైతులు బూడిద సోమలింగేశ్వర రావు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్ 38 మద్యం బాటిల్లు స్వాధీనం

### అక్రమంగా మద్యం, నాటుసార విక్రయిస్తే చర్యలు తప్పవు : సిఐ అశోక్ కుమార్



గూడెంకొత్తవీధి, నవంబర్ 14, ప్రభాతవార్త

అక్రమంగా మద్యం నాటుసార విక్రయాలు నిర్వ హిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి తమ సిబ్బందికి అందిన అక్రమ మద్యం అమ్మకాలపై వచ్చిన ముందస్తు సమాచారం మేరకు సంకాడ పంచాయితీ నిమ్మల పాలెంలో అక్రమ మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న సరస్వతి, కుమారస్వామి, కృష్ణ అను ముగ్గురి వ్యక్తు లను అదుపులోకి తీసుకొని 38 మద్యం పార్టీలను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు చేపట్టి పీడీ యాక్ట్ నమోదు చేసి వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యామ్నాయ పంటలను పండించేందుకు మొగ్గు చూపాలని ఆయన తెలిపారు.

## గ్రామ సచివాలయ వ్యవస్థతో పాలనలో కొత్త పుంతలు : శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, నవంబర్14, ప్రభాతవార్త

గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో పరిపాలనలో కొత్త పుంతలు తొక్కిందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి. మాడుగుల మండలం జి. మాడు గులు-2, కోరాపల్లి సచివాలయాల ప్రారంభోత్సవాల్లో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలన వ్యవస్థలో వినూత్న మార్పులు తీసుకొచ్చారని ఏదైతే ఎన్నికల సమయంలో చెప్పారో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరణ జరిగిన వెంటనే సంస్కరణలు చేపట్టారన్నారు. అందులో భాగంగానే గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలకు రూపకల్పన చేశారని చెప్పారు. గ్రామ సచివాలయాల ద్వారా పాలనలోనే వినూత్న మార్పులు వచ్చాయని ప్రజలకు మరింత చేరువుగా అధికారులు పనిచేయడానికి అవకాశం ఏర్పడిందని తెలిపారు. మండల నియోజకవర్గ జిల్లా కేంద్రాలకు ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల గ్రామ సచివాలయా ల్లోనే అన్నిట్లకి పరిష్కారం చూపించారని చెప్పారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వలన ప్రజా సమస్యలు ఎక్కువగా పరిష్కారం జరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు కిముడు రాంబాబు, మసాడి రాజులమ్మ, స్థానిక ఎంపీటీసీ మత్స్యరాస విజయ కుమారి, అంగనైన నానాజీ, మండల అధ్యక్షులు నుర్మని మత్స్యకొండం నాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జడ్పిటిసి డా. మత్స్యరాస వెంకటలక్ష్మి, జేసిఎస్ మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాంగి రామకృష్ణ, ఆంధ్రయ్య, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మత్స్యరాస గాయిత్రి, సర్పంచులు సీదరి కొండబాబు, మాలన్న, మసాడి కొండమ్మ, బి. వెంకటరమణ, వైస్ సర్పంచ్ వరలక్ష్మీ, ఎంపిటిసి కూడా చిన్నారావు, పాడేరు మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, పాడేరు జేసిఎస్ మండల కన్వీనర్ కోటి బాబు, కించూరు సర్పంచ్ వంతల రాంబాబు, సచివాలయ కన్వీనర్స్ వాండ్లపు సూర్య ప్రకాష్ నాయుడు, ఎం. బాలన్న, వరహాల నాయుడు, నాయకులు గవేలి రమణబాబు మాతే వెంకటరమణ, పాంగి చిట్టిబాబు, అంగనైన వెంకటరమణ, జర్ర కొండబాబు, తమర్భ గంగన్న పడాల్, క్రిస్టియన్ మైనారిటీ వంతల కృష్ణారావు, యువజన నాయకుడు చల్లంగి ప్రశాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న పరవాడలో జగనన్నకు చెబుదాం : జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి

నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

15వ తేదీ బుధవారం పరవాడ మండలకేంద్రంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించబడునని జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి తెలిపారు. మండలంలో ఉన్న ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ వారికి తెలియపరచుకో వలసినదిగా కోరారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సీఐ అప్పన్న



ఎస్.రాయవరం, నవంబర్ 14, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండల వ్యాపార కేంద్రమైన అడ్డురోడ్డు ఎస్కెఎంఎల్ ధాబా వద్ద జనసేన పార్టీ నాయకులు శానాపతి బాబురావు మాష్టారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. అప్పన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబురావు మాష్టారు ఉపాధ్యాయుడుగానే కాకుండా సంఘ సేవకుడిగా సమాజ హితం కోరే వ్యక్తిగా అనేక కార్యక్రమాలు చేపట్టడం అభినందించతగ్గ విషయమని, గత సంవత్సరం మరణించిన తన కుమార్తె కుసుమ కావ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం కంటి సమస్యలు ఉన్న పేదలకు చాలా బాగా ఉపయోగపడు తుందని, కుసుమకావ్య ప్రతీ ఒక్కరి హృదయాల్లో నిలుస్తుందని, ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన బాబురావు మాష్టారు ఇతర సభ్యులకు తన అభినందనలు అని తెలిపారు. అనంతరం వైద్య శిబిరం నిర్వాహకులు బాబురావు మాష్టారు మాట్లాడుతూ తన కుమార్తె జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, శంకర్ ఫౌండేషన్ సహకారంతో, కిరణ్మయి కంటి ఆసుపత్రి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 250 మంది కంటి సమస్య ఉన్నవారు పాల్గొనగా వారికి అన్ని పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశామని, 82 మందికి ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ కార్యక్రమ నిర్వహణలో తోడుగా నిలిచిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నానని ఆయన అన్నారు. దమ్ము రాజు, కోన దుర్గా ప్రసాద్, గుర్రం ధన, గుర్రం శ్రీను, బల్లంకి రాజు, పులి సత్తిబాబు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు ప్రారంభం



పాడేరు, నవంబర్14, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు పాడేరు జిల్లా కేంద్రంలో 56వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు పాడేరు గ్రంథాలయాధికారిణి ఎం. సత్యవతి అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులుగా పాడేరు ప్రభుత్వ ఉన్నతి పాఠశాల ఉపాధ్యా యులు పి. ప్రసాద్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి చాచా నెహ్రూచిత్రం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు గ్రంథాలయలను సద్వినియోగం చేసుకోవాలని, నెహ్రూ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి జిటిడబ్ల్యు, ఆశ్రమ స్కూల్ శ్రీకృష్ణ నాపురం, గవర్నమెంట్ హైస్కూల్ 120మంది విద్యార్థులు, ఉపాధ్యలు బి వేంకటలక్ష్మి ఎస్. వసంత, కేబాబురావ్ణు, కె. కళ్యాణ్, పి. ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపారు కాబట్టే జగనే మళ్లీ రావాలి

### వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, నవంబర్14, ప్రభాతవార్త

తన వినూత్న పాలన నూతన సంస్కరణలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారు కాబట్టే ఆంధ్రప్రదే శ్‌కు మళ్ళీ జగనే ముఖ్యమంత్రి కావా లని ప్రజ లంతా కోరుతున్నారని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి. మాడుగుల మండ లం గెమ్మిలి సచివాలయంలో వైఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు ముఖ్య అతిథిగా హాజరై వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన దగ్గరనుంచి ఇప్పటి వరకు అమలు చేసిన 32 సంక్షేమ పథకాల రూపంలో పేదలకు అందించిన ఆర్థిక సాయం ఏర్పాటు చేసిన పట్టిక బోర్డులు సచివాలయంలో అతికించారు. అనంతరం జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్ర నిర్వహించారు. ఆ గ్రామంలో ఆ గ్రామ పెద్దలతో కలిపి సహఫంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మళ్ళీ ఎందుకు ఓటేయాలో తెలియ జేసేందుకు వందలాది కార్యక్రమాలు అభివృద్ధి పనులు ఉన్నాయని చెప్పారు. కానీ వైద్య ఏపీ నీడ్స్ చంద్రబాబు అనే మాట అనడానికి కూడా ఆ పార్టీ నాయకులకు ధైర్యం లేదని చెప్పారు. మీకు మంచి జరిగిందనుకుంటేనే వైఎస్ఆర్సిపికి ఓటు వేయండి అని ధైర్యంగా మాటాడగలిగే శక్తి ఒక్క జగన్మోహన్ రెడ్డి కే ఉందని ఆ ధైర్యం జనసేన గానీ, తెలుగుదేశం పార్టీ వారికి గాని మరెవ్వరికీ లేదన్నారు. అంటే ప్రతి పేదవాడి కుటుంబంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వల్ల లబ్ధి చేకూరిందని కాబట్టే ఇంత ధైర్యంగా జగన్మోహన్ రెడ్డి ఆ మాట చెప్పగలరన్నారు. గిరిజన ప్రాంతంలో ఇదివరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రతి గడపలోనూ సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సహకారం పొందిన సందర్భాలు లేవన్నారు. ఈరోజు ఏ ఇంటికి వెళ్లిన అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, రైతు భరోసా రకరకాల పథకాల రూపంలో లక్షలాది రూపాయలు వారి ఖాతాల్లోకి చేరాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సీదరి కొండబాబు, వైయస్ సర్పంచ్ గెమ్మెలి మురళి, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, డా. ఎం. వెంకటలక్ష్మి, మండల అధ్యక్షులు నుర్మని మత్స్య కొండం నాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, సర్పంచులు లసంగి మాలన్న, వెంకటరమణ, కిముడు రాంబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు అచ్చిబాబు, ఎంపిటిసిలు మత్స్యరాస విజయకుమారి, కూడా చిన్నారావు, గబ్బాడి సన్యాసి దొర, సోషల్ మీడియా కన్వీనర్ సాగిన లక్ష్మణ్ పడాల్, సచివాలయ కన్వీనర్స్ సూర్య ప్రకాష్ నాయుడు, బోనంగి బాలయ్య పడాల్, ఉరంగి కొండబాబు, వంజరి అప్పలనాయుడు, బి. కళ్యాణ్, జె. శివ, సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయుడు, సింహాచలం నాయుడు, మర్రి రామారావు, మువ్వల భాస్కరరావు, కార్యకర్తలు, వాలంటీర్లు, గృహసారథులు నాయకులు పాల్గొన్నారు.

## పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ ప్రసాదరావు



ఎస్.రాయవరం, నవంబర్ 14, ప్రభాతవార్త

కార్తీకమాసం సందర్భంగా మండలంలోని పర్యాటక తీర ప్రాంతమైన రేవుపోలవరం తీరంలో పర్యాటకులు తగు జాగ్రత్తలు పాటించాలని స్థానిక ఎస్ఐ పి. ప్రసాదరావు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులకు ఇచ్చిన సమాచారం మేరకు ఆయన మాట్లాడుతూ రేవుపోలవరం సముద్ర తీరాన కార్తీకమాసం సందర్భంగా ఇతర ప్రాంతాలనుండి విహారయాత్రలకు వేలాది మంది వస్తుంటారని సముద్ర స్నానం పేరుతొ మరణిస్తుంటారని ఎన్నిసార్లు హెచ్చిరికలు చేసినా, జాగ్రత్తలు తీసుకున్న ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాద నివారణకు పలు చర్యలు తీసుకుంటున్నామని, పర్యాటకులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి పెట్టి జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సముద్రతీరం వద్ద పలు హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశామని, స్థానికులకు పలు సూచనలు చేశామని ఆయన తెలిపారు.

## టీటీడీ వైభవ రథయాత్రకు ఘనస్వాగతం



నక్కపల్లి, నవంబరు 14, ప్రభాతవార్త

టీటీడీ వైభవ రథయాత్ర మంగళవారం ఉపమాక వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి చేరుకుంది. ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు శ్రీవారి రథానికి ఘనస్వాగతం పలికారు. రథంలో వున్న స్వామివారి మూర్తికి ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు శేషాచార్యులు, సాయి గోపాలాచార్యులు హారతులిచ్చారు. అనంతరం కోలాట ప్రదర్శనలు, భక్తుల గోవిందనామస్మరణతో ఆలయంలోనికి స్వామివారి మూర్తిని తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు, ధూప, దీప నైవేద్య, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు మాట్లాడుతూ సెప్టెంబరు 25న ఈ రథయాత్ర తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రారంభమైందని రెండు తెలుగు రాష్ట్రాల్లో వున్న సుమారు 250 వెంకటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించి మరలా తిరుపతి చేరుకుంటుందని చెప్పారు.

## కర్మాగారాలపై చర్యలు తీసుకొనుటకు ఫ్యాక్టరీ చట్టాలలో మార్పులు

### పెనాల్టిలు అమలుకు చట్టంలో మార్పులు : రాష్ట్ర కర్మాగారాల సంచాలకులు చంద్రశేఖర్ వర్మా



నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

కర్మాగారాల నిర్వహణలో ప్రతీ చిన్న తప్పుకు కోర్టుల ద్వారా చర్యలు తీసుకోవటము అనేది, ఈజా పు డుఇంగ్ బిజినెస్‌లో భాగంగా సులుబ తరం చేయు టకు, చిన్న చిన్న తప్పులను పెనాల్టీల ద్వారా కంప్లి యన్సు బర్డెన్‌ని తగ్గించే నందుకు, యాజమాన్యాల నుండి క్షేత్ర స్థాయి అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. మంగళవారం ఉదయం, సాయంత్రం కర్మాగారాల తనిఖీశాఖ ఆధ్వర్యంలో పరావాడలోని మాయస్సరం భవనంలో జరిగిన కార్ర్యమానికి చంద్రశేఖర్ వార్మా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కర్మాగారాల సంచాలకులు అధ్యక్షతన ఆయా పరిశ్రమల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల నిర్వాహకులు భద్రత, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా కంప్లియన్సు పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో అధిక పరిశ్రమలు ఏర్పాటుని దృష్టిలో ఉంచుకొని పరిశ్రమల నిర్వాహకుల సమ్మతి భారాన్ని నేరరహితం చేసే ప్రక్రియలో, ఫ్యాక్టరీ చట్టం, 1948లోని సెక్షన్ 106 సవరించబడింది, తదనుగుణంగా ఫ్యాక్టరీ చట్టం ప్రకారం నేరాలు జరిమానాల తో కలిపి ఉండాలి. ఈ జిల్లాలో ఇటీవల జరిగిన ప్రమాదాలకు సంబంధించి ఎక్సోథర్మిక్ ప్రతిచర్యలపై జారీ చేసిన సూచనలను కూడా ఫ్యాక్టరీల డైరెక్టరీ చంద్రశేఖర్ వర్మ సమీక్షించారు మరియు 2007 నుండి పెంచని ఫ్యాక్టరీ లైసెన్సు ఫీజుల సవరణపై కూడా ఆయన అభిప్రాయాలు తీసుకున్నారు, తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం 2015లో రుసుమును పెంచింది, ఫ్యాక్టరీల డైరెక్టరీ వర్మ చెక్ లిస్ట్, గ్రేడింగ్ను కూడా సమీక్షించారు. ఈ రాష్ట్ర పరిధిలోని పరిశ్రమల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివశంకర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పైడి చిన్నారావు పాల్గొన్నారు. పరిశ్రమల నిర్వాహకుల సంఘం ప్రతినిధులు సూర్యప్రకాష్, సుబ్బారావు, శివరాం ప్రసాద్, వివిధ పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎస్.రాయవరం చేరిన శ్రీ వేంకటేశ్వర వైభవ యాత్ర



ఎస్.రాయవరం, నవంబరు 14, ప్రభాతవార్త

విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ వెంకటేశ్వర వైభవ యాత్ర యస్ రాయవరం శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంది. మంగళవారం మధ్యాహ్న సమయంలో వచ్చిన రథయాత్రను గ్రామస్థులు స్వాగతం పలికారు. 100రోజులు 500 దేవాలయాలను దర్శనార్థం సెప్టెంబర్ 23న బయలుదేరిన యాత్ర మంగళవారం నాడు ఉదయం పాయకరావుపేట రామాలయం నుండి బయలుదేరి ఉప్మాక వెంకటేశ్వర స్వామి దేవాలయంను దర్శించి రాయవరం చేరుకుంది. వాసవి క్లబ్ అనకాపల్లి రూరల్ అధ్యక్షులు పడమటమంగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంను దర్శించి అనంతరం కశింకోట వెంకటేశ్వర స్వామి ఆలయం అనకాపల్లి గాంధీ నగర వెంకటేశ్వర స్వామి ఆలయం అనకాపల్లి 1వే ట్రాఫిక్ కోవెల దర్శించి విశాఖపట్నం వెళుతున్నటు వాసవి క్లాబ్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ (వి. 216) పి. ఎస్. వరహాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. నరసింగరావు వైస్ గవర్నర్ కంచెల్లా రమేష్ టిఎస్ఎస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## ప్రజా ప్రయోజనాలు పట్టవా... శిథిలమైన బ్రిడ్జిపై ప్రయాణం ఎలా



బొబ్బిలి, నవంబర్ 14, ప్రభాతవార్త

విజయనగరంజిల్లా బొబ్బిలి నియోజకవర్గంలో పారిది జాయితీయ రహాదారిపై మద్యలో ఉన్న వేగావతి నదిపై ఉన్న బ్రిడ్జి శిధిలపై కూలడానికి సిద్దంగాంగా ఉన్న ప్రత్నామయ ఏర్పాటు చేయడం పత్న బ్రిడ్జి నిర్మాణకు ముందుకు రాక పోవడంతో ఏక్షణానైనా ప్రమాధం పొంచి ఉంది.బ్రిడ్జి నిర్మంచి సుమరు 85 సంవత్సరాలు కావస్తుంది. అయన ఇంతవరకు బ్రిడ్జి నిర్మాణాకి గతప్రభుత్వంలో 12 కోట్లు రూపాయులుతో నిర్మించడానికి అప్పటి మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణారంగారావు భూమిపూజ చేసి నిధులు మంజూరి చేసారు. తరువాత ప్రభుత్వం వైఎస్‌ఆర్ వచ్చి రివర్స్ టెండరింగ్ పేరుతో 10.9కోట్లు మంజూరి చేసారు. టెండర్లు కూడా అయ్యియి. అయన గుత్తేదారు పనులు ప్రారంభించలేదు. ఇటీవలే ఆబ్రిడ్జిమద్యలో ఉన్న పేట్లు విరిగి పోవడంతో ఆరోడ్డువెంబడి ప్రయాణం నిషేదించారు. ఇది రెండు రాష్ట్రాలను కలిపే బ్రిడ్జి కావడంతో ఈమార్గం గుండా ప్రయానించే భారీవాహానాలు నిలుపుదల చేసారు. ఈమార్గానికి ప్రత్యేన్మయ మార్గం గొల్లపల్లిమీదుగా కారాడ తెర్లాం వెల్లవలసిందే ఇలా వెళ్ళడంతో కారాడ తెర్లాం రోడ్లు పూర్తిగా సిదిలమై రోజుకొ ప్రమాదం సంబవిస్తుంది. ఈలా రవాణా వ్యవస్థపై అధికార్లు పట్టించుకొకపోవడంతో ప్రజా ధనం వృదా అవ్వంతో ప్రాణ నష్టం జరగే అవకాశంలేక పోలేదు. రోడ్లు పూర్తిశిదిలమై గ్రోత్ సెంటర్ నుంచి పారాది వెళ్ళు మార్గంలో రోజుకో ప్రమాధం ప్రాణ నష్టం వాటిల్లుతుంది. ఈదీనిపై స్థానిక ఎమ్మెల్యే మర్మత్తు చేసిన ప్రమాదాలు తప్పడంలేదు. జిల్లా ఉన్నత అధికార్లు దృష్టి సారించి బ్రిడ్జి నిర్మాణంత్వోరగా చేపట్టకపోతే పెద్ద ప్రమాధం చవిచూడవలసి వస్తుందని ప్రాంత వాసులు క్షణం క్షణం భయంతో ప్రయాణం సాగిస్తున్నారు.

## గొట్టివలసలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం



గరుగుబిల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని గొట్టివలస గ్రామంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు అక్కెన మధుసూధన రావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరితో పాటు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్ళి ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి జగదీశ్వరి మాట్లాడుతూ వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని అప్పుడే గ్రామం బాగు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు అక్కెన మధు సూధనరావు టీడీపీ నాయకులు ఎం.పురుషోత్తమనాయుడు, ఎం. తవిటినాయుడు, ఎం.బి. విజయవాం కుశం, అంబటి తవిటినాయుడు, స్థానిక సర్పంచ్ బోను చంద్రనాయుడు, పెద్దింటి పూర్ణచంద్రరావు, కోట సుమన్, బి. జగదీష్, ఎం.రామారావు, దామోదరరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూజీ కలలు సాకారం చేద్దాం : డా.వరలక్ష్మి



శృంగవరపుకోట, నవంబర్ 14, ప్రభాతవార్త

భారతదేశం మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కన్న కలలు సహకారం చేద్దామని డీవీఎల్ స్కూల్ అధినేత డాక్టర్ వరలక్ష్మి అన్నారు. మంగళవారం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మండలంలోని భవానీనగర్ డీవీఎల్ స్కూల్‌లో బాలల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డీవీఎల్ స్కూల్ అధినేత డాక్టర్ వరలక్ష్మి సూచనల మేరకు స్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన బాలల దినోత్సవం కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశం తొలి ప్రదాని అయినప్పటికీ ఒక న్యాయవాదిగా పిల్లల హక్కుల కోసం పోరాడారని తెలిపారు. ప్రతీ విద్యార్థి వారి హక్కులను కాపాడుకుంటూ ఉన్నతమైన పౌరులుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా వివిధ రకాల ఆటపాటలతో, నృత్యం, నాటిక పోటీలలో ఆహూతులను అలరించారు. చిన్నారులు దాదా నెహ్రూజీ వేషదారణతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమం అనంతరం మండల విద్యాశాఖాధికారి సూచనలు మేరకు బాల్య వివాహాలు నేరం అంటూ విద్యార్థులతో ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కొలపర్తి రాజేంద్రప్రసాద్, పీవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటరమణ, స్కూల్ అడ్వయిజార్ రాజబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ ఏడుగురు పేకాట రాయుళ్లు



గుర్ల, నవంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని కొండగండ్రేడు గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను ఎస్.ఐ హరిబాబు నాయుడు తమ సిబ్బందితో దాడి చేసి పట్టు కున్నారు. తనకున్న సమాచారం మేరకు ఎస్.ఐ తమ సిబ్బందితో గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న శిబిరంపై దాడి నిర్వహించి పట్టు కున్నారు. ఈ దాడిలో పట్టుబడ్డ ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు రిమాండ్‌కు తరలించామని ఎస్.ఐ తెలిపారు. ఈ దాడిలో ఎస్.ఐ పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## 500 లీటర్ల నాటుసారా పట్టుకున్న పోలీసులు



పాచిపెంట, నవంబర్ 14, ప్రభాతవార్త

కర్రివలస పంచాయతీ చాపరాయివలస గ్రామానికి చెందిన కూనేటి కిశోర్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రం పొట్టంగి నుంచి ఆటోలో 25 ప్లాస్టిక్ క్యాన్లతో నాటు సారా రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు పాచిపెంట ఎస్ఐ ప్రకృద్దీన్ స్థానిక విలేకర్లకు మంగళవారం సాయంత్రం తెలిపారు. ముందుస్తు సమా చారం మేరకు తమ సిబ్బందితో జాతీయ రహదారి పై తమ సిబ్బంది చాకచక్యంగా ఆటోలో రవాణా చేస్తున్న నాటుసారాను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఎస్.ఐ తోపాటు ఏఆర్, ఏఆర్ పోలీసులు స్టేషన్ పోలీసులు చంటి, రాము పాల్గొన్నారు. సారా అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తిని ఆటోని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. ఎ.ఎస్.ఐ ముసలయ్య, హెడ్‌కానిస్టేబుల్ కృష్ణారావు పాల్గొన్నారు.

## భూమిని సారవంతం చేసుకోవాలి



గరుగుబిల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని చిలకాం గ్రామంలో మంగళవారం నాడు సామూహికంగా రబి డ్రై షోయింగ్ పది నుంచి 20 రకాలు నవధాన్యాలు విత్తనాలను బీజామృతంతో విత్తనశుద్ధి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంలో పంటలు పండించే వరి పంటకోసి వారం రోజులు ముందు రిలే పంటలు అయిన పెసలు, మినుము, వేరుశెనగ, వేసుకున్న రైతులు భూమిని సారవంతం చేయడంతో పాటు, భూమిలో నత్రజని ఎక్కువగా లబిస్తుందని ప్రదాన పంటకు అవసరమైన సూక్ష్మ, స్థూల పోషకాలు పుష్కలంగా లబిస్తాయని, ప్రదాన పంటతో పాటు ఇంటికి సరిపడే, ప్రదాన పంటతో పాటు, ఆకుకు కూరలు, కాయకూరగాయలు పండుతాయని, అలాగే అన్ని రకాలు పంటలు వేయటం వల్ల నేలలో జీవవైద్యం పెరుగుతుందని అన్నారు. జిల్లాలోని 15 మండలాల్లో ఈ విధంగా కార్యక్రమాలు చేయటం జరుగుతుందని, ఎన్ఎఫ్ఎజి అన్నపూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి వి.పోలినాయుడు, జగదీష్, శంకరరావు, రైతులు నారాయణరావు, పి.బలరాంనాయుడు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులను గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి

రామభద్రపురం, నవంబర్ 14, ప్రభాతవార్త



అపరిచితులను గుర్తించి గ్రామస్తులను కాపాడాలని ఎస్.ఐ బి.సురేంద్రనాయుడు మంగళవారం సచివాయంలో గల మహిళా కానిస్టేబుల్‌లకు సూచించారు. మహిళా పోలీసులు గ్రామంలోనికి ఏ కొత్త వ్యక్తులు వచ్చినా ఊరు బటయ టెంట్లు వేసుకున్న వారు, బూరలు అమ్మేవారు, కొప్పలు సామన్లు అమ్మేవారు, పాడు పడిన ఇంటిలో ఉండే వారిని గుర్తించి వారి పూర్తి వివరాలు తెలుసుకుని గ్రామస్తులకు ఎటువంటి హాని జరగకుండా చూడాలన్నారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలను మద్యవర్తులు పెట్టే అల్లర్లను అణచివేసి ఎప్పటికప్పుడు పోలీస్‌స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు.



## నెహ్రూ జీవితాన్ని ఆదర్శవంతంగా తీసుకోవాలి

కొత్తవలస, నవంబర్ 14, ప్రభాతవార్త

నెహ్రూ జీవితాన్ని ఆదర్శవంతంగా తీసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాస మిశ్రా సూచించారు. జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి తహశీల్దార్ శ్రీనివాస్‌మిశ్రా, కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉప తహశీల్దార్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## అభివృద్ధి చూసి అసూయ

దత్తిరాజేరు, నవంబర్ 14, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు చూసి తెలుగుదేశం నాయకులు అసూయ పడుతున్నారని మండల అద్యక్షుడు సింహాద్రప్పలనాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పత్రికల్లో తప్పుడు కథనాలు వచ్చాయని, వంగర గ్రామానికి రోడ్డు మంజూరు కోసం మట్టిని తరలించడం తప్పా గ్రామాలను అభివృద్ధి చేయడం తప్పా అని ప్రశ్నించారు. అభివృద్ధి చూసి ఓర్వలేక తెలుగుదేశం నాయకులు బురదజల్లుతున్నారన్నారు. తెలుగుదేశం నాయకుల్లాగా గ్రావెల్‌ను అమ్ముకోవడం లేదని స్పష్టం చేశారు. కాసులకు కక్కుర్తి పడే నైజం టీడీపీ వారిదని నైతిక విలువలు లేని పార్టీ టీడీపీ అని విమర్శించారు. పసుపు చొక్కా వేసుకునే వారికే సంక్షేమ పథకాలు అందేవని వైసిపి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు ఇచ్చే రాష్ట్రంలో ఏకైక సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అవసరమైతే ప్రజలకు న్యాయం చేయాలి తప్ప చేసిన వారి మీద అసూయ పడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అద్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణమూర్తి, జేసీఎస్ కన్వీనర్ మహాదేవ ఫణీంద్ర, టెలికం బోర్డు మెంబర్ దత్తి చిరంజీవి రెడ్డి సింహచలం పాల్గొన్నారు.

## కరువు మండలంగా గుర్తించాలి



దత్తిరాజేరు, నవంబర్ 14, ప్రభాతవార్త

దత్తిరాజేరు మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ ప్రదాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు కోరారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌కి ఈమేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంట పొట్ట దశకి వచ్చే సమయానికి వర్షాలు లేక వరి పంటలు ఎండిపోయి పూర్తిగా నాశనం అయ్యాయన్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని, అయినప్పటికీ ఇంకా కరువు మండలంగా గుర్తించకపోవడం దారుణమన్నారు. రైతే దేశానికి వెన్నుముక అని నీతులు చెబుతారు గానీ రైతుకు నష్టం వచ్చిప్పుడు ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. చుక్కపేట గ్రామంలో స్థానిక వైసిపి నాయకుల సహకారంతో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా కొంతమంది రామునాయుడు చెరువు నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారని సంబందిత అధికారులకు తెలియజేసినా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవానలి తహశీల్దార్‌కి వినతి పత్రాన్ని సమర్పించామన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మరుపల్లి విద్యార్థుల ఎంపిక



గజపతినగరం, నవంబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రదానపాధ్యాయురాలు వి.నాగమణి మంగళవారం తెలిపారు. జిల్లా ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ 14 విభాగం నుంచి చైతన్య ఎంపిక కాగా చైతన్య చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొంటారని పి.డి సత్యనారాయణ వెల్లడించారు. అలాగే ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ -17 విభాగం పోటీలకు దుక్క సురేంద్ర, తుపాకుల దుర్గ ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈ నెల 18,19,20 కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు తరపున ప్రాతినిథ్యం వహిస్తారని పేర్కొన్నారు. అలాగే సోమవారం రాజీవ్‌స్టేడియంలో జరిగే సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు కెల్ల కార్తీక్, దీవర నవీన్, తుపాకుల రమ, సబ్ జూనియర్ కేటగిరి నుంచి ఎంపిక కాగా వీరు ఈ నెల 26,27,28 తేదీలలో నరసారావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిలను పిడి సత్యనారాయణను ప్రదాన ఉపాధ్యాయులురాలు నాగమణి గ్రామ పెద్దలు అభినందించారు.

## అక్రమ మద్యం కేసులో నలుగురిపై బైండోవర్

శృంగవరపుకోట,నవంబర్ 14, ప్రభాతవార్త

అక్రమ మద్యం కేసులలో 110 సీఆర్పీసీ చట్టం ప్రకారం నలుగురిపై తహశీల్దార్ శ్రీనివాసరావు బైండోవర్ నమోదు చేశారని ఎస్.కోట ఎస్ఈబీ సి.ఐ ఎస్.దర్మారావు తెలిపారు. మంగళవారం అక్రమ మద్యం కేసులు కలిగి ఉన్న ఉల్లి అప్పలరాజు, పాలిశెట్టి పాండురంగ, ఇమ్మడిశెట్టి సాయిరాం, ఇలాగే సారా కేసు కింద కక్కల బుచ్చమ్మను మండల తహశీల్దార్ శ్రీనివారావు ఎదురు హాజరు పరచామని సిఐ తెలిపారు. నలుగురిపై చట్ట ప్రకారం తహశీల్దార్ బైండోవర్ నమోదు చేశారని ఆయన తెలిపారు. మరోకసారి అక్రమ మద్యం సారా కేసులలో పట్టుబడితే నలుగురు ఒక్కొక్కరు లక్ష రూపాయలు చొప్పున జరిమానా అలాగే ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని తహశీల్దార్ హెచ్చరించారని సి.ఐ దర్మారావు తెలిపారు. అదేవిధంగా ఎస్. కోట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సోమవారం రాత్రి ఎస్.కోటకు చెందిన ఎం.మురళి అనే వ్యక్తి వద్ద అక్రమంగా ఆరు మద్యం సీసాలు కలిగి ఉండటంతో అతనిని అరెస్టు చేశామని సి.ఐ దర్మారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ఎస్.రమ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తకాలలో ఉన్న సమాచారం విలువైనది



విజయనగరం అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త

అంతర్జాలంలో ఉన్న సమాచారం కన్నా పుస్తకాలలో ఉన్న సమాచారం ఎంతో విలువైందని విజయనగరం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థులు విజ్ఞానవంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి మాట్లాడుతూ పిల్లలందరూ ఖాళీ సమయాల్లో గ్రంథాలయాన్ని సందర్శించాలని కోరారు. పుస్తకాలను చదవడం ద్వారా వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రొంగలి పోతన్న, కార్యదర్శి బి.లక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో బాలల సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం




విజయనగరం అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త

డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సెట్విజ్ సిఈఓ రామ్‌గోపాల్ తెలియజేశారు. మంగళవారం స్థానిక రాజీవ్ ఇండోర్‌స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలను మరింత ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతా యన్నారు. మరో నెల రోజుల్లో భారీ క్రీడా సంబరం ప్రారంభమవుతుందన్నారు. సచివాలయ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ ఐదు స్థాయిల్లో జరిగే ఈ క్రీడా పోటీల్లో వందలాది మంది క్రీడాకారులు పాల్గొనేందుకు రంగం సిద్దం చేస్తున్నామన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఉద్దేశించిన ఈ పోటీల్లో విజేతలకు స్పోర్ట్స్ కిట్లు, మెమోంటోలు, నగదు బహుమతులు ఇవ్వనున్నామన్నారు. క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ వంటి క్రీడలు డిసెంబర్ 15 నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్‌కోచ్ అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ జాతీయ వారోత్సవాలు

పాచిపెంట, నవంబర్ 14, ప్రభాతవార్త

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో ముందుగా నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంపిటిసి దండి ఏడు కొండలరావు మాట్లాడుతూ గ్రంథాలయం విశిష్టతను ఆయన ప్రస్తావించారు. అదేవిధంగా విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ వారోత్సవాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో విద్యార్థులందరూ పాల్గొనాలని ఎంఇఒ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఉదయ బాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయాలు విద్యనభ్యసించేందుకు గాను అలాగే వారి విజ్ఞానానికి అభివృద్ధి చెందడానికి గ్రంథాలయాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులతో పాటు సిసి మందిర్ విద్యార్థులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు మన్మధరావు, సరస్వతి శిశు మందిర్ ఉపాధ్యాయులు పి.రమేష్ పాల్గొన్నారు.

## వేడుకగా బాలల దినోత్సవం



గజపతినగరం, నవంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని పలు పాఠశాలల్లో బాల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఆటపాటల తో ఉత్సాహంగా కనిపించారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు వేడకగా నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలకు నృత్య ప్రదర్శన నాటికలతో అలరించారు. అలాగే దేశం స్వాతంత్రోద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన నారీమణుల వేషధారణలో ప్రదర్శన నిర్వహించారు. బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు.

## తాగునీటి సమస్యపై మున్సిపల్ కార్యాలయం దిగ్భంధం తప్పదు



పార్వతీపురం, నవంబర్ 14, ప్రభాతవార్త

తాగునీరు సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయం దిగ్బంధం చేస్తామని పట్టణ సిపీఎం నాయకులు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం డీఈకి తాగునీరు సమస్య పరిష్కరించాలని పట్టణ సీపీఎం కమిటీ వినతి పత్రం ఇచ్చారు. అదే సమయంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడు నిమ్మకాయల సుదీర్ కుమార్, మజ్జి చంటి తాగునీరు సమస్య ఎక్కువగా ఉందని అధికారుల అలసత్వం వల్ల ప్రభుత్వానికి మాకు చెడ్డపేరు వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ సీపీఎం నాయకులు మాట్లాడుతూ తాగునీరు సమస్య పరిష్కారం కాకపోతే పెద్దఎత్తున ఆందోలన చేస్తామని సీపీఎం పట్టణ కమిటీ తెలిపింది. నాలుగు రోజులకి, ఐదు రోజులకి ఒకసారి మాత్రమే కొళాయి ద్వారా మంచినీళ్లు ఇస్తున్నారని అవి కూడా అరకొరగా ఇస్తున్నారని, దుర్వాసనతో కూడుకున్న నీళ్ళు కొన్ని వార్డుల్లో వస్తున్నాయని, వీధిలో బోరింగ్ కూడా అంతంత మాత్రమే నీళ్ళు వస్తున్నాయన్నారు. పట్టణ ప్రజలు 70 శాతం మంది ప్రజలు మున్సిపల్ మంచినీళ్ళపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. దీపావళి పండగ, పర్వదినాల సందర్భంగా కూడా మంచినీళ్ళు ఇవ్వలేని పరిస్థితిలో మున్సిపాలిటీ ఉందన్నారు. సుమ ఆరు 63 కోట్లు రూపాయలతో సమగ్ర మంచినీటి పథకం పనులు ప్రారంభించి అర్థాంతరంగా పనులు నిలిపివేశారన్నారు. పట్టణ ప్రజల తాగునీరు సమస్య పరిష్కారం కోసం ఎన్నిమార్లు, ఎంతమందికి చెప్పినా సమస్య తీరడం లేదని కాబట్టి ప్రజల్ని కదిలిచి పెద్దఎత్తున ఆందోళన చేయడం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొర్లె వెంకటరమణ, పాకల సన్యాసిరావు, బంకురు సూరిబాబు, సంచాన ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



లక్కవరపుకోట, నవంబర్ 14, ప్రభాతవార్త

మండలంలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనిన పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులచే పలు కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా జమ్మాదేవిపేట వద్ద గల మహాత్మాజ్యోతిరావ్‌పూలే పాఠశాలలో ప్రిన్సిపాల్ యువికె పాత్రో ఆధ్వర్యంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నెహ్రూతో పాటుగా పలువురు ఆదర్శ నేతలపై ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. విద్యార్థులు ఆదర్శవంతంగా దేశనేతల అడుగుజాడల్లో నడవాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. కొట్యాడ ఉన్నత పాఠశాలలో హెచ్.ఎం పద్మావతి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. పిల్లలకు ప్రత్యేక పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్.ఎం రంభ వెంకటరమణ, గుమ్మడి శ్రీనివాసరావు ఉమామహేశ్వరరావులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## శాసనమండలి విప్ విక్రాంత్‌కు సహాయ మంత్రి హెూదా

విజయనగరం, నవంబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర శాసన మండలి విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ప్రభుత్వం సహయ మంత్రి హోదా కల్పించింది. ఈ మేరకు సహయ మంత్రి హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి రేపు ముత్యలరాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సహయ మంత్రి హోదాలో ప్రోటోకాల్ పాటించాలని సూచిస్తూ ఆయన ఆదేశాలు జారీ చేశారు.

## కార్తీక వన సందడికి వేదిక రామతీర్థం... అటు ఆధ్యాత్మికం... ఇటు చారిత్రాత్మకం



నెల్లిమర్ల, నవంబర్ 14, ప్రభాతవార్త

ప్రసిద్ద పుణ్య క్షేత్రం, రామస్వామి వారి దేవస్థానం ఏర్పాటైన 'రామతీర్థం' కార్తీక మాసంలో వనసందడి (పిక్‌నిక్) కార్యక్రమాల కు వేదికగా నిలుస్తున్నది. పుణ్యక్షేత్రం, మరో పక్క చారిత్రక ఆధారాలు ఉన్న పర్యాటక స్థలంగా పేరుగాంచిన రామతీర్థం కార్తీక మాసంలో భక్తులు, పర్యాటకులతో సందడిగా ఉంటుంది. కార్తీక వన సందడి కోసం ఈ ప్రాంతానికి వస్తే స్వామి కార్యం, స్వకార్యం ఏక కాలంలో సాధించవచ్చునన్నది పర్యాటకుల భావన.ఒక పక్క సుదూరం వరకు పచ్చని పంట పొలాలు, మరో పక్క 800 అడుగుల ఎత్తులో ఉన్న ఏక శిలా కొండ (బోడికొండ), ఆ కొండపై ఎన్నెన్నో అందాలు తో కూడిన రామతీర్థం ప్రాంతం అందర్ని అలరిస్తుంది.అలాగే ఎన్నో అనుభూతులను మిగులుస్తుంది.ఇక్కడ మరో ప్రత్యేకత ఏమిటంటే భూమికి సమాంతరంగా ఉన్న తెల్లటి శేషాచలం అనే బల్లపరుపు కొండపై దేవస్థానం మొత్తం రాతి పలకల పేర్పుతో నిర్మించడాన్ని చారిత్రక కట్టడాల విశిష్టతతకు నిలువుటద్దంలా నిలుస్తున్నది. ఈ దేవస్థానం క్షేత్ర పాలకుడు, శ్రీ ఉమా సదాశివ స్వామి ఆలయం ఇక్కడే ఉండడం వల్ల కార్తీక మాసంలో భక్తులు ఇక్కడకు తరలి వస్తారు. ఆలయ అర్చకుడు రేజేటి మల్లికార్జున శర్మ పలు రకాల పూజలు నిర్వహించడంతో పాటు భక్తులను ఆకట్టుకుంటారు.

**అనుభూతిని మిగిల్చే బోడికొండ ...**

రామతీర్థం రామస్వామి వారి దేవస్థానానికి ఉత్తర దిక్కున 800 అడుగుల ఎత్తులో ఉన్న బోడి కొండకు వివిధ అనుభూతుల సమాహారంగా ప్రత్యేకత ఉంది. అరణ్య వాసంలో పాండవులు ఈ కొండ పై సంచరించారని చారిత్రక కధనం ఉండడం వల్ల ఈ కొండపై ఉన్న చారిత్రక ఆధారాలను చూసి ఆనందించేందుకు రామతీర్థం వచ్చిన ప్రతి భక్తుడు, పర్యాటకుడు ఉబలాటపడతారు. కొండ పైకి ఎక్కగానే కోదండరాముడు దర్శన మిస్తాడు. కొండ ఎక్కిన ప్రతివాడు కొండ పై భాగానికి ముఖ ద్వారంగా ఉన్న కోదండ రాముని దర్శించుకుని ఆ ఆలయంలోనే కొంత సేపు సేద తీరుతారు. ఆ తర్వాత కొండపై పర్యటనకు వెళతారు.అలాగే బోడికొండ పై కోదండ రాముని ఆలయం వెనుక నే ఉన్న నీటి మడుగు సంవత్సరంలో 365 రోజులు నీటి నిండి ఉండడం విచిత్రంగా భావిస్తారు. మండు వేసవిలో కూడా ఆ నీటిమడుగులో అదే స్థాయిలో నీరు ఉండడం వెనుక కారణాలు ఏమిటన్నవి మిలియన్ డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోయాయి. కొండపై భీముని బుర్ర, భీముని గుహ, పాండవుల పంచలు, సీతమ్మతల్లి పురటి మంచం తదితర ప్రాంతాలు పర్యాటకులు చూసేందుకు కనువిందు చేస్తాయి. ఈ కొండ పక్కనే ఉన్న గురుభక్త కొండ బౌద్ధారామాల నిలయం గా ఉంది. బౌద్దులు సంచరించిన దాఖలాలు ఈ కొండపై ఇప్పటికీ ఉన్నాయి. బౌద్దుల సమావేశ గదులు, ప్రార్ధనా మందిరాల అవశషాలు ఇప్పటికీ ఉన్నాయి. అటు ఆధ్యాత్మికంగా, ఇటు చారిత్రాత్మకంగా పేరుగాంచిన రామతీర్థం ప్రాంతం జిల్లా లో మంచి పిక్‌నిక్ స్పాట్‌గా గుర్తింపు పొందిందని చెప్పక తప్పదు.

## గ్రూప్-1 విజేత ఉదయపావనిను ఆదర్శంగా తీసుకోవాలి

### టీడీపీ సీనియర్ నాయకుడు రవిశేఖర్

నెల్లిమర్ల, నవంబర్ 14, ప్రభాతవార్త



గ్రూప్ 1 విజేత కెల్ల ఉదయపావనిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని టిడిపి సీనియర్ నాయకుడు, ఇచ్చాపురం నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. ఉదయ పావని ఇటీవల విడుదల అయిన గ్రూప్ 1 ఫలితాల్లో ఎంపికై డిఎస్‌పి ఉద్యోగం సాధించిన సంగతి తెలిసిందే.ఈ నేపద్యంలో మంగళవారం రవిశేఖర్ అలుగోలు వెళ్లి ఉదయపావనికి దుశ్శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు నారాయణఅప్పలనాయుడు, భారతిలను అభినందించారు.ఈ సందర్భంగా రవిశేఖర్ మాట్లాడుతూ కు గ్రామం అలుగోలు ప్రాథమిక విద్య ప్రారంభించి పట్టుదల, అ ంకితభావం, క్రమశిక్షణతో చదివి ప్రతిష్టాత్మక డిఎస్‌పి ఉద్యోగం సాధించడం గొప్ప విషయమని అన్నారు. ఉదయ పావని సాధించిన విజయంతో తల్లిదండ్రులకు, పాఠశాలకు గ్రామానికి కీర్తి ప్రతిష్టలు పెరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గురాన చక్రధర్, కురిమినేని దివాకర్, ఆల్తి బాబూరావు, రమేష్, ఉదయ పావని తల్లిదండ్రులు పాల్గొన్నారు

# వెంకటేష్ 'సైంధవ్' తాజా ముచ్చట్లు

విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్ మార్క్ చిత్రం సైంధవ్.. 2024లో విడుదల అవుతున్న మోస్ట్ ఎవైటెడ పాన్ఇండియా క్రేజీ ప్రాజెక్టుల్లో ఇది ఒకటి. శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. ఈచిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది.. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మేకర్స్ ఓ అప్‌డేట్‌ను అందించారు.. నవంబర్ 21న సినిమా ఫస్ట్‌లుక్ రాంగ్ యూసేజ్‌ను లాంచ్ ద్వారా మ్యూజికల్ జర్నీని కిక్‌స్టార్ట్ చేస్తున్న ట్టు మేకర్స్ తెలిపారు. సాంగ్ పోస్టర్‌లో వెంకటేష్ డ్యాన్సరలతో కలిసి మాస్ డ్యాన్స్ చేస్తున్నట్టు కన్పించారు. రాంగ్ యూసేజ్ సంతోష్ నారాయణన్ స్కోర్ చేసిన ఫుట్ ట్యాపింగ్ నంబర్ కానుంది.. గతనెలలో విడుదల చేసిన ఈసినిమా టీజర్‌కు అన్ని వైపుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది.. శైలేష్ కొలను, వెంకటేష్‌ను మునుపెన్నడూ చూడని విధంగా ఇంటెన్స్ అవతార్‌లో ప్రజెంట్ చేశారని ప్రశంసలు అందుకున్నారు.. నిహారిక ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈచిత్రానికి ఎస్.మణికందన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాద్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, బేబీ సారా, జయప్రకాష్ ఈసినిమాలో నటిస్తున్నారు. కిశోర్ తాళ్లూరి సహనిర్మాత. జనవరి 13 వచ్చే ఏడాది దక్షిణాది భారత భాషలు, హిందీలో విడుదల కానుంది.



# నందమూరి జయకృష్ణ 'బ్రీత్' ట్రైలర్



'విశ్వవిఖ్యాత నటసార్వభౌమ' డాక్టర్ నందమూరి తారక రామారావు పెద్దకుమారుడైన నందమూరి జయకృష్ణ, బసవతారక రామ క్రియేషన్స్ పేరుతో నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి తొలి చిత్రంగా తన తనయుడు చైతన్య కృష్ణను హీరోగా పరిచయం చేస్తూ నిర్మిస్తున్న థ్రిల్లర్ మూవీ 'బ్రీత్'.. ఈచిత్రానికి వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ బ్రీత్ ట్రైలర్‌ను విడుదల చేశారు..

# గాలిపటాల నేపథ్యంలో పతంగ్

ఇప్పటి వరకు భారతీయ సినిమాలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలను ప్రేక్షకులకుచూసి ఉంటారు. కానీ తొలిసారిగా, పతంగుల పోటీతోరాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్.. ఎక్సాపీ స్టూడియోస్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈచిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమ రన్నరప్ ప్రణవ్



కౌశిక్‌తోపాటు వంశీ పూజిత్ ముఖ్య తారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పి చరణ్ ఈ చిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. త్వరలోనే ఈచిత్రం చివరి షెడ్యూల్ ప్రారంభం కానుంది.. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడారు.. సికింద్రా బాద్ బస్తీ నేపథ్యం లో రూపొంద నున్న యూత్‌ఫుల్ కామెడీ స్పోర్ట్స్ డ్రామా అన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్ ఇలా అన్ని ఈచిత్రంలో ఉంటా యన్నారు.. ముఖ్యంగా ప్రతి సన్నివేశం ఎంతో సహజంగా ఉంటుందన్నారు. ఈచిత్రానికి సినిమాటో గ్రాఫర్ శక్తి అరవింద్, సంగీతం జోస్ జిమ్మి వ్యవహరిస్తున్నారు.

# 'చారి 111'గా వెన్నెల కిశోర్

'వెన్నెల' కిశోర్ హీరోగా నటిస్తున్న చిత్రం చారి 111. బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఆదితి సోనీ నిర్మిస్తున్నారు. టీజీ కీర్తికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సుమంత్ హీరోగా నటించిన హిట్ సినిమా మళ్లీ మొదలైంది మూవీ తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. సంయుక్తా విశ్వనాథన్ హీరోయిన్.. మురళీశర్మ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. చారి 111 కాన్సెప్ట్ టీజర్ సినిమా అనౌన్స్ చేసినపుడు విడుదల చేశారు.. ఎపుడు ప్రశాంతంగా ఉండే సిటీకి ప్రమాదం రావటం ఆ కేసునుపరిష్క రించటానికి కన్‌ఫ్యూజ్డ్ స్పై చారి వస్తారు. ఆ కేసును చారి ఎలా సాల్వ్ చేశాడనేది సినిమాగా తెలుస్తుంది.. తాజాగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెన్నెల కిశోర్ అల్ట్రా స్టైలిష్ లుక్‌లో కన్పించారు. హీరోయిన్ సంయుక్తా విశ్వనాథ్ గ్లామర్ అండ్ యాక్షన్ ఓరియెంటెడ్ రోల్ చేస్తున్నట్టు అర్థం అవుతోంది. ప్రేక్షకులకు కడుపుబ్బా నవ్వించే యాక్షన్ సినిమాగా రూపొందు తోందని తెలుస్తోంది.. చారి 111 ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వెన్నెల కిశోర్, సంయుక్తా విశ్వనాథన్ వెనుక చూస్తే చార్మినార్ కన్పిస్తోంది. హైదరాబాద్ సిటీ నేపథ్యం అని తెలుస్తోంది.. ఇంకా బాంబు బ్లాస్ట్ దృశ్యాలు, స్టైలిష్ కార్ కూడ ఉన్నాయి.. అసలు కథ ఏంటనేది తెలియటానికి మరికొని రోజులు వెయిట్ చేయాల్సిందే మరి.. చిత్ర దర్శకుడు టీజీ కీర్తికుమార్ మాట్లాడుతూ, ఇదొక స్పై యాక్షన్ కామెడీ సినిమా అని, సిల్లీ మిస్టేక్స్ చేసే కేన్‌ఫ్యూజ్డ్ స్పై వెన్నెల కిశోర్ ఓ పెద్ద కేసును ఎలా సాల్వ్ చేశాడనేది సినిమాలో చూడాల్సిందే.. గూఢచారి సంస్థ హెడ్‌గా కథలో కీలకమైన పాత్రలో మురళీ శర్మ కన్పించనున్నారు. చిత్ర నిర్మాత ఆదితి సోనీ మాట్లాడుతూ, స్పై జానర్ మూవీల్లో చారి 111 కొత్తగా ఉంటుందని తెలిపారు. వెన్నెల కిశోర్ గారి నట, టీజీ కీర్తికుమార్ దర్శకత్వం సినిమాకు హైలెట్ అన్నారు. చిత్రీకరణ పూర్తయిందని తెలిపారు. ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వస్తోందన్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామన్నారు.





న్యూ ఫొటోలుక్: రకుల్ ప్రీత్ సింగ్

# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా 'జోరుగా హుషారుగా'

బేబి చిత్రంతో హీరోగా ప్రేక్షకుల హృదయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా.. పూజిత పొన్నాడ హీరోయిన్... అను ప్రసాద్ దర్శకుడు. శేఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ ఎల్‌పి పతాకంపై నిరీష్ తిరువీధుల నిర్మిస్తున్నా రు.. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొం దుతున్న ఈచిత్రం నుంచి తాజాగా రఫ్ఫా, రఫ్ఫా రఫ్ఫా డిస్తే. సాంగ్‌ను విడుదల చేశారు.. ప్రముఖ హీరో నాచురల్‌స్టార్ నాని విడుదల చేశా రు. రామజోగయ్య శాస్త్రి రచించారు.. ప్రణీత్ సంగీతం అందించారు.. ప్రముఖ కొరియోగ్రాఫర్ యష్ మాస్టర్ సత్య దర్శకత్వం వహించారు.. హీరో నాని మాట్లాడుతూ, ఇపుడు సాంగ్, టీజర్ చూపిం చారని, సినిమాలో మంచి ఫన్‌వైబ్ ఉందన్నారు.. ప్రస్తుతం సిట్యువేషన్‌కు ఈ టైమ్‌లో అందరికీ ఇలాంటి మంచి ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా అవసరం అన్నారు.. లవ్‌స్టోరీస్, ఎంటర్‌టైన్ మెంట్ సినిమాలు చేసే దర్శకులు మీద నాకు చాలా మంచి గౌరవం ఉందన్నారు.



**'మంగళవారం' సినిమాతో ప్రముఖ పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌కుమార్తె స్వాతిరెడ్డి గునుపాటి నిర్మాతగా పరిచయం అవుతున్నారు.. దర్శకుడు అజయ్ భూపతికి చెందిన ఏ క్రియేటివ్ వర్క్స్ సంస్థతో కలిసి ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై ఎం. సురేష్ వర్మతో కలిసి చిత్రాన్ని నిర్మించారు.. పాయల్‌రాజ్‌పుత్, అజ్మల్ అమీర్ జంటగా నటించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై తదితరులు నటిస్తున్నారు. నవంబర్ 17న ఈచిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాతలు స్వాతిరెడ్డి, సురేష్ వర్మ మీడియాతో మాట్లాడారు.**

# బన్నీ కథ విని ఓకే చెప్పాక... మరింత కాన్ఫిడెన్స్ పెరిగింది..



**మీ కుటుంబం ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో 30 ఏళ్ల నుంచి ఉంది. ఈసినిమా రంగంలో మీరు రావటం కొంచెం ఆలస్యమైందా?**

**స్వాతిరెడ్డి:** ఆలస్యం అయ్యిందని అనుకోను. ఇంతకు మించి పర్ఫెక్ట్ టైమింగ్ మాకు కుదిరేది కాదేమో? నాకు చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి ..ఎందుకంటే. .ఇంత మంది ఓ సినిమా ఎలా చేస్తారని నాలో క్యూరియాసిటీ ఉంది. ఓ ఐడియాను ఎంతో నమ్మి కష్టపడతారు. మా టీవీలో చేరినపుడు సురేష్‌వర్మగారిని ఎన్నో సందేహాలకు సమాధానాలు తెలుసుకున్నా. మాటీవిలో ఉండగా సినిమా ప్రొడ్యూస్ చేయాలని ఉందని ఆయనతో చెప్పాను. ఆయనకూ సినిమా ప్రొడ్యూస్ చేయాలని ఉందనిచెప్పారు.. ఇండస్ట్రీలో ఆయన నా కంటే సీనియర్ చేస్తే కలిసి చేయాలనుకున్నాం..నేను లేకుండా ఆయన చేయలేదు.. ఆయన లేకుండా నేను సినిమా చేయలేదు.. మేం అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చింది.

**'మంగళవారం'తోనే ఎందుకు నిర్మాతగా మారారు?దీనికంటే ముందు ఏవైనా కథలు విన్నారా?**

**సురేష్ వర్మ:** మంగళవారం కంటే ముందు రెండుమూడు కథలు విన్నామంతే.. ఆర్ఎక్స్ 100 టైంలో అజయ్ భూపతి మంగళవారం కథ నాకు చెప్పారు.. ఎగ్జైట్ చేసిన కథ ఇది.. అజయ్ ఏమో తన సొంత సంస్థలో చేయాలని అనుకున్నారు. ఆ మధ్యలో నేను కూడ కొందరు నిర్మాతలకు అజయ్ దగ్గర నుంచి కథ ఉందని చెప్పా.. స్వాతిగారికి అజయ్ దగ్గర కథ గురించి చెబితే.. విందాం రమ్మనండి. అని అడిగా.. స్వాతిరెడ్డి మధ్యలో కథలు విన్నప్పటికీ, నేను ప్రొడ్యూస్ చేయటానికి రెడీగా ఉన్నపుడు ఈ కథ నచ్చింది. అంతా డెస్టినీ అలా కుదిరింది.

**అల్లు అర్జున్ కథ విని ఓకే అన్నాక ఎక్కువ కాన్ఫిడెన్స్ వచ్చిందా?**

**స్వాతిరెడ్డి:** నేను అప్పటికీ 80 పర్సెంట్ అనుకున్నా..నాలో కాన్ఫిడెన్స ఉంది. అయితే అల్లు అర్జున్ వల్ల సినిమా చేయాలని ధైర్యం వచ్చింది.. ఎందుకు కలగా వదిలేయాలి.. నువ్వు ట్రై చెయ్..చేసినపుడు నీతో ఎవరైనా పార్టనర్స్ ఉంటే బావుటుంది.అని చెప్పారు.. సురేష్‌వర్మగారికి కూడ సేమ్‌డ్రీమ్ ఉండటంతో ఇద్దరం కలిసి ఫిల్మ్‌ప్రొడక్షన్ స్టార్ట్ చేశాం.

**బన్నీతో మీ బాండింగ్ ఎపుడు మొదలైంది?**

**స్వాతిరెడ్డి:** చాలా ఏళ్లక్రితమే.. మా టివి కంటే ముందు నుంచి మేం ఫ్రెండ్స్... మా ఫ్యామిలీస్ మధ్య బాండింగ్ ఉంది. మేం కూడ ఫ్రెండ్స్ అయా ్యం.. ఒకఫన్నీ స్టోరీ ఏంటంటే..నేను కాలేజీలో ఉన్నపుడు అల్లు అర్జున్ ముఖ్యఅతిథిగా రావాలి..అని మా హెచ్‌ఓడి కండజషన్ పెట్టారు.. నాన్నకు రిక్వెస్ట్ చేశా.. అరవింద్ అంకుల్ గారికి చెప్పమని అడిగా... ఆ టైంలో బెంగళూరు మా కాలేజీలో ఫెస్ట్‌కి బన్నీ వచ్చారు.. అప్పటి నుంచి మేం చాలా క్లోజ్ అయ్యాం. బన్నీ వైఫ్ స్నేహకి నేను క్లోజ్ . మా ఆయన ప్రణవ్, స్నేహ స్కూల్ మేట్స్,, అలా మరింత దగ్గర అయ్యాం.

**ఫేస్ మాస్క్ డిజైన్ ఐడియా ఎవరిది?**

**సురేష్ వర్మ:** అజయ్ భూపతి ఐడియా అది.. కాంతార ముందు కథ చెప్పాడు. ఆ టైంలో మాస్క్ గురించి చెప్పాడు. ఎన్నో స్కెచ్లు వేయించి చివరికి ఈ మాస్క్ ఓకే చేశాం.. దర్శకత్వం మాత్రమే కాకుండా చాలా బాధ్యతలు చూసుకున్నారు. బాగా హ్యాండిల్ చేశారు. అందువల్ల మా మీద ఒత్తిడి లేదు. బౌండ్ స్క్రిప్టు రెడీ అయ్యాక షూటింగ్ స్టార్ట్ చేశాం..

**స్వాతిరెడ్డి:** అజయ్ భూపతికి మేం ఫ్రీడమ్ ఇచ్చాం. అయితే ప్రతిదీ మాకు చెప్పి, మా సలహాలు తీసుకుని నిర్ణయం తీసుకున్నారు. మేం ప్రీప్రొడక్షన్ కోసం ఎక్కువ టైం తీసుకున్నాం.

**మంగళవారం నిర్మాణంలో మీరు నేర్చుకున్న విషయాలు?**

**స్వాతిరెడ్డి:** మంచి దర్శకుడు, టీం లభించింది.. అందుకు నేను లక్కీ.. జీవితంలో ఏ విషయాన్నైనా అజయ్ భూపతి చూసే విధానం నుంచి నేను చాలా నేర్చుకున్నా. ఇలా కూడ ఆలోచిస్తారా? అన్పించింది. సంగీత దర్శకుడు అజనీష్ వర్కింగ్ స్టైల్ నచ్చింది.. పిచ్చి ప్రేమతో సినిమాకు వర్క్ చేయటం చూశా.



న్యూ మూవీ పిక్: లాల్‌సలామ్ చిత్రంలో రజనీకాంత్

# రవితేజ 'ఈగల్' కాన్సెప్ట్ పోస్టర్

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ ఇంటెన్స్ అండ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో సంక్రాంతి విడుదలకు సిద్ధమవుతోంది.. సినిమా టీజర్‌ను విడుదల చేసి ప్రమోషన్స్‌ను ప్రారంభించారు.
దీపావళి పండును పురస్కరించుకుని కాన్సెప్ట్ పోస్టర్‌ను విడు దల చేశారు.. ఈ పోస్టర్ చాలా వైవిధ్యంగా ఆసక్తికరంగా ఉంది.. పోస్టర్‌లో రవితేజ ఎప్పీరియన్స్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది.. పోస్టర్ కాన్సెప్ట్ సినిమా టైటిల్ ఈగల్‌ను జస్టిఫికేసన్ చేస్తోంది.. ఈ పోస్టర్ సిని మాపై అంచనాలను పెంచేసింది.. ఇటీవల విడుదలైన ఈగల్ టీజర్‌కు ట్రెమండస్ స్పందన వస్తోంది... టీజర్ సెన్సేషనల్‌గా నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది.. మాస్ మహారాజా రవితేజ డిఫరెంట్ గెటప్స్, షేడ్స్, ఇంటెన్స్ స్క్రీన్ ప్రజెన్స్‌తో అద్భుతంగా ఉన్నాయి.. అత్యుత్తమ సినిమా టోగ్రాఫర్లలో ఒకరైన కార్తీక్ ఘట్టమనేని తన అద్భుతమైన టేకింగ్‌తో డైరెక్షన్‌లో తన నైపుణ్యాన్ని చూపించారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని అత్యున్నత ప్రమాణాలతో గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు.. 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న ఈగల్ అన్ని దక్షిణ భారత భాషల్లో , హిందీలో విడుదల కానుంది.. కావ్య థాపర్, అనుపమ పరమశ్వరన్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల, ప్రణీత పట్నాయక్, అజయ్‌ఘోష్, శ్రీనివాస్‌రెడ్డి, బాషా, శివనారాయణ, మిర్చి కిరణ్, నితిన్ మెహతా, ధ్రువ, ఎడ్వర్ట్ , మద్ధి, జరా, అక్షర తదితరులు నటిస్తున్నారు.



# 'జమాన' టైటిల్ ప్రోమో రిలీజ్

ఇటీవల కాలంలో కంటెంట్ ఉన్న సినిమాకు దక్కుతున్న ప్రాధాన్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. కథాబలం ఉన్న చిన్న చిత్రాలకు కూడ ప్రేక్షకులు పెద్ద విజయాలు కట్ట బెట్టిన సందర్భాలు ఉన్నాయి.. ఆ కోవలోనే ఈతరం యువత ఆలోచనలకు అద్దంపట్టే ఒక ఆసక్తికరమైన కథ. కథనాలతో తెరకెక్కుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ జమాన.. పవర్ స్టార్ పవన్‌కళ్యాణ్ బ్రో



సినిమాతో సుపరిచితుడైన సూర్య శ్రీనివాస్ , సంజీవ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. శ్రీలక్ష్మీ వల్లభ క్రియేషన్స్, వివిఎస్ అసోసియేట్స్ పతాకాలపై తేజస్వి అడప , బొడ్డుల లక్ష్మణ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భాస్కర్ జక్కుల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈమూవీ టైటిల్ ప్రోమోను సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు వెంకీ కుడుముల విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డారు.. జమాన టైటిల్ ప్రోమో చూశానని, చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.

# 'సౌండ్ పార్టీ' రిలీజ్‌కు రెడీ

ఫుల్ మాస్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ.. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. జయశంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు.. ఈచిత్రం టీజర్, పాట లు ఇప్పటికే విడుదలైన టాలీవుడ్‌లో గట్టిగానే సౌండ్ చేస్తున్నాయి.. ఇప్పటికే సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగాయి.. ఈచిత్రం వరల్డ్‌వైడ్‌గా ఈనెల 24న విడుదల కానుంది. ఈసందర్భంగా ఫుల్‌మాస్ మీడియా ప్రొడక్షన్స్ అధినేత రవి పోలిశెట్టి మాట్లాడారు.. ఇప్పటికే విడుదలైన మా సౌండ్ పార్టీ టీజర్, సాంగ్స్ సినిమాపై హైప్‌ను క్రియేట్ చేశాయ న్నారు. బిజినెస్ పరంగా మంచి స్పందన వస్తోంద న్నారు. టీజర్‌లోని డైలాగులు, వీజే సన్నీ, శివన్నారాయణ కెమిస్ట్రీ బాగా కుదిరిందన్నారు.. ప్రజం ట్ ఆడియన్స్ ఫన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాల ను బాగా ఆదరిస్తు న్నారని అన్నారు. అదే తరహాలో తెరకెక్కిన మాచిత్రానికి కూడ ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం తో ఉన్నామ న్నారు.. వరల్డ్‌వైడ్ గా ఈనెల 24న గ్రాండ్‌గా సినిమాలను థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు తెలిపారు. సమర్పకుడు జయశంకర్ మాట్లాడుతూ, పాటలు, టీజర్ సినిమాను ఇప్పటికే పబ్లిక్‌లోకి తీసుకెళ్లాయని తెలిపారు.. సినిమా అంతా పూర్తయిందని, దర్శకుడికి ఏనమ్మకంతో సినిమా ఇచ్చామో దాన్ని నిలబెట్టు కున్నారన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేవిధంగా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను తీశాడని అన్నారు. ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నామన్నారు. కార్యక్రమలో దర్శకుడు సంజయ్ శేరి మాట్లా డుతూ, నిర్మాతలు ఇచ్చిన ఫ్రీడమ్‌తో సమర్పకులు జయశంకర్ సపోర్ట్‌తో సినిమాను అనుకున్న విధంగా తీయగలిగామని అన్నారు. శివన్నారరాయణ, ఆలీ, సప్తగిరి , థర్టీ ఇయర్స్ పృధ్వీ, మిర్చి ప్రియ, మాణిక్ రెడ్డి, అశోక్‌ఉమార్, కాదంబరి కిరణ్ , జెమిని సురేష్ తదితరులు నటిస్తున్నారు.



## జ్యోతిరావుపూలే బాలుర పాఠశాలను వైసీపీ నేతలు ఆకస్మిక తనిఖీ

### ప్రిన్సిపాల్, ఇన్‌చార్జ్ గైర్హాజరు, అమలు కాని మెనూ



సంతబొమ్మాళి, నవంబర్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలోని జ్యోతిరావుపూలే బాలుర పాఠశాలను ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావుతో పాటు మరికొంత మంది వైసీపీ నేతలు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేతలు వెళ్లే సరికి పాఠశాల ప్రిన్సిపాల్ ఇన్‌చార్జ్ కూడా గైర్హాజరు కావడంతో మిగతా సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 234 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో 216 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. మిగతా విద్యార్థులు లేకపోయిన హాజరు వేశారు. అలాగే ఈ రోజు మెనూలో మధ్యాహ్నం చికెన్ కూర లేకపోయినా చికెన్ పెట్టారు. అది కూడా చాలీ చాలని కూర వండారు. ఒక్కో విద్యార్థికి 150 గ్రాములు పెట్టాల్సి ఉండగా మొత్తం విద్యార్థులకు 35 కిలోల వండాల్సి ఉంది. కేవలం 20 కేజీలు వండినట్లు నిర్వాహకులు నాయకులకు తెలిపారు. ఇలా ఎప్పటి నుంచి జరుగుతుందని సిబ్బందిపై నేతలు మండిపడ్డారు. సిబ్బంది బాధ్యతారాహిత్యంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని నాయకులు సిబ్బందికి హెచ్చరించారు. ఈ తనిఖీ వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, సంతబొమ్మాళి సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు వైసీపీ నాయకులు కళింగపట్నం నాగరాజు, వాదాల దుర్గారావు, రెయ్యి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సమన్వయకర్త నిబ్రమ్‌తో పార్టీ బలోపేతం



వీరఘట్టం, నవంబర్ 14, ప్రభాతవార్త

జనసేన పార్టీ పాలకొండ నియోజకవర్గం సమన్వయకర్తగా గిరిజన నేత, మాజీ జెడ్పీటీసీ, జనసేన నాయకుడు నిమ్మల నిబ్రమ్‌ని నియమించడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వలంటీర్ మత్స పుండరీకం అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎంతో నమ్మకంతో నిబ్రమ్‌ను నియమించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని, రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్‌లకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పాలకొండ నియోజకవర్గంలో (ఎస్టీ సవర) కులానికి చెందిన గిరిజన నేత నిమ్మల నిబ్రమ్‌ని నియమించడంతో నియోజకవర్గంలో అత్యధిక శాతం సవరలు ఉన్నప్పటికి ఇంత వరకు ఏ పార్టీ కూడా తగిన గుర్తింపు ఇవ్వలేదని జనసేన పార్టీ ఆ స్థానం ఇచ్చిందని గుర్తు చేశారు. అదే విధంగా నియోజకవర్గంలో అన్ని వర్గాలను కలుపుకుని జనసేన పార్టీని మరింత పటిష్ట పరిచేందుకు కృషి చేస్తామని జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స పుండరీకం తెలిపారు. అలాగే జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల నాయకులను, కార్యకర్తలను, అభిమానులను సమన్వయం చేసుకుంటూ ఉమ్మడి కార్యాచరణని, మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్తామని, రాబోయే ఎన్నికల్లో పాలకొండ నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిని గెలిపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు బి.పి.నాయుడు, కర్నేన సాయిపవన్, జనసేన జాని, దండేల సతీష్, వావిలపల్లి చిన్న, చరణ్, పండు, దత్తి గోపాల్, చింత గోవర్ధన్ తదితరులు జనసేన పార్టీ పాలకొండ నియోజకవర్గ బాధ్యుడుగా నిమ్మల నిబ్రమ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సంతబొమ్మాళి సొసైటీ సహకార వారోత్సవాలు ప్రారంభం

సంతబొమ్మాళి, నవంబర్ 14, ప్రభాతవార్త



సంతబొమ్మాళిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు బుధవారం పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు (గోవింద్) ప్రారంభించారు. ముందుగా సహకార సంఘం పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు మరింత అభివృద్ధి చెందాలని, రైతులకు ఉన్నత సేవలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు పిలక రవికుమార్‌రెడ్డి, మార్పు నాగభూషణరావు, డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ ఉష శాంతి, సీఈఓ మాధురి, సూపర్‌వైజర్ కవిత రాణి, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలు



వీరఘట్టం, నవంబర్ 14, ప్రభాతవార్త

మాకు సంక్షేమ పథకాలు అవసరమని లబ్ధిదారులు ఈ ప్రభుత్వంలో ఎవరికీ సలాం చేయాల్సిన అవసరం లేదు. ఎక్కడా లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. సంక్షేమ లబ్ధి నేరుగా ఖాతాల్లోకే జమ చేస్తూ సిఎం వైఎస్ జగన్ కొత్త ఒరవడి సృష్టించారని ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు అన్నారు. సచివాలయం 3 వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం మాట్లాడారు. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ప్రజలకు ఈ ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ అదే విధంగా గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి గల తేడా ఉన్న కరపత్రాలను చూపిస్తూ సచివాలయ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ. వి.రామచంద్రరావు, పార్టీ నాయకులు కర్ని లీలాప్రసాద్, దిబ్బ లలితకుమారి, భోగి మాణిక్య చంద్రశేఖర్ (మణి), బూరాడ చిన్న, శంభాన శ్రీనివాసరావు, దుర్గారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

సంతకవిటి, నవంబర్ 14, ప్రభాతవార్త



మండలంలో శ్రీహరినాయుడు పేట, కొండగూడెం, కృష్ణంవలస, మందరాడ, సంతకవిటి తదితర పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీహరినాయుడుపేట పాఠశాలలో హెచ్ఎం రమణమూర్తి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు ఆటల పోటీ పెట్టడం జరిగింది. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అలాగే జిఎంఆర్ సంస్థ కొన్ని ఆటలను పిల్లలకు పెట్టడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కొందరు విద్యార్థులు నెహ్రూ వేషధారణ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు ప్రకాశరావు, జిఎంఆర్ వాలంటీర్ అమ్మతారావు పాల్గొన్నారు.

## కంబరవలస పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



వీరఘట్టం, నవంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని కంబరవలస గ్రామ పాఠశాలలో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మజ్జి పైడిరాజు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని దేశానికి మంచిపేరు తెచ్చే విధంగా నడుచుకోవాలని అన్నారు. పెద్దలను, తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ చిన్న వయసు నుంచే ప్రశ్నించేతత్వం నేర్చుకుని మెరుగైన సమాజానికి పునాదులు వేసే విధంగా నడుచుకోవాలని అన్నారు.

## బాలల దినోత్సవ కానుక అందించిన కొత్తపల్లి విద్యార్థులు

సోంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త



ఇటీవల కాలంలో జిల్లాస్థాయి, డివిజన్‌స్థాయి క్విజ్ పోటీలకు వెళ్లిన ప్రతి పోటీ మొదటి మూడు స్థానాల్లో ఏదో ఒక స్థానాన్ని కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకుంటున్న సంగతి విదితమే. అందులో భాగంగా నిన్న వజ్రపుకొత్తూరు మండలంలోని గరుడభద్ర లో జరిగిన డివిజన్‌స్థాయి ఆక్వాటిక క్విజ్ పోటీల్లో కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జీవన్, గణేష్, హారిక, కీర్తన, భార్గవి బృందం ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం పట్ల స్థానిక పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు హర్షం చేశారు. నేడు బాలల దినోత్సవం సందర్భంగా ఆయా విద్యార్థులను పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు జి.భీమా రావు, ఎం.లక్ష్మణ రావు, ఎస్.కిరణ్‌కుమార్, ఎస్.అప్పారావు, పి.రాంబాబు, ఎం.చిత్రసేను, ఎం.దామోదర్, జి.గోపాలకృష్ణ, పిఎంసి చైర్మన్ టి.జ్యోతి, స్థానిక సర్పంచ్ కుటుంబ సభ్యులు ఎస్.ఈశ్వరరావు, పాల్గొన్నారు.

## చిన్నారుల కేరింతలతో ఘనంగా బాలల దినోత్సవం

నరసన్నపేట, నవంబర్ 14, ప్రభాతవార్త



నరసన్నపేట పట్టణంలో పలు విద్యాలయాల్లో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పిల్లలు వివిధ వేషధారణలతో కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలతో, శ్రీ చైతన్యాలలో, పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. మనిషి జీవితంలో పుట్టిన కల్మషం లేనిది దైవ సమానమైనది బాల్యమే కాబట్టి వారిని ఉత్సాహ పరచేందుకు పాఠశాలలు పోటీపడ్డాయి. స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్‌లో చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరింది సందడి చేశారు.

## ఘనంగా 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



రేగిడి, నవంబర్ 14, ప్రభాతవార్త

రేగిడి ఆమదాలవలస శాఖ గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అలాగే జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాలు గ్రంథాలయ శాఖ అధికారి పెంట ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశల్దార్ బి.సుదర్శనరావు, మండల ప్రజాపరిషత్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డి.నాగమణిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా జవహర్‌లాల్‌నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బి.సుదర్శనరావు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు పండిట్‌జీగా ప్రాచుర్యం పొందిన వ్యక్తి అని అలాగే ఈయన ఓ రచయిత, పండితుడు, చరిత్రకారుడని అన్నారు. భారత రాజకీయాల్లో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూల పురుషుడు అని అన్నారు. మరియు పిల్లలు విద్యార్థి దశ నుంచే పుస్తకాలను చదవడం నేర్చుకోవాలని సూచించారు. పుస్తకాలు చదివే ఎంతో మంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. మండల ప్రజాపరిషత్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డి.నాగమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం, దానిని సాధించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమం అనంతరం పిల్లలకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రేగిడి శాఖా గ్రంథాలయాధికారి పెంట ఈశ్వరరావు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభం



సంతబొమ్మాళి, నవంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని సంతబొమ్మాళి, నౌపడ శాఖ గ్రంథాలయాల్లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమ య్యాయి. సంతబొమ్మాళిలో గ్రంథాలయాధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వారోత్సవాలను ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి ప్రారంభించారు. బాలల దినోత్సవం సందర్భంగా ముందుగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నేతలు పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల బాంగారు భవిష్యత్తుకు చదవు ఒక్కటే మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చిన్నవాడు, సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, వైస్ ఎంపీపీ పొందల రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అలాగే నౌపడ శాఖ గ్రంథాలయంలో సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి రూపావతి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రగతిపదం గోడపత్రిక ఆవిష్కరణ

ఆముదాలవలస, నవంబర్ 14, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జగనన్న ప్రగతి పదానికి సంబంధించిన గోడపత్రికను మంగళవారం ఆమదాలవలస స్పీకర్ క్యాంపు కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేని చాలా మంచి కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ నాలుగున్నర సంవత్సరాలలో చేశారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వంలో జరిగిన మంచిని రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని ఐటి వింగ్‌ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ వింగ్ సెక్రటరీ శశిభూషణరావు, జాయింట్ సెక్రటరీ గురుగుబెల్లి గురురామ్‌చరణ్, మండల యూత్ అధ్యక్షులు ముత్త విజయ్ శివప్రసాద్, పడాల రమేష్, ఆవాల శేఖర్, సనపల సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

ఆముదాలవలస, నవంబర్ 14, ప్రభాతవార్త



స్థానిక మాజీ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి నివాసంలో ఆంగన్వాడీ పిల్లలతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్న పిల్లలకు బిస్కెట్లు మరియు డ్రింక్స్ పంపిణీ చేసి నెహ్రూ పుట్టినరోజుని జరుపుకున్నారు. అనంతరం స్థానిక ఎస్‌వీఎస్ పాఠశాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు బొడ్డేపల్లి సత్యవతి అధ్యక్షతన నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నెహ్రూకు చిన్నపిల్లలంటే అమితమైన ప్రేమ, అభిమానం కనుకనే నేడు ఆయన పుట్టిన రోజుని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. అన్నాజీరావు మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసి తన యావదాస్తిని దేశ శ్రేయస్సు కోసం దానం చేసి స్వతంత్రం కోసం పోరాడిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వైకుంఠరావు, పాఠశాల ప్రిన్సిపాల్ పేడాడ బుజ్జి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లఖినేని నారాయణరావు, బస్వా షణ్ముఖరావు, పప్పల వెంకటరమణ, లఖినేని సాయిరాం, బొత్స రమణ, దాలయ్య, అప్పారావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



కొత్తూరు, నవంబర్ 14, ప్రభాతవార్త

బాలల దినోత్సవం సందర్భంగా శాఖా గ్రంథాలయం కొత్తూరులో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయి. గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేని కొత్తూరు 2 ఎంపీటీసీ గండివలస రత్నకుమారి, వైకాపా మండల ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావులతో పాటు ఉపాధ్యాయులు ముఖ్యఅతిథులుగా హాజరైనట్లు మంగళవారం కొత్తూరు లైబ్రేరియన్ టి.ఇందిర స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పుస్తకాలు బాండాగారాలని అన్నారు. పుస్తక పఠనం ద్వారానే జ్ఞాన సంపద సముపార్జించవచ్చన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, మాటతీరు, పెద్దలను గౌరవించడం, సర్దుకుపోవడం తదితర అంశాలను నేర్చుకోవాలని బాలలకు పిలుపునిచ్చారు. విద్యార్థులు ఖాళీ సమయంలో సమయాన్ని వృధా చేయకుండా గ్రంథాలయాలకు వెళ్లి వివిధ రకాలైన పుస్తకాలను పఠనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి, ఎంపీటీసీ గండివలస రత్నకుమారి, గండివలస ఆనందరావు, ఉపాధ్యాయులు, లైబ్రేరియన్ టి.ఇందిర పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం



బూర్జ, నవంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని బూర్జ, కె.కె.రాజపురం, పాలవలస, తోటవాడ, ఓవిపేట, గుత్తావల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ విద్యాలయం, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక క్రీడా పోటీలు, వక్తృత్వ వ్యాసరచన పోటీలతో పాటు కల్చరల్ పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముందుగా భారతదేశం మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూకి పిల్లలంటే అమితమైన ప్రేమ అని అందుకే ఆయన జయంతి రోజు బాలల దినోత్సవం ప్రతి ఏడాది నిర్వహించుకుంటున్నామన్నారు. చాచా నెహ్రూ జన్మదిన విశిష్టత, బాలల దినోత్సవ ఆవశ్యకత గూర్చి వివరించారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం

సంతబొమ్మాళి, నవంబర్ 14, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే బోరుభద్ర ఉన్నత పాఠశాల, సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాల లో బాలల దినోత్సవం జరిగింది. ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ బాలల దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. స్వతంత్ర్య భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూకి బాలాలంటే ఎంతో మక్కు అని నెహ్రూజీ మరణానంతరం పిల్లల పట్ల ఆయనకున్న ఆరాధన మరియు వారి అభివృద్ధికి గౌరవంగా ఆయన జన్మదినం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకోవాలని పార్లమెంటులో తీర్మానం చేశారని తెలిపారు. ఈనాటి బాలలనే రేపటి పౌరులని బాలల భవిష్యత్తుపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా డిజిపురంలో విద్యార్థులు చేసిన జానపద నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25



## ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజానీకంలో హర్షాతిరేకాలు : స్పీకర్ తమ్మినేని సీతారాం



బూర్జ, నవంబర్ 14, ప్రభాతవార్త

గత నాలుగేళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అనేక ప్రజాహిత కార్యక్రమాలు అఖిలాంధ్ర తెలుగు ప్రజానీకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ మండలం మామిడివలస గ్రామంలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల అమలును తెలుసుకునేందుకు వచ్చిన సీతారాంకు గ్రామ ప్రజలు జేజేలు పలికారు. మహిళలు హారతులిచ్చి ఆహ్వానించారు. గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలు గూర్చి ప్రజలకు వివరించారు. తమ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా అర్హుల ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఏదైనా కారణంతో సంక్షేమ పథకాలు అమలు కాకపోతే అందుకు అవసరమైన ధృవపత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణంనాయుడు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు, స్థానిక ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, సర్పంచ్ కొబాగాన ప్రభావతి, వైఎస్సార్ సీపీ నాయకులు బొల్లి సూరిబాబు, జగుపిల్లి మధుసూదనరావు, సాకేటి శ్రీనివాసరావు, కోబాగాన రామకృష్ణ, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాబోయేది చంద్రన్న రాజ్యం



కంచిలి, నవంబర్ 14, ప్రభాతవార్త

రాబోయేది చంద్రన్న రాజ్యమని తెలుగుదేశం పార్టీ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మంగళవారం కంచిలి మండలం బోగాబెణి పంచాయతీలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటిక ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి కోసం తెలియజేస్తూ వైఎస్సార్ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయం, అక్రమాలపై ప్రజలకు తెలియజేశారు. బొగాబెణి పంచాయతీలో గుమ్మిడి వెంకటరావు, కుణితి బాబూరావులతో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బంగారు కురయ్య, మాదిన రామారావు, పైల పురుషోత్తంరెడ్డి, గరిబుడ్డి మన్మధరావు, మాదిన ప్రదీప్, మురళీమోహన్ పట్నాయక్, సిద్దు, మద్దిల కేశవరావు, మద్దిల దొంబురు, మద్దిల ఆనంద్, కొర్రాయి బుడ్డు, ప్రపుల్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన నారుమళ్లు పరిశీలించిన ఎమ్మెల్యే

కంచిలి, నవంబర్ 14, ప్రభాతవార్త



కంచిలి మండలం బొగాబెణి పంచాయతీలో ఎండిన నారుమళ్లను ఎమ్మెల్యే అశోక్‌బాబు పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ పంటలో ఎంతో ఆశతో వరి పంటలు వేశామని కానీ వర్షాలు కురవకపోవడంతో పంటలు లేక పూర్తిగా నష్టపోయామని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కంచిలి మండలంలో వరి పంట పోయిందని కరువు మండలంగా ప్రకటించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తూతూ మంత్రంగా పంట పొలాలను పరిశీలిస్తుందని అన్నారు. పూర్తిస్థాయిలో అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పంటలు పరిశీలించాలని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు మాదిన రామారావు, బంగారు కురయ్య, గుమ్మడి వెంకటరావు, కె.బాబూరావు, మద్దిలి కేశవరావు, మద్దిలి ఆనంద్, కొర్రాయి బుడ్డు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి

కోటబొమ్మాళి, నవంబర్ 14, ప్రభాతవార్త




రానున్న శాసనసభ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని అందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో తనను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గురించి ప్రజలకు వివరించాలని టీడీపీ విజయం సాధించిన వెంటనే హామీలన్నీ అమలులోకి తీసుకు వస్తామని అదే బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం అని అన్నారు. ఆయనను కలిసిన వారిలో పాతపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ, ముఖ్య కార్యకర్తలు కలిసి పలు విషయాలపై చర్చించారు. అలాగే సంతబొమ్మాళి, టెక్కలి మండలాలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు కలుసుకుని పలు సమస్యలు వివరించారు. కోటబొమ్మాళి మండలం లకందిడ్డి, గంగరాం గ్రామాలకు చెందిన సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, మల్లిబాబు, శివరావు తదితరులు ఆయనను కలిసిన వారిలో అన్నారు. అలాగే నందిగాం పంచాయతీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కలుసుకున్న వారిలో ఉన్నారు.

**మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు పరామర్శ...**

మండలంలోని కన్నెవలస గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు రావాడ భీమారావు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులకు మంగళవారం పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. అలాగే చీపుర్లపాడు గ్రామంలో మృతి చెందిన లింగూడు సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ పరామర్శలలో ఈయనతో పాటు మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరావు, తర్ర రామకృష్ణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ సర్పంచ్ గుండ లక్ష్మణరావు, కోరాడ పెద గోవిందరావు, పట్ట సింహాచలం, పల్లి రాంబాబు తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కారానికే పల్లెనిద్ర



కోటబొమ్మాళి, నవంబర్ 14, ప్రభాతవార్త

గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు వైసీపీ టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మంగళవారం మండలం జర్జంగి సచివాలయం 1 పరిధిలో చేపట్టిన కార క్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్, ఏపీలో మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాలపై ఇంటింటా వివరిం చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు శ్రేణులంతా కలిసికట్టుగా కృషి చేయాలని ఆమె కోరారు. అంతకు ముందు పార్టీ జెండాను ఎగురవేశారు. డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. సిఎం అధికారం చేపట్టిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాలు ద్వారా ఆ కుటుంబానికి ఎటువంటి లబ్ధి చేకూరింది వివరించి ఆ కుటుంబం మద్ధతును నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి అందించిన కరపత్రాలు అందజేశారు. అందులోని విషయాలు చదివి వారికి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు ప్రసంగించారు. జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణ రావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, హరిశ్చంద్రపురం ఎంపీటీసీ ప్రతినిధి బగాది దివాకర్, సర ్పంచ్ గురువెల్లి కేశవరావు, కవిటి రామరాజు, స్థానిక సర్పంచ్ అన్నెపుసుశీల, పేడాడ వెంకటరావు, శ్రీజగన్నాథపురం ఎంపీటీసీ ప్రతినిధి చింగూరు వాసు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహసారథులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## బాల్యవివాహాలు అరికట్టాలి

సారవకోట, నవంబర్ 14, ప్రభాతవార్త

సారవకోట కెజిబివి పాఠశాలలో మంగళవారం చైల్డ్‌లైన్ సిబ్బంది బాల్య వివాహాలపై అవగాహన సదస్సు కల్పించారు. అనంతరం వీటిపై తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి, వెట్టి చాకిరి పనులు చేయించరాదని తదితర విషయాలు గురించి అవగాహన విద్యార్థులతో చేపట్టారు. ఐసిడిఎస్ పిఓ కంచి కామాక్షి పర్యవేక్షకులు (ఐసిడిఎస్) కెసిబివి సిబ్బంది పాల్గొన్నారు.

15-11Pg10exHMNWJQEBPRCKGLT/p:Layout 1 11/15/23 1:07 AM Page 1



# వాణిజ్యం

## భారత్‌లో దివాలీ సంబరాలు..చైనాకు లక్ష కోట్లు నష్టం!

**చైనా, నవంబరు 14:** భారత్‌లో దీపావళి సంబురాలతో చైనాకు లక్ష కోట్ల ఆదాయం తగ్గింది. అదెలా అంటే మన దేశంలో ప్రతి యేడాది రక్షా బంధన్‌తో ప్రారంభమైన ఫెస్టివల్ సీజన్ న్యూ ఇయర్ వరకు ఇలా ఐదు నెలల పాటు కొనసాగుతోంది. ఈ సమయంలో వ్యాపారస్థులు, ఎగుమతిదారులు పండుగ సమయాల్లో ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువుల్ని చైనా నుంచి భారత్‌కు తెస్తుంటారు. ఆ మొత్తం విలువ సుమారు రూ.80 వేల కోట్లు. అయితే 2020 జూన్ 15న తూర్పు లద్దాఖ్ వద్ద గల్వాన్ నది లోయలో భారత సైనికులు వివిధ అవసరాలకు ఉపయోగిస్తున్న ఓ తాత్కాలిక వంతెనను డ్రాగన్ సైన్యం తొలగించేందుకు ప్రయత్నించింది. ఇది రెండు దేశాల సైనికుల మధ్య హింసాత్మక ఘర్షణకు దారితీసింది. నాటి ఘటనలో భారత్‌కు చెందిన 20 మంది సైనికులు అమరులయ్యారు. అప్పటికి వంతెనపై ఉన్న కనీసం 38 మంది చైనా సైనికులను చైనా కోల్పోయింది. ఈ హింసాత్మక ఘటన తర్వాత భారత్, చైనాను అన్ని విధాలుగా నిలువరించే ప్రయత్నాలు ప్రారంభించింది. అప్పుడే ప్రధాని మోడీ 'వోకల్ ఫర్ లోకల్' పేరుతో ప్రజలు దేశీయ ఉత్పత్తులకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అలా



దేశంలోచైనా ఉత్పత్తులపై మొదలైన బాయ్‌కాట్ ఉద్యమం ప్రతి సంవత్సరం చైనాను కోలుకోలేని దెబ్బతీస్తుంది. ఫలితంగా ఈ యేడాదిలో దీపావళి వరకు జరిగిన పండుగల్లో దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో రూ.3.75 లక్షల కోట్ల విలువైన వ్యాపార లావాదేవీలు జరిగాయని వ్యాపార సంస్థల సంఘం కాన్ఫిడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సిఎఐటి) పేర్కొంది. నవంబరు 14 నుంచి ప్రారంభమయ్యే గోవర్ధన్ పూజ, భాయా దూజ్, నవంబరు 19 ఛాత్ పూజ, నవంబర్ 24న జరిగే తులసీ వివాహ్ వంటి పర్వదినాల నేపథ్యంలో మరో రూ.50 వేల కోట్ల విలువైన వ్యాపారం జరిగే అవకాశం ఉందని కెయిట్ సెక్రటరీ జనరల్ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. ఇక నాలుగు రోజుల పాటు జరిగిన దీపావళి ఫెస్టివల్ సీజన్‌లో దేశవ్యాప్తంగా స్థానిక ఉత్పత్తుల అమ్మకాలతో చైనాకు రూ.లక్ష కోట్ల ఆదాయం తగ్గిందని వెల్లడించారు. 'ఇంతకు ముందు దేశవ్యాప్తంగా దీపావళి సందర్భంగా దాదాపు 70 శాతం చైనా ఉత్పత్తులే అమ్ముడయ్యేవి. కానీ ప్రధాని నరేంద్ర మోడీ అభ్యర్థన మేరకు వ్యాపారులు స్థానిక ఉత్పత్తులపై విక్రయించారు.

## ఐపిఒకు 'ఐఆర్ఇడిఎ'



**న్యూఢిల్లీ, నవంబరు 14:** ప్రభుత్వ రంగ 'ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ' ఐపిఒ నవంబర్ 21, ప్రారంభం కానుంది. నవంబరు 23న ముగుస్తుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.30-32గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.2,150 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు నవంబరు 20న ఐపిఒ ప్రారంభమవుతుంది. గత యేడాది మే నెలలో ఎల్ఐసి ఐపిఒకి వచ్చిన విషయం విదితమే. ఆ తర్వాత పబ్లిక్ ఇష్యూకు వస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ ఐఆర్ఇడిఎనే. కొత్తగా 40.31 కోట్ల షేర్లను జారీచేస్తోంది. దీంతో రూ.1,290 కోట్ల సమీకరణ జరగనుంది. మరో రూ.860 కోట్లు విలువ చేసే 26.88 కోట్ల షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద అందుబాటులో ఉంచనుంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను కంపెనీ భవిష్యత్ మూలధన అవసరాలు, రుణ మంజూరుకు వినియోగించనుంది. ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో దాదాపు సగం 'అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్ల'కు కేటాయించారు. మరో 35 శాతం రిటైల్ ఇన్వెస్టర్లు, 15శాతం 'సంస్థాగతయేతర ఇన్వెస్టర్ల'కు రిజర్వ్ చేశారు. ఇన్వెస్టర్లు కనీసం 460 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ట ధర వద్ద కనీసం రూ.14,720 పెట్టుబడిగా పెట్టాలి. ఐఆర్ఇడిఎ నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తున్న మినీరత్న కంపెనీ. వివిధ దశల్లో ఉన్న పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు ఈ సంస్థ ఆర్థిక సహకారం అందచేస్తుంటుంది. ఈ క్రమంలో అనేక ఫండ్, నాన్-ఫండ్ ఆధారిత ఫైనాన్షియల్ ప్రోడక్ట్‌లను అందిస్తోంది. బిఒబి కేపిటల్ మార్కెట్స్, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, ఐడిబిఐ కేపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## 2 దశాబ్దాల తర్వాత టాటా ఐపిఒ

**న్యూఢిల్లీ, నవంబరు 14:** టాటా గ్రూప్ నుంచి చాలా రోజుల తర్వాత ఐపిఒ వస్తోంది. ఇన్వెస్టర్లు ఎంతగానో ఎదురుచూస్తున్న టాటా టెక్నాలజీస్ ఐపిఒ నవంబరు 22న ప్రారంభం కాబోతోంది. నవంబరు 24తో సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. టాటా గ్రూప్ నుంచి చివరిగా టిసిఎస్ ఐపిఒకు వచ్చింది. మళ్లీ దాదాపు 2 దశాబ్దాల తర్వాత టాటా గ్రూప్ నుంచి వస్తున్న ఐపిఒ ఇదే కావడం విశేషం. దీంతో ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొంది. టాటా మోటార్స్‌కు చెందిన టాటా టెక్నాలజీస్ ఇంజినీరింగ్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ డిజిటల్ సర్వీసెస్ సంస్థ. టాటా మోటార్స్, జాగ్వార్ ల్యాండ్‌రోవర్ సహా టాటా గ్రూప్‌లోని ఇతర సంస్థలకు ఇది ప్రధానంగా సేవలందిస్తోంది. అలాగే ఇతర ప్రైవేట్ ఈక్విటీ సంస్థలైన ఆల్ఫా టిసి హోల్డింగ్ 2.4శాతం, టాటాకేపిటల్ గ్రోత్ ఫండ్ 1.2శాతం చొప్పున తమ వాటాలను విక్రయించనున్నాయి. ఐపిఒలో భాగంగా టాటా టెక్నాలజీస్, టాటా మోటార్స్ ఉద్యోగులకు 10శాతం షేర్లను రిజర్వ్ చేశారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒకు జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బోఫా సెక్యూరిటీస్ ఇండియా లిమిటెడ్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి. అయితే ఐపిఒ సైజ్, ధరల శ్రేణి వంటి వివరాలను ఇంకా తెలియరాలేదు.

### టాటా స్టీల్‌లో 800 ఉద్యోగులకు ఉద్వాసన



క్రమంగా కర్బనరహిత తయారీ విధానాలను అమలు చేస్తున్న టాటా స్టీల్ కీలక నిర్ణయం తీసుకుంది. నెదర్లాండ్స్‌లోని తమ కంపెనీ విభాగంలో దాదాపు 800 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. మరింత సుస్థిర తయారీ విధానాలను అవలంబిస్తున్న నేపథ్యంలో కంపెనీ లాభదాయకతను పెంచేందుకుగానూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ప్రస్తుతం నెదర్లాండ్స్ టాటా స్టీల్ విభాగంలో 9,200 మంది పనిచేస్తున్నారు. ఇప్పటికే పలు వ్యయ నియంత్రణ చర్యలను చేపట్టినట్లు కంపెనీ తెలిపింది. అయినా మరిన్ని చర్యలను తీసుకోక తప్పడం లేదని పేర్కొంది. తాజాగా తొలగిస్తున్న వారిలో ఎక్కువ మంది మేనేజర్ స్థాయి, సపోర్ట్ స్టాఫ్ ఉన్నారని వెల్లడించింది. మరోవైపు కంపెనీని కర్బనరహితంగా మార్చడంలో భాగంగా రానున్న రోజుల్లో భారీఎత్తున పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలిపింది. నెదర్లాండ్స్‌లో వెలువడుతున్న మొత్తం కార్బన్‌డయాక్సైడ్ ఉద్గారాల్లో ఏడు శాతం టాటా స్టీల్‌దేనని అంచనా. ఈ నేపథ్యంలో బొగ్గు, ఇనుప ఖనిజం ఆధారంగా జరుగుతున్న ఉత్పత్తిని రానున్న రోజుల్లో లోహాల తుక్కు, హైడ్రోజన్‌తో రీప్లేస్ చేస్తామని కంపెనీ తెలిపింది. 2030 నాటికి కొత్త తయారీ విధానాలను అమలు చేస్తామని ప్రకటించింది.

## కేంద్ర మంత్రికి మస్క్ క్షమాపణలు



**కాలిఫోర్నియా, నవంబరు 14:** విద్యుత్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా ప్లాంట్‌ను కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ సందర్శించారు. మంగళవారం కాలిఫోర్నియాలోని ఫ్రెమోంట్‌లో ఉన్న ఈ కేంద్రంలో విద్యుత్ కార్ల తయారీని పరిశీలించారు. ఈ సందర్భన గురించి ఆయన ట్విట్టరర్ వేదికగా వెల్లడించారు. అయితే ఆ సమయంలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మంత్రి వెంట కనిపించలేదు. దీనిపై గోయల్‌కు మస్క్ క్షమాపణలు తెలియచేశారు. 'ఫ్రెమోంట్‌లోని టెస్లా తయారీ కేంద్రాన్ని సందర్శించాపను. ఈ కేంద్రంలో సీనియర్ హోదాలో పనిచేస్తోన్న భారత ఇంజినీర్లు, ఆర్థిక నిపుణులను చూడడం చాలా ఆనందాన్ని కలిగించింది. టెస్లా అద్భుత ప్రయాణంలో వారు అందిస్తోన్న సహకారం అమోఘం. టెస్లా సప్లయ్ చైన్‌లో భారత్ నుంచి విడి పరికరాల సరఫరాకు ప్రాముఖ్యత పెరుగుతుండడం గర్వంగా ఉంది. ఈ పర్యటనలో మస్క్‌ను మిస్ అవుతున్నాను. ఆయన త్వరగా కోలుకోవాలి' అని తన పర్యటన చిత్రాలను పీయూష్ గోయల్ పోస్టు చేశారు. మంత్రి ట్వీట్‌పై మస్క్ నుంచి స్పందన వచ్చింది. 'మీరు టెస్లాను సందర్శించడం మాకు గొప్ప గౌరవం. ఈ రోజు కాలిఫోర్నియాలకు రాలేకపోయినందుకు క్షమాపణలు తెలియచేస్తున్నాను. త్వరలో మీతో భేటీకి ఎదురుచూస్తున్నాను' అని ఈ టెక్ దిగ్గజం సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

## ఒబెరాయ్ గ్రూప్ ఛైర్మన్ పిఆర్ఎస్ ఒబెరాయ్ ఇకలేరు

**న్యూఢిల్లీ, నవంబరు 14:** భారత ఆతిథ్య రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన ఒబెరాయ్ గ్రూప్ ఛైర్మన్ పృథ్వీ రాజ్ సింగ్ ఒబెరాయ్ ఇకలేరు. మంగళవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. హాస్పిటాలిటీ పరిశ్రమలో ఒబెరాయ్ సాధించిన కీర్తి సరిహద్దులను దాటిందని పేర్కొంది. ఆయన సేవలు ఈ రంగంలో చెరగని ముద్ర వేశాయని కొనియాడింది. భారత పర్యాటకం, ఆతిథ్య రంగ అభివృద్ధికి పిఆర్ఎస్ ఒబెరాయ్ చేసిన కృషికి గానూ ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఆయన ఐఎల్‌టిఎం జీవిత సాఫల్య పురస్కారాన్ని కూడా అందుకున్నారు. యుఎస్ఎ హోటల్స్ మ్యాగజైన్ 'కార్పొరేట్ హోటలియర్ ఆఫ్ ది వరల్డ్' అవార్డుతో గౌరవించింది. బెర్లిన్‌లో జరిగిన ఇంటర్నేషనల్ హోటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరంలోనూ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. వీటితో పాటు వివిధ వ్యాపార, వాణిజ్య సంస్థలు ఆయనను పలు సత్కారాలతో గౌరవించాయి. రాబోయే రోజుల్లో ఆయనకు గుర్తుగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఒబెరాయ్ గ్రూప్ వెల్లడించింది. వాటి వివరాలను త్వరలో ప్రకటిస్తామని పేర్కొంది. ఢిల్లీలోని కాప్‌సహేడా ప్రాంతంలో ఉన్న భగవంతి ఒబెరాయ్ ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన ఒబెరాయ్ ఫామ్‌లో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహిస్తామని వెల్లడించింది. 1929లో ఢిల్లీలో జన్మించిన పిఆర్ఎస్ ఒబెరాయ్ బికీ పేరుతో బాగా ప్రసిద్ధి. ఆయన తండ్రి ఒబెరాయ్ గ్రూప్ వ్యవస్థాపకుడు దివంగత రాయ్ బహదూర్ ఎంఎస్ ఒబెరాయ్. ఇఐహెచ్ లిమిటెడ్‌కు పిఆర్ఎస్ ఒబెరాయ్



సుదీర్ఘకాలం ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన హయాంలోనే ఈ సంస్థ ఓ వెలుగు వెలిగింది.

## థ్రెడ్స్‌లో రెండు కొత్త అప్‌డేట్లు!

**వాషింగ్టన్, నవంబరు 14:** బిలియనీర్ ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమ దిగ్గజం 'ఎక్స్'కు పోటీగా మెటా తీసుకొచ్చిన థ్రెడ్స్ తక్కువ సమయంలోనే ఎంతో ఆదరణ పొందింది. ఇన్‌స్టాగ్రామ్ అనుసంధానంతో పనిచేసే ఈ యాప్ ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. ఇంకా చాలా ఫీచర్లను ప్రవేశపెట్టాల్సి ఉంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ హెడ్ ఆడమ్ మోస్సెరి, థ్రెడ్స్‌కు సంబంధించిన రెండు కీలక అప్‌డేట్లను వెల్లడించారు. జులైలో అందుబాటులోకి వచ్చిన థ్రెడ్స్‌లోకొన్ని ఫీచర్ల విషయంలో యూజర్లు తొలి నుంచీ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌ను డిలీట్ చేయ కుండా థ్రెడ్స్ ప్రొఫైల్‌ను తొలగించలేకపోవడం అందులో ఒకటి. అయితే తాత్కాలికంగా డీయాక్టివేట్ చేసే ఆప్షన్‌ను మాత్రం ఇచ్చారు. తాజాగా దీనిలో మార్పులు చేసినట్లు ఆడమ్ వెల్లడించారు. ఇకపై థ్రెడ్స్ ప్రొఫైల్‌ను డిలీట్ చేయాలంటే దానితో అనుసంధానమై ఉన్న ఇన్‌స్టా అకౌంట్‌ను తొలగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సెట్టింగ్స్‌లోకి వెళ్లి అకౌంట్‌ను సెలెక్ట్ చేసుకుంటే డిలీట్ లేదా డీయాక్టివేట్ ఆప్షన్లు కనిపిస్తాయని వెల్లడించారు. థ్రెడ్స్ పోస్టులను ఎవరు చూడాలో నియంత్రించుకునే అవకాశం ఇవ్వడం తాజాగా వచ్చిన రెండో అప్‌డేట్. ప్రస్తుతం థ్రెడ్స్‌లో చేసే పోస్టులు మెటాకు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఫీడ్‌లలోనూ కనిపిస్తాయి. తమ కొత్త ప్లాట్‌ఫామ్‌పై ఎంగేజ్‌మెంట్‌లను పెంచడం కోసమే మెటా ఇలా చేసింది. అయితే దీనిపై యూజర్ల నుంచి నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ వచ్చింది. తమ



పోస్టులు ఎక్కడ కనిపించాలో నిర్ణయించుకునే ప్రైవసీ తమకు ఉండాలని చాలా మంది అభిప్రాయపడ్డారు.






# నేడే కీలక సమరం

### భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి సెమీ ఫైనల్

### సెమీ, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ కేటాయింపు

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్ మ్యాచ్ సెమీ ఫైనల్‌కు రంగం సిద్ధమైంది. తొలి సెమీఫైనల్ ఈ నెల 15వ తేదీన భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనుంది. అలాగే ఈ నెల 16వ తేదీన జరిగే రెండో సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. ఇక ఫైనల్ మ్యాచ్ అహ్మదాబాద్ వేదికగా ఈ నెల 19వ తేదీన జరగనుంది. వన్డే వరల్డ్ కప్‌లో అజయంగా దూసుకెళుతున్న భారత క్రికెట్ జట్టు ఇక కీలక సమరానికి సన్నద్ధమైంది. లీగ్ దశలో 9కి 9 మ్యాచ్‌లు గెలిచిన రోహిత్ నేతృత్వంలోని భారత్ సేన బుధవారం న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఫైనల్ బెర్తుపై కన్నేసిన భారత్ ముంబైలోని వాఖండే స్టేడియంలో మధ్యాహ్నం జరిగే తొలి సెమీ ఫైనల్లోన కివీస్‌ను మరోసారి ఓడించాలనే పట్టుదలతో ఉంది. 2019 ఎడిషన్ సెమీస్‌లో పరాభవానికి ప్రతీకారంగా కివీస్‌ను ఇంటికి పంపాలని రోహిత్ సేన పట్టుదలతో ఉంది. భారీ అంచనాలతో సాగే సెమీస్ ఫైట్‌ను చూసేందుకు విశిష్ట అతిథిగా ఇంగ్లండ్ మాజీ ఫుట్‌బాలర్ డేవిడ్ బెక్‌హామ్ రానున్నాడు. యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్‌గా ఉన్న బెక్‌హామ్ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారత్‌కు రానున్నాడు. స్వతహాగా ఫుట్‌బాలర్ అయిన బెక్‌హామ్‌కు క్రికెట్ అంటే ఇష్టం. పైగా వరల్డ్ కప్ మెగా టోర్నీని బాగా ఫాలో అవుతున్నాడు. కాగా క్రికెట్ అభిమానులకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ శుభవార్త చెప్పింది. వరల్డ్ కప్ సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డేని ఏర్పాటు చేసింది. షెడ్యూల్ ప్రకారం మ్యాచ్‌లు జరగకపోయినట్లయితే మరుసటి రోజు రిజర్వ్ డే న జరగనుంది. ఈ లెక్కన సెమీ ఫైనల్ లేదా ఫైనల్ మ్యాచ్ ఒక్క రోజులో పూర్తికాకపోయినట్లయితే మళ్లీ మరుసటి రోజు తొలి రోజు ఆగిపోయిన చోటు నుంచే ఆటను కొనసాగిస్తారు. రిజర్వ్ రోజున కూడా సెమీ ఫైనల్స్ పూర్తి కాకపోయినట్లయితే పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో ఉన్న జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. అంటే భారత్, న్యూజిలాండ్ సెమీ ఫైనల్ వర్షం కారణంగా రద్దయినట్లయితే భారత జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. ఎందుకంటే పాయింట్ల పట్టికలో భారత్ మొదటి స్థానంలో నిలవడంతో ఇది ఫైనల్‌కు చేరుకుంటుంది. అదేవిధంగా దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య జరిగే సెమీ ఫైనల్ వాష్ అవుట్ అయితే పాయింట్ల పట్టికలో నంబర్ టులో ఉన్న దక్షిణాఫ్రజకా ఫైనల్‌కు చేరుకుంటుంది. అయితే ఫైనల్ మ్యాచ్‌లో పాయింట్ల పట్టిక ఆధారంగా విజేతను నిర్ణయించడం జరగదు. ఈ నెల 19న అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్ రోజున వర్షం పడినట్లయితే రిజర్వ్ డే ప్రకారం మరుసటి రోజు 20వ తేదీన మ్యాచ్ జరుగుతుంది. ఈ రిజర్వ్ రోజున కూడా అంతరాయం ఏర్పడి ఫలితం రాకపోయినట్లయితే ఫైనల్‌లో తలపడే రెండు జట్లూ వరల్డ్ కప్ ట్రోఫీని పంచుకుంటాయి.

## భారత్, న్యూజిలాండ్ సెమీస్‌కు అంపైర్ల ఎంపిక

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో సెమీ ఫైనల్స్ సమరానికి రంగం సిద్ధమైంది. ఈ మెగా టోర్నీ తొలి సెమీ ఫైనల్లో ఈ నెల 15వ తేదీన ముంబై వేదికగా భారత్, న్యూజిలాండ్ తాడోపేడో తేల్చుకోనున్నాయి. అనంతరం ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ నెల 16వ తేదీన రెండో సెమీ ఫైనల్లో దక్షి మామాణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. ఈ సెమీ ఫైనల్స్ పోరుకు అంపైర్ల జాబితాను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న తొలి సెమీ ఫైనల్‌కు ఆన్ ఫీల్డ్ అంపైర్‌లుగా ఇంగ్లండ్‌కు చెందిన రిచర్డ్ ఇల్లింగ్ వర్త్, ఆస్ట్రేలియాకు చెందిన రాడ్ టక్కర్ వ్యవహరించనున్నారు. అదేవిధంగా థర్డ్ అంపైర్‌గా జోయెల్ విల్సన్, ఫోర్త్ అంపైర్‌గా అడ్రియన్ హోల్డ్‌స్టాక్ విధులను నిర్వర్తించనున్నారు. మ్యాచ్ రిఫరీగా ఆండీ పైక్రాఫ్ట్‌ని నియమించింది.

కాగా ఈ మ్యాచ్‌రాడ్ టక్కర్‌కు అంపైర్‌గా 100 అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం.మరోవైపు వన్డే ప్రపంచ కప్-2019లో భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన సెమీ ఫైనల్లో కూడా రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ ఫీల్డ్ అంపైర్‌గా వ్యవహరించాడు. ఆ మ్యాచ్‌లో కివీస్ చేతిలో భారత్ ఓటమి పాలైంది. ఇక ఆసీస్, దక్షిణాఫ్రికా మధ్య జరగనున్న రెండో సెమీ ఫైనల్‌కు రిచర్డ్ కెటిల్‌బరో, నితిన్ మీనన్ ఫీల్డ్ అంపైర్లుగా ఎంపికయ్యారు. థర్డ్ అంపైర్‌గా క్రిస్ గఫానీ, ఫోర్త్ అంపైర్‌గా మైఖేల్ గోఫ్ వ్యవహరించనున్నారు. అలాగే మ్యాచ్ రిఫరీగా జావగల్ శ్రీనాథ్ ఉండనున్నారు.

## వరల్డ్ కప్ తర్వాత ఆస్ట్రేలియాతో భారత్ టీ 20 సిరీస్

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ తర్వాత భారత్ టీ 20 సిరీస్‌లో పాల్గొనబోతోంది. వరల్డ్ కప్ తర్వాత మూడు రోజుల విరామం తదుపరి ఆస్ట్రేలియాను ఢీ కొట్టనుంది. ఈ రెండు జట్ల మధ్యన 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్ జరగనుంది. మొదటి మ్యాచ్ నవంబరు 23వ తేదీన విశాఖపట్నం పేదికగా జరుగుతుంది. రెండవ మ్యాచ్ ఈ నెల 26న త్రివేండ్రంలోను, 28న మూడవ మ్యాచ్ గౌహతిలో ఆడనున్నారు. ఇక మిగిలిన ఆఖరి రెండు మ్యాచ్‌లను వరుసగా డిసెంబరు 1వ తేదీన నాగపూర్‌లోను, 3వ తేదీన హైదరాబాద్ వేదికగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ మ్యాచ్‌లకు భారత్, ఆ స్ట్రేలియా నుండి కీలక ప్లేయర్లు పాల్గోవడం లేదు.




MUTUAL FUNDS నిజమే మరి

మ్యూచువల్ ఫండ్స్ మీకోసం ఎలా నిజమైనవో, తెలుసుకునేందుకై:
- సందర్శించండి: mutualfundssahihai.com
- మీకు దగ్గర్లో ఉన్న మ్యూచువల్ ఫండ్ ఆఫీసుకి విచ్చెయ్యండి లేదా నేడే ఒక మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్‌ని లేదా ఆర్థిక సలహాదారుని కలవండి

@mutualfundssahihai | @MFSahiHai | Mutual Funds Sahi Hai

మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌కి లోబడి ఉంటాయి, స్కీముకు సంబంధించిన దస్తావేజులన్నింటినీ జాగ్రత్తగా చదవండి.

AMFI

1210.2023

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.